శ్రీరస్తు.

# సర్వలక్షణసారసంగ్రహము.

అభినవవాగనుశాసనుఁడగు

కూచిమంచి తిమ్మసార్వభౌమ

ప్రణీతము.

---

ఇది

శ్రీరాజా మంత్రిప్రెగడ భుజంగరావు,

బహద్దరుజమీందారు, గారిచే

మంజువాణినుండి పునర్ముద్రితమై

ప్రకటింపఁబడెను.

---

ఏలూరు.

మంజువాణీ ముద్రాక్షరశాల.

1901

500 ప్రతులు వెల 12 అణాలు

*Copy Right Re*

శ్రీ ర స్తు

శ్రీమార్కండేయస్వామినేనమః

# సర్వలక్షణసారసంగ్రహము.

శ్రీనగజాఘునస్తవవి — స్ఫూర్త్వరసంకుమద్రైణనాభిపం।
కానిశవాసితస్ఫుటభుజాంతరుడిందుసుధాపయస్సదృ
గ్భానుతకీర్తిపీఠపుర-కుక్కుటలింగమహాప్రభుండశే।
షానతభక్తపాలనప — రాయణుఁడీవుతమాకభీష్టముల్ ॥

క. వాణిం మభక్తిఁబొగడెదఁ।
బాణిస్వనస్వనంబుమెచ్చి — పరిపాలితగీ।
ర్వాణిన్సమ్మదితాంత।
ర్వాణిన్సనఁరాజకీర — వాణిన్వాణిన్ ॥ ౨॥

చ. కరములుదోయిలించినుతు — కంబుసనిచ్చలుఁబ్రస్తుతింతుభా।
స్వరగుణపాతునిస్సకల — సత్కృపజాలవసీవసంతునిన్।
జరకరుణానిశాంతుని వి — శిష్టజనావనశాంతునిన్।
సురతనుమంజరినిఘయు — శోభాంరిపంతునినేకపంతునిన్ ॥ ౩॥

క. చిరభక్తినొప్పఁగ డెదమ।
ద్గురునాథుని డెందులూరి — కులపావనుని।
న్గరుణానిధి నపరాంతక।
హరమూర్తిని ఘనునిలింగ — నారాధ్యమణిన్॥ ౪॥

గీ. నన్నపార్యుని శ్రీనాథు — నాచిరాజు।
సోము నమరేశుఁడిక్కన — సోమయాజి।
శంభుదాసుని భీముభా — స్కరునిమతియు।
గణుతికెక్కినసుకవిపుం — గవులఁదలఁతు॥ ౫॥

వ. అనియిష్టదేవతాప్రార్థనంబును వాణీగణేశ్వరస్తవంబునుసుకవిజనస్మరణంబును మహాకవివర్ణనంబును గావించి॥ ౬॥

సీ. కౌండిన్యగోత్రవి — ఖ్యాతుఁడకూచిమం,
చ్యన్వయాంభోధినీ — హారకరుఁడ।
గంగనమంత్రిశే — ఖరునకుఁబరమపా,
వనియగులచ్చమాం — బకునుసుతుఁడ।
వెరవొప్పరుక్మిణీ—పరిణయంబునుసింహా,
శైలమాహాత్మ్యంబు- నీలపెండ్లి।
కథయునురాజశే- ఖరవిలాసమునచ్చ,
తెనుఁగురామాయణం- బును మొదలగు।

గీ. కృతులురచియించిపార్వతీ- పతికిభక్తి।
తోడనప్పనమొసఁగిన- వాఁడఁగండ।
రాజపురసంస్థితుఁడఁగడుఁ- బ్రోడ నేను।
దిమ్మకవిచంద్రుఁడనుజగ- ద్వినుతయశుఁడ॥ ౭॥

క. జగదుపకారార్థముగాఁ
దగలక్షణలక్ష్యములవి- తర్కించిబుధుల్
పొగడఁగఁగృతిఁజేసెద నెర
వగులక్షణసారసంగ్ర- హాహ్వయమొనరన్॥ ౮॥

గీ. తెలుఁగునకుమున్నులక్షణం- బులుమహాక
వీశ్వరులుపెక్కురచియించి- యుడిరిఁకేల
పూర్వవలెనన్నఁబ్రౌఢిమ- గాఅకునాకుఁ
దెలిసినతెఱంగునొకకొంత- తేటపఱుతు॥ ౯॥

క. నన్నయభట్టాదులుకృతు
లన్నిలిపినలక్ష్యములను- లక్షణములుయు
క్తిన్నిమకికృతియొనర్చెదు
మున్నగనాంధ్రంబుచంద- మున్నవరింతున్॥ ౧౦॥

క. కరతలధృతసారంగా
చిరతరకరుణాంతరంగ- సింహనిషంగా
కరిదైతేయవిభంగా
సురతరగోరాడ్తురంగ- కుక్కుటలింగా॥ ౧౧॥

వ. అవధరింపుము. ౧౨॥

గీ. ధాత్రిపైతత్సమంబును- దద్భవంబు
నచ్చతెనుఁగును దేశ్యగ్రా- మ్యంబునాఁగఁ
దెల్లమగునైదు తెలుఁగులఁ- దెనుఁగుబాస
దనరుఁదద్విధమెఱిఁగింతు- వినుము హేశ॥ ౧౩॥

గీ. సాఁకేనంగపాకియనంగ- సుసంకేనంగ
సుఖవాఁగిసంబయునను హే- శ్వరియనంగఁ

గర్తయనభర్తయనఁగసం- హర్తయనఁగఁ।
దత్సమంబులుచెల్లుభూ- ధరనిశాంత॥ ౧౪॥

ఆ. సవితసవితృఁడనఁగఁ- జనువిధాతవిధాతృఁ।
డనఁగనొప్పునాత్మ- యాత్ముఁడనఁగఁ।
గృతులఁదత్సమములు- వితతంబులగుచుండు।
ధనదమిత్రచారు- ధవళగాత్ర॥ ౧౫॥

## సవితృఁడనుటకు.

క. సమరంబునభటులుగడున్।
శ్రమమొందితమనుగవిసరి-నంగానిసము।
ద్యమ సంరంభుఁడుగవ్వడి।
సమయంబనితోఁగినట్లు-సవితృఁడుగ్రుంకెన్॥ ౧౬॥

"విరాటపర్వము."

## విధాతృఁడనుటకు.

గీ. అతనికీర్తిప్రతాపంబు- లవనిఁగలుగ।
నేలయివియంచుమదిలోన- నెపుడుదలఁచు।
నపుడుపరివేషమిషమున- నబ్జసూర్య।
మండలముల విధాతృండు-గుండలించు॥ ౧౭॥

"నైషధము."

గీ. హా!యుధిష్ఠురుఁడెచ్చట- నడఁగియున్న।
వాఁడొభీమునిపార్థుని- వర్తనంబు।

లెయ్యెషల నేమిచందంబు- లయ్యెనోక।
టా! విధాత్రండ! కవలెందు- డాగిరొాక్రా॥ ౧౮॥

"విరాటపర్వము."

క. అలరఁగ భూదివ్ శబ్దం।
బులు భువి దివియనఁగఁ బరగు- ముక్పదమునకున్।
జలముక్కులు రైనాపద।
ములురోనావలగుఁగ్రతులఁ- బుర దైత్యహరా॥ ౧౯॥

క. హనుమద్భగవత్పదములు।
పనివడి హనుమంతుఁడనఁగ- భగవంతుఁడనన్।
హనుమానుఁడు భగవానుఁడు।
ననుచుఁ బ్రయోగింపఁ జెల్లు- నంబరవసనా॥ ౨౦॥

సీ. భుక్పదమునకు భూ- భుజులు భూభుక్కులు,
వాక్పదంబునకగు- వాకు వాక్కు।
జిత్పదంబునకింద్ర- జిత్తింద్రజిత్తుండు,
విత్పదంబునకగు- వేదవిదుఁడు।
ద్విట్పదంబునకు వి- ద్విషుఁడనం జెల్లు భూ,
భృత్పదంబునకు భూ- భృత్తులయ్యె।
రాట్పదంబునకును- రాట్టగుమఱియును,
రాజపదంబొప్పు- రాజనంగ।
గీ. దనరు విద్వత్పదంబు వి- ద్వాంసుఁడనఁగ।
నప్పకుచ్ఛబ్దములకిల- నప్పులనుగ।
కుప్పులనఁదగు దిక్పదం- బొప్పుచుండు।
దిక్కులన దిశలనఁగను- ద్రిపుర వైరి॥ ౨౧॥

సీ. శ్రేయోమనోయశ— స్తేజఃపదంబుల,
కొనరంగ శ్రేయము— మనముయశము।
తేజమునాఁగవ— ఱెల్లనుమఱియు శ్రే,
యస్సుమనస్సుయ— శస్సునాఁగఁ।
దేజస్సనఁగనొప్పు— నోజఃపయోంభస్స,
రశ్శబ్దములకుఁ జే— రదుమువర్ణ।
మనయనోజస్సుప— యస్సునంభస్సుస,
రస్సనఁదనరుబూ— ర్శబ్దమునకు।

గీ. పురముకిమ్శబ్దమునకును— బొసఁగఁగిమ్ము।
జగమనంగజగత్తనఁ— దగుజగత్ప।
దంబునకునిట్లువిలసిల్లుఁ— దత్సమములు।
కుంభిదైతేయమదనాశ— కుక్కుటేశ॥ ౨౨॥

సీ. వరధనభుజంగకీరశా— క్వరపదములు।
వనముధనముభుజంగము— నొనరగీర।
మునుమఱియుశాక్వరమునన— దనరుచుండు।
దురితభయనాశరజతభూ— ధరనివేశ॥ ౨౩॥

క. దూతపదముస్త్రీలింగము।
రీతింబుంలింగమట్లు— గృతులందనర్చున్।
దూతయనదూతుఁడనఁగా।
భూతేశమహేశనిఖిల— భువనాధీశా॥ ౨౪॥

## దూతయనుటకు.

సీ. నిత్యసత్యవ్రత-నిషధేశనీవుమా,
కమరంగదూతవై-యభిమతంబు... ... ౨౫॥

"అరణ్యపర్వము."

వ. మఱియును. ౨౬॥

ఉ. దైన్యముదక్కి-దూతయుచి— తంబుగఁబొందున్న పాలుపాలురా।
జన్యవరుండుధర్మజుఁడు— సమ్మతివేడెడునన్నలోకసా।
మాన్య... ... ... ... ౨౭॥

"ఉద్యోగపర్వము."

## దూతుఁడనుటకు.

క. తనకడకువచ్చి మ్రొగి మో।
డనిహాఁడగుమాతపల్కు— టకుఁగోపింపన్।
జనదుజననాథునకుదూ।
తునిఁజంపుటనరకమాట— ధ్రువమనిరార్యుల్॥ ౨౮॥

"శాంతిపర్వము."

ముద్దరాజురామన్నకవిజన సంజీవినియందుదూత యనేకానిమూ
తుఁడనిలేదనెనుగానిరెండునుగలవు.

వ. ఇదితత్సమప్రకారంబింకఁదద్భవప్రకారంబెఱింగించెద. ౨౯॥

సీ. అఘుఁడమగ్నిడయాజ్ఞ— యానకుజ్జుఁడుగుజ్జు,
భంగంబుబన్నంబు— పాథపోలిక।
విఘ్నండువెన్నుండు— వీర్యంబుబీరంబు,
పుస్తంబుపొత్తంబు— భూతిబూది।
గుణములుగొనములు— కులముకొలమగు,
బృందంబుబిందంబు— పృథివిపుడమి।
సంజ్ఞకుసన్నయ— శంబునకునసంబు,
తాంబూలమునకును— దమ్మలంబు।

గీ. స్నిగ్ధమునకునునిద్దంబు— శ్రీకిసిరియుఁ,
జంద్రమశ్శబ్దమునకును— జందమామ।
పీఠశబ్దంబునకుఁబీట— పేర్మినిట్లు।
తద్భవంబులుచెల్లుభూ— తలశతాంగ॥ ౩౦॥

సీ. వినయకారమునకుఁ— దెనుఁగునఁదద్భవం,
బైజకారమునిల్చు— ననువుమీఱ।
యజ్ఞంబుజన్నంబు— యత్నంబుజతనంబు।
యంత్రంబుజంత్రంబు— యముఁడుజముఁడు।
జవ్వనియువతికి— జక్కులౌయక్షులు,
యోధులుజోదులు— యోగిజోగి।
యాత్రకుజాతర— యయ్యెశయ్యకుసజ్జ,
కార్యశబ్దమునకుఁ— గర్జమయ్యె।

గీ. నిట్టులాద్యంతములకొన్ని— యెడలఁజెల్లు।
చుండుఁబూర్వకవీంద్రప్ర— యోగసరణిఁ।
జిరకృపాపాంగకరతలాం- చితకురంగ।
కాశధవళాంగశ్రీకుక్కు- టేశలింగ॥ ౩౧॥

క. దోసమురోసమువేసము।
బాసలుతోసంబునంచుఁ- బలుకఁగవలయున్।
భాసురగతిఁగృతులంబల।
శాసకపూజితపదాబ్జ- పాలకునరయన్॥ ౩౨॥

సంతోసమనుటకు.

ఉ. శ్రీసతికిన్మురారికిని— సేసలువెట్టినపెండ్లిపెద్దల।
బ్జాసనుఁడంబుజోదరము- నందుజనించిననాఁడుచేరియు।

ల్లాసముపల్లవింపనుప- లాలనఁజేసినయెమ్మెలెల్లసం।
తోసమునన్మకుందుసయి- దోఢులుతత్పరిపుణ్యభామినుల్॥ ౩౩॥

"నృసింహపురాణము,"

గీ. సరవితోశబ్దమధ్యావ- సానములను।
క్షాకుద్విత్వకకారంబు- గదిసినిలుచు।
నాక్షకారంబుతోడహ- ల్లంబె నేని।
రాదుద్విత్వకకారంబు- రాజభూష॥ ౩౪॥

గీ. బుక్షమునకురిక్క- యక్షులుజక్కులు।
పక్షిపక్కియయ్యె- లాక్షలక్క।
యక్షరమునకరయ- నక్కరంబగుమఱి।
లక్ష్మిలచ్చియగుని- లాశతాంగ॥ ౩౫॥

ఆ. శిఖయుముఖమునసఁగఁ—జెలఁగుశబ్దములను।
సిగయుసికయుమఱియు—మొగముమొకము।
నాఁగఁగృతులఁజెల్లు- నాగేంద్రకేయూర।
దురితదూరపీత- పురవిహార॥ ౩౬॥

## సిగయనుటకు.

క. సిగసంపెగపూలాసపరి।
వగకస్తురినామమొలపు-వలెవాలొరా.. ౩౭॥

"విజయవిలాసము."

## సికయనుటకు.

సీ. వనితయొక్కతెధూప—వాసనయొడఁగూర్చి,
నొకకొమ్మవిరిదండ—సికనుజుట్టె।

"రామాభ్యుదయము."

సీ. ఒకయింతయొుఱగిన—సికమీఁదముడిపువ్వు,
మెత్తులువలయుతా—యెతులఁజుట్టి। ౩౯॥

"చంద్రభానుచరిత్ర."

## మొగమనుటకు.

సీ. అలచెంచొావలవిందు—చెలువెందువెలిజెందు,
మొగమునకొకవింత—జిగిదొలంకె। ౪౦॥

"పారిజాతాపహరణము"

సీ పురుషునీగికిస్వల్ప—మునసెసంతోషింతు,
మొగమెత్తనేరవు—మగనియెదుట। ౪౧॥

"కాశీఖండము."

క. సగరసుతులట్టుజగముల।
గొగిబాధలుసేయుచున్న—నోడిమరుత్పు।
న్నగవరులరగిరివాలుగు।
మొగములుగలవేల్పుకడకు—మునిసంఘముతోన్॥ ౪౨॥

"భారతము-అరణ్యపర్వము."

## మొకమనుటకు.

చ. వికవికనవ్వియక్క—పట—విప్రకుమారుఁడుమేలులెస్సవా।
నికినయిరాగబంధమున—నిల్పెమదిందరలాయతాక్షిమీ।
సకియవివాహవేళఁబుర—శాసనుపాణిఁబరిగ్రహించుచో।
మొకమునబుస్సురంచునహి-మోగినసెట్లుభయంబునొందునో॥౪౩

"శ్రీనాథునిహరివిలాసము."

క. ఒకమాటచిక్కొ—రలపా।
నకమాచనుసొరుసోమ—నసకందుకమా।
త్ర్యకమాయానాతుకమా।
నికమామొకమాసరోజినీరిపురకమా॥ ౪౪॥

"బహులాస్యచరిత్ర."

క. మొకమెఱుకగలదుగద వే।
మకరాంకునియనుగుమేన—మామకునీకున్।
జికమకలు సేయవలదను।
మకటా! మేడపయికేగి—నపుడైనచెలీ॥ ౪౫॥

"విజయవిలాసము."

## లక్షణము.

ఆ. ఇలశవర్ణమునకుఁ—దెలుఁగులయందుస।
కారమొదవునొక్క—కడలదాని।
నేత్వమెక్కుచుండు—నిందుకళాధర।
భుజఁగహారపీఠ—పురవిహార॥ ౪౬॥

ఆ. శంఖమునకుసంకు—శాణంబునకుసాన।
శయ్యయనెడుచోట—సజ్జసెజ్జ।
శల్యఁడనెడుచోటఁ—జర్చింపసెల్లుఁడు।
శక్తిసత్తియయ్యెఁ—జంద్రజూట॥ ౪౭॥

## సెజ్జయనుటకు.

ఆ. సెజ్జయందుమేను—సేర్చియర్జునకార్య।
చింతపలుకకుండి—కొంతవడికిఁ।
బవ్వళించియున్న—పాలకజలశాయి।

దారుకుండుగొలువ—నూరకుండె॥ ౪౭॥

"ద్రోణపర్వము."

ఆ. చెట్టయొడసిపట్టి—సెజ్జకుఁదివియుచో।
నడుగుబిగ్గఁద్రొక్కి — యతివయపుడు।
కూర్మవిభునిమీఁదఁ—గొనయమెక్కించుచో।
నల్లవంగుమరుని—విల్లుఁబోలె॥ ౪౮॥

"కవికర్ణరసాయనము."

సీ. శేషపన్నగరాజు—సెజ్జగానాతఁడు,
వాల్చినాఁడీతఁడు—దాల్చినాఁడు। ౪౯॥

"కవిలోకబ్రహ్మశివజ్ఞానదీపిక."

సీ. సెజ్జపైఁబఱచిన—చేమంతిరేకులు,
కలయనిందీవర—దళములయ్యె। ౫౦॥

"జక్కనసాహసాంకము."

## సజ్జయనుటకు.

చ. తళుకుపసిండియోవరలు—దంతపుఁబావడలర్చనాగృహం।
బులుగుడినీరుమేడలును—భోజనశాలలుగంపుటోడుబి।
య్యలుగరిడీల్సుశీతలశి—లాతలముల్భవనేశ్వరంబులు।
జ్వలజలయంత్రధామములు—సజ్జలుదాటిధరావతీర్ణనై॥ ౫౧॥

"వసుచరిత్ర."

సీ. ఉండునేపీటమా—ర్కండేయమునిరాజు,
సజ్జలింగమనంగ—శాసనుండు। ౫౨॥

"కాశీఖండము."

## సెల్లుఁడనుటకు.

ఉ. వెరవునులావుఁజేవయును—వీరలకారయనొక్కరూపుసు।
స్థిరభుజశక్తిధర్మజుఁడు—సెల్లునిరూపడగించియివ్వసుం।
ధరగొనునొక్కనేడితని—దాసమయించిసమస్తమేదినీ।
శ్వరుఁడుగఁజేయనోపునొకొ—శల్యుఁడు గౌరవరాజనందనున్॥

"శల్యపర్వము."

ఆ. సెల్లుఁడట్టులనేలఁ—ద్రెళ్ళిచెచ్చెరలేచి।
యొడలుదుడుచుకొనుచు—నొయ్యనరిగె-
హాన్నిఁజూచినడుచు—మానుగావిప్రులు।
భూరిసత్త్వభీముఁ—బొగడిరోలి॥ ౫౪॥

"ద్రోణపర్వము."

క. నృపనీవుమదీయంబగు।
జపముఫలంబడిగితేని—సమ్మతినీగా।
విపరీతఫణితులాడిన।
సెపియింతుంజుమ్మియెఱుఁగఁ—జెప్పితినీకున్॥ ౫౫॥

"శాంతిపర్వము."

## లక్షణము.

క. ఓలికచటతపవర్గల।
నాలవయక్కరము లెల్ల—నవికబ్బములన్।
గ్రాలుచునుండునుమూఁడవ।
వ్రాలైరండవవిమొదలి—వ్రాలగుశర్వా॥ ౫౬॥

## చతుర్థవర్ణములు తృతీయవర్ణములగుటకు.

శా. ఏడక్షోహిణులెన్నఁబాండవబలం—బేకాదశాక్షోహిణుల్।

రూడిన్ గౌరవసైన్యమీయుభయమున్—రోషాహతాన్యోన్యమై।
యీడన్బోవకపీఁకమైఁబోడువఁగా—నేపారుఘోరాజిన।
ల్లాడెన్ధాత్రిశమంతపంచకమునం—దష్టాదశాహంబులన్॥ ౫౭॥

"ఆదిపర్వము."

ఉ. జాదురజాదురంచుమృదు—చర్చలుగీతులువారుణీరసా।
స్వాదమదాతిరేకమునఁ—జంద్రికగాయఁగదక్షవాటిలో।
వీదులవీదులంగనక—వీణలుమీటులుపాడిరచ్చరల్।
మోదమెలర్పఁగాభువన—మోహనవిగ్రహుభీమనాథునిన్॥ ౫౮॥

"శ్రీనాథునిభీమఖండము."

ఉ. బీదశచీవిభుండుదితి—బిడ్డలవార్యులువారుపల్మఱున్।
బాదలుపెట్టఁగాఁజెఱలు—బట్టఁగనుండుటభారమంచురం।
భాదిమరున్నివానలస—దప్సరసల్చనుదెంచివచ్చిరో।
నాదరఫుల్లపద్మవన—నవ్విహరింపుదురప్సరంబునన్॥ ౫౯॥

"అంగరబసయ్యయిందుమతీకల్యాణము."

క. కాదేనిబిరుదులాడక।
సాదులమైవినయమొప్పఁ—జనికురునాథుం।
డేదిపనిచినంజేసిద।
యాదృష్టినతండుచూచు—నట్లుండఁదగున్॥ ౬౦॥

"కర్ణపర్వము."

క. విదురుఁడుతండ్రియుఁదనకున్।
బదివేల్విధములనుజెప్పఁ—బాటింపకదు।
ర్మదమునఁదగియెడుబుద్ధులు।
విదిమూడినమర్త్యుఁడేల—వినునుచితోక్తుల్॥ ౬౧॥

"స్త్రీపర్వము."

## ద్వితీయవర్ణములు ప్రథమవర్ణములగుటకు.


క. అతఁడుమతిఁ తీర్థయాత్రా
వ్రతవశమున వచ్చె మాపు—రంబు తెలియఁగాఁ
గతలుగ మా సంసార
స్థితులన్నియుఁ జెప్పనేమి—సెప్పదునబలా॥ ౬౨॥

"మనుచరిత్ర."

శా. ఒచ్చెంబింతయులేక హంసనడతో— నొయ్యారముం జూపుచుం
బచ్చల్లాపినకీల్కడెంపునగతో—బాగైన నెమ్మోముతో
నచ్చెంబైనమడుంగుఁగట్టిచెలితో—నామాటలేచెప్పుచున్
వచ్చెంబోకుచకుంభముల్ గదలఁగా—వామాక్షి దానీళ్ళకున్ ॥ ౬౩

"శ్రీనాథునివీధినాటకము."

కడమయన్నిటికినీలాగున నె తెలిసికొనునది. ఇది తద్భవప్రకారంబింక నచ్చతెనుంగుం జెప్పెద.



# అచ్చతెనుంగుప్రకరణము.

క. సూరిజనుల్లోకవ్యవ|
హారంబగుబాసదేశ్య—మండ్రిదియొహితం|
బారఁగనచ్చతెనుంగని|
యారూఢిగఁగొందఱందు—రగజాధీశా|| ౧||

గీ. తగిలివర్ణంబులెక్కు—వతక్కువలుగ|
నియమమెడలించిపల్కు—నవియెతలంప|
గ్రామ్యమగుచుండెనోరులదె—గడెడుచోట్లఁ|
జెప్పఁదగునదికలధౌత—శిఖరిసదన|| ౨||

ఆ. ప్రాకటముగఁగృతుల—నాకడనీకడ|
యనుచుఁబల్కుచోట—నాడనీడ|
యనినవర్ణలోప—మగుఫలములకుష|
లాలనంగ హెచ్చు—నీలకంఠ|| ౩||

¶ ఇటువంటి గ్రామ్య పదంబులయినను సుశబ్దంబులగుటకుదాహరణ మహాకవిప్రయోగము.

చ. అసమునమీఁదెఱుంగకమ—హోగ్రగహావృత్తిఁగడంగిచెచ్చెరం|
బసులనుగాయఁగాఁజనియె—బోఁడుగౌరవసేనయేడయొం|
టిసనుటయేడ నాకిదిక—డిందివిచారముపుట్టెసైన్యమున్|
వెసఁజనితోడుగావలయు—వేగమెషంపుడుచాలునట్లుగన్|| ౪||

'విరాటపర్వము.''

చ. అనిమదిమెచ్చియొచ్చుమొక— యందునులేనిమనోహరాంగముల్|
గనుఁగొనిమానికావ్రతముఁ—గైకొనియుండెడినన్నునేలతో|
డొక్కొనియిటఁదెచ్చెనీవెడగు—కోమలిభూజగమేడమారుతా|

శనజగ మేడ నెంత ఘన—సాహసమింతులకంచు నెంచుచుణ్ ॥౫॥

"విజయవిలాసము"

సీ. ఏడఁబోయెనొ గదా—పేడలోమంజిష్ఠ,
పెనుబండుగ గందు బైఁ బెట్టఁ జాల। ౬॥

"కాశీఖండము."

## వర్ణాధిక్యమగుటకు

సీ. రమణులార పలాలు—రాల్చినకీరపో,
తములప్రాణాలకుఁ—దప్పినారు॥ ౭॥

"వరాహపురాణము."

శా. తల్లీయిన్ని దినాలకేనియు సుభా—ధారాలవస్యందిరైయె।
యుల్లంబుం దనియింపఁ జేయు పలు-కెట్లో వింటినిప్పిటిలోఁ।
బెల్లాకొన్న కతాన నేనొకడ నే-భిక్షానకున్వత్తునో।
యెల్లణ్ శిష్యులఁ గొంచువత్తునొ నిజం-బేర్పాటుగాఁ బల్కు—మా॥ ౮॥

"భీమఖండము."

ఫలములకు ఫలాలును దినములకు దినాలును నివి వర్ణాధిక్యములు.

## లక్షణము.

క. మల్లెయులం జెయుగ ద్దయు।
నొల్లెయునను పగిదిపలుకు-లొప్ప వటంచుం।
బొల్లెనుమారయ కేతన।
తెల్లంబుగనవియుఁ గలవు-త్రిపురారాతీ॥ ౯॥

## మల్లెయనుటకు.

దగడ. దంతేమిటికిఁ గొ-బ్బంతే మల్లెల।

వంతులకాసే-వంతులచెల్లెలు॥ ... ౧౦॥

"యయాతిచరిత్ర."

రగడ. మాలమాలలమల్లెలెంతటి-మోహమోహరిణాక్షిడాచితి।
యేలయేలకిపొదలువెదకెద-వింతవింతలెయెందుఁజూచితి॥

"వసుచరిత్ర."

గీ. మెండుమీఱినపగటిపే-రెండదాకి।
యొల్లఁబోయినపెన్బొండు-మల్లెపొదల॥ ... ౧౨॥

"ఆముక్తమాల్యద."

## లంజెయనుటకు.

క. అంజెదవుగాకననుచెం।
తంజేరఁగనీకయెంత-తగ్గనమిరియా।
లుంజోన్నలుసరిగానే।
లంజెతనమునందుకొమరు-లంగెలువనొకో॥ ౧౩॥

"నాచనసోమునివసంతవిలాసము."

ఆ. లంజెతల్లులనఁగ-లక్షింపఁగానిట్టి।
కట్టడులనునలువ-కరుణలేక।
బొతిమాలినట్టి-పతుకులనిడుపఁగాఁ।
జేసివిటులగోడు-వోసికొనియె॥ ౧౪॥

"కవికర్ణరసాయనము."

## గద్దెయనుటకు.

గీ. చందిరికాపొందుకాశేయ-శాటియైన।
యతనుజగజంపుగొడుగెవ్వఁ-డవ్విభుండు।

పెద్దగాలంబుముత్యాల-గద్దెయెక్కి।
వసుధఁబాలించు నేకోష్ణ-వారణముగ॥ ౧౫॥

"కాశీఖండము."

## ఒల్లెయనుటకు.

గీ. నారికేళాసవపుఁదీపు-టూరుపాలయ।
వలిపెయొంటొల్లెతో నుర-స్థలులఁగూరు।
ప్రియలఁదేవులతో నెచ్చ-రించికలసి।
రెలమిధన్యులపరపువె-న్నెలబయళ్ళ॥ ౧౬॥

"ఆముక్తమాల్యద."

సూ॥ ఏదంతతాచనామ్నామన్యతరస్యామియాంతానాం॥
అనిశబ్దశాసన సూత్రమున్నదిగనుక మల్లె, లంజె, గద్దె, ఒల్లె
యనియనవచ్చును.

## లక్షణము.

ఆ. చనియెఁగనియెఁగొనియె-ననుటకుఁజనెఁగనెఁ।
గొనెనటంచుఁజెప్పఁ-గూడదనుచుఁ।
బలికెనూత్నదండి-పరికింపనివియును।
గలవుకృతులశిశిర-కరవతంస॥ ౧౭॥

## చనెననుటకు.

క. అవిమందోదరిదెల్పిన।
విని దైత్యుఁడుసిగ్గునొంది-వెలఁదియుఁదానుం।
జనెనభ్యంతరమునకుఁ।

మనమునజయకాంక్షమిగుల-మల్లడిగొనఁగన్॥ ౧౮॥

"భాస్కరరామాయణము."

చ. మగఁటిమిఁజంద్రుఁడుద్ధురక-మట్టినవామపదాంబుజంబునై।
నిగళమునన్సురాసురల-నించినయందియఘుల్ఘుళ్ళనం।
బొగడలుబొండుమల్లియలు-పొన్నలుపొగడనెల్లియంబున।
న్నిగిడిచివీరభద్రుఁడుచ-నెన్శశిమౌళిసమీపభూమికిన్॥ ౧౯॥

"భీమఖండము."

ఉ. భీమునిజానుదేశముల-భీషణవాయువులుప్పతిల్లసం।
గ్రామతలంబునన్విసరఁ-గాఁజతురంగసమస్తసైనిక।
స్తోమమునభ్రమండలము-తోనొరయంజనెబొందితోడను।
త్రాముని వీటికేగెడువి-ధంబునదివ్యులుచోద్యమందఁగన్॥ ౨౦॥

"జైమినిభారతము."

## కనెననుటకు.

క. వనకన్యకయఁటనేనఁట।
వనమునగాంధర్వమునవి-వాహంబఁటనం।
దనుఁగనెనఁటమఱచితివఁట।
వినఁగూడునెయిట్టిభంగి-విపరీతోక్తుల్॥ ౨౧॥

"ఆదిపర్వము."

ఉ. అంతసుమిత్రయుంగనెన-నంతవిలాసులధర్మశాస్త్రసి।
ద్ధాంతరహస్యకోవిదుల- ... ... ౨౨॥

"రామాభ్యుదయము."

గీ. సవతికద్రువశేషత-క్షకులు మొదలు।
గాఁగ వేవురుభుజగపుం-గవులఁ గాంచె।
నండములరెంటిఁగలధా-త గండశైల।
సన్నిభంబులఁగనెఁబుణ్య-సాధ్వివినత॥ ౨౩॥

"కాశీఖండము."

## కొనెననుటకు.


మ. అసమస్థేమకిరీటిపాశుపతదీ-క్షారంభముంగైకొనెన్॥ ౨౪॥

"హరివిలాసము."

ఉ. పూనిముకుందునాజ్ఞకను-బొమ్మనెగాంచియజాండభాండముల్।
వానను మీఁదఁబోవనడ-వంగొనెఁదన్ననగ్రనిశ్చల।
త్వానుచలత్వనిష్ఠలెస-మస్తజగంబులజాడ్యచేతనల్।
గానుతికెక్కుసైన్యపతి-కాంచనవేత్రమునాశ్రయించెదన్।౨౫॥

"ఆముక్తమాల్యద."

ఇదిపంచవిధాంధ్రలక్షణంబింక తద్వర్ణప్రకారంబుఁ జెప్పెద.



# వర్ణప్రకరణము.

సీ. అఇఉలుఏఓలు-నవిదీర్ఘసహితంబు,
ఐఔలుకగచజ-లరయటడణ।
తదనలుపబమలు-దగ యరలవసహ,
ళఱలును దెనుఁగున-వఱలుఁగాని।
తక్కినవర్ణముల్-దగులవుపదముల,
మొదలవాకుత్వోత్వ-ములుగలుగవు।
లేదెయ్యెడలనుశ-బ్దాదియకారంబు,
వచ్చునచ్చులతుది-యచ్చునకది।
గీ. తుదల క్రియదక్క నేత్వమెం-దులనుదాని।
కెనయ నేరదుసత్కవు-లిటులెఱింగి।
కావ్యములుగూర్పవలయువి-ఖ్యాతిమీఱ।
నిభదనుజభంగకుక్కుటా-ధీశలింగ॥ ౧॥

సూ॥ వికృతిపదాదౌ ప్రథమాంతస్థతృతీయానునాసికా
న స్తః। కృతిరపిన స్తఉదోతౌ దంతోష్ఠభవస్య వికృ
శబ్దాదౌ॥

¶ అనిశబ్దశాసనుఁడు చెప్పినాఁడుగనుక వకారమున కుత్వోత్వములును యకారమును దెనుఁగునఁ బదాదినిలేవు.

## లక్షణము.

క. శాలూలుచారుశేవయు।

వాలాయంబుగఁదెనుంగు-బ్రాలయ్యెఁగృతుల్।
గ్రాలుచునుండునుదొడ్డగు।
వ్రాలైదేశ్యంబులగుట-వలశమహేశా॥ ౨॥

సీ. జాణరాణువరాణ-గాణపిన్నాణంబు,
కాణాచియనెడుదీ-ర్ఘములమీఁదఁ।
గానిహ్రస్వములణా-గలుగదురవణము,
రమణయతక్కు-నాంధ్రములయందుఁ।
బడఁతుకమడఁతుక-యడఁకువయడఁచుట,
కడఁగుటతోడఁగుట-పోడఁకకడఁక।
పడుఁకులువడఁకుట-వెడఁగునుమడుఁగును,
దోడఁకున కడిఁదియు-వెడఁదబెడఁద।

గీ. యనఁగఁబరగెడుపదములు-నర్థబిందు।
యుతములైనడకారము-లొనరియుండు।
కనకశైలేంద్రకోదండ-కమలజాండ।
భాండసంఘాతపూరిత-పటుపిచండ॥ ౩॥

## లక్షణము.

క. సిద్ధముసాధ్యముననఁగఁబ్ర।
సిద్ధములైయిరుదెరగులఁ-జెల్లునుగృతులం।
దిద్ధరణిననుస్వారము।
లుద్ధతరిపుదర్పహరణ-యురగాభరణా॥ ౪॥

ఆ. చందమందమనెడు-సహజబిందువులుసి।
ద్ధంబులగునొయార-పుంబడంతి।
యననకారమునకు-నాదేశమైవచ్చు।
నవియెసాధ్యములుసు-రాద్రిచాప॥ ౫॥

క. అఱసున్న లోఁదవునిడుదల।
నెఱసున్న లెగద్యములను-నిలుచుఁగృతులలో।
నఱసున్నలు నెఱసున్నలు।
గుఱుచలపైగలిగియుండుఁ-గుక్కుటలింగా॥ ౬॥

సీ. కొంటిమితింటిమి-వింటివికంటివి,
మనిరనిరనెడుతి-ఙ్మధ్యములను।
గూర్చియన్న ద్వితీయ-కును శేషషష్ఠికి,
వనముధనమ్మను-ప్రథమలందు।
నౌరయోహొహోయను-నద్భుతార్థములన,
క్కటయయోయనివగ-చుటలనించు।
కరవంతయనియెడు-కడలబహ్వామజ్ఝ,
యనుప్రశంసనములఁ-జనిహరించి।

గీ. యనెడిచో మిన్నకూరక-యనెడుచోట।
నప్పుడిపుడనుచోనిన్నె-యనెడిచోట।
నరిగెనటయనుచో నేమి-యనెడుచోట।
మొదలుగాఁబైనకారంబు-లొదవవీశ॥ ౭॥

క. కళలనదగునివిమఱియుమి।
గిలినపదంబులుద్రుతప్ర-కృతులనఁబరగుణా।
లలిఁబొల్లునకారముపై:।
గలిగివసించుటనుగృతుల-గౌరీరమణా॥ ౮॥

ఇదిసంజ్ఞాప్రకరణంబింక సంధిప్రకరణంబెఱిఁగించెద.

# సంధిప్రకరణము.

సీ. ఆనతిచ్చుటయు మే-న త్తయే మయ్యెను,
మగనాలు పురటాలు-మగువలిండ్లు।
బండెద్దు పెండ్లాడి-బెండుంగరంబు పై,
డంబెలుచనకుంట-యలుబదాలు।
నూటొక్కటియుఁ దొమ్మ-నూటాలుపాలిండ్లు,
తండ్రేడిడియొంటొల్లె-దాసరయ్య।
యింకేమిటికిఁ బుట్టి-నిల్లురా వాకుమ,
లేమి వెళ్లెనుఁగు-ళోమటక్క।

గీ. యనఁగఁ బరగెడు నుడువుల-యందు సంధు
లెడఁగుఁ బొడముచునుండుని-ట్లాంధ్రకవుల
యనుమతంబున శైలక-న్యాపహృదీశ
దురితభయనాశపీఠికా-పురనివేశ॥ ౧॥

## 1 ఆనతిచ్చుట. ఇకారవికల్పసంధి.

సీ.గీ. తన్మి కేలుండఁ బెరకేలు-దండమిచ్చు।
తేములుచి పెడుతేఁజూపు-లేమతోడఁ।
దోలుదిడయుఁ దల్పు నిలునవ్వు-తోడఁగలర।
దాంధ్రజలజాక్షుఁడిట్లని-యానతిచ్చె॥ ౨॥

"అముద్రితగ్రంథ"

క. ఆదిత్యమరుద్వసుయు।
[illegible] దసుడిలుము సులుసంబు-జానసుఁగి నిమ।

కేదికరణీయమీశద।
యాదృష్టినిమమ్ముఁజూచి-యానతియీవే॥ ౩॥

"శాంతిపర్వము."

## 2 మేనత్తయనుట. అకారవికల్పసంధి.

సీ. గీ. గరగరనివాఁడునవ్వు మొ-గంబువాఁడు।
చూడఁగలవాఁడు మేలైన-సొబగువాఁడు।
వావిమేనత్తకొడుకుగా-వలయునాకు।
నర్జునుండుపరాక్రమో-పార్జనుండు॥ ౪॥

"విజయవిలాసము."

## 3 మేనయత్తయనుట.

ఉ. మంచిగమేనయత్తలుస-మాదరణంబడరంగఁబెట్టిపు।
త్తెంచినమంచికజ్జములు-తేనియనేతనుఁదోఁచితోఁచి॥ ౫॥

"హరవిలాసము.'

## 4 ఏమయ్యెననుట. ఇకారవికల్పసంధి.

గీ. అగ్నులేమయ్యెనొకొ-నిత్యంబులైన।
కృత్యములఁబాపిదైవంబ-కినుకనిట్లు॥ ౬॥

'మనుచరిత్ర.'

## 5 ఏమియయ్యెననుట.

చ. హరిహయుఁడేమియయ్యెనొక-దామదనానలతాపవేదనః ॥ ౭॥

"నైషధము."

## 6 మగనాలనుట. ఇకారవికల్పసంధి.

సీ. ఓర్మిమైనుప్పిడి-యుపవాసములనుండి,
మగనాలిసరిఁబోల్పఁ-దగదువిధవ॥ ౮॥

"కాశీఖండము."

## 7 మగనియాలనుట.

ఉ. ఆసమయంబునన్మగని-యాండ్రునుగన్యలునాకసాధ్విధా।
త్రీసురరాజవైశ్యలను-దేకువసేయకయెల్లచోట్లనున్॥ ౯॥

"ఉత్తరరామాయణము."

## 8 పురటాలనుట. ఇకారవికల్పసంధి.

క. పురుడీబోఁటికినిందిర।
పురుడంబికగాకయొరులు-పురుడేయనుచున్।
బురుటాలికిఁబదిదినములు।
పురుడుప్రవర్తించిరెలమిఁ-బుణ్యపుగరితల్॥ ౧౦॥

"భాగవతము."

## 9 పురిటియాలనుట.

సీ. పొదివితేఁగానక-పొత్తులలోపట్టఁ,
బోనాడుకొనినలేఁ-బురిటియాండ్రు॥ ౧౧॥

"రామాభ్యుదయము."

## 10 మగువలిండ్లనుట. అకారవికల్పసంధి.

సీ.గీ. వారికన్ననునీమహత్వంబు-ఘనమె।
పవనపర్ణాంబుభక్షులై-నవసియునుప।

కచ్చడాల్గట్టుకొనుముని-ముచ్చులెల్లఁ।
దామరసనేత్రలిండ్లబం-దాలుగారె॥ ౧౨॥

"మనుచరిత్ర,"

## 11 పెండ్లాడియనుట.

గీ. పాఱఁడొక్కఁడు పెండ్లైన-బాలదాను।
బాల్యమునవీసునను జెల్లు-బడెనిబుచ్చి।
కొనవతద్వ్యథ మెఱిఁగిత-జ్జనకుఁడలిగి।
తిట్టి వెడలి పొమ్మనుఁడు బా-ర్థివసుతుండు॥ ౧౩॥

"హరివంశము."

## 12 పెండ్లియాఁడియనుట.

ఉ. కోమలచారుమూర్తిపురు-కుత్సుఁడునర్మదఁ బెండ్లియాఁడడే॥ ౧౪॥

"విజయవిలాసము."

## 13 వెండుంగరంబనుట.

సీ. పంచాంగముష్టియుఁ-బాణిపవిత్రంబు,
నొకజుట్టువ్రేలివెం-డుంగరంబు। ౧౫॥

"శ్రీనాథునిహరివిలాసము."

## 14 రావియాకనుట. నిత్యసంధ్య నిత్యత్వమ్ము.

సీ. అలయలుఘణిపేచు-లభ్రంబుసుడిరావి,
యాకుసైకతములు-నంట్లుకోనలు॥ ౧౬॥

"రుక్మాంగదచరిత్ర."

## 15 వెల్లేనుఁగనుట. అకారవిశేషసంధి.

ఉ. సైనికులంతనంతరణ-సన్నహనంబెడలించిపాఱిరి।
స్నానయునచ్ఛలంబుమది-నాటుకొనంగఁగపాలమండలిన్।
దానమిళద్ద్విరేఫనిన-దంబులఘీంకృతులుల్లసిల్లవె।
ల్లేనుఁగుమీఁదడీకొలిపి-యింద్రుఁడుపేంద్రుఁడుసాధ్యులెక్కసన్॥

"పారిజాతాపహరణము."

వ. ఇటువలెనే కడమయన్నిఁటికినిఁ దెలిసికొనునది

### లక్షణము.

క. ఇమ్ముగశబ్దముతుదివ।
ర్ణమ్ముదరిన్వచ్చునచ్చు-నకుయాయొదవున్।
గొమ్ముగలహల్లుప్రథమాం।
తమ్మైననడంగునచ్చు-ధవళశరీరా॥

ఉదా. చ. హయరథదంతిసంతతని-రంతరదుర్దమలీలఁ బేర్చునే డి।
లయవిసిమూగినట్లుగుబ-లంబులతోఁ ద్రిగర్తులెంతయున్।
రయమునగోవులంబొదవ-రక్షకులాక్రాంతమొనర్చినారల్।
భయదమహాస్త్రశస్త్రపటు-పాతరయంబులదుర్నివారతన్॥

"విరాటపర్వము."

వ. కడమసులభము.

### లక్షణము.

క. ధరఁబ్రథమమధ్యమోత్తమ।
పురుషలబహువచనములను-బొదలెడునచ్చుల్।
బెరయుచునెడమయుచునుండున్।

గురుతరకరుణాంతరంగ-కుతుకి-టలింగా॥ ౨౦॥

## నిత్యమనుత్తమపురుషక్రియాస్వితః॥

¶ అనిబద్ధానుశాసనుఁడుసూత్రమును జెప్పినాఁడుగనుక నుత్తమపురుషగాక ప్రథమమధ్యమ పురుషక్రియలమీఁది యచ్చులు శ్లిష్టమౌట సిద్ధమే.

## 16 విడియుండుటకు బ్రథమపురుషకు.

తే.గీ. చంద్రమౌళిభరద్వాజ-సంయములును।
హంసపదియనునొకకిన్న-రాంగనయును।
నాప్రవాళోష్ఠిమగఁడు వే-ణీప్రియుండు।
సిద్ధిఁబొందిరియవిముక్త-సీమయందు॥ ౨౧॥

"కాశీఖండము."

మ. బలభిద్వహ్నిపరేతరాజవరుణుల్-పర్యుత్సుకత్వంబునం।
ధిలఁగూర్చుండిరియొండొరుంగదిసియ-ర్థిందత్ప్రదేశంబుల।
న్నలనాళీకమృణాలనాళలతికా-నవ్యప్రణాళీమిళ।
ల్లలనాలాపకథాసుధానుభవలీ-లాలోలచేతస్కులై॥ ౨౨॥

"నైషధము."

ఉ. కూడిరియొండొరుల్గొరసి-కుంతలకాంతులొసంగివీడుజో।
డాడిరిక్రేళ్ళు దాటిడుచు-నాళులతో వెలిదమ్మిధూళిగా॥ ౨౩॥

"రామాభ్యుదయము."

క. మనుజులలోపలఁ గర్మం।
బొనరుచు వారెల్ల దండ్యు-లో వారలలోఁ।
గనుఁగొనఁ గొంద ఱదండ్యులొ।
యనవుడు హరిభటులకని రి-య ప్పార్శ్వచరుల్॥ ౨౫॥

"కవులషష్ఠము."

మ. గురుభీష్మాదులు చూచుచుండ సభ మీ-కుం గీడు నాడట్లు మ।
ష్కరులై చేసిరి యంత చేసియును బ-శ్చాత్తాపముం బొందరో।
పరువారెన్నఁడు నట్టిచోటఁ గృపయున్-బంధుత్వముం దక్కె మీ।
వ్వరు గోపింపరె యాదురాత్మకుల గ-ర్వక్రౌర్యముల్ చూచినన్॥ ౨౬

"ఉద్యోగపర్వము."

ఉ, కొంచెము గాని జాంగకము-గుంచి ధరిత్రికి నెంత యెంతలం।
ఘించిన లేదు దంతిఁ బరి-కించు జనంబులు గొందరాత్మభా।
వించి రవంధ్య వింధ్య పృథి-వీధర ఘోరతరోదయంబుగా।
వించిరి యందుఁ గొందఱుత్రి-విక్రమ విక్రమ విస్మయస్మృతిన్॥ ౨౭

"కవికర్ణరసాయనము."

## 17 మధ్యమపురుషైకారమునకు వికల్పసంధి.

చ. అపలిచి నిల్వ వారిఁ గని-యంతక కింకరులెవ్వరయ్య మీ।
రిదె యమునాజ్ఞఁ ద్రోచితిరి-యెచ్చటనుండి టవచ్చినారలె।
య్యెది గతమడ్డు పెట్టుటకు-నెవ్వరివార లెఱుంగఁ జెప్పుడా।
యదితితనూజులో సురలొ-యక్షులొ సిద్ధులొ కాక సాధ్యులో॥

"కవులషష్ఠము."

## 18 ఉత్తమ పురుషకు. వికల్పసంధి.

క. విలువిద్య నొరులు నీక
గ్గలముగ లేకుండ నిన్నుఁ-గఱపుదు నని ము
న్వలికితిరి నాక కాదీ
త్రిలోకములకధికుఁ జూచి-తిమి యొక యెఱుకన్ ॥ ౨౮ ॥

"ఆదిపర్వము."

క. తలఁపఁగ రిపులకు నిమ్మగు
కొలఁది గడచి వచ్చితిమి య-కుంఠిత బాహా
బలము నెరపఁ దరి యయ్యెం
జలింపవలవ దింక మనకు-శత్రుల వలనన్ ॥ ౨౯ ॥

"విరాటపర్వము."

### లక్షణము.

గీ. కృతులఁ దద్ధర్మములఁ జెప్ప-క్రియల మీఁది
యచ్చునకు సంధి లేకుండు-నిచ్చలముగ
మను చునీశ్వరుఁ డనిపల్క-నొనరుఁ గాని
తగదు మనుచీశ్వరుం డన-నగనివేశ ॥ ౩౦ ॥

ఉదా. క. గంగానది గంగానది
గంగానది యనుచు భక్తిఁ-గడలుకొనంగా
గంగఁ గొని యాడు నాతఁడు
భంగించు నసంతఘోర-పాతకచయమున్ ॥ ౩౧ ॥

"కాశీఖండము.

వ. కొనియాడునాతఁడనియనవలెఁగానికొనియాడాతండనియనరాదు॥

## 20 లక్షణము.

గీ. వర్తమానార్థ విహితచు-వర్ణమునకుఁ।
గలిగియుండును లేకుండు-నలరసంధి।
నగుచరిగెనగుచునరిగె- నాఁగనిచ్చు।
చలరెనిచ్చుచునలరెనా- జలధితూణ॥ ౩౨॥

### ఉదాహరణ.

గీ. అనుచుదొలినుడియభిలాష- మెనయమూఁగి।
పలుకదరహాసనర్మగ-ర్భంబుగాఁగ।
నుత్తరముపల్లవశ్రేణి-కొసఁగుచలరు।
లమ్ముదురుపుష్పలావిక-లప్పురమున॥ ౩౩

"ఆముక్తమాల్యద"

గీ. హరునితోడవిరోధించి-యంధకుండు।
యుద్ధమొనరించుచొక్క-నాఁడోహటించి।
యజగవోన్ముక్తఘననిశి-తార్ధచంద్ర।
బాణనిర్భిన్నవక్షఃప్ర-పాతుఁడగుచు॥ ౩౪॥

"కాశీఖండము"

క. విమలస్ఫాటికహాటక।
రమణీయదరీనిరంత-రస్ఫీతనగం।
ద్రిముమాల్యవంతమునను।
త్తమచరితులుచూచుచరిగి-తద్విపినమునన్॥ ౩౫॥

"అరణ్యపర్వము"

సీ- కానలోఁ దారుమృ-గంబులకై వడి,
గైకొని యసమాస్త్ర-కర్మకలనఁ।
దనరు-చొక్క-పురాణ-మునిదంపతులు, ౩౬॥

"రాఘవపాండవీయము"

## 21 లక్షణము.

క. అదియను శబ్దము పైన।
చ్చొదవెడుచోఁ గలయు నెడయు-చుండును గృతులం।
దదియేటిక దేటికనన్।
విదితంబుగ సంధినిఖిల-విశ్వాధీశా॥ ౩౭॥

ఉ. దక్కను రాజ్యమంచు నక-టా యిటసోదర రాజ్యభాగ్యమీ।
వెక్కటి మ్రింగఁ జూచెదది-యేటికి దక్కను మీను లోలతన్।
గ్రక్కున నామిషంబు చవిఁ-గాలము మ్రింగినచాడ్పు సువ్వొయి।
ట్లుక్కువఁ డైననీకొడుకు-నుల్లమునందిటులోరయుండినన్॥ ౩౮॥

"ఉద్యోగపర్వము"

## ఇదేటికనుటకు.

ఉ. కొండగ నొండుచోటఁ బలెఁ-గొంకక బింకముతో నరుండు భీ।
ముండని మాటిమాటికిస-మున్నతి నెన్నఁడు కర్ణభీష్మకో।
దండగురుప్రతాపవిత-త ప్రధనోద్ధతి నొప్పమద్భుజో।
ద్దండత యించుకైన మది-దార్పవి దేమిటి నేర్పు చెప్పుమా॥ ౩౯॥

"రాఘవపాండవీయము"

## 22 లక్షణము.

ఆ॥ అనుచువినుచుకనుచు-ననువర్తమానార్థ।
పదనువర్ణమునకు-బరగులోప।
మొదవినిండుసున్న-లాదవునొక్కొక-కయెడ।
నంచువించుకంచు-ననమహేశా॥ ౮౦॥

### అనుచుననుటకు.

గీ. అనుచుఁదొలినుడియభిలాష-మెనయమూఁగి।
పలుకదరహాసనర్మగ-ర్భంబుగాఁగ॥ ౮౧॥

"ఆముక్తమాల్యద"

### అంచుకంచులనుటకు.

శా॥ అంచున్వేలుపుమించుబోఁడులుశుభో-దర్కంబుగాన్పించదీ।
వించన్వారిఁబ్రియానులాపములతో-వీడ్కొల్పిగోకర్ణభూ।
షాంచద్ధూర్జటిఁగొల్చిపశ్చిమసము-ద్రప్రాంతపుణ్యస్థలుల్।
గంచునొప్పెయిప్రభాసతీర్థమునవే-డ్కంగ్రీడిగ్రీడింపుచున్॥౮౨

"విజయవిలాసము"

క. కాంచనపక్షంబగురా।
యంచంగనుఁగొనినృపాలుఁ-డనురాగముతో।
వంచించిపట్టికొనియెద।
నంచుఁదలఁచెదైవఘటన-కనుకూలముగన్॥ ౮౩॥

"నైషధము"

## 23 లక్షణము.

గీ. ఒనరనపుడిప్పుడనుజప్పు-డనెడునుడుల।

నుండెడుపువర్ణశృంగంబు-లూడుపడఁబడును।
సరవినప్డునిప్డు-జప్డువనఁగఁ।
గోటికోటీందుసంకాశ-కుక్కుటేశ॥ ౪౪॥

## అప్డనుటకు.

ఉ. తుమ్మినయప్పుడుంబురము-త్రొవ్వఁజరించినయప్డు వారిపా।
నమ్మొనరించినప్పుడశ-నంబు భుజించినయప్డునవ్యవ।
స్త్రమ్మునధరించినప్డుదురి-తమ్ములుచూచినయప్డుపుణ్యకా।
ర్యమ్ములయప్డుహేయముల-నంటినయప్పుడువారువందగున్॥ ౪౫॥

## చప్డనుటకు.

గీ. మోసమోకముశాసమ్ము-ముద్దరాలు।
తారసడిసప్డులేకపా-తాళమునకు।
దానుగోడుకులునొకకొంత-దడసెనేని।
గుటిలపఱుపరెన్నపుబంట్లు-గుదెలవారు॥ ౪౬॥

"కాశీఖండము"

## 24 లక్షణము.

గీ. పదముమీఁదటియదియను-పదముమొదలి।
యత్వమడఁగుచుబోడము-చు-నలరసంధి।
నమ్మయదియున్నయదికాప-యదియనంగ।
నమ్మయద్ధియున్నదనకాప-దననుమేశ॥ ౪౭॥

ఉదా. ఆ. కర్ణుపలుకులోక-గర్హితుఁడగుద
సేనుచెయిదికంటె-శిఖియపోలె।

నడరినామనంబు-నతిదారుణక్రియ।
నేర్చుచున్న యదిమ-హీధరుండ॥ ౪౭॥

"అరణ్యపర్వము"

ఉ. హాలహాలద్వయంబుకల-శాంబుధిపుట్టివినీలపాండుర।
జ్వాలలతోడనందొకవి-షంబొకవేలుపుమ్రింగనెందరే।
వేలుపులోలిమైననుభ-వించినరెండవయీవిషంబుని।
ర్మూలముగాకయున్న యది-ముద్దియపాంథులపాపమెట్టిదో॥ ౪౮॥

"నైషధము"

## 25 లక్షణము.

గీ. ఇమ్ముమీరభవిష్యద-ర్థమ్ముఁజెప్ప।
పదమునూమీఁద నేనియ-న్పదమునిలుపు।
నపుడుసంధులనగు నేని-యగునయేని।
యనఁగనొప్పనగేంద్రక-న్యాధినాథ॥ ౫౦॥

ఉదా-గీ. అనలసంబంధవాంఛనా-కగునయేని।
యనలసంబంధవాంఛనా-కగునుజువ్వె।
చాలుసందేహవక్రభా-షణములింకఁ।
దరుణచక్రాంగపాథఃప-తంగశక్ర॥ ౫౧॥

"నైషధము"

## 26 లక్షణము.

ఆ. పడియెనన్పదంబు-పరమునఁగలప్రథ।
మాంతశబ్దములకు-నగుముకార।
ముడఁగుఁబూర్ణబిందు-వగుభయపడిభయం।
పడియనంగఁగృతుల-ఫాలనేత్ర॥ ౫౨॥

ఉదా. చ. వనజభవప్రభావుఁడగు-వానివసిష్ఠు నపత్యశోకము।
న్వననిధిలోనముంచినయ-వారితవీర్యుఁడునిన్నుఁదొట్టియ।
య్యనిమిషులెల్లవానికభ-యంపడుచుండుదురట్టియుగ్రకో।
పనుకడకేఁగుమిప్పుడని-పాడియెయిప్పనినన్నుఁబంపఁగన్॥

,,ఆదిపర్వము''

ఉ. క్రచ్చరనొక్కరక్కసుఁడ-కాఁడుసురాసురులెల్లనడ్డమై।
వచ్చిననీవచూడఁగన-వార్యబలోన్నతిఁజేసివారలన్।
వ్రచ్చివధింతుగాకయిట-వచ్చిశ్రమంపడియున్నవీరల।
న్నిచ్చగవీరిదైనసుఖ-నిద్రకుభంగముసేయనేర్తునే॥ ౫౪।

క. ప్రజయేనకానునన్నుం।
బ్రజసంరక్షించునని భ-రంపడికోరం।
బ్రజవిడిచెదనాయందది।
యజేయమునునవ్యయంబు-నగుపదమిచ్చున్॥ ౫౫॥

,,శాంతిపర్వము''

చ. అనుటయుమంత్రిమాటకుబ్రి-యంపడియాతనినాదరించియ।౫౬
మ్మనుజకులేంద్రుడు॥ ౫౬॥

,,ఎఱ్ఱాప్రగడరామాయణము''

¶ భయపడిశ్రమపడియనుటసులభము.

## 27 లక్షణము.

గీ. తగనుకారాంతములకర్మ-ధారయమున।
షష్ఠియగుచోటైనచ్చు-సంఘటిల్లె।
నేనిసంధులయొడన-న్నిలుచుగొన్ని।
యెడలఁగలుగకయుండుమ-హీశతాంగ॥ ౫౪।

## ర్ధకారయమునడఁకారమువచ్చుటకు.

గీ. అగ్నిశిఖయపోలె-నంటనుడాయను।
జూడఁగానియట్టి-శుభచరిత్రి।
నెఱుకలేనికరకు-టెఱుకపేక్షించెఁగా।
దనకతనకునాయువ-ల్పమైన॥ ౫౭॥

"అరణ్యపర్వము"

మ. కమనీయద్యుతయోగ్యకేతనముల-న్గన్పట్టునాశ్యామయా।
సుమబాణింబకమాయమూల్యమణియా-చొక్కంపుఁబూబంతియా।
సుమనోవల్లరియాసుధాసరసియా-సొంపొప్పుడాల్దీవియా।
కొమయుంబ్రాయపురంభయాచిగురుటా-కుంబోఁడినీకేతగున్॥౫౮

"వసుచరిత్రము"

క. జననాథనాడుమొదలుగ।
ననఘముబురరక్షణంబు-నాహవసమయం।
బుననస్త్రమునైయతనికి।
ననలుండిల్లటపుట్టిల్లుఁ-డైవతిఁనించున్॥ ౬౦॥

"జైమినీభారతము"

## టకారమురాకుండుటకు.

క. ఈనెలఁతుకగనిమన్మథుఁ।
డైననుజిగురాకుబువ్వ-టమ్ములపోదలున్।
లోనుగసెజ్జలుసేయం।
దానియమింపండెవిరహ-తాపముపేర్మిన్॥ ౬౧॥

"విరాటపర్వము"

ఉ. ఎయ్యదిగారణంబుగ మ-హీపతియంచిత ధైర్యకంచుకం।
బయ్యతనుండు సించెనల-రమ్ముల చేనదిగారణంబుగాఁ।
దొయ్యలి రాజనందనుని-తోఁ గడఁగూర్పఁదలంచియున్న యా।
దయ్యము నెత్తికోలుతుది-దాఁకుటగానఁగనయ్యెనయ్యెడన్ ॥ ౬౨॥
"నైషధము"

సీ. చిగురాకుబోఁడిమై-చెమటపన్నీటిలో,
నానుటతిప్రవణ-స్నానమయ్యె॥ ౬౩॥
"కవులషష్ఠము"

ఉ. తెల్లనిదీవితమ్మి నెల-దేటివలెందళుకొత్తువాగిడిన్।
నల్లనివానిలచ్చిరత-నంబునుమచ్చరియెదందలిర్వరం।
జిల్లెడువానిచుట్టలగు-చిందమునంటినవానినింపుసాం।
పెల్లెడఁగల్గుపాల్కడలి-యిల్లటపల్లునిఁగాంచిరయ్యెడన్॥ ౬౪॥
"రామాభ్యుదయము"

## షష్ఠికినకారమువచ్చుటకు

గీ. చెంచునింటికిఁబోయిచెం-చితకుఁబ్రియము।
చెప్పినమ్మించితలమీఁదఁ-జెయ్యివెట్టి॥ ౬౫॥
"కాశీఖండము"

## నకారమురాకుండుట.

గీ. తరుణివైదర్భినీవెట్టి-ధన్యవోకొ।
భావహావవిలాసవి-భ్రమనిరూఢి।
గౌముదీలక్ష్మియప్పాల-కడలివోలె।
నలదజేసితినిషధరా-జంతవాని॥ ౬౬॥
"నైషధము"

ఉ. అల్లుఁడు రామరాజునకుఁగు-టల్లుఁడు గొబ్బురియౌభళేశుఁడా।
హల్లకహారిఁ గన్న ఘను-నల్లుఁడు పోషణబుద్ధిగట్టురా।
జల్లుఁడు వింటి నేర్పున స-మంచిత రూపమునందుఁ జందమా।
మల్లుఁడు దేవకీరమణు-నల్లుడు శత్రుసమిజ్జయంబునన్॥ ౬౭॥

"రామాభ్యుదయము"

క. అన్నన్న మొగము వెన్నని।
యన్నన్న జయించుకన్ను-లన్నన్న లినా।
సన్నములు నడుము మిక్కిలి।
సన్నము మాటలు సుధాప్ర-సన్నము లెన్నన్॥ ౬౮॥

"విజయవిలాసము"

## 28 లక్షణము.

ఆ. రెండుమారులుచ్చ-రించు శబ్దమునకు।
నంత్యపదము మొదలి-యచ్చడంగు।
నన్న యన్న యనక-యన్నన్న యేమేమి।
యనఁగవలయుఁ గృతుల-నగనివేశ॥ ౬౯॥

## అన్నన్న యనుటకు.

క. అన్న గరిచిరుత యేనుఁగు।
గున్నల పై నెక్కినిక్కి-కోయఁగ వచ్చున్।
మిన్నే టిపసిడితామర।
లన్నన్న మరేమి చెప్ప-నందలికరులన్॥ ౭౦

"మాలయగారిమల్లన రాజశేఖరచరిత్ర"

## ఏమేమియనుటకు.

శా. ఏమేమీ యనువిన్న మాటయవినుఁ-వీక్షించు నెమ్మోముసాం।
ద్రామోదంబునఁబక్షముల్ నిమురుహ-స్తాంభోజయుగ్మంబునన్।

"నైషధము."

వ. అమ్మమ్మ అబ్బబ్బ మొదలయినవి యిటువలెనె తెలియునది.

## 29 లక్షణము.

క. అహామనుచోఁగిమను నెడఁ।
విహితంబుగనంత్యహల్లు-ద్విత్వముఁజెందుఁ।
మహితప్రబంధములలో।
నహమ్మనియుఁగిమ్మనియును-నంగజదమనా। ౭౨॥

## కిమ్మనుటకు

ఉ. కిమ్మనికుందనంబుకసు-గందనిమేనెలదేఁటిదాఁటులఁ।
బమ్మెరబోవఁదోలుఁదెగ-బారెడువెండ్రుకలిందుబింబముం।
గిమ్మనసీదు మోముగిరి-క్రేవులుమూవులుకానుగానరా।
దమ్మకచెల్లపానివిక-చాంబకముల్ శతపత్రజైత్రముల్॥ ౭౩॥

"మనుచరిత్ర."

శా. ఆతిన్వంగియనంగరుఘాంకరణవ-జ్యాముక్తచూతాస్త్రిని।
ర్ఘాతంబోర్వకతమ్ములంచుతటినీ-గర్భైకసంజాతకం।
జాతవ్రాతముమాటుఁజెందనవియెం-చంజొచ్చెమున్మున్నగా।
జ్ఞాతిశ్ఛేదనలేనకిమ్మనెడివా-చారూఢిసత్యమ్ముగఁ॥ ౭౪॥

"వసుచరిత్ర."

వ. కడమయిూలాగే తెలిసికొనునది.

## 30 లక్షణము.

క. తోడరినమశ్శబ్దాదుల।
యెడనచ్చుగనచ్చుగదిసె-నేనివిసర్గల్।
చెడునచ్చుయకారంబగు।
మృడపీఠపురీవిహార-మృత్యువిమారా॥ ౭౫॥

### నమశ్శబ్దమునకు.

సీ.గీ. మానమథనాయమదనాయ-మధుసఖాయ।
మనసిజాయనమోనమ-యనుచుమ్రొక్కి॥ ౭౬॥

"వసుచరిత్ర."

వ. నమోనమోయనియుఁగలదు.

ఉ. పాయకదైత్యులిట్లుబహు-భంగులబాధలొనర్ప విష్ణుడే।
వాయనమోనిరంతవిభ-వాయనమోజలజాలయాకళా।
త్రాయనమోనిశాచరహ-రాయనమోయనుగానిక్రివ్యభు।
జ్జాయకనందనుండుచల-నంబునుబొందఁడొకించుకేనియుఁ॥

"వరాహపురాణము."

గీ. కనమొకార్యార్థినఃకుతో-గర్వయనఁగ॥ ౭౭॥

"చంద్రభానుచరిత్ర"

ఉ. నవ్యవిలాసరమ్యనలి-నంబనిబోలముఖాబ్జసౌరభా।
భివ్యసనంబునంబరచు-భృంగకులోత్తమతద్వయోగతా।
పవ్యథఁబ్రాణినిల్వదుకృ-పాగుణమేర్పడబ్రాహ్మణోనహం।
తవ్యయనంగనొప్పవట-నస్తిఁకుండకఱుంగఁజేయుమా॥ ౭౮॥

"భీమకవిచాటుధార."

## 31 లక్షణము.

క. పొల్లులగు హల్లు లెల్లను।
జెల్లమిగా నచ్చు బెరసి-ద్విత్వము జెందుం।
బెల్లుగ ననుకరణంబుల।
హల్లకహీతి సుప్రకాశ-హారపరమేశా॥ లా—౧॥

శా. అర్థార్థంపృథివీంత్యజేత్తనెడు వా-క్యంబు శ్రుతంబేవ్వపా॥ రా—౧॥

"కాశీఖండము."

వ. కడమపన్నియును నీలాగే తెలిసికొనునది.

## 32 లక్షణము.

గీ. నాంతపదముల కైసక్త-మగుపదముల।
కచటతప లైదునగు మంచు-గజడదబలు।
పిటిదిపొల్లున్న లగునిసుం-బిలచెదనని।
నుంగొలిచె నాఁగదివిజస-న్నుతమహేశ॥ రా—౨॥

### క కారమునకు

శా. సింగంబాకటితో గుహాంతరమునం-జేట్పాటు మైనుండిమా।
తంగస్ఫూర్జితయూథదర్శనసము-ద్యత్క్రోధమైవచ్చునో।
జంగాంతారనివాసఖిన్నమతిన-స్మత్సేనపైవీఁడెవ।
చ్చెంగుంతీసుతమధ్యముండుసమర-స్థేమాభిరామాకృతిన్॥ రా—౩॥

"విరాటపర్వము"

### చ కారమునకు

ఉ. అంజనసూనవాయుసుతు-లంతయుఖంజతఁజెక్కినజ్జవో।
భంజనియుబ్బచిక్కి నిస-మానపువాయువులెన్నికందు— రా—౪॥

"ఆముక్తమాల్యద."

## తకారమునకు.

క. అందములకాధరణిఁ గలన్నప।
నందనులందఱు ముదంబు-నం బోయెదు పే।
డ్కిందమలోఁ గలహంబును।
గ్రందును లేకున్న వారు-గదు నెయ్యమునన్॥ రా-౫॥

"అరణ్యపర్వము."

## పకారమునకు.

క. అంబాలికకును గుణర।
త్నాంబుధి పాండుఁడవిరాజి-తాంగుఁడు ప్రభవిం।
చెం బాండు రాజు కురువం।
శంబుల్ప్రఁ జిల్లు ధర్మ-సత్యవ్రతుఁడై॥ రా-౬॥

"ఆదిపర్వము."

## ళళ లక్షణము.

క. తెల్లమి గగ జడపదబములు।
పొల్లవకారంబుతోఁ బ్రఁ-బొందలిసయొప్పలం।
బొల్లు లెనిల్చునాకొకచోఁ।
జెల్లును సెలవున్న లగుదు-శ్రీగౌరీశా॥ రా-౭॥

## పొల్లునకారము నిల్చుటకు.

శా. భారద్వాజపవిత్రగోత్రుఁ డవిమాంత్యా-సత్పాత్రసంతానపాత్రుఁడవు।
ద్రాక్షారామవిభుండు మాకు యుచితంబు-ద్రాక్షారామభీమాంబునన్।
గౌరీనాథు తనూజునన్న నెపుడుం-నానాథుఁ డేప్రోచెను।

త్కారం బొప్పఁగ గారవించి పలికెన్-గంభీర వాక్ప్రౌఢిమన్॥

"నైషధము"

క. త్వరితముగఁ జనుము సఖుఁడు।
న్నరుఁడుఁ గదా నీకు నర్జు-నుఁడు ప్రకృతిత।
త్పరుఁ డైనెగడుట నుత్తమ।
పురుషులు వేచుత రివచ్చె-భుజశౌర్యనిధీ॥ ౧౯॥

"ద్రోణపర్వము."

వ. కషమవన్నిఁటికి నీలాగే తెలిసికొనునది.

## పొల్లు చెడి బిందువగుటకు.

## గకారమునకు.

క. తుంగమదువుఁ జెఁలగుమా।
తంగమునకు మిగిలి యడవి-దరికొను కార్చి।
చ్చుంగ డచియచటి బలముల।
భంగం చెసరుం దుఘోర-బహువిధగతులన్॥ ౨౦॥

"ద్రోణపర్వము."

## జకారమునకు.

ఉ. అంజసమాన కాయగుణ-మంతయు ఖంజతఁ జిక్కెనజ్జవో।
ష్మంజనియుబ్బు చిక్కెనిస-మాన పుశాయువులొనొకండుక।
ల్మింజనియించు దుర్యశము-మేలుక నిలేహాన వేళవాజులా।
ర్మ్యంజడుమాణిమంథనిక-ధంబుల శాళి మెపేఁదారొక్కెనన్॥ ౨౧॥

"ఆముక్తమాల్యద."

క. అంజదవుగాకననుచెం।
తం జేరఁగనీకయెంత-తగ్గినమిరియా।
లుంజొన్నలుసరిగావే।
లంజతనములందుకోమరు-లంగెలువనో కో॥ –౨॥

"నాచనసోముని వసంతవిలాసము."

## డకారమునకు.

శా. చండాంశుప్రభచిక్కితిమ్మయతనూ-జాతిమ్మవిధ్వస్తషా।
షండంబైనత్రిలింగభాగవతష-ష్ఠస్కంధకావ్యంబునీ।
కుండక్కెంజతురాననత్వగుణయు-క్తుల్ మీర వాణీమనో।
భండారోద్ధతచూరకారబిరుద-ప్రఖ్యాతిసార్థంబుగన్॥ –౩॥

"కవులషష్ఠము."

## దకారమునకు.

స్రగ్ధర. తలపిట్లుత్సాహమందం-దనయజనపరి-త్రాణమర్థించియక్కెం
దళితాపత్యాసురక్తి-న్మహిపునను గతిం-దానురాబూనకుండన్

"రాఘవపాండవీయము."

## మకారమునకు.

లయగ్రాహి. కమ్మనిలతాంతముల-కుమ్మొనసివచ్చుమధు,
పమ్ములసుగీతనిన-దమ్ములెసఁగంజూ।
తమ్ములసుగంధముల॥ –౪॥

"ఆదిపర్వము."

లయగ్రాహి. అమ్మహిసురోత్తముఁడు-నమ్మనుజభోజియును,
నమ్ములనుగ్రోధమధి-కమ్మగుచుమీఱన్।

హుమ్మనుచు డాయుచుశ-రమ్ములరిఁ బోయుచుర,
యమ్మెసఁగ నేయుచుజ-లమ్ముదవఁగానో।
క్రుమ్మడిఁబరాక్రమము-లమ్మెరసిరక్తములు,
గ్రమ్ముకొని మేనులగ-రమ్ముదిగ జారన్।
రమ్మనుచుఁ జీరుచుజ-వమ్మెసఁగ నుగ్రసమ,
రమ్ము పుడు చేసిరిబ-లమ్ములు చెలంగన్॥ ౯౬॥

"ప్రౌఢకవి మల్లన రుక్మాంగదచరిత్ర."

మత్తకోకిల. అమ్మునీశనివాసశక్తిద-వంగరాజ్యమునందు మే।
ఘమ్ము లెల్ల కెలంకులంగడు-గ్రమ్మి సర్వజనప్రమో।
దమ్ముగాఁ బ్రపతద్బృహజ్జల-ధారలొప్పఁగ వృష్టిచే
సెమ్మహానదులున్మహాసర-సీవనమ్ములు నిండఁగాన్॥ ౯౭॥

"అరణ్యపర్వము"

## 34 లక్షణము.

క. అమరఁగృతులందుఁ బ్రథమాం।
తములపయిన్ నిలుచుకచట-తపలకునాదే।
శముగ సడదవలగున్ని।
క్రమయాత్మా స్తత్పదములు-గాక మహేశా॥ ౯౮॥

గీ. కాకుసంబోధనావ్యయ-కర్మధార।
యంబులన చేతనంబుల-నగు వికల్ప।
మనియె మునుముద్దరాజు రా-మనసులక్ష్య।
ములు వినము కాకుసంబోధ-నలకు భర్గ॥ ౯౯॥

## అవ్యయమునకాదేశము రానందునకు.

మ. ధృతరాష్ట్రుండునుబుత్రులుఁ వనము కుం-తీనందనుల్సింహము
ల్మతినూహింపనసింహమైనవనముఁ-మర్దింతురెందున్వనా
వృతవృత్తంబులుగానిసింహములకు-న్వేగంబచేటొందుఁగా
నతగంబొందుటకార్యమీయుభయము-న్సంతుష్టమైయుండ్రికిఁ

"ఉద్యోగపర్వము."

ఉ. ఏచినయాపురత్రయము-నేకశరంబునరూపుమాపఁగాఁ
జూచినఁబోవుఁగానిపెఱ-చొప్పునఁబోవదుసంగరోన్ముఖుం
డైచనుదెంచెనేనిమద-నారితకుచేనద్దిచెల్లునొర్లకుం
గోచరమెట్లగుంజనుఁడు-గొబ్బునమీరుమహాత్ముపాలికిఁ ॥ ౧౦౧॥

"కర్ణపర్వము."

## ఆదేశమువచ్చుటకు.

క. ప్రదరప్రవాహమునన
మ్మదవద్విరదంబుపటుగ-మనముడిపిముదం
బొదవినసాత్యకివిలుబి
ట్టుమునిమెనమ్మగధనాథుఁ-డుమహోగ్రుండై॥ ౧౦౨॥

"ద్రోణపర్వము."

క. ఆసభనమ్మైయునీదు
శ్శాసనుఁడపాండుపుత్ర-సతిఁగ్రూరాత్ముం
డైసీరలొలిచిపెద్దయు
గాసింబెట్టంగనెఱిఁగి-కలఁగినమదితోఁ ॥ ౧౦౩॥

"స్త్రీపర్వము."

చ. అసమునమీఁ దెఱుంగక మ-హాగ్రహవృత్తిఁ గడంగి చెచ్చెరం
బసులకుఁ గూయి గాఁ జనియెఁ-బాపఁడు కౌరవసేనయేడ నొం
టిసనుటయేడ నాకిదిక-డిందివిచారము పుట్టె సైన్యముల్
వెసఁ జనితోఁడు గావలయు-వేగము పంపుఁడు చాలినట్లుగన్ ॥

"విరాటపర్వము.

## కర్మధారయమునకు నాదేశము రానందుకు.

చ. అకుటిలుఁ డార్యవర్తనుఁడ-హంకృతిదూరుఁడు నీతినిర్మలా
త్మకుఁ డనవద్యశీలుఁడు సు-ధర్ముఁడు భీముఁడు కుంతిముద్దుసే
యుకొడుకు మేనులేఁత తన-యుల్లము మెత్తనయిట్టియీతఁడే
ట్లోకొ యొరు నాశ్రయించువిధి-యోపఁడె యెవ్వరినిట్లు సేయఁగన్

"విరాటపర్వము."

## ఆదేశమువచ్చినందుకు.

చ. తెగిమనకగ్గమైయలుగు-దెంచినవాఁడితఁడల్క-నింక నొం
డుగడకుఁ బోవకుండఁగఁగ-డున్వ్యసదగ్గరియేకపాలముం
బగులుతు నోఁగదాని హతిఁ-బార్థభవత్ప్రకటప్రతిజ్ఞకై
తగదని మాచెదీనినిశి-తప్రదరంబులఁ ద్రుంపుకంఠమున్ ॥ ౧౦౬ ॥

"కర్ణపర్వము."

క. వేసేతులు నిడుపగు బా
ణాసనము గుణస్వనోగ్ర-మగునట్లుగను
ల్లాసంబునఁ ద్రిప్పుచు ఘో
రాసురుఁడు పరాహుఁ డొప్పె-నఖిలధ్వజినిన్ ॥ ౧౦౭ ॥

"ఎఱ్ఱాప్రగడహరివంశము."

క. నగరులలోపలిమాటలు।
తగునే వెలినుగ్గడింపఁ-దనకేర్పడనొం।
డుగడన్బుట్టినపతివిన।
నగుపని చెప్పెడిదిగాక-యాతనితోడన్॥ ౧౦౮॥

''విరాటపర్వము.''

## అచేతనమునకు ఆదేశము రానందుకు.

క. నాపతులనుగంధర్వుల।
చేపడిమృతిఁబొందెవీఁడె-సింహబలుండీ।
పాపాత్మునిఁజూడుఁడుదు।
ర్వ్యాపారఫలంబుఁగాంచె-ననిపల్కుటయున్॥ ౧౦౯॥

విరాటపర్వము.

## ఆదేశమువచ్చినందుకు.

క. కావలియైసురరాజ్య।
శ్రీపాలింపంగఁదగువి-శేషంబునసం।
భావితుఁడునహుషుఁడనఁజని।
యావిభుఁగనితారువారు-నధికప్రీతిన్॥ ౧౧౦॥

''ఉద్యోగపర్వము.''

క. పిదపఁగలికాళచోళుం।
డుదయంబైజలధిపరిమి-తోర్వీవలయం।
బుదనకుఁబంటపొలమ్ముగ।
సెదురెందునులేకపేర్మి-నెసఁగెన్బెసఁగెన్॥ ౧౧౧॥

''ఉత్తరరామాయణము.''

క. కైసేసి మదవికారో
ల్లాసంబున మేను పొంగ-లఘుగతి నుత్కం
ఠాసవపానవిధాన
వ్యాసంగతరంగితాంత-రంగుండగుచున్ ॥ ౧౧౨॥

"విరాటపర్వము."

¶ వ. ఒకానొకచోఁ గ్రియాపదములకు నాదేశము వచ్చును. అందుకు,

చ. కుదురుసమస్తధర్మములకున్ విను సత్యము యోగమోక్షస
త్పదములు సత్యకార్యములు-పాపమసత్యముకంటె నొండులే
దుదలఁపనశ్వమేధములు-తొమ్మిదినూరులు వెండినూరునై
యొదవిననీడుగాదు భర-తోత్తమసత్యముతోడ నారయన్ ॥౧౧౩॥

"శాంతిపర్వము."

¶ వ. చేతనములకు వికల్పము లేదు.

## ఆదేశము వచ్చుటకు.

చ. డిగకుఁడు వాహనంబులుక-డిందిమగంటిమిగోలుపోవమీ
రుగడఁకదక్కి పెట్టకుఁడు-రూపరనాయుధముల్ మహాస్త్రశ
క్తి గెలుఁతు సంపతత్కులిశ-తీవ్రశరంబుల ధీరబుద్ధిబా
రగను విహారభంగులన-రిప్రకరంబులు పిచ్చలింపఁగన్ ॥ ౧౧౪॥

"ద్రోణపర్వము."

నవికృతశబ్దాత్పరతస్సాంస్కృతికానాం భవంతిగసడదవాః॥

అని శబ్దశాసన సూత్రము.

## 35 లక్షణము.

ఆ. శబ్దశాసనుండు-సంస్కృతశబ్దంబుఁ
దెలుఁగుపదము మీఁద-నిలుపునప్పు

డరయఁ బ్రథమలందు-నాదేశ మొదవఁద।
టుంచుసూత్రమునవి-ధించియుంచె॥ ౧౧౫॥

## అందుకు సంస్కృత పదము తెనుఁగు పదము మీఁద నాదేశము వచ్చుటకు.

క. అవిముక్తంబవిముక్తం।
బవిముక్తంబనుచుఁ బ్రౌత-రారంభములం।
దవధానపరత నెవ్వం।
డువతించునువాఁడుధన్యుఁ-డుమునిప్రవరా॥ ౧౧౬॥

"శ్రీనాథుని కాశీఖండము."

క. అదిమొదలుగాఁగవిష్ణుని।
మదినిల్పియతండునాకు-మగఁడగుననియు।
ట్లువపంబు సేయుచుండెడ।
నిదినా తెరఁగనినదాన-వేశ్వరుఁడనియెన్॥ ౧౧౭॥

"తిక్కనయుత్తరరామాయణము."

మ. వివిధోర్వీపతులంజగన్నుతులము-న్వీక్షింపవో వారిపెం।
పునవీక్షింపమెునింపవో చెలిమియే-భూపాలురందైననీ।
భువనత్రాణపరాయణోద్భటభుజా-భూరిప్రతాపంబునీ।
జవనాక్షీణబలంబుగంటిమెవసు-క్ష్మామండలాఖండలా॥ ౧౧౮॥

"వసుచరిత్ర."

## 36 లక్షణము.

క. విదితముగఁదాను నేనను।
పదములుప్రథమలయి నాంత-పదములగుటఁదాఁ।

జది వెను వేఁజదివితినని।
వదలక యిరు దెరఁగుఁబలుక-వచ్చుమహేశా॥ ౧౧౯॥

## ఆదేశము రానందుకు.

క. నీచెప్పినపెద్దలుద్రో।
ణాచార్యులు మొదలుగాఁగ-వనికొల్లనిపా।
శైచన్న వారలంగొని।
యేచక్రంబెట్టువాఁడ-నేపాండవులన్॥ ౧౨౦॥

,,ఉద్యోగపర్వము."

## ఆదేశము వచ్చుటకు.

క. ఏఁగోరినచెలువుఁడెనను।
దాఁగావలెనంచువచ్చి-దగ్గరివేఁడన్।
గాఁగిలియియ్యకవచ్చితి।
నాఁగావని పెనఁగియెంత-యవివేకమయో॥ ౧౨౧॥

,,విజయవిలాసము."

## 37 లక్షణము.

క. తెనుఁగుఁగృతిఁగొన్ని యెడలం।
దనరఁగ వాక్యాంతగతప-దములనకారం।
బునకున్ లోపంబొదవును।
ఘనతరఘోరాట్టురంగ-కలుపవిభంగా॥ ౧౨౨॥

## నకారము లోపించుటకు.

గీ మత్పితామహుఁధీపితా-మహునిఁదలఁతుఁ।
గలితకావ్యకళాలాభుఁ-గమలనాభుఁ।
జంద్రచందనమందార-సదృశకీర్తి।

సరససాహిత్యసామ్రాజ్య-చక్రవర్తి॥ ౧౨౩॥

"కాశీఖండము."

## 38 లక్షణము.

ఆ. ఏఁడునూరనంగ-మూఁడునాళ్ళనఁగను।
బాడునయ్యనంగఁ-బరగుశబ్ద।
ములనకారములును-వలనొప్పడూలతో।
శ్లిష్టమగుచునుండు-శ్రీమహేశ॥ ౧౨౪॥

సీ. కాశికానగరోప-కంఠదేశముడాసి,
యేణ్ణూరుముఖముల-నేగెజలధి॥ ౧౨౫॥

"కాశీఖండము."

గీ. ఇంకరెణ్ణాళ్ళుజూచినీ-వంకఁదెగువ।
గలుగకుండెనఁబ్రజయూళ్ళు-దలఁగిపోవు।
మానివగుటొండెయొండెవి-హీనసంధి।
నతనిఁగనుఁగొంటగాకొండు-మతముగలదె॥ ౧౨౬॥

"ఆముక్తమాల్యద."

## 39 లక్షణము.

గీ. సంస్కృతపదంబుఁదగవిశే-షణముజేసి।
సంధిఁగూర్పంగనాలను-శబ్దమునకు।
మొదలరేఫముగదియును-సదయురాలు।
పుణ్యరాల్ధన్యరాలన-భుజగభూష॥ ౧౨౭॥

గీ. ప్రియముగల్గినసంగీక-రింపవలదు।
పెంపదీవెనరేపాడి-మొగముఁజూచి।

బైసిమాలినపరమని-ర్భాగ్యరాలు।
విధవదానిచ్చునాయువు-విషసమంబు॥ ౧౨౭॥

"కాశీఖండము."

సీ. ఒక్క-ంతశంకింప-కున్న సాహసురాల,
వేటికవెరపునీ-కిత్తెఱఁగున॥ ౧౨౮॥

"హరిశ్చంద్రోపాఖ్యానము."

¶ వ. కడమవానికి యీలాగే తెలుసుకొనునది.

## 40 లక్షణము.

గీ. ఉందురందురుకందురు-కొందురనఁగ।
నుంతురెంతురుతగభుజి-యింతురనఁగఁ।
దగుఁగ్రియలమీఁదిరేఫలు-దాపలిదెస।
యక్కరముతోడశ్లిష్టమై-యలరునభవ॥ ౧౩౦॥

ఉంమరనుటకు

గీ. మమ్మురక్షించితనియేల-మాటిమాటి।
కభినుతింపంగదక్షవా-టాధినాథ।
తల్లిదండ్రులురక్షింపఁ-దలఁపకుండ్రి।
ప్రజలభీమేశబహువిధో-పద్రవములు॥ ౧౩౧॥

"భీమఖండము."

అంమరనుటకు

సీ. వటమంద్రుగొండఱు-వటమేనియూడలు,
వారిమంపలమెల్లఁ-బ్రబలవలదె॥ ౧౩౨॥
"కవికర్ణరసాయనము."

అనుభవింతురనుటకు.

ఆ. తగిలిరుజయుజరయు-దైవవశంబున।
నయ్యెనేనిదాని-ననుభవింత్రు।
గాకయెఱింగియెఱిఁగి-కడఁగియారెంటిఁజే।
కొందురయ్యయొట్టి-కుమతులైన॥ ౧౩౩॥

" ఆదిపర్వము "

గీ. బలముగలవానిఁబలువురు-బలవిహీను।
లొక్కటైకూడినిర్జింప-నుత్సహింత్రు।
మధువుఁగొనసుత్సహించిన-మనుజుఁబట్టి।
కుట్టినిర్జించుమధుమక్షి-కులమునట్లు॥ ౧౩౪॥

" ఆరణ్యపర్వము."

## 41 లక్షణము.

క. బాలులునరపాలులుగుణ।
శీలులునసులులకురూలు-జెందుంగరుణా।
శాలులుదృఢతాలులునన।
గాలిలులకురూలురావు-కాయజదమనా॥ ౧౩౫॥

గీ. దేవతాభక్తశంభుప్ర-తిష్ఠఁజేసి।
సురగణంబులలోకపా-లురనుజూచి।
యనియెమీరునుభీమనా-యకునివీట।
సిద్ధశివలింగములఁబ్రతి-ష్ఠింపవలయు॥ ౧౩౬ ॥

" భీమఖండము."

మ. మరుదంభోరుహనేత్రలంబరధునీ-మధ్యంబునన్నిల్వని।
ష్ఠురతత్పీనపయోధరాహతిజల-స్తోమంబునల్వంకలం।

దెరలన్నాభిచయంబులోఁగొనియెవా-నింజాలగాంభీర్యశీ।
లురుసంక్షోభమునొందువారినెచటన్-లోఁగొంచువర్తింపరే॥

"పారిజాతాపహరణము."

క. ఇరువదియేవురుపాంచా।
లురునూర్వురుకేకయులును-లూనాంగకులై।
ధరదొరిగివీరరక్తము।
కరినికరమురొంపిఁబడిన-గతినుండెన్నృపా॥ ౧౩౭॥

"ద్రోణపర్వము."

## 42 లక్షణము.

క. మల్లలనుశబ్దమునకున్।
మల్లులుమల్లురనికృతుల-మానుగఁబలుకం।
జెల్లునుగవియనుమతినహి।
వల్లభకేయూరదురిత-వారవిదూరా॥ ౧౩౮॥

## మల్లులనుటకు.

చ. వలసిననేలుమేనుబల-వంతుఁడఁగారెనుబోతుదంతిబె।
బ్బులిమృగనాథునిందొడరి-పోరుదుశూరతయుల్లసిల్లగా।
దలమునులావువిద్యమెయి-దర్పముఁబేర్చిపెనంగుజెట్టిమ।
ల్లులవిరతున్మతిన్గడియ-లోననచూడ్కికివేడ్కసేయుచున్॥

"విరాటపర్వము."

## మల్లురనుటకు.

మ. అరరేయయ్యలురామరాజుపెదతి-మ్మాధీశుబాహాభయం।
కరకాక్షేయకథారభోరనఁగడం-కంద్రెవ్వవీరారిమ।

ల్లరకుఁబట్టియగుందదీయబళిభూ-భుల్సంగడాలౌవియ।
చ్చరకాంతాస్తనపాళివిన్గరడికా-శ్చర్యంబుచర్చింపఁగన్॥౧౪౧

"రామాభ్యుదయము."

## 43 లక్షణము.

క. విన్నారరుకన్నారరు।
నున్నారరునను-చుఁబలుక-నొప్పంగృతులం।
జెన్నగుమధ్యమపురుషకుఁ।
బన్నగకులరాజహార-భవభయదూరా॥ ౧౪౨॥

### ఉన్నారరనుటకు.

క. గురుఁడునునీవునుమద్రే।
శ్వరుఁడునుగర్ణుండుగృపుఁడు-సౌబలుఁడున్నన్।
ధరయేలింపఁగనున్నా।
రరునీకుంజనునెసంగ-రములోఁగలఁగన్॥ ౧౪౩॥

"ద్రోణపర్వము."

## 44 లక్షణము.

క. నులుడులునడుమంగలపద।
ములయుత్వములడఁగుఁగావ్య-ములఁజిల్కయసుఁ।
జిలుకయనఁగిన్కకినుకన।
చలిగాడ్పనగాడుపనఁగ-నందితురంగా॥ ౧౪౪॥

### చిల్కయనుటకు.

ఉ. చంపకగంధిమోవిసర-సంబగుబింబమటంచుఁబట్టితే।
లింపుదెలుంగుతోఁదమిఁద-లిర్పఁగఁబల్కినఁజెన్కగీటిన।

న్నింపునముద్దువెట్టుకొని-యెప్పుడుమన్న నసేయనున్నదో।
పెంపుడుజిల్కనిన్ను మర-పింతుఁజుమీ చెలినన్ను నేలినన్॥ ౧౪౫

"విజయవిలాసము."

## గాడ్పనుటకు.

క. చిచ్చునకు గాడ్పుతోడై।
వచ్చినగతిమరునకబ్జ-వైరియుఁదోడై।
వచ్చెనడియాసవలదిఁక।
మచ్చికఁదలఁపోసినన్ను-మదిమరువకుమీ॥ ౧౪౬॥

"కవికర్ణరసాయనము."

## 45 లక్షణము.

ఆ. కలికికొలికిములికి-కడిగియడిగియనఁగ।
కలిమిబలిమిచెలిమి-తెలివియనఁగ।
ననికిమనికివినికి-యనుపదంబులకడ।
యక్కరములుశ్లిష్ట-మగుమహేశ॥ ౧౪౭॥

## కల్కియనుటకు.

సీ. గరళాంజనముకల్కి-గాలుగన్నులఁదీర్చి,
మధుపానముననుబ్బ-మదికినొసఁగి॥ ౧౪౮॥

"కాశీఖండము."

## కొల్కియనుటకు.

చ. చిలుకలకొల్కికంధరభ-జింపఁగఁజెల్లదెకంధరాంకము॥

"వసుచరిత్ర."

## ముల్కి యనుటకు.

ఉ. మంపెసఁగన్ గటాక్షలవ-మాత్రముచేత నెముజ్జగంబు మో।
హింపఁగఁ జేయుభారమిఁక-నీవువహించితిగాక కేళినీ।
చంపకగంధిబిత్తరపుఁ-జన్నులమీఁదసుఖించుకొంచునా।
సంపెఁగమొగ్గముల్కి గడు-సామరిసోమరిగాకయుండునే॥

" విజయవిలాసము."

## కడ్డి యనుటకు.

చ. అడుగులుగడ్డిప్రీతియస-లారగఁదద్దయునెమ్మిఁబల్కిర।
ప్పడుమదిపల్లవింపముని-పుంగవుఁడాతనికాత్మభాగమె।
క్కుడగువిభూతిఁజూపి॥ ౧౫౧॥

" శల్యపర్వము."

¶ వ. కడమ అన్నియిూలాగే తెలియునది.

## 46 లక్షణము.

గీ. యుష్మదస్మత్పదంబులం-దొనరఘనుఁడ।
వైననీవునునధికుఁడ-నైననేను।
ననెడుచోఘనుఁడైననీ-వధికుఁడైన।
నేననంగవునుల్ వాయు-నీలకంఠ॥ ౧౫౨॥

## యుష్మత్పదంబునకు.

శా. శ్రీఘ్రంబేటికివచ్చిసంస్కృతిభవ-శ్రీసౌఖ్యగంధంబుదాఁ
నాఘ్రాణింపనిమత్తనూజులదురా-త్మాభిక్షులంజేసినన్।
శుఘ్రాదిస్యవమగ్నుఁజేసితికృపా-శూన్యుండవైగోముఖ।
వ్యాఘ్రంబింతియగాకనీవుబుఃషివే-యాహావితర్కింపఁగన్॥

" కవులషష్ఠము."

మ. జయలక్ష్మీధవుఁడైననీవుదగమ-త్సామ్రాజ్యభోగంబుల।
న్నియునర్పించితినీకృపారతిశర-న్నీరేజపత్రాయతా।
క్షుయదూత్తంసమునీంద్రమానసరిరం-సుంగంసవిధ్వంసున।
వ్యయునద్వైతుభజించియవ్విభునిసే-వంగాంతునిష్టార్థముల్॥

"జైమినీభారతము."

మ. జననంబొందితిదుగ్ధవారినిధినా-సర్వేశుజూటంబుపై।
జనులేప్రొద్దుఁబ్రశంససేయనవతం-సంబైతినీప్రాభవం।
బునకుంబాంధజనాపకారియగునా-పూవిల్తునింగూడివా।
రనిదుష్కీర్తిఁగట్టునంబడకుచం-ద్రారోహిణీవల్లభా॥ ౧౫౫॥

"పిల్లలమఱ్ఱి వీరన్న శకుంతలాపరిణయము."

చ. అరుదుగనీవిమానముబ్ర-జాధిపుడుంబురుషోత్తముండుశం।
కరుఁడునుదక్కనన్యులకుగాదధిరోహమొనర్పవారిసు।
స్థిరకరుణావిశేషమున-జిష్ణుఁడనైఁగయికొంటిదీనినే।
నరవరసర్వసద్గుణగ-ణంబులప్రోవగునీకొసంగితిన్॥ ౧౫౬॥

"వసుచరిత్ర."

క. ఏనీకునొకటిచెప్పెద।
దానవకులముఖ్యదేవ-తలకునవధ్యుం।
డైననినుబోఁటివాఁడీ।
మానవులజయింపవిక్ర-మమునుంగలదే॥ ౧౫౭॥

"ఉత్తరరామాయణము."

## అస్త్రప్రదంబునకు.

గీ. అధికతాపపరీతాత్ముఁ-డైననాకు।
నెట్లువచ్చితిచలిగాడ్పు-నట్లునీవు।

పూర్వజన్మమహాతప-స్ఫురణనాకు।
నీదుసన్నిధిసమకూరె-నిధియపోలె॥ ౧౫౮॥

"నైషధము."

సీ.గీ. రండుననుగూడియోపరి-వ్రాట్టులార।
వత్సలతమీఱమీరేల-వత్తురయ్య।
పరమనిర్భాగ్యుఁడైననా-పజ్జఁదగిలి।
కటకటాసౌఖ్యజలరాశిఁ-గాశిఁబాసి॥ ౧౫౯॥

"కాశీఖండము."

చ. హరిహరపద్మగర్భులను-నాదికవీంద్రులనూత్నసత్కవీ।
శ్వరులనుభక్తిఁగొల్చితగ-వారికృపంగవితావిలాసవి।
స్తరమహనియ్యుఁడైనను-సర్వగుణోత్తరమూర్తిమన్మభూ।
వరుఁడుదగంగరాఁబిలిచి-వారనిమన్ననసాదరింపుచున్॥ ౧౬౦॥

"ఉత్తరరామాయణము."

చ. వరమునఁబుట్టితిన్భరత-వంశముఁజొచ్చితినందుబాండుభూ।
వరునకుఁగోడలైతిజన-వంద్యులఁబొందితినీతివిక్రమ।
స్థిరులగుపుత్రులంబడసి-తిన్సహజన్ములప్రాపుఁగాంచితిన్।
సరసిజనాభయిన్నిటఁబ్రశ-స్తికినెక్కినదాననెంతయున్॥ ౧౬౧

"ఉద్యోగపర్వము."

## 47 లక్షణము.

గీ. యుష్మదర్థంబుబహువచ-నోక్తిఁబలుకు।
నపుడుఘనులుప్రసిద్ధులు-ననుపదములు।
కలరఘనులరుకడుఁబ్రసి-ద్ధులరుమీర।
సంగఁజనుగావ్యములయందు-నంగదమన। ౧౬౨॥

చ. భరతకులప్రసిద్ధులను-భాసురశస్త్రమహాస్త్రవిద్యలం।
గరముప్రసిద్ధుఁడైపరగు-గౌతముశిష్యులరిట్టిమీరుదు।
ష్కరముగ నూతిలోఁబడిన-కాంచనపిండుఁగొనంగ నేరకొం।
డొరులమొగంబుజూచినగు-చుండఁగజన్నెయుపాయహీనతన్ ॥

"ఆదిపర్వము."

క. మీరునుగుంతియుసహపరి।
వారమహామాత్యభృత్య-వర్గులరై నా।
సారాజ్యలీలతోఁజని।
సారమతింజేయుఁడందు-సతతోత్సవముల్ ॥ ౧౬౪॥

"ఉద్యోగపర్వము."

సీ. వడముడియునునీవు-వాయువాసవులశ,
క్తులుధరియించిన-దుర్జయులరు॥ ౧౬౫॥

"శాంతిపర్వము."

## 48 లక్షణము.

క. ఋలుౠలుపొల్లులగుచుం।
దిరముగఁబైహల్లుగదిసి-ద్విత్వముఁజెందు।
న్స్వరవినవివేకియుండుఙా।
గరిదైత్యవినాశశైల-కన్యాధీశా॥ ౧౬౬॥

¶ వ. ఋలుౠలకు సులభమేకనక ఋరులకుఁ జెప్పుచున్నాము.

ఉ. త్యాగులుబాతకేతరులు-నైనుతికెక్కఁగనాకలోకలీ।
లాగరిమంబునంబరము-లాగుదినర్చినసంస్కృతోల్లస।
ద్వాగభియుక్తినాత్మవిభు-ధత్వముసిద్ధతనొందఁగాసుధా।
ఘోగముమొందుదుర్భృతిప-యోధిమథించిరసజ్ఞులైకవుల్ ॥ ౧౬౭

"ఎఱ్ఱాప్రెగడ హరివంశము."

క. వినుమురిచివ్రునకుఁ దనయుం।
డనఘాయతితారనైజుఁ-డతనికిముఖ్వ।
ర్తనయులుసుమతియుధృధుడును।
ఘనుడుప్రతిరధుఁడుననఁబ్ర-కాశితతేజుల్॥ ౧౬౮

" ఎఱ్ఱాప్రెగడ హరివంశము. "

సీ. శాకపాకములతో-సంభారములతోడఁ,
బరిపక్వమగు పెస-ర్పప్పుతోడ॥ ౧౬౯

" భీమఖండము."

క. భూతప్రేతపిశాచ।
వ్రాతములుందోడుగాఁగఁ-బ్రమధులుపగలున్।
రాతిరియునుసప్తాదశ।
జాతిప్రజలకునుదుర్ద-శలుసంధింతుల్॥ ౧౭౦

" శ్రీనాధుని హరవిలాసము."

మ. పరిహాసంబునఁదేలిభృత్యులయెడల్-బ్రహ్లాదమున్పొందుభూ।
వరునాజ్ఞంజనరీగిమెచ్చరుపని-న్వంచింతురగ్గాడజో।
త్తుసకౌతూహలవేషభూషణములుం-దుల్యత్వముంబొందియే।
తురువారెల్లపదంబువేడుదురుసిం-తుర్యాభిమానోద్ధునల్॥

" శాంతిపర్వము "

## శకటరేఫకు.

సీ. మగడుదన్నొత్తుచో-మాఱొత్తునలివేణి,
వ్యాఘ్రియైచరియించు-వనములోన॥ ౧౭౨

' కాశీఖండము "

## 49 లక్షణము.

ఆ. లేవసెత్తుటయును-చావక యుండుట।
వెలవకుండుటయును-మఱువకుంట।
నొవ్వ నేయుట నెడు-నుడువులఁ గలవకా।
రమ్ములోప మొందు-రాజమకుట॥ ౧౭౩॥

### లేనెత్తనుటకు.

మ. తనతోనల్గినవాణిపాదములమీఁ-దన్ వ్రాలతే నెత్తనో।
య్యనపాశ్చాత్యనిజాస్యతన్ముఖములం-దన్యోన్య మొకక్రుష్ఠ్రమం।
జనమబ్బంగ జతుర్ముఖత్వము ఫలిం-పం జొక్కు పద్మాసనుం।
డనవద్యాయురుదీర్ణఁ జేయుచిఁకతి-ష్మాధీశు తిమ్మాధిపున్॥ ౧౭౪॥

"కవులషష్ఠము."

### చాకుండనుటకు.

శా. ఆకేశధ్వజుఁడంత నాన్నృపునిరా-జ్యంబెల్ల జేరన్ ఫలం।
బాకాంక్షింపఁగ గెల్తుమృత్యువునవి-ద్యంబుట్టకుండందుదం।
జాకుండన్వలెనంచుయోగనిరతిన్-జ్ఞానాశ్రయుండైమహా।
నీకంబున్ రచియించుచుండొకటికిన్-దీక్షించితానున్నచోన్॥

"ఆముక్తమాల్యద."

క. చాకున్న నీదుముక్తులు।
శ్రీకాశీక్షేత్రమెవ్వ-రికినిదినిక్కం।
బీనుధరమిచ్చు శిఖరా।
లోకనమాత్రమునముక్తు-లుకురంగాక్షీ॥ ౧౭౫॥

"కాశీఖండము."

క. నాలుగుదిశలను దాప।
జ్వాలావలిగదిసెస్రసంది-చాకోపఁగృపా।

లోలాననొక్కసరి।
తూఁకలముఁ జేరంగ నెత్తి-కొనిపొమ్ముదయన॥ ౧౭౭॥

"ఆరణ్యపర్వము."

## వెఱకుండుటకు.

గీ. చెంచునింటికిఁబోయి చెం-చెతకుఁ బ్రియము।
చెప్పినమ్మించి తలమీఁదఁ-జేయి వెట్టి।
వెఱకుమని తన్ముఖంబున-నెఱుకుఱేనిఁ।
గాంచియాతనితోడ స-ఖ్యంబుఁ జేసి॥ ౧౭౮॥

"కాశీఖండము."

## నోనేయుటకు.

సీ. అర్జునుపైఁ గూర్మి న-తనినోనేయఁడు,
సచరాచరంబైన-జగము నెల్ల॥ ౧౭౯॥

"ఉద్యోగపర్వము."

గీ. బలమునచ్చెరువందున-ట్లలవు మెరయ।
నీ సుతుండనిలజుఁ దాకి-నిశితసాయ।
కములనొప్పించిరథతురం-గములనొంచి।
సూతునోనేయఁ గ్రోధవి-స్ఫూర్తిఁ జనతఁడు॥ ౧౮౦॥

"ద్రోణపర్వము."

## ౫౦ లక్షణము.

గి. మూఁడులింగంబులకును స-ముచ్చయార్థ।
ములఁ దెనుంగునఁ గలపద-ములకు నెల్ల।
యును ఉ వచ్చునిక్కారాంత-మునకొక్కొక్క-।
తరినిఁ బొల్లనకారంబు-దరియునభవ॥ ౧౮౧॥

చ. అనలుఁడు రెండుమూడుయముఁ-డాసురనాథుఁడు నాలుగైదుతో
యనిధిపుఁడాఱుగంధవహుఁ-డర్థపుఁడేడుమహేశుఁడెన్మిదిన్।
ఘనవిశిఖంబులేయమర-ఘస్మరుఁడన్నియుఁద్రుంచిశార్ఙ్గసం।
జనితమహోగ్రభల్లముఖ-జర్ఘరితాంగులఁజేసెనందఱన్॥

"పారిజాతాపహరణము."

చ. ఎఱుఁగవుగాకయొక్క-పుడొ-కించుకమాత్రోగమిడ్డకస్తూరికిం।
గొఱఁతయెయెంతజెప్పినను-గోమలినేరవయల్కఁదెచ్చుకో।
నెఱియనధీనమై పెఱిఁగి-నేడిదిగ్గాగయికోమిమిక్కిలి।
న్నెఱపెరతండునీవువిన-నేర్చెదమాపలుకిప్పుడేనియున్॥ ౧౭౩॥

"కళాపూర్ణోదయము."

శా. వాలింగీలియువాయుపుత్రుసరియే-వాఁడాత్తశక్తిజ్ఞుఁడై॥ ౧౭౪

"ఉత్తరరామాయణము."

చ వలచిననేలుమేనుబల-వంతుఁడఁబోరుదు......ము।
ల్లులవిరతున్మఱింగడియ-లోననచూడిక్కకివేడ్కసేయుచున్॥

"విరాటపర్వము."

క. అనుజులకునడ్డపడియే।
మినిజేయఁగలేమిఁజూచి-మెచ్చితిగానీ।
వునుసాదురేగనేని।
న్వినుదలపొలముననకాని-నిలువదుసుమ్మీ॥ ౧౭౫॥

"ఉద్యోగపర్వము."

## 51 లక్షణము.

తెనరిచియొనరిచియపరిచి।
...నుపదములరీలుసంధి-నడఁగున్బోడము।

న్వ నుముతనర్చియొనర్చియు।
ననఁగనమర్చియుననం-నంగజదమనా॥ ౧౮౪॥

క. బొమలుముడివడఁగఁబిడికిలి।
యమరిచికోపంబుతోడ-నౌడుగఱచుచుఞ్।
జముచాడ్పుననాహరిను।
గ్రముగాఁబయిఁబడుటదామొ-గంబునవేర్లుఞ్॥ ౧౮౫॥

"ఎఱ్ఱాప్రెగడ హరివంశము."

## అమర్చియనుటకు.

ఉ. లాలసరీగజాంకుశత-లంపులసొంపులతమ్మిచూలియా।
నేలయునింగిదట్టముగ-నిండనమర్చినయయ్యసంబుచే॥ ౧౮౬॥

"యయాతిచరిత్ర."

## 52 లక్షణము.

సీ. తాయెదయునుయ్యెలయుఁబయ్యె-దయుననంగఁ।
గలుగదత్వంబుమధ్యయ-కారమునకు।
ననుచుమునుముద్దరాజురా-మనవచించెఁ।
గానియత్వంబుఁగృతులందుఁ-గలదుశర్వ॥ ౧౮౭॥

## తాయెదయని యెత్వమువచ్చుటకు.

సీ. ఒకయింతయెరగిన-సికమీఁదముడిపువ్వ,
కెత్తులవోలయుతా-యెదలుజుట్టి॥ ౧౮౮॥

"చంద్రభానుచరిత్ర."

## ఉయ్యెలయనుటకు.

చ. కలిదమయంతిబోపసము-కట్టిపొరింబొరిఁబాయనోపఁడా।
అలనసుదీణజాసొహ్యదబ-లంబుననిట్టులుంరెంటియందున।

న్నలుఁడువిమోహరజ్జులబె-నంగిగ తాగ తకాయయయ్యెను।
య్యాలయునుబోలెనూరకయ-యొంతయుఁబ్రోద్దువినిశ్చితాత్ముఁడై॥

" ఆరణ్యపర్వము."

## పర్యాయపదములకు.

సీ. పలఁబద్ధజక్కి-వల్-బలెనున్న జిలుగుబ,
యొ్యదలోనగుబ్బపా-లిండ్లు మెరయ॥ ౧౯౩॥

" యయాతిచరిత్ర."

మ. పదముల్ దొట్రిలఁగౌనుదీవవెలయిం-పంగేశముల్ దూలఁబ।
య్యెదవక్షోరుహపాళిచేరకనుదో-యిన్బాష్పముల్ గ్రమ్మగ।
గ్గదకంఠంబునవాక్యముల్దడఁబడన్-దద్దేహముంజొచ్చియా।
సుదతీరత్నముగాంచెఁబాలునిమన-శ్శోకానలజ్వాలునిన్॥ ౧౯౪

" కవులషష్ఠము."

## ఉయ్యాలయని అర్థమువచ్చుటకు.

సీ.గీ ఆడుచున్నవిపిప్పళ్ళ-నంబరమున।
సేయుచున్నవిత్రిభువనా-శ్లేషకంబు।
లబ్జనాభునితూగుటు-య్యాలలుగంటె।
వేనవేలుపయోరాశి-వీచిఘటలు॥ ౧౯౫॥

" భీమఖండము."

క. పలుమరుఁదలయంటితగ।
న్నలుగిడిదోయిళ్ళజలము-నంబోర్చాడిం।
చిలలింజన్నిచ్చుమను।
య్యాలనూఁపుచుఁబెనుపఁదోడఁగా-నావరశిశువున్॥ ౧౯౬॥

" కళాపూర్ణోదయము."

శా. శ్రీలీలాత్మజకృష్ణరాయసమరో-ర్వీనిర్దదుర్వైరిక్షమా।
పాటల్వీఁగిహయాధిరూఢులగుచున్-బారన్వనీశాఖిశా।
ఖాలగ్నాయితకేశపాశలయితూ-గంగేకిసల్గొట్టియు।
య్యాలోజొంపములంచుఁబాడుదురుభి-ల్లాంభోజపత్రేక్షణల్॥

## పయ్యాదయుని అత్వము వచ్చుటకు.

చ. కదరినవేడిబాష్పములు-గ్రిమ్మిపయింబయిఁబర్వభీతిమై।
సదరుచువిన్ననైనహృద-యంబునఁబొల్పగుహారయష్టిప।
య్యదదడియంగఁగానఁబడె-నంచితనిర్మలరత్నభూస్థలిన్।
బదుదితదృశ్యమానమణి-దామసముజ్వలభాతిఁదోపఁగన్॥

"భాస్కరరామాయణము."

## 53 లక్షణము.

క. ఇలనాయీయేలగుపద।
ములపైఁబెరవ్రాలుగదియ-మొదలవిసాగుల్।
లలిఁగ్రుంగుఁగ్రుంగు నెడవల।
పలివ్రాలకుజడ్డలొందవుఁ-బర్వతనిలయా॥ ౧౯౯॥
ఆ. ఆకుమారియనఁగ-నక్కుమారియనంగ।
నీగయాళియనఁగ-నిగ్గయాళి।
యేచెనంటియనఁగ-నెచ్చెనంటియనంగఁ।
జెల్లుఁగృతులయందు-శ్రీమహేశ॥ ౨౦౦॥
క. అరయఁదచ్ఛబ్దాదుల।
పైశేషోష్మములు మొదల-బడుపదములిడన్।
జేరవుహ్రస్వద్విత్వము।
లారాఘవుఁడాశరంబు-లననొప్పుశివా॥ ౨౦౧॥
క. తగఁగృతులగకారమునకు।
నగునొక్కకచోవకార-మాంధ్రపదములన్।

యగరనగనవరనంగాఁ।
ఁగడముపవఁడంబనంగఁ-బర్వతనిలయా॥ ౨౦౨॥

క. విపిధోత్పాతంబులకును।
నవశ్యలోఁదోఁచుకీడు-నణఁదోడ్తోశాం।
తివిధానముననిరసనం।
బవునుపురోహితునిచేత-ననవద్యముగన్॥ ౨౦౩॥

"శాంతిపర్వము."

క. అవయవము లెట్లుకూర్మము।
నివుడించునులోనికడఁచు-నెరినట్లనభూ।
తవితతిభూతాత్ముండును।
బ్రవర్తననివర్తనములఁ-బాల్పడఁజేయున్॥ ౨౦౪॥

## 54 లక్షణము.

క. కావింపుటకావించుట।
భావింపుటమఱియుదీని-భావించుటనన్।
గావెలయుఁగృతులఁదుహీన।
గ్రావసుతాప్రాణనాధ-ప్రమధసనాధా॥ ౨౦౫॥

కావింపుటసులభమే. కావించుటకు.

ఉ. మంచిగమేనయత్తలు.....................పు।
త్తెంచిన..............................భ।
క్షించుచుఁదల్లిదండ్రితన-చిన్నకరాంగుళివంచి...యూ।
తించుచునాడెమిన్నగమి-తేఁడుకుమారకుఁడింటిముంగలన్॥

"శ్రీనాధునిహరవిలాసము."

గీ. కమలనేత్రయవస్థాన-విముఖమైన।

చంచలత్వంబుమదిబ్రకా-శించుచుండె।
బాలయాలీలనభ్యసిం-పంగబోలు।
రమణదూతపతంగచం-క్రమముతోడ॥

" నైషధము."

ఉ. చంచలనేత్రదాల్చుజల-జాతమృణాళిసరంబులేవస।
ళ్ళించినబారుతెంచిక బ-ళించిబిగదూన్మకునంగలాప్పురా।
యంచకుచేష్టగాంచియిఁక-నైననుగందుమొయంచుమోముపీ।
క్షించఁగదోచులేనగవు-చేయుచుబోట్లకొకింతప్రాణముల్॥

" ఆముక్తమాల్యద."

## మహాస్రగ్ధర.

పరభూభృత్పాప్తినబ్ధిం-బడురవిహరులం-బ్రౌఢివాటించవెందున్।
సరిగాఁదద్ధ్వంకృతుల్ సై-సకరవిహరిగా-జాయకుల్ రానడంచుల్॥

" వసుచరిత్ర."

శా. అంచుల్ రాయడివన్నెరాల్ పులుగుతేఁ-డాసీనులూతల్గొనం।
బంచాస్యంబులుగల్గుపాంపదొరగ్రా-మ్యబ్రహ్మచారుల్ దువా।
ళించల్ బచ్చనవ్రాతలూడిపడుమే-లీక్రాల్గులుత్తమన్యంబులో।
చెంచద్వాహములుంచుమంటపముపం-చం జేరివిశ్రాంతుఁడై॥

" కాకమానురాయని బహులాశ్వచరిత్ర."

ఉ. వంచనజేసియిట్లుచెలు-వంగొనిపోవఁబ్రబలంబవైరిసై।
రించునెదుర్మదాధిపవ-రేణ్యులభూములుగొట్టిధూళిగా।
వించఁడెపిండిపిండిగను-వీరవిరోధికిరీటరత్నముల్।
దంచఁడెఘోరశరముస-లంబులువ్యర్థములేధరించుటల్॥ ౨౧౧॥

" విజయవిలాసము."

## మత్తకోకిల.

పంచసాయకసాయకంబుల-బారికోర్వఁగఁజాలకే।
సంచయానవరించునప్పుడొ-కప్పుడుకా మిముఁగూడివ।
ర్తించరాదని॥ ౨౧-౨॥

రుక్మాంగదచరిత్ర."

కడమ తెలుసుకొనునది. ఇది సంధిప్రకరణంబిఁక విభక్తిప్రకరణం బెఱింగించెద.

# విభక్తిప్రకరణము.

## 1 లక్షణము.

గీ. మహినకారాంతములుతత్స-మంబు జేయు।
నెడలబ్రథమకువచ్చుడుల్ - చెడుసమాస।
ములమకారోక్త-డఘను సేయు- పుణ్యమనిన।
నదియెకొందఱుషష్ఠియం-చండ్రుశర్వ॥ ౧॥

చ. అమితజగద్భయంకరవి-షాగ్నియునప్రతిహాన్యమానవీ।
ర్యముగలయట్టిసర్పముల-కాజనమేజయు సేయుసర్పయా।
గమునసుదగ్రపావకశి-ఖాతతిలో మెఱుగంగ గారణం।
బమలచరిత్రయేమిచెప్పు-మయ్య వినంగ దు వేడుకయ్యెడుఁ॥ ౨॥

"ఆదిపర్వము."

చ. అనుపమతేజుడున్నతభు-జాగ్రుడుదుర్జయవైరినిగ్రహుం।
డనఘుఁడు వాయుసూనుఁడుని-జాగ్రజు సేసినసత్యపాశబం।
ధనముునఁజిక్కి.................................. ॥ 3॥

"అరణ్యపర్వము."

గీ. అపుడు రాధేయుడమ్మెయి-ననుజు వడుట।
జూచియేనుంగునకుసింహ్ము-చూపినట్లు। ౪॥

"విరాటపర్వము."

ఉ. ఆధృతరాష్ట్రిసేసినయ-నర్ఘ్యమణిప్రవరానుబద్ధశో।
భాధృతినొప్పుచున్నసభ॥ ౫॥

"సభాపర్వము."

అల్లుడు తమ్ముడనను తెనుగు పదాలకున్ను డుకారలోపము వచ్చును.

గీ. తమ్ము సేసినదురితంబు-దలగఁబూని।
ధర్మబుద్ధివైవ్రితముల-జేర్చి జేసి।
తనఘునీకునభీష్టంబు-లైనవరము।
లడుగుమిచ్చెదమీ మెచ్చు-గడపనగునె॥ ౬॥

"అనుశాసనికము."

ఈలాగ ప్రథమాంతాలుఅన్నిటికి తెలుసుకోనునది.

## 2 లక్షణము.

గీ. ప్రాణిపదములు గానిశ-బ్దములకిలవి।
భక్తులందుద్వితీయకుఁ-బ్రథమవచ్చు।
మరిద్వితీయయునొకచో-నెరయునరద।
మెక్కె-నరదంబునెక్కె-నా-మృగధరాంక॥ ౭॥

## ద్వితీయకుప్రథమవచ్చుటకు.

గీ. పసిఁడిరథమెక్కె-విపులమై-భవము మెరయ।
చూపరులకెల్ల వేడ్కంబు-చోద్యమొదవ।
పొంగమైవచ్చుభాగధే-యంబువోలె।
మామయింటికివచ్చె జా-మాతయపుడు॥ ౮॥

"కవికర్ణరసాయనము"

## రెండవవిధము ద్వితీయనిలుచుటకు.

చ. అరదము నెక్కి-కేతనప-టాంచలచంచలమైనతాల్మితోఁ।
దురగజవంబునన్నడవఁ-దోఁచికడంగెడుతత్తరంబుతోఁ।
దిరిగెడుబండికండ్లపగి-దిక్భ్రమియించుమనంబుతోడనా।

హరిచను దెంచె సత్యసము-దంచిత కాంచనసౌధవీధికిన్॥ ౯॥

చ. అరదము నెక్కి-లోచనస-హస్రము కాంతి వెలుంగఁ బొల్చు ని।
ర్జరపతి గన్నులారఁ గని-సంతసమం దెడువారితోడిమ।
చ్ఛురమున నొక్కొ-నానుదయ-శైలము మీఁద సహస్రదీధితి।
స్ఫురణ దలిర్ప నొప్పరవి-సొంపున జృంభణఁ బొందె నబ్జముల్॥ ౧౦॥

"ఉత్తర రామాయణము."

గీ. విహగపతి నెక్కి-వైష్ణవి-ప్రహరి దిరుగు।
బంచమియు నుజాముండయు-సంచరించు।
నాత్మవాహనముల నెక్కి-యహరహంబు।
ననఘ శ్రీకాశికాపురా-భ్యంతరమున॥ ౧౧॥

"కాశీఖండము."

క. విమలమణిమయములగు దూ।
లములం గంబములఁ గోడ-లను వేదులను।
ట్టిమములఁ జుట్టిన ప్రాకా।
రములం గడు నొప్పుచుండ-రచియించె సభన్॥ ౧౨॥

"సభాపర్వము."

చ. తలిరుల నెల్లఁ గోసి కర-తామరసద్యుతి వెల్లిఁ గొల్పఁగా।
నలరుల నెల్ల గోసి నఖ-రాంచలదీప్తులు పైని గుప్పఁగాఁ।
జిలుకల నెల్లఁ దోలి తమ-చిన్ని యెలుంగుల భంగిఁ జూపఁగాఁ।
జెలువము గ్రొత్తయైన సతుల-చే వనవాటిక యొప్పె నయ్యెడన్॥ ౧౩॥

"కవికర్ణరసాయనము"

## 3 లక్షణము.

ఆ. కూర్చియను ద్వితీయ్య-కును నొక్క-షష్ఠికి।

పైవిభక్తిగానఁ-బడఁగ రాక।
యడఁగియుండుఁగృతుల-నాచార్యబ్రణమిత్లై।
రాజుకొడుకనంగ-రాజమకుట॥ ౧౪॥

## కూర్చియను ద్వితియ్యకు.

ఉ. ఇమ్ముగ సర్వలోకజను-లెవ్వనియేని ముఖామృతాంశుబిం।
బమ్మునను ద్భవంబయిన-భారత వాగమృతంబుగర్ణరం।
ధ్రమ్మనువంజలిందవిలి-త్రావుదురట్టిమునీంద్రలోకవం।
ద్యుమ్మరముంబరాశరసు-తుంబ్రణమిల్లికరంబుభక్తితోన్॥ ౧౫

"ఆదిపర్వము."

చ. అనితగనేకవాక్యతబ్రి-యంబుననాతనితోడనీవుమున్।
గనినదివిన్నయట్టిదిబ్రి-కామకుతూహలచిత్తుఁడైనకృ।
ష్ణునివినుపింపునావుడుమ-నోజ్ఞకథాకథనంబునందువే।
డక్కనిగుడనమ్మునీంద్రుడువి-కాసమునన్మొగముల్లసిల్లగన్॥

"ఆనుశాసనికము."

గీ. సమయసము-చితమృదువాక్య-సరణివెలయ।
గోరిసుఖగోష్ఠినప్పుడు-కొంతప్రొద్దు।
జరపికుంతీసుతాగ్రణి-సంయమీంద్రుఁ।
బలికెనిట్లనివినయసం-పదలువొలయ॥ ౧౭॥

"హరిశ్చంద్రోపాఖ్యానము."

## ఒక్కషష్ఠికి.

మ. అకటా జుత్తెడు నేలకుంచగడెస-ప్తాంభోధివేష్టిభవ।
త్సకలద్వీపకలాపభూపమకుటాం-చత్పద్మరాగోపల।
ప్రకరానేకవినిర్గళత్కిరణశుం-భత్పాదుఁడైనట్టిరా।

జాకుమారుండనియేడ్చెకన్నుఁగవన-శ్రుల్ కాల్వలైపారఁగన్ ౧౮॥

"హరిశ్చంద్రోపాఖ్యానము."

## 4 లక్షణము.

గీ. సప్తమికినిత్యతీయకుం-చన్ ద్వితీయ।
వచ్చువనిజేతహేతిని-వచ్చెనఁగ।
నందుజేతననందగు-నట్టియెడల।
పన్నగాధీశకేయూర-భయవిదూర॥ ౧౯॥

మ. హరిమైసాదిసిరంబుసాదిమయిజా-త్యశ్వోత్తమాంగంబుఁగా।
శరణోర్వీన్ రఘునాథశౌరియసిఁజెం-డన్ దివ్యమందారవ్రా।
ట్సిరహంబ్రాణయుతంబులైగగనవా-టింబర్విగంధర్వకి।
న్నరరూపంబులుదాల్చిసారెనవియా-నందించుఁదచ్చోద్యమున్॥

"వసుచరిత్ర"

## 5 లక్షణము.

క. కైయనఁగఁగకారముపై।
నైయనఁగవిభక్తులొప్ప-నరయఁగఁగృతులన్।
బాయకనెపుడుఁజతుర్థికి।
కాయజదుర్దర్పహరణ-గౌరీరమణా॥ ౨౧॥

### కొఱకు కై చతుర్థ్యర్థః.

¶ అని చతుర్థికి కొఱకు కైలువచ్చునని నన్నయభట్టు చెప్పినాడు.

### అందుకు కై వచ్చుటకు.

ఉ. నావుఁడువాయునందనుఁడు-నందనపొమ్ముచమూవధూటినీ।
కైవశమైనలెస్సయటు-గాకనిసుందలనీహా సేనిదా।

దౌవుననిల్చిమధ్యనగ-దాపటువిక్రమతాడనంబులం।
జేవయడంతు నెందుగుడు-శిక్షగదానుతిగాంతురంగనల్॥ ౨౨॥

"జైమినీభారతము."

## క కారముమీఁదనై వచ్చుటకు.

ఆ. అరణినగ్ని వొడమ-కరణిదేవకియందు।
విప్రయజ్ఞకర్త-వేదగుప్తి।
కైజనించెనెవ్వఁ-డవ్వసుదేవనం।
దనుభజింతునేక-తానిరూఢి॥ ౨౩॥

"శాంతిపర్వము."

## 6 లక్షణము.

గీ. లలితతృతీయాదులగువిభ-క్తులకునెల్ల।
గలుగుమధ్యనకారంబు-దొలఁగుచుండు।
రాముచేరాముకొఱకు శ్రీ-రాముకంటె।
రాముకును రామునందన-రాజభూష॥

## తృతీయకు నకారలోపమగుటకు.

ఉ. హాటకగర్భుచేతగమ-లాసనుచేజతురాస్యకంధశ్రృం।
గాటకవీధికాకృతవి-గాహచతుశ్రుతిచేతదేవతా।
కోటికిరీటసంఘటిత-కోమలపాదసరోజుచేజగ।
న్నాటకసూత్రుచేతఁగృతి-నాథుఁడుగాంచుజిరాయురున్నతుల్

"నైషధము"

## చతుర్థికి.

గీ. నతులొనర్చెదఁబార్వతీ-నాథునకు ॥ ౨౬॥

క. తనయుఁడుతనయునిగదియుం।
దనయునిచేఁదనయునకుఁ-దనయునివలనన్ ॥ ౨౭॥

"పెద్దిరాజలంకారము."

## పంచమికి.

క. పదియేనేడులబాలుని।
సదమలగుణుఁగాకపక్ష-సంయుతునేని।
ట్లదయతఁబుత్తేజాలను।
సదయుఁడవగురామువలన-సంయమివర్యా॥ ౨౮॥

"భాస్కరరామాయణము."

సీ. రాత్రిమైదాకిక్రూర-రతఁబోరిమగటిమి,
బాసినయంగార-పర్ణుకంటె॥ ౨౯॥

"కర్ణపర్వము."

## షష్ఠికి.

ఉ. లాలనఁగ్రొత్తబెబ్బులిక-శాసముపెట్టిరియాసనంబుగా।
గోలయుసాధునైనయొక-కోకటికిన్నిషధేంద్రుబచ్చుకున్ ॥ ౩౦॥

"నైషధము."

క. రామునిశుభచరితంబుగ।
రామాయణమున్రచించి-ప్రాచేతసుకున్।
ప్రేమనెఱిఁగించితగనిజ।
ధామమునకునారదుండు-దారతజనియెన్ ॥ ౩౧॥

"భాస్కరరామాయణము."

సీ. నీతూపుకోర్వక-నిటలాక్షుఁడునుతనూ,
ఫలకంబుచాటునఁ-బాయఁడెపుడు॥ ౩౨।

"కవికర్ణరసాయనము."

సీ. సహదేవనకులవా-సవసుతభీములఁ,
గ్రమముననలువురఁ-గౌరవేంద్రు।
కొక్కొక్కయేటున-నుక్కివంబుననొడ్డి,
యోడితన్నునునొడ్డి-యోటువడిన॥ ౩౩॥

"సభాపర్వము."

ఉ. వంతుకువచ్చుసత్యగరు-వమ్మిఁకజెల్లదటంచుమానినీ॥ ౩౪॥

"పారిజాతాపహరణము."

చ. అహిమరుచిప్రతాపుఁడగు-నాకుశనాభుఁడుబ్రహ్మదత్తుకున్।
దుహితృశతంబునీనతఁడు-దోడనవారిఁగ్రమంబునంగర।
గ్రహణముసేయ ... ... ... ... ... ౩౫॥

"రామాయణము."

¶ వ. సప్తమికి నము నందనికద్దు షష్ఠికిఁగొందఱు నకార లోపము లేదందురు. అనినను "టాదివిభక్త్యాన్నిర్ణేత్యేకే" అన్న శబ్దాను శాసనసూత్రమునకును, రాముచేత, రాముకొఱకు, రామువలన, రాముకు, రామునందు అనికలదని వ్యాఖ్యానమువ్రాసిన బాలసరస్వతి వ్రాఁతకును భంగమువచ్చును గనుక రాముకు అనిచెప్పవచ్చును.

## 7 లక్షణము.

క. చెల్లదరఁగొన్ని పదములఁ।
దెల్లమిగాఁజేతనసుతృ-తీయసుఁగృతులం।

జెల్లును మైయనుటమరు।
తక్కల్లోలవతీభుజంగ-కలుషవిభంగా॥ ౩౬॥

సీ. దుగ్ధాబ్ధికన్యక-తోటికోడలుగాఁగ,
నోరిమమైనుండనీ-కొప్పఁగాదె॥ ౩౭॥

"నైషధము."

సీ. ఓర్మి మైనుప్పిడి-యుపవాసములనుండి,
మగనాలిసరిబోల్పఁ-దగదువిధవ। ౩౮॥

"కాశీఖండము."

మ. అమలోదాత్తమనీషమైనుభయకా-వ్యప్రౌఢిబాటించుని।
ల్పమునంబారగుఁడైగళావిదుఁడ ... ... ౩౯॥

"నిర్వచనోత్తరరామాయణము."

## ౮ లక్షణము.

క. గురుఁజేనజనకుఁడనందగు।
పురుషాఖ్యలడులుదొలంగి-పొదవునికినకుల్।
పరికింపఁగషష్ఠికిసుర।
పరివృఢపరిపూజితాంఘ్రి-పద్మమహేశా॥ ౪౦॥

క. సకలభువనములుసరచే।
తికిఁజేరంజాలినట్టి-ధీమంతుఁడుదే।
వకికొడుకుగలఁడుధమజా।
నికినాతండెత్తిరాక-నిలుచు నెయధిపా॥ ౪౧॥

క. వివిధమణిమయరథంబులు।
జవనాశ్వంబులునుభద్ర-సామజములుర।

త్న విభూషణములుదాసీ।
నివహంబులుజాలగృష్ణు-నికి నేనిత్తున్॥ ౪౨॥

"ఉద్యోగపర్వము."

క. దశకల్పసహస్రంబులు।
నిశియంతయొదివసమిదిసు-నిద్రారతికిన్।
విశదప్రబోధమునకున్।
వశగతకాలములువిష్ణు-నకువిమలమతీ॥ ౪౩॥

"అనుశాసనీకము."

## 9 లక్షణము.

క. ప్రథితముగఁ గ్రతులషష్టికిఁ।
ప్రథమవిశేషణము జెల్లుఁ-బరిపంథిమదో।
న్మథనుఁడు రామునకెనయే।
పృథివిం జిఱుదొరలనంగ-వృషపతిగమనా॥ ౪౪।

చ. తనుతరమధ్యయాగమవి-ధానముదప్పకయుండవానిచే।
ననుమతిగాంచిమ్రొక్కి-విన-యంబుననందఱనామతించిక।
ల్పనగముక్రొవ్విరుల్ గనక-పాత్రికలందగనించియిచ్చివా।
యనములురుక్మిణీప్రభృతు-లైనసతుల్ బదియాఱు వేలకున్॥ ౪౫॥

"పారిజాతాపహరణము."

క. అపరాహ్ణసమయమునని।
ట్లుపమాతీతానుమోద-యుద్ధంబయ్యెన్।
విపులభుజబలుఁడుభీమున।
కపరిమితబలుండుగౌర-వాధీశునకున్॥ ౫౦॥

"భీష్మపర్వము.

క. మీపను పునరాజ్యముపా।
లీపాండుతనూభవులకు-నీకున్న భుజా।
టోపభయంకరుఁడర్జును।
కోపానలముడరిముట్టు-కొనదేవారిన్॥ ౪౭॥

"ఉద్యోగపర్వము."

శా. భారద్వాజపవిత్రగోత్రువిమలా-పస్తంబసత్సూత్రువి।
ద్యారాజీవభవుండుమారయకుఁబు-ణ్యాచారభీమాంబకున్।
గారామైనతనూజు ... ... ... ౪౮॥

"నైషధము."

## 10 లక్షణము.

క. కదిసిముకారాంతములగు।
పదములపైసప్తమీవి-భక్తియొదవుచో।
హ్రదమునహ్రదమునయందున్।
హ్రదమందున్ హ్రదమునందు-ననఁజనుశర్వా॥ ౪౯॥

చ. ఉరమునయందుఁగన్నులుప్ర-భూదరదేశమునందునోరుబ్రు।
స్ఫురితభుజద్వయంబుగుల-భూమిధరాన్నతిభావముంగరం।
బరుదుగనుగ్రమైనవికృ-తాకృతితోడనశేషసత్వఘు।
స్మరుఁడగుచున్నవానిఁబటు-సత్వుఁగబంధునిఁగాంచిరచ్చటన్॥

"ఆరణ్యపర్వము."

మ. హరుఁడాతారకశైలదుగణమునన-ధ్యాసీనుఁడైరాజశే।
ఖరవిఖ్యాతివహించుచంద్రగిరదు-గణంబందుశ్రీవేంకటే।
శ్వరుఁడొప్పున్ బహురాజశేఖరసదా-సంసేవ్యుఁడైయారయి।

ధరబంచేలికవాసితద్గిరులకున్-దద్వల్లభశ్రీలకున్॥ ౫౧॥

“ వసుచరిత్ర.”

సీ. అవిముక్తమందును-హాస్యఁడాత్మయటంచు,
యాజ్ఞవల్క్యుండత్రి-కానతిచ్చె। ౫౨॥

“ కాశీఖండము.”

మ. హరిదశ్వాన్వయమందు దాశరథినై-యస్మత్పదాంభోజత।
త్పరుఁడైయుండువిభీషణాఖ్యునకుమ-ద్ధామంబుశ్రీరంగమే।
గిరణాధీనతనీనతండుగొనిరాఁ-గా వేరిలోఁజంద్రపు।
ష్కరణీతీరమునందుఁగైకొనియెడుం-గల్పావధిస్థైర్యమున్॥ ౫౩॥

“ కవికర్ణరసాయనము.”

## 11 లక్షణము.

ఆ. విన్నమన్నకేలు-వీడుప్రోలనుసెడ।
వింటమంటకేల-వీటప్రోల।
ననఁగనొప్పుమఱియు-నటులెయుత్వముపైన।
కారమొదవుఁగొన్ని-కడలనీశ॥ ౫౪॥

నకారము వచ్చుటకు.

ఉ. విన్ననఁగుతామరల-విందుకిలాతపునీడలెప్పుడున్।
వెన్నెలరాచరాలఁగని ... ... ... ౫౫॥

“ యయాతిచరిత్ర.”

వీడున అనుటకు.

క. వీడుచదివించెనయ్యెడ।
వీడనివేడుకబలారి-విబుధులతోఁ దే।

వీడుమణులనఁగఁదగుతన।
వీడునఁగలమానికములు-వివిధాంబరములే॥ ౫౬॥

“ వసుచరిత్ర.”

## ప్రోలున అనుటకు.

క. కనకమయమైనయాప్రో।
లునదమసుతులాహవంబు-లోనమరులచే।
తనవఘ్యులుగామఱియు।
వ్వనజజుఁజేఁబడసిరసుర-వనితలుగరుణన్॥ ౫౭॥

“ ఆరణ్యపర్వము.”

వ. కడమసులభము.

## 12 లక్షణము.

గీ. నోరునీరునుగోరను-నుడువులకును।
నోటనీటనుగోటను-నోరనీర।
గోరననమఱినోరున-నీరుననన।
గోరుననననంగఁజనుమేరు-కుధరచాప॥ ౫౮॥

## నోర ననుటకు.

గీ. నోరమానిసితలలువే-సారికడఁపు।
బొంకములోర్చెలెపీల్చుచు-భువనభయద॥ ౫౯॥

“ చంద్రభానుచరిత్రము.”

క. నకులుఁడుసహదేవుండును।
బ్రికటభుజాస్ఫురణమునన-రాతిబలమునే।

లసుగోలసుఁ జెత్తురనో।
రికివచ్చినయట్లులాఁడి-రేయిబ్బఁగిఁ॥ ౬౦॥

"కర్ణపర్వము."

## నీరననుటకు.

ఆ. నీరనగ్నియునికి-యారయవిస్మయం।
బనుచుఁ బాడబాగ్ని-కడలియప్పు।
రంబుఁబొల్చెనో కొ-రత్నాకరమునణు।
లనఁగఁ జెలువమమరు-నాపణములు॥ ౬౧॥

"చిమ్మపూడియమరేశ్వరు విక్రమసేనము."

ఆ నీరిలోనకాంత-తారకప్రతిబింబ।
మొకొ-యనఁగ వెలుఁగు-చున్నపుడు।
రాచకొడుకులెల్లఁ-జూచుచునుండిరి।
దానిఁబుచ్చుకొను వి-ధంబు లేక॥ ౬౨॥

"ఆదిపర్వము."

## నీట ననుటకు.

సీ. నీటఁ దేలుశరంబు-పాటదేలుసరంబు,
బట్టఁగాఁబట్టఁగాఁ-బుట్టతేని॥ ౬౩॥

"రుక్మాంగదచరిత్ర."

గీ పాలఁబుట్టినమాత్రాన-మేలిగుణము।
నేఁడునీ కేలగల్గునో-నీరజారి।
నీటఁబుట్టినవాఁడు గా-డోటువహ్ని।
కాల్చుచున్నాఁడు జగమెల్ల-కరుణలేక॥ ౬౪॥

"మనుచరిత్ర."

## గోరునకు.

ఉ. కారణమేమిరక్క-సునఖంబులవ్రచ్చితినాడునీకుఁబెం।
పారకుతారమబ్బదొపు-రారివిరించులుచేరియేఁటికిన్।
గోరునబోవుసేఁతలకు-గొడ్డలియన్నదొరంగితోవినం।
గోరపనన్నయిందిరకు-గోరికలిచ్చుముకుందుఁగొల్చెదన్॥ ౬౫॥

"కంచిరాజుసూరయకన్నప్పచరిత్ర."

¶ వ. కడమయీలాగేతెలుసుకొనునది.

## 13 లక్షణము.

క. ఒనరఁద్వితీయకుసప్తమి।
కినియొక్కెడఁబ్రథమవచ్చుఁ-గృతులసుఖంబుం।
డెనుచిచ్చురికెననంగా।
ఘనతరగోరాట్టురంగ-కలుషవిభంగా॥ ౬౬॥

## తృతీయకుఁబ్రథమవచ్చుటకు.

సీ.గీ. బ్రహ్మాంతులుదపస్వులు-భవ్యతీర్థ।
సేవకులుసద్వ్రతులుముని-స్పృహులుమొదలు।
గాఁగనొప్పెడుతత్పుణ్య-కర్మపరులు।
వీరెకనుగొందుసుఖమున్న-వారలిందు॥ ౬౭॥

"కాశీఖండము."

## సప్తమికిఁబ్రథవచ్చుటకు.

గీ. ఎన్నికకురోమకూపంబు-లెన్నిగలవు।
దివ్యవర్షంబులన్నిమో-దించుసాధ్వి।
నాకభువనంబునందాత్మ-నాథుఁగూడి।

వెరపాకింతయు లేక చి-చ్చురికె నేని॥ ౬౮॥

"కాశీఖండము."

సీ. తరిచూచియిచ్చెనె-ద్దానిఁబట్టికిఁదల్లి,
జూదమోడిన పైడి-చుట్టుకొనిన...... ౬౯॥

## 14 లక్షణము.

గీ. వనము కాలము ప్రాణము-ధనము డెంద।
మనము కారాంతములకు నా-లెనయు నొక్క।
తరినిమూల్ల్వోయిదీర్ఘము-ద్దాపలి దెస।
వర్ణములకు విభక్తుల-వచ్చునభవ॥ ౭౦॥

క. మానుగ ధృతరాష్ట్రుఁడు పా్ౕరి।
జ్ఞానంగలుగంగ బంధు-నాశము రాజ్య।
శ్రీ నాశమునుద్దామయు।
శో నాశముఁ జేయ నేల-చూచెదు చెపుమా॥ ౭౧॥

"ఉద్యోగపర్వము."

శ్రీ గీ. ఇంకననుబోటిదొడరిన-నింతకంటె।
నెడరువాటిల్లు వేగబొ-మ్మింటికడకు।
హరియు పార్థుండును న్నెడ-కైన నేగు।
మేను దెగనీదు పా్ౕరి జ్ఞాన-కింత నిజము॥ ౭౨॥

"కర్ణపర్వము."

ఆ. వెండిపింజతోడి-వెడదయమ్ములజిత్ర।
సేనధరణినాథు-శిరముద్రుంచి।
వాడి నారసంబ-వర్షనినిటలాన।
నాట నేసెదివిజ-నాథసుతుఁడు॥ ౭3॥

## 15 లక్షణము.

క. ఇలఁగొన్ని యచేతనముల।
నలరఁ ద్వితీయాదికంబు-లైనవిభక్తుల్।
నిలిపెడుచోటనకారం।
బలవడ నేకవచనముల-నగజాధీశా॥ ౭౪॥

చ. అనుపలుకంకుశంబున క్రియం-గుదియించిననిల్చిభూరుహం।
బునదెసవోకమత్తగజ-పుంగవుచందమునన్ సమీరనం।
దనుఁడుశరీరదోహలవి-ధాపరిశోభితవిక్రమోద్యమం।
బునవిలసిల్లిఝుట్లనను-భ్రూకుటిఫాలమలంకరింపఁగన్॥ ౭౫॥

"విరాటపర్వము."

## 16 లక్షణము.

గీ. భువినికారాంతములకు సం-బుద్ధియొదవు।
నపుడువిష్ణుఁడ విష్ణుఁడా-యనఁగనొప్పు।
మఱియువిష్ణూయటంచుఁ గొం-దఱుప్లుతంబు।
వల్కుదురు శైలకన్యకా-ప్రాణనాథ॥ ౭౬॥

సూ॥ డుజదౌతునప్లుతస్యాత్సంబుద్ధావిత్యూతాం
విధుః కేచిత్॥

¶ వ. అని వాగనుశాసనునిసూత్రమును జరత్కారూ ముని శ్రీస్థయసి ఆయనప్రయోగమును నున్నది॥

సీ. శ్రీకంఠధర్మధు-రీణశంభూకమ,
లాధిపయీశాన-యదుపతిమృడ ... ...౭౭॥

"శ్రీనాథుని కాశీఖండము

## 17 లక్షణము.

గీ. పదములకు నెల్ల నారయ న్-బలుకుకృతులఁ।
బొదవు బహువచనములసం-బోధసలకు।
స్త్రీపురుషశబ్దములకొక-చెంత నార।
దొలఁగి ప్రథమా బహూక్తియ-ట్లుడరునభవ॥ ౭౮॥

¶ వ. మృగములార, ఖగములార, నరులార, తరులారయని ఆరవచ్చుటసులభము.

### ప్రథమా బహువచనమట్లువచ్చుటకు.

క. ఒప్పులుగలిగిన మెచ్చుడు।
దప్పులుగలిగిన నెఱింగి-తగఁదీర్పఁడుద।
ప్పొప్పునకుఁడొప్పు తప్పని।
చెప్పకుఁడీకవులు పాస్తి-జేసెద మిమ్ము న్।౭౯॥

,,అభినవదండి."

ఉ. అనఘమదియ్య వర్తనము-నందొకదోషముగన్న వారొనా।
యనుజుడులక్ష్మణుండుదన-కర్హముగానిగతింజరించెనో।
జనకతనూజనాకుఁబరి-చర్యలు సేయుతరి న్దపస్వినీ।
జనపరిచర్య లేమరెనొ-సంభ్రమకారణమేమి సంయముల్॥ ౮౦॥

,,రామాయణము."

¶ వ. ఈలాటి ప్రయోగములు బహుళముగాఁగలవు.

## 18 లక్షణము.

క. ఓరియనెడు సంబోధన।
పేరునఁబెక్కండ్రనొకనిఁ-బిలువఁగనను వౌ

నోరిజనులారయనగా।
కోరిజనుండాయనంగ-నుడుపతిమకుటా॥ ౨౧॥

ద్విపద. ఓరిరాక్షసులార-యుర్వి పై నేను।
శూరతవిలసిల్లు-సుగ్రీవుబంట॥ ౨౨॥

"రంగనాథుని రామాయణము. సుందరకాండ."

## 19 లక్షణము.

గీ. మొనసిక్రతులను కారాంత-ములఁ దెనుంగు।
సేయు నెడలను పూర్వ చ్చు-చెడునొకొక్క.।
తరని రాహువు బాహువు-తరువనంగ।
రాహు బాహు నుతరునన-రాజభూష॥ ౨౩॥

## రాహుశబ్దానకు.

క. ఉర్వీచక్రము వడఁకెను।
పర్వము లేకయును రాహు-భానునిఁ బట్టెన్ ... ... ౨౪॥

"శల్యపర్వము."

గీ. తతతనువు రాహు సోమామృ-తంబు మ్రింగ।
చక్రిదునిమిన మెడ గంటి-చాయబొలిచె॥ ౨౫॥

"ఆముక్తమాల్యద."

## బాహుశబ్దానకు.

గీ. నేలనాలుగు చెరఁగుల-నృపుల కొలువు।
లందు నేను నువర్తింతు-నవనినాథ।
యగ్గళించి నాయెదుట బా-హప్పళించి।

గడువఁజాలెడుమల్లులఁ-గాననెందు|| ౧౬||

"విరాటపర్వము."

## ఊరుశబ్దానకు.

చ. ఉరుతరవజ్రకర్క-శత-యుక్తగుధరోన్నతియుక్తగుచంబులన్।
సరసిజసంవికాసమును-జంద్రవిలాసము నెమ్మొగంబునన్।
కరికరలక్ష్మియుక్తగదలి-కాతరువిస్ఫురణంబునూరులం।
బొరయుటచిత్రమయ్యెనృప-పత్రికకాయలఁజవ్వనంబునన్|| ౧౭||

"కవికర్ణరసాయనము."

## రఘుశబ్దానకు.

మ. రజనీనాథకులైకభూషణుఁడవై-రాజర్షివైధారుణీ।
ప్రజనెల్లన్దయతోడధర్మచరితం-బాలింపుచుందోంటిధ।
ర్మజునాభాగుభగీరథుందశరథున్-మాంధాతరామున్రఘున్।
విజయున్బోలితిసద్గుణంబులజగ-ద్విఖ్యాతపారీక్షితా|| ౧౮||

"ఆదిపర్వము."

## తరుశబ్దానకు.

సీ. అరిగెడిరయమునఁ-దరులుబొల్పడిమ్రొగ్గఁ,
బదఘట్టనంబునఁ-జదిసిరాలు ... ౧౯||

"ఆదిపర్వము."

## జంతుశబ్దానకు.

మ. హలికుండెంతయునోజదున్నఁగనుసీ-రాగ్రంబునన్జోకిప్రా।
ణులనేకంబులుజచ్చుహింసయదియా-నోకాదోవేయేలమ।
ర్త్యులు నేలంజరియించుచోఁబదములం-ద్రొక్కంబడుంబెక్కుజం।

తులుహింసావిధిగాదనంగవశమే-దోషజ్ఞయూహింపుమా॥౯౦॥

"అరణ్యపర్వము."

## 20 లక్షణము.

క. జడపదతిర్యక్పదముల।
కడరఁగఁబుల్లింగమట్టు-లగుఁగొన్నిఁటికో।
క్కడలసముద్రుండనసుర।
గుఁడసఖ వాయసుఁడనంగఁ-గుక్కుటలింగా॥ ౯౧॥

### ఉరగుఁడనుటకు.

చ. అరిదితపోవిభూతినమ-రారులబాధలుబొందకుండగా।
నురగులనెల్లఁగాచినమ-హోరగనాయకుఁడానమత్సురా।
సురముకుటాగ్రరత్నరుచి-శోభితపాదుఁడునద్రినందనే।
శ్వరునకుభూషణంబయిన-వాసుకినాకుఁబ్రిసన్నుఁడయ్యెడున్॥

"ఆదిపర్వము."

క. మృగయార్థమరిగిహిమవ।
న్నగభూములయందుఁబవన-నందనుఁడొకప।
న్నగుచేతఁబట్టువడియి।
మ్ముగధర్మతనూజుచేత-మోక్షితుఁడయ్యెన్॥ ౯3॥

"అరణ్యపర్వము."

### వాయసుఁడనుటకు.

క. తలకొనిజలములబక్షుం।
బులుదుండమునొకఁజోకఁ-బోరిఁబోరినెగయన్।
బలమరిమైదిగఁబడెఁగా।

సొలసియొగయలేక వాయ-సుఁడు వెగడొందన్॥ ౯౪॥

"కర్ణపర్వము."

## 21 లక్షణము.

క. అమరఁగనొక్కొక్కయెడక|
బ్బములఁ బ్రయోగింపఁ జెల్లుఁ-బరికింపఁగ హం|
సములన హంసలనంగాఁ|
గుముదాప్తనిభోజ్వలాంగ-కుక్కుటలింగా॥ ౯౫॥

## హంసములనుటకు.

క. బలశాలియైనహంసము|
బిలచితిబురణించి పారఁ-బెలుచదనమునన్|
గలవేయింతకుమునుహం|
సలతో బురణించు వాయ-సంబులు జగతిన్॥ ౯౬॥

"కర్ణపర్వము."

ఉ. దుందుభివాద్యనిస్వనము-తోఁ దులఁదూఁగెడు బక్షపాతమం|
దందయతెర్కితో పనత-మైవినఁబడ్డవిహారలీలలం|
జెందిపరాకునన్నెలగు-చిత్తములుద్ధవిడింగలంగఁగా|
నిందునిభాస్యలప్పుడుస-మీక్షణజేసిరి రాజహంసమున్॥ ౯౭॥

"నైషధము."

## హంసలనుటకు.

గీ. వీరసేనసుతుడు-వీసందుహంసల|
నడబెడంగుజూచి-నగుచువాని|

నెగిచియెగిచివేడ్క-నెగయకుండఁగనొక్క।
హంసఁబట్టుకొనియె-నతిరయమున॥ ౯౫॥

ఇదివిభక్తిప్రకరణము.

శా. పారావారనిషంగసంశ్రితజన-ప్రాంచత్కృపాపాంగదు।
ర్వారాఘౌఘతమఃపతంగఘనసం-గ్రామాంగణాభంగనీ।
హారక్షీరపటీరహీరఘనసా-రాభ్రాపగాహారక।
ర్పూరేందూపలశోభితాంగసతత-ప్రోద్యద్భుజంగాంగదా॥ ౯౬

## గద్య.

ఇది శ్రీమత్కుక్కుటేశ్వర వరప్రసాదలబ్ధ కవితాసామ్రాజ్య ధురంధర ఘన యశోబంధుర కౌండిన్యస గోత్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్య పుత్ర బుధజనవిధేయ తిమ్మయ నామధేయ ప్రణీతంబైన సర్వలక్షణ సార సంగ్రహంబనుకృతియందుఁ బ్రథమాశ్వాసము

సంపూర్ణము.

శ్రీ ర స్తు.

శ్రీమార్కండేయస్వామినేనమః.

# సర్వలక్షణసారసంగ్రహము.

(ద్వితీయాశ్వాసము.)

శ్రీకలితాచలకన్యా।
ప్రాకటహృదయాబ్జభృంగ-పాణికురంగా।
భీకరదనుజవిభంగా।
గోకర్ణవిభూషితాంగ-కుక్కుటలింగా॥ ౧॥

వ. అవధరింపుమింక సమాసప్రకరణం బెఱింగించెద. ౨॥

## 1 లక్షణము.

గీ. పరిమితంబగునాంధ్రశ-బ్దంబుగృతుల।
సంస్కృతపదంబుతోడఁ బో-సంగికర్మ।
ధారయంబగుఁ బ్రోడగం-ధర్వకాంత।
లలరిరన శైలజాధీశ-హరమహేశ॥ ౩॥

ఉ. వాడిమయూఖముల్గలుగు-వాఁడపరాంబుధిఁగ్రుంకె ధేనువుల్।
నేడిటవచ్చె నేకతమ-నిష్టమెయిన్భవదగ్ని హోత్రముల్।
పోడిగ వేల్వఁగాఁబడియెఁ-బ్రొద్దునుబోయెఁగ చుండు నేనియున్।
రాడువనంబులోనమృగ-రాక్షసపన్నగబాధబొందెనో॥ ౪॥

"ఆదిపర్వము."

ఉ. మేలిమదావళంబులును-మేటిహయంబులుదమ్ముపిండునా।
భీలతఁ జుట్టురాగ రథ-బృందముతోఁ గురురాజుకర్ణుదో।
ర్లీఁగుదోడ్పడంగ రథ-రేణువుదీర్ణముగానతండుపాం।
చాలబలంబు పైనడరె-శౌర్యసముద్భటబాహువీర్యుఁడై॥ ౫॥

"కర్ణపర్వము."

సీ. జిలుగుసంధ్యారాగ-చీనాంబరముఁ గట్టి,
కుసుమగర్భఁ పుకీలు-కొప్పుదురిమి ... ౬॥

"కాశీఖండము."

గీ. నవతికారవరథికులు-గవిసికడిమిఁ।
బొదువుటయునన్ని శరముల-భూరిరయము।
మెరయనందందఁ దెగటార్చి-తరమనతనిఁ।
దాకె వేయుమున్నూరుదం-తావళములు॥ ౭॥

"కర్ణపర్వము."

ఉ. నన్నను గౌఁగలించుకొని-నావదనంబునకున్నిజాస్యమా।
సన్నము జేసియొక్క-మృదు-శబ్దమునించెమనోహరంబుగా।
నెన్నఁడునట్టిశబ్దముము-నీశ్వరమున్విసియే నెఱుంగన।
య్యన్నవబ్రహ్మచారిముఖ-మంబురుహంబుసమంబుచూడఁగన్॥

"ఆరణ్యపర్వము."

## 2 లక్షణము.

గీ. అరయఁగర్పూరగంధియు-హంసయాన।
యనుసమాసపదంబులు-దెనుఁగుసేయ।
నలరఁగప్పురగంధియు-నంచయాన।
యనఁగనొకకొన్నిపదముల-ధనదమిత్ర॥ ౯॥

## కప్పురగంధి యనుటకు.

ఉ. అప్పుడుశౌరిఁజూచిప్రమ-దాతిశయంబుహృదంతరంబులం।
జిప్పిలిసంభ్రమించికయి-సేయుతెరంగలరందిరంబుగా।
గుప్పనగూరియొండొరులఁ-గూడఁగనీకకడంగివేలుపుం।
గప్పురగంధులెక్కిరిధ-గద్ధగితోన్నతహర్మ్యరేఖలన్॥ ౧౦॥

" పారిజాతాపహరణము.

## అంచయానయనుటకు.

మత్తకోకిల. పంచసాయకసాయకంబుల-బారికోర్వఁగఁజాలకే।
నంచయానవరించునప్పుడొ-కప్పుడున్నముఁగూడివ।
ర్తించరాదని ... ... ... ౧౧॥

" ప్రౌఢకవిమల్లన రుక్మాంగదచరిత్ర."

## 3 లక్షణము.

ఆ. తెనుఁగుపదముమీఁద-దేవతాభాషయు।
సంస్కృతంబుమీఁద-సరవిఁదెనుఁగు।
దూఢిమీఱఁదప్పు-రుషలయివర్తిల్లు।
నిభవిభంగకుక్కు-టేశలింగ॥ ౧౨॥

## తెనుఁగుమీఁద సంస్కృతమునకు.

సీ. కస్తూరితోఁగూర్చి-గంధసారమలంది,
ముత్యాలతాటంక-ములుధరించి ... ౧౩॥

" కాశీఖండము."

గీ. చెలువనేత్రవిలాసంబు-చెవులసోఁక ... ... ౧౪॥

" విజయవిలాసము."

## సంస్కృతంబుమీఁద తెనుఁగునకు.

సీ. ధరయేయపాంసులఁ-దలఁచూపరాకుండఁ,
దనకూర్మిరేనియ-ప్పానమెుంచె ... ౧౫॥

" వసుచరిత్ర."

## 4 లక్షణము.

గీ. తెలుఁగుసంస్కృతపదమును-గలియఁగూర్చి।
సరవిఁజెప్పిననదికవి-వరులుగృతుల।
యందుమిశ్రసమాసంబ-టంచునంద్రు।
కలిదవృషవాహదురితాభ్ర-గంధవాహ॥ ౧౬॥

సీ. కటికచీఁకటిదిండి-కరములగిలిగింత,
నెవ్వాఁడుతోఁగకన్నె-నవ్వఁజేనకు ... ౧౭॥

" మనుచరిత్ర."

## 5 లక్షణము.

క. తనసానీయనుపదముల।
కొనసంస్కృతశబ్దవితతిఁ-గూర్చిసమాసం।
బొనరింపఁజెల్లుఁగృతులఁ।
ధనపతిసన్మిత్రకరటి-దానవజైత్రా॥ ౧౮॥

సీ. తనయశోవిశదము-క్తాసౌధపాళికి,
నంబుదాయనము వా-తాయనముగ ... ౧౯॥

"వసుచరిత్ర."

## 6 లక్షణము.

క. దినవెచ్చముగరకంఠుఁడు।
ననుగ్రామ్యపదములుగొన్ని-యలరుంగృతులన్।
ఘనులైనకవులరచనల।
వనజాతభవాదిదివిజ-వందితశర్వా॥ ౨౦॥

### దినవెచ్చమనుటకు.

సీ. కైలాసమునఁబంట-మైలారవిభుఁడుండె,
దినవెచ్చ మెవ్వఁడు-దీర్పఁగలఁడు .:. ౨౧॥

"కాశీఖండము."

### కరకంఠుఁడనుటకు.

క. ఎఱుకనియెఱుఁగకనీకున్।
మఱుకువనెదిరించినాఁడ-మనువుముదీనిం।
¶ గరకంఠాక్షమియింపుము।
నెరినెవ్వఁడునెఱుఁగఁగలఁడు-నీచరితంబున్॥ ౨౨॥

"అరణ్యపర్వము."

## 7 లక్షణము.

గీ. సంస్కృతపదంబులొగిసమా-సములుగూర్చు।
నపుడుగ్రకారనుగూడిన-యక్కరంబు।

¶ గరకంఠాయనుచో గరశబ్దమునకు గరళమర్థముఁ జెప్పి సంస్కృతసమాసముగా నిర్వహింపవచ్చును.

లూదియుండునొకొక్క-చో-నూదకుండుఁ।
దెనుఁగుఁగృతులందుసామజా-జినని-చోళ॥ ౨౩॥

ఉ. కావునఁగామక్రోధముల-గ్రాచుచునాశ్రితకోటిఁగాచుచున్।
భూవలయప్రజన్నమతఁ-బ్రోచుచురాజ్యముసేఁతమేలుభూ।
ఈవిధిలోనుగాఁగలుగు-సారఁపుధర్మములన్ఘటించుమే।
లావిరినప్రయత్నమున-వానికివచ్చునృపాలయమ్మెయిన్॥ ౨౪॥

.. శాంతిపర్వము."

సీ. సంధ్యాభివందన-శ్రద్ధయుజ్జనసేయు,
గీతవాద్యవినోద-క్రియలఁదగులు ... ౨౫॥

కాశీఖండము."

చ. అనవుఁడునిట్లనున్విదురుఁ-డక్కటధర్మసుతుండుబాంధవుం।
డును జెలికాఁడునుందగుభ-టుండునుబెద్దయున్గురుండుగా।
డెనరవరేణ్యధర్మప్రక-టీకృతచిత్తుఁడుశాంతమూర్తిస।
ద్వినయవివేకశీలముల-విశ్రుతుఁడాతఁడుగీడుఁబల్కునే॥ ౨౬॥

"ఉద్యోగపర్వము."

చ. కృపకృతవర్మలంగడిమి-గిట్టిశిఖండిప్రభద్రకుల్ మహో।
గ్రఁపువడిఁదోడ్పడంగభుజ-గర్వముజూపిననాబలాఢ్యులుం।
గుపితమనస్కులయ్యుబలు-గోల్తలఁజేర్చినలావుచేవగ।
య్యఁపుపెరవేల్పుదాల్మిసరి-నచ్చెరుపాటునముంచెఁజూపరన్॥

"శల్యపర్వము."

శ్లో॥ సంయుక్తే సంస్కృతాద్యస్యాత్సర్వమాంధ్రపదం ల
ఘుః । భవేదాద్యసమాసేపి రేఫయోగాత్పదంతథా

పదేపిచతథాత్వంస్యాత్ క్వచిన్నైవసరేఫకే ।
సర్వాస్వపిచభాషాసురహాయుక్తేషురేపరే ।
పూర్వవర్ణస్యలఘుతాచేష్టామల్పాదికేషిచ ॥

¶ వ. అనియథర్వణ సూత్రమున్నదిగనుక గీర్వాణమందునునీలాగునఁ గలదు.

శ్లో. ప్రాప్తనాభిహ్రదమజ్జనమితి- ... ... ౨౮॥

" మాఘకావ్యము."

శ్లో. ... కస్త్వాజ్జీవసిహేసఖేవిషక్రిమిన్యాయేనజీవామ్యహం॥ ౨౯॥

" చాటుధార."

## 8 లక్షణము.

గీ. సంస్కృతపదంబులొగిసమా-సములుగూర్చ।
కడలస్త్రీలింగములకుదీ-ర్ఘములుకురుచ।
లగుచునుండునొక్కచో-నాంధ్రకృతుల।
రమ్యధవళాంగకలశనీ-రధినిషంగ॥ ౩౦॥

క. పదిదినములైదుప్రొద్దులు।
పదఁపడిరెణ్ణాళ్ళునొక్క-పగలుఁ రేయిఁ ।
గదనంబుఁజేసిమడిసిరి।
నదిసుతగురుకర్ణశల్య-నాగపురీశుల్॥ ౩౧॥

" అథర్వణభారతము."

గీ. ... అనజగంబులమిగులఁబ్ర-ఖ్యాతిఁగాంచె।
ధరణిధవదత్తవివిధోప-ధావిధాస।
మార్జితశ్రీవిసృజితా-నిర్జరాల।
యేశ్వరుఁడుతిమ్మభూపతి-యీశ్వరుండు॥ ౩౨॥

" ఆముక్తమాల్యద."

చ. ¶ అపుడుపురంధ్రివర్గవృత-యై చరణాంకకృతార్థమైనక।
ప్రఁపునుమ్రుగ్గుపైమకర-పద్మములేర్పడవీక్షణప్రభా।
స్నపనవిచిత్రకుట్టిమము-నన్ వరనీరనిధుల్ జనింపన।
న్నృపమణిభాగ్యలక్ష్మికర-ణిందరుణీమణివచ్చెనొయ్యనన్॥ 33॥

"వసుచరిత్ర."

మ. కనకక్షోణిధరంబుకార్ముకముగా-కద్రూతనూజుండుసిం।
జినిగామాధవుఁడమ్ముగాఁబురముల-క్షీణైకదోశ్శక్తిఁగా।
ల్చినజోదీశ్వరుఁడిచ్చుగాతజయల-క్ష్మీసుస్థిరైశ్వర్యశో।
భనముల్ పెద్దయసింగమంత్రికిజగ-త్ప్రఖ్యాతసత్కీర్తికిన్॥3౪॥

"నైషధము."

ఇది సమాసప్రకరణంబింక క్రియలు విశేషణంబెఱింగించెద.

¶ పురంధ్రిభిశ్చక్రమశఃప్రయుక్తం అనికాళిదాసుగారికారాంతముగాఁబ్రయోగించినారు.

# క్రియావిశేషణప్రకరణము.

## 1 లక్షణము.

గీ. పృథివిస్థావరతిర్యక్ప్ర-భృతులకెల్ల।
క్రియలఁదగు నేకవచనముల్ - కీర్తిదముగ।
దేవమనుజాదికక్రియల్ - దెలుప నేక।
వచనబహువచనంబులై-వరలునీశ॥ ౧॥

స్థావరతిర్యక్పదములకు క్రియ యేకవచనమగుటకు.

శా. ఆకంపించెజగత్త్రయంబుదిశలెల్లా డెన్ సముద్రంబులు।
ద్రేకించెన్భయమందెభూతములు భే-దిల్లెన్ గులక్ష్మాధ్రముల్ ... ౨॥

"కాశీఖండము."

చ. ఒరగెవసుంధరాస్థలిమ-హోరగనాథుఁడువంగెఁగూర్మమున్।
దరలెనభంబుమ్రోసెసుర-దంతులుమ్రొగ్గెదిగంతరంబుల।
త్తరినదరెన్ మరుత్సుతుఁడు-దర్పమెలర్పనహార్యముద్ధతిం।
బెరుకఁగగోత్రశైలములు-పెల్లదరెన్ గలగెంబయోధులున్॥ 3॥

"భాస్కరరామాయణము."

గీ. కరులుధాత్రీతలంబుగ్రక్కదలనడచె- ... ౪॥

"శల్యపర్వము."

క. ఉద్భిజ్జములుజరాయు।
ప్రోద్భూతములండజాత-ములుస్వేదజముల్

తదూర్ధ్వమండలిఁజఱచ్చియు।
హాద్భుతముగఁబుట్టెహాల-హలకంధరులై॥ ౫॥

" కాశీఖండము."

## 2 లక్షణము.

గీ. తెలుఁగుకృతులందుస్త్రీలింగ-ములకుస్త్రీన।
పుంసకంబులచేతనం-బులవిశేష।
ణంబులగుగౌరిశుభదృష్టి-నవశుభప్ర।
దాయినిశుభప్రదంబన-ధనదమిత్రి॥ ౬.

## స్త్రీలింగమునకు స్త్రీలింగ విశేషణమగుటకు.

భారతార్థమందు--

ఆ. వెలయునఖిలభువన-ములలోనవారణ।
నగరిపురమతల్లి-నాదనర్చి।
రాజ్యలక్ష్మిమిగులఁ-బ్రబలనయోధ్యనా।
రాజవినుతిఁగన్న-రాజధాని॥ ౭॥

" రాఘవపాండవీయము."

## స్త్రీలింగమునకు నపుంసకలింగము విశేషణమగుటకు.

క. వరుణపురిసర్వలోకో।
త్తరముజ్వలమణిమయముసి-తప్రభమతిసుం।
దరమందుండుఁ వరుణుఁడు।
వరుణానీసహితుఁడైఘని-వంబుగనెమ్మిన్॥ ౮॥

" సభాపర్వము."

మ. దివిజాధీశుసుధర్మయన్ సభ సము-ద్వీక్షించు భూదేవరెం।
డవకైలాసమువోలెనున్న యది బ్రహ్మాండంబుతో రాయుచున్।
ధవళాశీప్వధరాట్టహాసవిమల-ద్రాఘిష్ఠశృంగాటమై।
యవదాతధ్వజశాటికాంచలచపే-టాధూతజీమూతమై॥ ౯॥

సీ. ఆవేశచూర్ణంబు-లఖిలేంద్రియములకు,
శృంగారరససము-జ్జీవనములు,
శంబరాంతకభుజా-జయకీర్తిమహిమలు,
కోకదంపతికద్ర-కూర్కాలశిఖలు।
బ్రహ్మాండపురవీధి-రత్నతోరణములు,
యామినీకర్పూర-హారలతలు।
నీరదాధ్వాంభోజి-నీబిసాంకురములు,
కుముదకాననముల-కూర్మిచెలులు।

గీ. గరళకంఠాట్టహాసంబు-గర్వరేఖ।
కైటభారాతినతనాభి-కమలశోభ।
చందిరికలుగాయుచున్న వి-సాంద్రలీల।
భువనమిదియెద్ది పరమభా-గవతులార॥ ౧౦॥

“ కాశీఖండము.”

## 3 లక్షణము.

క. తెలుఁగునఁ బ్రాణిపదంబులు।
వెలిగా బహువచనమునకు-విస్పష్టముగా।
నిలుచును విశేషణంబై।
పొలుపొందఁగ నేకవచన-ముమఖత్వంబీ॥ ౧౧॥

మాలిని. సురపతిసభఁ జూడం-జూడనంగారవృష్టుల్।

గురిసెఁగులిశధారల్-గుంఠితంబయ్యెదిక్కుం।
జరమదములడంగెన్-సర్వదిక్పాలకాంతః।
కరణములుభయోద్వే-గంబునన్సంచలించెన్॥ ౧౨॥

"ఆదిపర్వము."

¶ వ. ఇందులోఁ గులిశధారలు కుంఠితంబులయ్యెననుటకుఁ గుంఠితంబయ్యెనని బహువచనమునకు, ఏకవచనము విశేషణము బెట్టినాడు.

## 4 లక్షణము.

గీ. కలిగియనునట్టియర్థంబు-దెలుపుచోట।
నిలుపఁదగునైయనుపదంబు-దెలుఁగునందు।
గొడుగులరిగెలుఁబడగలు-ఘోటకములు।
నైవిభుండొప్పెననఁగఁగా-యజవిభంగ॥ ౧౩॥

మ. హిమవంతంబునకేఁగియొక్క-యెడనం-దేకాంతమొక్కర్తునీ।
రముఁగృష్ణాజినముంగమండలువునై-రాగంబువం-చించినం।
యమమున్గైకొనియున్నఁ జేరఁజనిపు-ణ్యాకారమున్ యాచనో।
ద్యమముంగాంతియుఁజూచిరావణుఁడుకా-మాయత్తుఁడై
యిట్లనున్॥ ౧౪॥

"ఉత్తరరామాయణము."

క. అరుణాశ్వంబులుబూచిన।
యరదముపైవీడెనిడుపు-లగుచేతులుబం।
ధురకంధరంబువెడలుపు।
టురమునునైద్రోణుఁడొప్పె-నుత్తరకంటే॥ ౧౫॥

"విరాటపర్వము."

సీ. తెల్లనిగొడుగును-వెల్లసిడమును నై,
యల్లవాఁడేపాండ-వాగ్రజుండు ... ౧౬॥

"ద్రోణపర్వము."

## 5 లక్షణము.

క. కలవాఁడనుచోఁ గలఁడనఁ
గలవారెయటన్నచోటఁ-గలరెయటంచుం
బలుకంగఁజనునుసత్కృతుల
న్నలినభవాదికనిలింప-నాయకభర్తా॥ ౧౭॥

### కలవాఁడనుచోటఁ గలఁడనుటకు.

క. సమరధుఁడుబిరుదులక్ష్మణ
కుమారుఁడుంగదిసిమొనలు-గోల్తలజేయన్
మిము నెల్ల మిగులుభుజగ
ర్వముమదమునుగలఁడుగొనఁడ-రాతులనధిపా॥ ౧౮॥

"ఉద్యోగపర్వము."

ఆ. చనునెనీకునిట్టి-సాహసక్రియసేయ
నెల్లవారికంటె-నెఱుకగలవు
గురుభుజుండనాకుఁ-గూర్తెనిసేయవు
మయ్యయిట్టిచెయ్వు-లనఘుయింక॥ ౧౯॥

"అరణ్యపర్వము."

### కలవారెయనుచోట కలరెయనుటకు.

ఆ చట్టబన్నిదంబు-చరచితిమట్లుగా
ననినబాముతెల్ల-ననయుమిదియుఁ

దల్లిబంచె సేన-ధర్మంబు సేయంగఁ।
దగు నెయెటుక గలరె-మగువ లెందు॥ ౨౦॥

"ఆదిపర్వము."

క. అమితంబగు నీతపఃము।
హిమయెటుఁగ కయిట్లు చేసె-నిదిదీనిసహిం।
పుము మత్తైన్యంబు నిరో।
ధము వాపుమయెటుకఁ గలరె-తరుణులు ధరణిజ॥ ౨౧॥

ఇది క్రియావిశేషణప్రకరణంబింక ప్రాసప్రకరణం బెఱింగించెద.

# ప్రాసప్రకరణము.

## 1. లక్షణము.

గీ. ఋత్వరవలపయిన్వచ్చు-నత్వమునకు।
ణత్వమాదేశ మొదవు నా-ణలకెపుడు।
ప్రాసమైత్రిదనర్చుగో-పతితురంగ।
ధృతనభోగంగకుక్కుటా-ధీశలింగ॥ ౧॥

క. త్రిణయనునిరాణివాసము।
నణిమాద్యైశ్వర్యవితర-ణామరతరువున్।
మణికర్ణికముక్తివధూ।
మణికర్ణికఁదలఁచుఁదపసి-మానసవీథిన్॥ ౨॥

"కాశీఖండము."

క. అనుటయుఁగృష్ణద్వైపా।
యనతనయుండిట్టులనియె-నవహితమతివై।
వినుమతిగుహ్యమునారా।
యణకవచముభక్తవాంఛి-తార్థప్రదమున్॥ ౩॥

"శృంగారషష్ఠం."

క. పోనుద్యోగము జేసిన।
ప్రాణంబాయింకనీకు-పాథేయంబా.
మానినిమందస్మితమధు।
రాననచంద్రికలుగ్రోలి-యరుగుముపిదపన్॥ ౪॥

"మధుసేనము."

క॥ ప్రాణాపానవ్యానో।
దానసమానములుద్వృత్తి-దలకొనజేయం।
గానోపెడునదియన్నము।
ప్రాణంబనన్నమనగఁ-బర్యాయంబుల్। ౫॥

"కాశీఖండము."

## 2 లక్షణము.

క. స్వరగణమయ్యుఋకారము।
బరికింపఁగ రేఫతోడఁ-బ్రాసంబగుచుం।
గరమొప్పవట్రసుడియ।
బ్బరముగఁబెరహల్లుతోడఁ-బ్రాసమగుశివా॥ ౬॥

### ఋకారరేఫలకు.

క. ఆఋషికుమారుగట్టిన।
చీరలుమృదులములుకడువి-చిత్రములుమనో।
హారములతనిబృహత్కటి।
భారమునందొక్కకనక-పట్టము వ్రేలున్॥ ౭॥

"ఆరణ్యపర్వము."

### వట్రసుడికి.

క. ¶ చావగునొవ్వరుపాండవు।
లేవురునని నీవుచెప్ప-నిప్పలుకులుడుః।
ఖావేశకరములైచే।
తోవృత్తిదహింపఁజొచ్చె-దుర్భరభంగిన్॥

"కర్ణపర్వము."

¶ చావరు, ఈకృష్ణుని ఈరెండుదాహరణములు వ్యర్థములు.

క. ¶ ఈకృష్ణునిసారథ్యము।
నాకృష్ణునిగాండివంబు-నైదోపకము।
న్నీకొలఁదిఁజక్కఁబడినీ।
వీనరువంశంబుఁగావు-మిభపురనాథా॥ ౯॥

"ఉద్యోగపర్వము."

## 3 లక్షణము.

గీ. ఆంధ్రగీర్వాణములనొక-యక్షరమున।
కంటివచ్చినకా్రరల-కరయమైత్రి।
జెల్లుప్రాసంబులనుగూర్పఁ-దెల్లమిగను।
బన్నగాధీశకేయూర-భయవిదూర॥ ౧౦॥

క. యేప్రాద్దుశూద్రమునివిగ।
తప్రాణుంజేసితీవు-ధర్మనిరతినా।
విప్రశిశువుచైతన్యం।
బాప్రాద్దయనూనముగస-మాహితమయ్యెఁ॥ ౧౧॥

"ఉత్తరరామాయణము."

## 4 లక్షణము.

గీ. ¶ కబ్బములక్ష్మిప్రియనుస్వర-లాక్కఁరమితర।
హల్లుతోప్రాసములఁగూర్పఁ-జెల్లుమునుమ।
హాకవీంద్రులుగడఁగిప-ద్యములనిలుపు।
టలనుమాధీశపీతప-ట్టణనివేశ॥ ౧౨॥

---

¶ కబ్బముల ననులక్షణము నుదాహరణముచు సంగతములుగావు.

శా. లోకత్రాణరతిన్ దదాగమమహా-లోకప్రవేశోత్కభా।
షాక్ప్రాప్తప్రథమద్వితీయపదగుం-జన్ మంజుమంజీరగ।
జ్ఞాకల్పామరరామభారతకథా-సర్గంబులన్ మించువా।
ల్మీకివ్యాసులఁగొల్చెదందదుభయ-శ్లేషార్థసంసిద్ధికిన్॥ ౧౩॥

«రాఘవపాండవీయము.»

## 5 లక్షణము.

ఆ. అందముగ గకార-హల్లుపైనితరాను।
నాసికప్రసక్తి-చేసినపుడు।
దిఙ్నగంబనంగ-దిగ్నగంబనఁగను।
ప్రాసమిరుదెఱఁగులఁ-బరఁగుశర్వ॥ ౧౪॥

క. అగ్నిహుతిజేసిఖాండవ।
భుగ్నివహముమరణబాధ-బొందింపుమనాఁ।
డగ్నులయొద్దనునాలవ।
యగ్నియనన్ వెలుఁగుచున్న-యమ్మునినాథున్॥ ౧౫॥

«ఆదిపర్వము.»

## 6 లక్షణము.

ఆ. బమలుబిందుపూర్వ-కముగఁబ్రాసంబుల।
నిలుపఁజెల్లులళల-కిలనభేద।
మొదవుఁగ్రతులయందు-నుడురాజకోటీర।
దురితదూరపీఠ-పురవిహార॥ ౧౬॥

### బమలకు.

ఉ. యిమ్ముగసర్వలోకజను-లెవ్వనియేనిముఖామృతాంశుబిం।
బమ్మువనుద్భవంబయిన-భారతవాగమృతంబుఁగర్ణరం।

ధ్రిష్మునునంజలిందవిలి-తొ్రివుదురట్టిమునీంద్రలోకవం।
ద్యంబరముంబరాశరసు-తుంబ్రణమిల్లికరంబుభక్తితోఁ॥ ౧౮
„ఆదిపర్వము."

ఉ. అమ్మఖవాజిబాండుతన-యాధ్వరవాహమెదిర్చిమోము మో।
వంబసివెట్టిహేషితర-వంబున ... ... ౧౯॥
„జైమినిభారతము."

## లళలకు.

ఉ. ప్రల్లదమేదియిట్లుశిశు-పాలుఁడువజ్రహతాద్రితుల్యుఁడై।
తెళ్లుఁడువానిదైనపృథు-దేహమువెల్వడితేజమంబరం।
బెల్లవెలుంగవచ్చిపర-మేశ్వరుదేహముఁజొచ్చెవిస్మయో।
త్ఫుల్లవిశాలనేత్రులయి-భూపతులందఱుఁజూచుచుండఁగన్॥
„సభాపర్వము."

## 7 లక్షణము.

క. లడలకునభేదమనుచున్।
వెడగులుగడుబ్రాసములను-విశ్రమములను।
బ్బడరఁగఁ(న్)లుపుదురదియొ।
య్యెడలనుభవ్యంబుగాదు-హిమకరమకుటా॥ ౨౦॥

ఆ. మొసలిమొసడివ్యాళ-మునువ్యాడమునువ్రీళ।
వ్రీడవెలుఁడుటయును-వెడలుటయును।
దళముదడమునాగ-దనరుపదంబుల।
లడలురెండుఁజెల్లు-నుడుపభూష॥ ౨౧॥

ఆ. వెలుడెనన్పదంబు-వెడలుటయంచుల।
క్ష్యంబునైషధమున-నరసిలడల।

కిలనభేదమనుచు-నలముద్దరాజు రా।
మనవచించెఁ దలఁప-నడిహుళిక్కు॥ ౨౨॥

క. కలవువివరింపఁగానా।
ఖ్యలువరుసన్ నిర్గమించె-ననుటకుధరలో।
వెలువడియెవెళ్ళివెడలెను।
వెలుఁడెనసంజిత్రప్పకాశ-విశ్వాద్ధీశా॥ ౨౩॥

"ఆంధ్రనామసంగ్రహము."

¶ వ. అని పైడిపాటిలక్ష్మణకవి చెప్పినాఁడుగనుక వెలుఁడెళనిన్నికద్దు.

చ. చిలుకలుఁగూయునో చెవులు-చిందరవోవగనంచు నెన్నఁడున్।
వెలుడఁడునందనోపవన-వీథులకైయటుమాళిభాగని।
ర్మలశశిరేఖసేయునప-రాధమునన్ గజదైత్యశాసనుం।
గొలువఁడుపాకశాసనుఁడు-కోమలినీదెసమూర్తిపెంపునన్॥ ౨౪॥

"నైషధము."

క. వెలుడిచను దెంచెనపుడ।
ప్పలభుక్కులకన్యవన్య-ఫలభుక్కులకుం।
గలనయ్యెనందుఁ జేకొని।
గెలుపునఁగపివీరులొడ్డ-గిలదోరకొనినన్॥ ౨౫॥

"రామాభ్యుదయము."

దడమనుటకు.

క. కొడుకులుఁదానునుగుజ్జపు।
దడములుపెక్కైనబలవి-తానవుదగుమై।
నడిపింపుచుమేలపునం।
గడములతోనపుడుశౌరి-కడునొప్పారెన్॥ ౨౬॥

"భీష్మపర్వము."

## మొసడియనుటకు.

తరల. ఇదిసారంగనయోగ్యమెవ్వరి-కిందువంశవరేణ్యవి।
న్నిదియకాదివియేనుతీర్థము-లీసముద్రతటంబునన్।
విదితముల్ దురితాపహంబులు-వీనినెవ్వరుమున్గనో।
డుదురుసన్మునులిందుకార్మొస-డుల్ వడింగొనుజొచ్చినన్॥ ౨౭

"ఆదిపర్వము."

## వీళియనుటకు.

క. బాలోన్మత్తపిశాచద।
శాలంబనమునజరించు-నంగడివీధిన్।
వీళాశూన్యతగంతే।
కాలునిపాదములమీఁదఁ-గల్గువిరాళిన్॥ ౨౮

"భీమఖండము."

¶ వ. ఈశబ్దములువినాగాను మిగిలినశబ్దములు ప్రయోగములు లేవు గనుక లడలకు మైత్రిలేదు.

## 8 లక్షణము.

గీ. అర్ధబిందువునిర్బిందు-వగుపదముల।
ప్రాసములుదీర్ఘములమీఁదఁ-బలుకఁజెల్లు।
ననుచుఁదగముద్దరాజురా-మనవచించె।
ప్రాస్యములమీఁదనటువలె-నలరుచుద॥ ౨౯॥

గీ. అర్ధబిందువై తేలిన-యట్టిటప్పల।
కరయప్రాసంబునిర్బిందు-వైననమరు।

వీఁపుమూఁపునుమరితల-మోఁపునయ్యె।
మాటలేటికిధాత్రిఁదాఁ-జేటికనఁగ॥ ౩౦॥

వ. అని అనంతుఁడు టపలకు మాత్రమె చెప్పినాఁడుగాని అన్నింటికిఁ గద్దు.

క. నాకొఁ అఁతదీర్చివచ్చుల।
నీకొఁ అఁతయయింకనూతు-నిందెగజూడక।
లోకమువంచింపఁగఁదగు।
చీఁకటియొదవెనిఁక నేమీ-సేయుదుఁజెపుమా॥ ౩౧॥

"విరాటపర్వము."

క. వీఁకబరతెంచినలుగడ।
దాఁకినకులుఁడరిగఘోర-తరశరహతినా।
మూఁకలువిరియఁగనర్జునుఁ।
డాకరముగఁదాఁకెనుగ్రఁ-డైరణభూమిక॥ ౩౨॥

"ఆదిపర్వము."

ద్విపద. మూఁగిచరించున-మ్మొకరితుమ్మెదల।
బాగొప్పకొప్పునఁ-బ్రబలినదాని॥ ౩౩॥

"రంగనాథుని రామాయణము."

క. ఆచింతామణిమునిచన।
పేఁచమణఁచుదాఁకనీక-పృథులోభముచే।
దాఁచుకొనుఁగాక నాచే।
నీచేనిఁక మోసపోవు-నేనరనాథా॥ ౩౪॥

"వరాహపురాణము."

క. మీటుఁగలరధికులనునొక।
నాటను వేవురపధింతు-నరుశరములునో।
నాటిపడ వైచునంతకు।
వేఁటాడెదఁబ్రతిబలంబు-వీరుల నెల్లన్॥ ౩౫॥

"ఉద్యోగపర్వము."

క. ఓడితి మెయ్యే మురణమునఁ।
గ్రీడికి గేడించి గాక-గెలు పేయతఁడున్।
వేఁడీ డాఁగనొకో మా।
తోడిబవరమట్లుఁదాను-దొలఁగంజనునే॥ ౩౬॥

"ద్రోణపర్వము."

క. ఆతఁడునుబుష్కరిణియను।
నాతికివైరిణిసమాఖ్య-నందనుఁగనియెం।
బ్రీతియొసఁగనుత్పలయను।
గోఁతియతనివలనఁగాంచెఁ-గొడుకులవరుసన్॥ ౩౭॥

"ఎఱ్ఱాప్రగడ హరివంశము."

క. ఆపన్నగముఖ్యులఁదన।
వీఁపునఁబెట్టుకొనిపఱచి-విపినములమహా।
ద్వీపములునదులునిఖిలది।
శాపాలపురములుజూపి-చనివారలకున్॥ ౩౮॥

"ఆదిపర్వము."

క. ఆపార్థుఁడుకోపానల।
సేపితుఁడైవిశిఖిశిఖలఁ-దీవ్రనిహతిన।

తూఁపులగమియేర్చిజముని।
కోపుగుగువఁబనిచెవారిఁ-గురువంశనిధీ॥ ౩౯॥

" ద్రోణపర్వము."

## కురుచలమీఁది అర్ధబిందువులకు.

చ. తగవులఁబోకరాజు బెడి-దమ్ములుపల్కినయేనిస్రైఁచియొ।
ప్పఁగనిలుమీఁగురుత్వముడు-పంగలవారికిఁబెద్దవారిమా।
టఁగొనమియాసుయోధనుక-డన్నిలుచుక్ మనమెల్లగౌరవం।
బుగఁగులవృద్ధుపల్కఁదల-పుంజననిచ్చినమెచ్చరేజనుల్॥ ౪౦॥

" ఉద్యోగపర్వము."

క. తగనక్కురువృద్ధునకునో।
సఁగనాటికినెల్లదృష్టి-సాత్యవతేయుం।
డగణితతపఃప్రభావం।
బుగనియధికవిస్మయంబుఁ-బొందజనంబుల్॥ ౪౧॥

" ఆశ్రమవాసపర్వము."

## 9 లక్షణము.

గీ, అక్కజంబుగనేర్తను-నట్టిపదము।
లోనిరేఫంబొకొక్కచో-లోపమొందు।
నేర్తురననేతురనఁగను-నేర్చినేచి।
యనఁగఁబ్రాసంబులనుఁగూర్ప-మనసిజారి॥ ౪౨॥

ద్విపద. నీతలలందండ-నేలపైఁగూల్ప।
నేతునేవీక్షింప-నిర్జరవైరి॥ ౪౩॥

" రంగనాథుని రామాయణము."

క. ద్యూతక్రీడకుఁగొండొక।
నేతుంగపటముననొప్ప-నిజనంబులునా।
చేతిధనమెల్లఁగొనిపరి।
భూతియొనర్చినవిరక్తిఁ-బొడమివెడలితిన్॥ ౪౪॥

" విరాటపర్వము."

క. కాచికొనివచ్చితగనా।
నేచినయట్లచటనచట-నిల్పితిమునినా।
ధాచేటునుభంగంబును।
నైచిత్తముశోకమునకు-నగ్గంబయ్యెన్॥ ౪౫॥

ఇది ప్రాసప్రకరణంబింక యతిప్రకరణం బెఱింగించెద.

# విశ్రమప్రకరణము.

## 1 లక్షణము.

క. స్వరవర్గాఖండప్లుత।
సరసప్రాదులును బిందు-సంయుక్తములున్।
బొరి నెక్కటిపోలికలును।
విరతులు పదికబ్బములను-వెలయు మహేశా॥ ౧॥

¶ వ. మఱియు వృద్ధివికల్పాభేద ప్రభునామవిభాగానునాసిక కాకు నిత్యాదివిరమణంబులు చక్కటివళ్ళును నసమాసనంఖసమాసనిత్యసమ్మాసాది విశ్రమంబులునసంగొన్ని భేదంబులుగలవు వానితెఱంగెఱింగించెద.

### స్వరవడికి.

## 2 లక్షణము.

గీ. ఓలినఆలు నైఔలు-నొక్కటగును।
లీలనీఈల్ ఋకారమే-ఏలునొకటి।
తలపనూఊలునోఓలు-గలయనొకటి।
స్వరవిరామంబులివి కరి-వదనజనక॥ ౨॥

### అఆలకు.

సీ. అవనిభారదురీణ-తాధరీకృతమహా,
కోరిడప్రధానుఁడ-ల్లాడరెడ్డి.......... 3॥

“కాశీఖండము.”

## ఇఈలకుఋకారమువచ్చుటకు.

గీ. ఈశ్వరద్రోహిగర్వాంధ-ఋషివరేణ్య।
బంధునాశైకకారణ-పాపకర్మ।
చావుమనియొక్క-పెట్టునఁ-జక్రధార।
దక్షుతలద్రెళ్ళవైచెఖా-లాక్షసుతుఁడు॥ ౪॥

"కాశీఖండము."

¶ వ. కడమయీలాగే తెలుసుకొనునది.

## వర్గవడికి.

### ౩ లక్షణము.

క. అడరఁగఁగచటతపంబుల।
కడనొక్కొకవర్ణముడుప-కడమవినాల్గుం।
దొడరితమతమకెవళ్ళగు।
మృడపీఠపురీనివేశ-మృత్యువినాశా॥ ౫॥

సీ. కమనీయరాజశి-ఖామణికవిరాజ,
గర్వమహీధ్రని-ర్ఘాతమునకు।
చతురకీర్తికిహిత-చ్ఛవికినాయోధన,
జయశీలునకుగుణ-ఝుంపునకును।
టంకితరాయక-ఠారిసాళువునకు,
డంబలాంఛనకోల-ఢాలునకును।
తత్వపురాణక-థారసవేదికి,
దానదయాధర్మ-ధాముమతికి।

గీ. పశుపతిప్రాప్తి సామ్రాజ్య-ఫలునకబ్జ।
బంధుబంధుర తేజోవి-భాసురునకు।
విశ్వవిభునకు సరిలేరు-విశ్వజగతి।
ననిననివివర్గవశులనఁ-దనరుఁగృతుల॥ ౬॥

"పెద్దరాజు కావ్యాలంకారచూడామణి."

## అఖండవడికి.

### 4 లక్షణము.

గీ. హల్లునకుహల్లువడియిడు-నడుపుదాని।
తుదినిస్వరముఘటిల్లిన-నదియఖండ।
వడియనఁగఁబొల్చుఁగృతులఁదే-వాదిదేవ।
యనుచుఁజెప్పినశైలక-న్యాధినాథ॥ ౭॥

ఉ. అన్న వుతండ్రియట్లవిను-నంతియగాదటమీఁదరాజవే।
మన్నగొఱంతలేదుమణి-మండనముఖ్యములైనకానుక।
ల్మున్నగసీతనిచ్చిజన-లోకపతిన్ శరణంబు వేఁడుమీ।
సన్నఁపుఁగార్యముల్వలదు-సందియమేలటుగాకతక్కినన్॥ ౮॥

"భాస్కరరామాయణము."

ఉ. ఆకులవృత్తిరాఘవుశ-రాగ్రమునందుఁదృణాగ్రలగ్ననీ।
రాకృతివార్ధినిల్చుటద-శాననుఁడీల్గుటమిథ్యగాదెవా।
ల్మీకులుజెప్పకున్నఁగృతి-లేనినరేశ్వరువర్తనంబుర।
త్నాకరవేష్టితావనివి-నంబడదాతఁడుమేరువెత్తినన్॥ ౯॥

"భైరవుని శ్రీరంగమహాత్మ్యము."

ఉ. తారకజిచ్ఛిఖండిశివ-తాండవమాడగతండుమర్దలోఁ।
దారరవంబు మేఘునిన-దంబని చేరినఁజూచినాళికా।
ద్వారబిలంబుజన్నివఁపు-వ్యాళముఁజొచ్చినఁదొండమెత్తిఘీం।
కారముఁజేసినవ్వు వెన-కయ్యాకృతీశ్వరుమంచుఁగావుతన్॥ ౧౦॥

"అరుణాచలపురాణము."

చ. అలరులబంతిజృంభికకు-నడ్డముసేయుచుఁగర్ణపాళితే।
తలుకులుద్రోయు మేనఁబ్రమ-దాస్యలునొయ్యనగోరమీటుచున్

"మనుచరిత్ర."

¶ వ. ఇట్టిప్రయోగములు కలవుగాని త్రికవుల ప్రయోగములు లేవు గనుక ఇదిసుప్రయోగముకాదు.

## 5 లక్షణము.

క. అక్కఱతెమ్మెరరూపఱ।
గ్రక్కదలఁగనోలమాస-క్రచ్చఱయనునీ।
పెక్కుపదములిరుదెఱఁగుల।
నిక్కముగనఖండవడిగ-ణించిరిసుకవుల్॥ ౧౨॥

¶ వ. ఈశబ్దములమీఁదవచ్చినవి అఖండయతులని కొందఱన్నారు.

### అక్కఱ అనుటకు.

సీ. మునిమాపుబలుగంబ-మునఁబుట్టిబంటున,
కక్కఱఁదీరిచినన్నృసిం-హంబవీవ ... ... ౧౩॥

"పారిజాతాపహరణము."

## హల్లునకు.

మ. నెఱయంబున్నమచందురుం జెనయునీ-నెమ్మోమునున్ జెక్కులుం।
జిఱునవ్వొప్పఁగఁజూడనీకపుటకల్-చెల్వొందనిం గ్రుచ్చియ।
క్కఱతోఁడంబోరినక్కఱనంగరమువీఁ-కం జేర్పనీకెమ్మెయిన్।
పఱఁతంద్రోవఁగఁజేసె నేయకటదై-వం బెందుఁజొత్తున్సతా॥౧౪॥

"ఆరణ్యపర్వము."

గీ. కఱలుధాత్రీతలమ్ముగ్ర-క్కఱ-దలనడచె ... ... ౧౫॥

## ఓలమాస యనుటకు.

గీ. అనివిచారించుచుండెన-య్యవనినాథుఁ।
డంతకఱయున్ననలుఱిఁగా-నతనినెఱిఁగి।
యెదురుగద్దియడిగ్గిపృ-థ్వీశతనయ।
యవనికాంతరమునవోల-మాసగొనియె॥ ౧౬॥

"నైషధము."

వ. అఱయనుట తఱుగుట యర్థముగనుక క్రచ్చఱ, ఱూపఱ, ఉక్కఱ యనుపదములు అచ్చు హల్లులు రెంటియందును యతులౌను,

## అచ్చునకు.

చ. తఱియగునంతకున్ రిపును-దగ్రతసైచుటనీతినీవునా।
కఱపినయట్లుసేయుముత-గంజనియాతనిఁగాంచినన్నే।
తెఱఁగుననైనఁబొందఁగమ-దిందలపోతయకల్గనేనిఁగ్ర।
చ్చఱమునివర్గవాహనుఁడ-వైజనుదెమ్మనుమంతఁదీరెడున్॥ ౧౭॥

"ఉద్యోగపర్వము."

## ఫల్గునకు.

చ. చిఱునగవొప్ప గాండివముఁ-జెచ్చెరసజ్యముఁ జేసి సేనలు।
క్కఱరభసంబు మైనదరఁ-గవ్వడి ద్రౌణియునీడవోకయ।
త్తఱిఁదరుమంగనస్త్రములు-దండడిమార్కొనిమండుచుండెఁజి।
చ్చుఱపిడుగుల్వడిందొరుగు-చాడ్పుననంబరవీథినుగ్రమై॥ ౧౭॥

“విరాటపర్వము,”

## ప్లుతవశికి.

## 6 లక్షణము.

క. క్రమమొప్పఁగ దూరాహ్వా।
నములన్ గానములరోద-నంబులసందే।
హములఁబ్లుత మొదవునదియున్।
రమణ త్రినేత్రాన్వితంబు-రాజకిరీటా॥ ౧౮॥

## దూరాహ్వానమునకు

ఉ. ఓవసుధామహేంద్రకరు-ణోదధియీదడవేలబోవరా।
వేవసుభూపయంచునెలు-గెత్తెవెసన్మొరవెట్టుచాడ్పునన్॥ ౨౦॥

“వసుచరిత్ర.”

## గానప్లుతమునకు.

శా. కాండావిర్భవభాండభూపరివృఢ-గ్రైవేయశైలేయసూ।
కాండాటాధిపకేతుమాతులబలా-కాశసవంతీమరు।
త్కాండాఖండలతుండిపాండురయశః-కర్పూరపేటీభవ।
త్కాండారాయనిమంత్రిభాస్కరునికొం-డాదండనాథాగ్రణీ॥

¶ వ. గానప్లుతమనఁగా స్తుతిచేయుటయందు వచ్చునది.

## రోదనప్లుతమునకు.

ఉ. ఏజనకాత్మజన్ దశర-థేశ్వరుకోడలరాముభార్య జం।
డో జనులారయడ్డపడ-రో సురలారసురారికంచుసం।
భ్రోజదళాక్షి శైలవన-భూములుదాఁటుచుభీతినేగుచో।
నీజలరాశిఁజూచిమది-నెంతదలంకెనో యేమిసేయుదున్॥ ౨౨॥

"భాస్కరరామాయణము."

## సంశయప్లుతమునకు.

చ. హరిహయుఁడేమియయ్యెనో క-దామదనానలతాపవేదన।
న్వరుణుఁడువిప్రయోగమున-వాడఁడెయింతకుదండపాణిదా।
విరహభరంబునన్నిగుల-వేగఁడెనో వ్వఁడెవీతిహోత్రుఁడున్।
స్మరశరకేళికాననస-మాగతమందసమీరణంబునన్॥ ౨౩॥

"నైషధము."

ఉ. యేగతియోగరూపమువ-హించెదో యేగతిప్రౌఢిమించెదో।
యేగతివేళఁగాంచెదవో-యేకతమున్నవధూజనంబునీ।
వేగతిఁబల్కరించెదవో-యిష్టసఖాభవదీయనీతికా।
ర్యాగతినేడుచూతముగ-దాయనియెంచిననాక్షణంబునన్॥ ౨౪॥

"వసుచరిత్ర."

## సరసవడికి.

## 7 లక్షణము.

క. పరగున్నణలొండొంటికి।
సరవిన్ శషసలుచనచ్చుఁ-జఛజఝములకుం।

బరికింపనయహూలేకము।
పరసవిరామంబులివిని-శాకరమకుటా॥ ౨౫॥

చ. అమరపతిన్వరించెదవొ-హవ్యవహుంజరణంబుఁద్రొక్కెదో।
శమనునిఁజెట్టవట్టెదవొ-సాగరవల్లభుఁబెండ్లియాడెదో...॥ ౨౬॥

"నైషధము."

## ప్రాదివళ్ళకు.

### ౮ లక్షణము.

క. ఉపసర్గలుప్రపరాపస।
మపిసుప్రత్యభ్యుదాఙ్వ్య-వాధ్యత్యనుప।
ర్యుపనిర్దుర్ని ప్రభృతుల।
హాపథరనిందొడవువిరతు-లిలఁబ్రాదియతుల్॥ ౨౭॥

టీక. ప్ర।పర।అప।సమ్।అపి।సు।ప్రతి।అభి।ఉత్।ఆఙ్।వి।అవ।అధి।అతి।అను।పరి।ఉప।నిర్।దుర్।ని॥ ఇవి ౨౦ ప్రాదులు.

సీ. ప్రమదాజనేక్షణ-ప్రార్థితసౌందర్య,
యాచకసంతత-ప్రార్థనీయ।
పృథివీసురప్రజా-భీష్టసందాయక,
యిభముఖ్యసైన్యకా-భీష్టయాత్ర।
పరమధర్మక్రియో-పాయసంచితకీర్తి,
యరిదుర్గసాధనో-పాయవేది।
వివిధశాస్త్రాగమ-వీక్షణతాత్పర్య,
యిందిరాసత్కృపా-వీక్షణీయ।

ఆ. ప్రబలతరగుణీని-రంతరవైభవ।
యష్టసిద్ధిబలని-రంతరాయ।

పరగుచుండునివియ-ప్రాదులుయతులన।
విద్వదంబుజార్క-విక్రమార్క॥ ౨౮॥

"విక్రమార్కచరిత్ర."

¶ వ. మఱియు నచ్చుహల్లులకుఁ జెప్పుచున్నాను.

## హల్లునకు.

గీ. ప్రాణబంధువుఁడైనయ-ప్పక్షివిభుఁడు।
అభ్రమార్గంబునందొయ్య-ననుసరించి......॥ ౨౯॥

"నైషధము."

## అచ్చునకు.

గీ. రజకితోడనుడక్క్యతో-శ్రమణితోడ।
విధవతో నాథుతో రాయు-వెలఁదితోడఁ।
జెడిపితోడుతఁబోరామి-సేయఁడగదు।
ప్రాణసంకటమైనపు-ణ్యాంగనలకు॥ ౩౦॥

"కాశీఖండము."

ఉ. అత్తకుభక్తిగల్గితగ-నాయమజెప్పినమాటికి-జీవికా।
వృత్తములావహింతుగురు-విప్రసురాతిథిపూజనంబుల।
త్యుత్తమభక్తిఁ నేనతగ-నోపియొనర్తుఁ బ్రియంబుఁదాల్మియుఁ౯।
మెత్తదనంబుసంతతము-మేలుగఁదాల్తునమస్తభంగుల౯॥ ౩౧॥

"ఆదిపర్వము."

ఉ. అంతసుయోధనుండుహృ-దయంబునవిస్మయమందియంతవృ।
త్తాంతముస్వప్నవృత్తముక్రి-యంబలపోసినిజంబకాఁగన।

త్యంతమునిశ్చయించుచుఁబృ-థాసుతులఁ సమరంబులోనని।
ర్జింతునకాకయంచువిక-సిల్లెదురాసదభగ్నబుద్ధియై॥ ౩౨॥

"భారతము."

## బిందువళ్ళకు.

## 9 లక్షణము.

ఆ. వరుసటతపవర్గ-వర్ణచతుష్కముల్।
పిరుదసున్నలూని-నెరియనంత్య।
వర్ణములకుఁగృతుల-వళులగునవిబిందు।
యతులటంద్రుసుకవు-లభ్రకేశ॥ ౩౩॥

సీ. నందనోద్యానమం-దారకచ్ఛాయల,
విశ్రమింపఁగనీక-వేడ్కగాదె......॥ ౩౪॥

"నైషధము."

మణిమయస్తంభశుం-భద్దీపకళికలు,
వెనవేలిరువంక-వెలుఁగుచుండ......॥ ౩౫॥

"రామాభ్యుదయము."

## వర్గవర్ణములు మొదటనుండగా నంత్యవర్ణములు తుదినుండుటకు.

సీ. సనకాదిదివిజమ-స్కరిబాలగోపిచం,
దనకుంద్రపాళికల్-నాకినాకి......॥ ౩౬॥

"ఆముక్తమాల్యద."

ఉ. ఆకరివేల్పుసామిచర-ణాబ్జములంజనియించినారమం।
దాకినితోడునీడలయి-నారునిజమ్ముగఁగమ్మకట్టుదా।
మైకమనీయకీర్తిమహి-మాతిశయంబులమించినారభ।
ద్రాకృతులద్రిధీరులుప్ర-భాద్రులుమాద్రులుశూద్రులప్పరిన్॥౩౭॥

"తెనాలిరామలింగయ హరివిలాసము."

క. కడుదడవునిద్రబోతిం।
బడతీనను దెలుపవలదె-మతియొక్కరుఁడే।
కుక్కుడుజవమునఁబట్టిబలం।
బెడలఁగననుఁదిగిచెనాతఁ-డెవ్వఁడుచెపుమా॥ ౩౮॥

"అరణ్యపర్వము."

## సంయుక్తవళ్ళకు.

### 10 లక్షణము.

ఆ. వసులపట్టద్విత్వ-వర్ణంబునిలిచిన।
నిరుదెఱంగుయతికిఁ-బరగుచుండు।
క్ష్మావిభుండుభువన-మహితయశుండన।
క్ష్మాశతాంగదక్ష-సవనభంగ॥ ౩౯॥

సీ. నందీశ్వరక్షిప్త-నారంగఫలపాక,
తరలవిద్యాధరీ-స్తనభరములు.........॥ ౪౦॥

"శ్రీనాథుని హరవిలాసము."

* స్త్నానశబ్దము స త న కారములకు సంయుక్తయతికిఁ జెల్లును.

ఉ. స్త్నానముఁజేసిధౌతపరి-ధానముఁగట్టి.........॥ ౪౧॥

"హరవిలాసము."

* స్త్నానశబ్దములో తకారముకలదనుట విచారణీయము.

గీ. స్నానమును సంధ్యయును బితృ-తర్పణంబు........॥ ౪౨॥

" విష్ణుభజనానందము."

సీ. స్నానంబు దీర్చి ధౌ-తము లైనవస్త్రముల్,
ధరియించి సాంధ్యకృ-త్యములు నడిపి... ౪౩॥

" మత్స్యపురాణము."

## ఎక్కటివళ్ళకు.

## 11 లక్షణము.

క. అక్కజముగ మరవజలా।
లోక్కక్కటితమకుఁదమరె-యొనరఁగవను లై।
చక్కంబడి కబ్బంబుల।
నెక్కటివళులనఁగఁదనరు-నిభదైత్యహరా॥ ౪౪॥

## మకారమునకు.

చ. మదనుఁడు రెండు చేతులను-మార్చుచు నేసెడుతూఁపులో యనన్...॥

" నైషధము."

## రేఫకు.

గీ. రాజబింబమునందు సా-రము హరించి।
చేసినాడు విధాత యీ-చెలువ మోము......॥ ౪౫॥

వ. కడమ యీలాగే తెలిసికొనునది.

## పోలికవళ్ళకు.

## 12 లక్షణము.

క. తగిలి మకారముకడునిం।
పుగఁ బోలికవడి యనంగ-బుధులకగుం।

దగమూల్ బూలగు నెడనో।
ప్పగ సుకవులసత్త్వబంధ-ములఁబరమేశా॥ ౪౭॥

క. ఎట్టివిశిష్టకులంబునఁ।
బుట్టినసదసద్వివేక-ములుగల్గినఁదాఁ।
గట్టినకర్మఫలంబులు।
నెట్టనభోగింపకుండ-నేర్తురమనుజుల్ ॥ ౪౮॥

## వృద్ధివళ్ళకు,

## 13 లక్షణము.

క. పూనియకారాంతంబుల।
పైనేఓలదుకనదియె-పన్నుగనైఔ।
లైనిల్చివృద్ధిపళులనఁ।
గానిరుదెఱఁగులఁబొసంగు-గౌరీరమణా॥" ౪౯॥

## ఏకారమునకు.

మ. అనురాగాకృతికందకందళిముభో-గైకాంతసారంబుయౌ।
వనసర్వస్వమశేషవిభ్రమకళా-స్వాంతంబువిశ్వైకమో।
హనశృంగారరహస్యమంగజవిజృం-భావాహనాగ్రక్షణం।
బునరేశాత్మజచూట్కిగ్రోలెనపుడా-భూపాలసౌందర్యముఙ్॥

"కవికర్ణరసాయనము."

ఉ. ఆకమలాక్షీరూపమహి-మాతిశయంబుమనోహరంబుభో।
గైకపరాయణుల్ పురుషు-లంగ జూఁడప్రతికారచేష్టిత।
స్వీకృతలోకుఁడట్లగుటఁ-జేటుపురంబునవారికెప్పుడుం।
గాకెటులుండునిట్టియవ-గాఢపుపొత్తుమునంగవచ్చునే॥ ౫౧॥

"విరాటపర్వము."

సీ. ఏవ్యానిసత్యదా-నైకవిలాసంబు,
లారూఢతరతులా-పూరుషంబు......॥ ౫౨॥

"పారిజాతాపహరణము."

శా. శ్రీకాశీనగరాధిరాజ్యపదవీ-సింహాసనాభ్యాసిలో।
నైకగ్రామణివిశ్వనాథుఁడువిశా-లాక్షీమనోభర్త......॥ ౫౩॥

"కాశీఖండము."

## ఓకారమునకు.

శా. నీకంఠార్పితకాలపాశముశిరో-నిర్ఘాతపాతంబులం।
గాకస్సంచరకాళరాత్రిగళబ-ద్ధోదగ్రకాళాహిక।
న్యాకారాగతమృత్యుపుంజనకక-న్యం వేగ మెప్పించిలో।
నైకత్రాణునిరామునిన్ గనుమనీ-కబుద్ధిగాకుండినన్॥ ౫౪॥

"భాస్కరుని రామాయణము."

గీ. వీటిపెద్దతలారని-శ్యాటికలికి।
గన్నమొలవేల్పుపార్వతీ-దేవిపట్టి।
కెలఁకభైరవుఘుర్ఘుర-గణపరీతు।
డనుసరించిరిమునులునా-కౌకసులును॥ ౫౫॥

"కాశీఖండము."

## వికల్పయతులకు.

## 14 లక్షణము.

ఆ. నలిగకారహల్లు-నమలతోఁబొదలిది।
జ్ఞాగముదిగ్న్గంబు-నాగవాజ్ఞ।
నములువాగ్మ్నములు-నాగగబ్బములవి।
కల్పయతులు రెంటఁ-గలుగునభవ॥ ౫౬॥

క. జ్ఞానంబువడయుటకు వా।
జ్ఞానసములు సునిహతములు-గావింతురుస।
జ్ఞానిత శాంతికొఱకువ।
జ్ఞానంబునకాత్మనియతి-సలుపుదురుబుధుల్ ॥ ౫౭॥

"శాంతిపర్వము."

¶ వ. కడమయిలాగే తెలిసికొనునది. ఇందుకు,

## 15 లక్షణము.

గీ. అమరనుద్ధతపదముప-ద్యములునిలుపు।
నపుడువళులిరు దెరఁగుల-నగుచునుండు।
హరిమహాగ్రాహవాంగణో-ద్ధతుఁడు శౌరి।
దనుజసంపద్ధరణగుణో-ద్ధతుఁడనశివ॥ ౫౮॥

¶ వ. ఇవియువికల్పయతులన్నారు.

### అచ్చునకు.

సీ. అరివీరభటమహో-ద్ధతినడిగంపింప,
దురమునన్నిల్చిత-ద్రోహిఁదునిమి। ౫౯॥

"వసుచరిత్రము."

### హల్లునకు.

ద్విపద. అలఘుబలోదీర్ణ-నాకుంభకర్ణు।
తలద్రెవ్వ నేసియు-ద్ధతిమించియున్న॥ ౬౦॥

"రంగనాథరామాయణము."

సీ. తరుణార్కకబళనో-ద్ధతిఁజూపెనెవ్వాఁడు,
రుచులచేఁ ఫలమోహ-రుచులచేత। ౬౧॥

"వసుచరిత్రము."

## అభేదవళ్ళకు.

## 16 లక్షణము.

క. కృతుశపఫబభలు వాకున్।
యతినిలుపన భేదవిరతి-యనఁగాఁబరగున్।
శతమఖముఖనిఖిలమరు।
త్ప్రతతిస్తుతచారుచరణ-వనజాతశివ॥ ౭౨॥

క. ఉరగకళేబరమంసాం।
తరమునఁబడి వ్రేలుచునికిఁ-దలఁపకయచల।
స్థిరుఁడైపరమధ్యానా।
పరతేంద్రియవృత్తినున్న-వానిశమీకున్॥ ౭౩॥

"ఆదిపర్వము."

ఉ వారలువారిభూరిపరి-వారముతోనవిమానమెక్కి-రా।
గారఘునందనుండుగిరి-కాంచనతోరణచిత్రకేతన।
ద్వారనికాయమైననిజ-పట్టణముత్సుకవృత్తిఁజొచ్చినిం।
డారుముదంబునన్ భరతు-నాకృతివ్రాలినలీలఁగ్రాలఁగన్॥ ౭౪

"ఉత్తర రామాయణము."

క. కోరియనేకయుగంబుల।
పారతపోయుక్తులయిన-వారికిఁబడయన్।
దూరమునీసభమతినీ।
కారుణ్యంబంతకంటెఁ-గడుదవ్వెందున్॥ ౭౫॥

"అరణ్యపర్వము."

## వబయోరభేదమునకు.

మత్త. ధీరులీవ్ధృతరాష్ట్రపాండుల-తిప్రశస్తగుణుల్ ప్రసి।
ద్ధోరుకీర్తులునాకునిద్దఱు-నొక్కరూపతలంపఁగా।

వీరువారనునట్టిబుద్ధివి-భేదమెన్నఁడులేదుగాం।
ధారిపుత్రశతంబునందుఁబృ-థాతనూజులయందునున్॥ ౬౬॥

,,ఆదిపర్వము.''

ఉ. నేఁటికిఁ జెల్లెఁగాక రజ-నీచరకోటికినెల్లి నింకఁబో।
దాఁటిక వాటముల్ విరుగ-దాఁచుటచేతులతీఁటవోక మై।
తీఁటలువోవరక్క-సులఁ-దీర్చుటరాముఁడొనర్పకున్నె పెన్।
వేఁటకురావణాదిమృగ-బృందముఁ దార్చుటలంచుఁ దార్చినన్॥

,,భాస్కరునిరామాయణము.''

క. పరిజనములకున్ నీకున్।
ధరలోన సగంబెచాలు-తక్కిన సగము౦।
గరము-చితంబుగఁ బాండవ।
వరునకుధర్మజునికిచ్చి-బ్రతుకుము పుత్రా॥ ౬౭॥

,,ఉద్యోగపర్వము.''

ఉ. వాలికెచూపుమత్తవన-బర్హికిశోరపులాస్యలీలపై।
వ్రాలిచిపచ్చకప్పురపు-వాసనతోడిముఖారవిందతాం।
బూలముమోవిమోవిపయి-మోపుచురాధికకిచ్చుధూర్తగో।
పాలుఁడుబ్రోచుఁగావుతన-పారకృపామతిమంత్రియన్ననిన్॥

,,భీమఖండము.''

## 17 లక్షణము.

క. రలలకభేదంబనియు।
మ్ములఁగొందఱువసుచరిత్ర-మునలక్ష్యమని।
శ్చలగతినారసికలుఁగం।
బలుకుదురదియొల్లకల్ల-పర్వతనిలయా॥ ౭౦॥

శా. ఓలోలంబకయోలయోలలనయో-లోలంచుమేలంబునన్।
లోలంబాలకయోర్తుగు్రింకిబిసవ-ల్లుల్ దున్మితూఁటాడికెం।
గేలంబూనితటాలునన్నెగసెన-క్షీణాంబునాదాంబుజా।
క్షీలోకంబుజయించివారలయశ-శ్శ్రీఁదెచ్చుచందంబునన్॥ ౭౧॥

"వసుచరిత్ర."

టీ. లోలంబాలకయోర్తుగు్రింకి యనఁగా=లో నీళ్లలోను, లంబాలక యనంగా=విస్తారమైన అలకములుగలది యోర్తుగు్రింకి యిక్కడనే రోలంబాలక తుమ్మెదలవంటి అలకములుగలదని రేఫలకారములకు అభేదముఁజెప్పుచున్నారు. ఇటువంటి ప్రయోగములుమఱియొక్కడనులేవుగనుక రోలంబాలకయను పాఠముకాదు. లోలంబాలకయనియె చెప్పకొనునది. కనుక రేఫలకారములకు మైత్రిలేదు. నిఘంటువు। సమౌరోలంబలోలంబౌరేఖాలేఖాచ కథ్యతే। తథామార్జారమార్జాలౌతరుణీతలునీతిచ॥ అనియు॥ క. కేశాదిరాయయభినవ। లీలామకరాంకచంద్ర-లేఖాంకుర...... అన్నచోట రేఖాంకురమని నైషధమందున్నదనుకొనిరి "రేఖాలేఖాచకథ్యతే" అని ద్విరూపకోశమందుఁ జెప్పినాడుగనుక "లేఖాంకుర' యని మూడోపాఠమే సిద్ధము॥ ౭౨॥

## ప్రభునామయతికి.

## 18 లక్షణము.

ఆ. అమ్మయక్కయప్ప-యయ్యయన్నయునని।
పలుకుచోటనూదఁ-బడకరెండు।
చందములనువళులు-జెందుసుప్రభునామ।
విరమణములనంగ-వృషతురంగ॥ ౭౩॥

## అచ్చునకు.

మ. జయధాటీసమయంబులన్ విలయజం-ఝామారుతాడంబరా।
క్షయరంహఃప్రవిజృంభమాణఘనని-స్సాణోగ్రభేరీస్వనం।
బయిరొడ్డాదిభయంకరోడ్డమరశౌ-ర్యంబైనశ్రీరెడ్డిదా।
డ్డయయల్లాడనృపాలరాహుతకుబి-ట్టల్లాడుదిక్చక్రముల్॥ ౭౪॥

"కాశీఖండము."

ద్విపద. శ్రీకరరుచిసాంద్ర-చిరయశోరుంద్ర।
ఆకారచంద్ర రా-మయభాస్కరేంద్ర॥ ౭౫॥

"రుక్మాంగదచరిత్ర."

మ. అమలోదాత్తమనీషమైనుభయకా-వ్యప్రౌఢిభావించుశి।
ల్పమునం బారగుఁడంగళావిదుఁడనా-పస్తంబసూత్రుండఁగా।
తమగోత్రుండమహేశ్వరాంఘ్రికమల-ధ్యానైకశీలుండన।
న్నమకుంగొమ్మనమంత్రికిన్ సుతుఁడఁది-క్కాఖ్యుండసన్మాన్యుఁడన్

"ఉత్తరరామాయణము."

## హల్లునకు.

సీ. కూరిమితమ్ముఁడు-గుంటూరివిభుఁడుకొ,
మ్మనదండనాథుండు-మహితకీర్తి॥ ౭౭॥

"విరాటపర్వము."

మ. అనతారాతివసుంధరారమణస-ప్తాంగాపహారక్రియా।
ఘనసంరంభవిజృంభమాణపటుదోః-ఖడ్గద్వితీయార్జునుం।
డనవేమాధిపరాజ్యభారభరణ-వ్యాపారదక్షుండుపె।
ద్దనమంత్రీశుఁడుమామిడన్నసుతుఁడే-తన్మాత్రుఁడేచూడఁగన్॥

"నైషధము."

## విభాగవడికి.

### 19 లక్షణము.

ఆ. ఇచ్చెనప్పుఁడు దోసి-డేసి హొన్నులు నేఁబ।
దేసిమణులు నెలమి-ద్విజాలకనఁగ।
సరవితోఁ బ్రమాణ-సంఖ్యాపదములపై।
నగువిభాగయతులు-నగనివేశ॥ ౭౯॥

గీ. నీవు చేసినదోషంబు-నీకెయుండె।
దీర్ఘదోషంబు మాకునిం-తేసియేల।
మొగమునందున్న నీదైన్య-ముద్రఁజూచి।
కరుణజనియింపఁగాచితి-ధరణినాథ॥ ౮౦॥

‟హరిశ్చంద్రోపాఖ్యానము.”

గీ. అప్పటికినియ్యకొంటిగా-కబ్జవదన।
ఋషులపాళంబులేయింత-లేసిపనులు।
కొసరకాఁబోతునాఁబోతుఁ-గుర్రములాడ।
నడిమిలేఁబెయ్య దెసవచ్చె-నాకునిపుడు॥ ౮౧॥

‟కాశీఖండము.”

గీ. కొదమసంపెంగపూవులు-గుత్తిపువ్వు।
లావియొకర్తె శ్రీవత్స-లాంఛనునకు।
దర్శనంబిచ్చె మత్ప్రయో-ధరములింత।
లేసిగలవని తెలిపెడు-లీలతోడ॥ ౮౨॥

‟రాధామాధవసంవాదము.”

## అనునాసికవళ్ళకు.

## 20 లక్షణము.

క. కవిసమ్మతులంగృతులన్।
టవర్గచతురక్షరములు-డాపలిసున్నం।
గవసినయెడనణలకువళు।
లవునవియనునాసికాఖ్య-యతులుమహేశా॥ ౧౪॥

క. బలవంతుఁడైనవాలికిఁ।
దలఁకుచుఁగిష్కింధవెడలి-త్వరతోనలుది।
క్కులకుంబారిమహీమం।
డలమెల్లనఁజూచినాఁడ-నాఁడునరేంద్రా॥ ౧౪॥

"మల్లిఖార్జునభట్లకిష్కింధాకాండ."

సీ. నిగమచోరకునిఖం-డించినయలతయో,
యబ్ధిలోగిరివేచి-నట్టియలతొ॥ ౧౫॥

"సూరన్నపరమయోగివిలాసము."

ఉ. హస్తగృహీతపుస్తకము-నందులిఖించినయట్టినీలకం।
ఠస్తవముంబఠింపుచుఘు-నస్థిరధీగుణవైభవోన్నతుల్।
విస్తరిలంగఁబాలకుల-వేవురలోశిరియాలుఁడొప్పెన।
ధ్వస్తలిపిప్రపంచుఁడుగ్ర-హంబులలోనుడురాజుకైవడిన్॥ ౧౬

"శ్రీనాథునిహరవిలాసము."

శా. శ్రీరంగేశ్వరనాభిపంకజరజ-శ్రీకంటెఁజోళేంద్రత।
న్వీరాజత్కుచపాళిమంజరులకం-టెన్ సహ్యభూభృత్తటీ।
నీరంధ్రోజ్జ్వలగైరికద్రవముకం-టెన్ వన్నెఁగావించెఁగా।
వేరీతోయముకృష్ణరాయఁడహితో-ర్వీనాథరక్తప్రభన్॥ ౧౭॥

"పారిజాతాపహరణము."

## కాకుస్వరవడికి.

### 21 లక్షణము.

క. శోకభయసంశయాదులఁ।
బ్రాకటముగఁ బ్రశ్నలందుఁ-బ్రభవించుస్వరం।
బే కాకువందుఁ బోడముం।
గాకుస్వరయతులనంగ-గర్వవిభంగా॥ ౨౨॥

మ. అనుమానింపక తోఁడఁబుట్టువుల కా-దా తున్మితూఁటాడనెం।
దునుగ్రొన్నెత్తురు చేరు తైపరపనిం-ద్రుండుగ్రతం డైత్యులన్।
మునులవ్వీరు భజింపరో క్రతువులా-మోదంబుతో నమ్మహా।
త్ముని జేయింపరొ యూర్ధ్వలోకమది గా-దో యేలడో నాకమున్॥

"శాంతిప్పర్వము."

ద్విపద. అట్టినామీదనీ-వాయెదిర్చెదవు।
పట్టిచట్టలు వాడి-పారవైచెదను॥ ౯౦

"రంగనాథుని రామాయణము."

ఉ. అక్కట గంధవాహహతగ-వాహరిణాంకునిఁ గూడి...... ౯౧॥

"మనుచరిత్ర."

ఉ. అప్పుడు భీష్ము లేమి హృద-యంబున నుమ్మలికంబు గూరఁగా।
నెప్పటిచందము ల్విడిచి-యేడ్తెర దక్కినచూపులొండొరున్।
రెప్పలమాటునన్ బోలయ-నీసుతుపాలికివచ్చు రాజులం।
దిప్పుడితండు రావలువ-దేయని కర్ణుఁదలంచి రందఱున్॥ ౯౩॥

"ద్రోణపర్వము."

శా. ఏణీశాబకలోలనేత్రకనుఁ గొం-చేవీరు విద్యాధరుల్।
మాణిక్యోజ్జ్వలకర్ణకుండలులు సం-బంధాసిధేనుల్ రణ।

ద్వీణాపాణులు చంద్రికామలశిరో-వేష్టుల్ త్రిపుండ్రాంకితుల్
వ్యాణీయ్యస్తరతారహారులు శివ-ధ్యానైకనిష్ఠాపరుల్ ॥ ౯౩॥

“పారిజాతాపహరణము.”

## నిత్యవడికి.

## 22 లక్షణము.

క. విదితముగ నేనియనియెడు।
పదమన్యపదంబుతోడ-పద్యంబులలో।
నదుకునెడ నిరుదెరంగులఁ।
బొదవున్ నిత్యయతియనఁగ-భుజగవిభూషా॥ ౯౪॥

గీ. రాజవరుఁడైనపార్థివ-రాజుగాని।
యీతఁడని సేయఁగాఁదగఁ-డేనివీని।
నెల్లవారలుజూడంగ-నీక్షణంబ।
రాజుఁజేయుదు నేనంగ-రాజ్యమిచ్చి॥ ౯౫॥

“ఆదిపర్వము.”

గీ. ఎట్టియపరాధమొనరించె-నేనితల్లి।
కొడుకుశపియింపదిభ్భంగిఁ-గ్రూరబుద్ధి।
నతివసత్యంబుఁజెప్పుమె-వ్వతెవునీవు।
నావుఁడునుశాపభీతిన-న్నలిననేత్రి॥ ౯౬॥

“కాశీఖండము.”

## రెండోవిధమునకు.

మత్తకోకిల.
మానితంబగునాతపోమహి-మం ద్రిలోకపరాభవం।
బేనుఁజేయఁగఁబూనిచేసితి-నిట్టిదొక్కప్రతిజ్ఞమున్।

దీనినెట్టులుగ్రిమ్మరింతుమ-దీయభాషితమెన్నడు।
న్నెనిమోఘముగాదుదిగ్ధర-ణీరవిందులెఱుంగఁగాన్॥ ౯౭॥

"ఆదిపర్వము."

శా. వానప్రస్థునిఁజంపియొక్కవడితో-స్వర్నాథుఁడుంద్రుంగుధా।
త్రినాథుండననెంతవాఁడటవిచా-రింపంగనీకెంతనే।
శ్వేనింపొప్పశిరంబువ్రక్కలయిత-ప్పెందప్పెనీకృత్యము।
జ్ఞానంబుంగడునోడిచెప్పితివిప-శ్చాత్తాపతప్తుండవై॥ ౯౮॥

"రామాయణము."

## వడికి.

## 23 లక్షణము.

క. భావింపబుకారమునకు।
రీవిశ్రమమిడఁగఁజెల్లుఁ-గృతులఁగవీంద్రుల్।
ధీవైఖరివిలసిల్లఁగ।
భావజదుర్గర్వహరణ-పర్వతశరణా॥ ౯౯॥

సీ. ప్రతిఘటించుచిగుళ్ళు-పైనెఱ్ఱబారిన,
రీతినున్నవిపీని-మృదుపదములు...॥ ౧౦౦॥

"మనుచరిత్ర."

సీ. ఋత్విజుండనివిచా-రించిపూజించితే,
ద్వైపాయనుండుండ-ధర్మయుక్తి...॥

"సభాపర్వము."

శా. తృష్ణాతంతునిబద్ధబుద్ధులగురా-ధేయాదులన్మెచ్చిరో।
కృష్ణుంగేవలమర్త్యుఁగాఁదలఁచిమ-ర్దింపంగనుత్సాహమా।

రిపుండయ్యె సుయోధనుండకట ధా-త్రీనాథ యూహింపుమా।
యుష్ణీషంబునఁ గట్టవచ్చునె మద-వ్యాఘ్రోగ్రశుండాలముల్॥
"అధర్వణభారతము."

సి.గీ. రాయవేశ్యాభుజంగ వీ-రప్రతాప।
భాసియల్లాడనృపువీర-భద్రనృపతి।
సర్వసర్వంసహామహా-చక్రభరము।
పృథుభుజాపీఠమున సంభ-రించుటయును। ౧౦౩॥
"భీమఖండము."

## చక్రటివడులకు.

## 24 లక్షణము.

క. అభినవగతిఁ గృతులంబుపు।
బుభులకుఁ జక్రటియనంగ-మూయతిచెల్లున్।
ఋభువిభునుతచరణాంబుజ।
యిభదనుజవిభంగ కుక్కు-టేశ్వరలింగా॥ ౧౦౪॥

సీ. ఉరగవల్లీగాఢ-పరిరంభణఁబులఁ,
బోకమ్రాఁకులసొంపు-మురువుకొనఁగ...॥
"కాశీఖండము."

సీ.గీ. భువనబీజంబు కైవల్య-మోక్షదాయి।
యఖిలకల్యాణకారివి-శ్వాద్భుతంబు।
పూజకొనియెను మురభిదం-బుజభవాది।
దేవతాకోటిచే సంప్ర-తిష్ఠఁబొంది॥ ౧౦౬॥
"భీమఖండము."

గీ. పెక్కుమారులు వడివీచి-క్రేకొక్కనంగ।
వరలి వారిధిలోపల-వైవనతఁడు।

ముక్తకేశాంబరోజ్జ్వల-భూషుఁడగుచుఁ।
బడిరి సాతలగతుఁడయ్యె-బలముడక్కి॥ ౧౦౭॥

" భాస్కరుని రామాయణము."

గీ. అగరు వేవిలివిరవాది-యాకుఁదీగ।
మల్లియలుగొజ్జగలుదాక-మొల్లమొగలి।
మొదలుగానివియెప్పుడుఁ-బూచికాచి।
యుండుతోటలమీనుఖా-నుండునిలిపె॥ ౧౦౮॥

" యయాతిచరిత్ర."

క. అనియతనిర్భయనడచుచు।
మునుదత్సతినిలిపిచనిన-భూజపుకడకుం।
గొనిపోవనచటనదిలే।
కునికిఁబునశ్శోకవహ్ని-నుల్లమెరియఁగాఁ॥ ౧౦౯॥

" అనంతుని భోజరాజీయము."

క. అత్తరివిటనాగరికలు।
చిత్తములువసంతకేలి-చివురొత్తంగా।
మొత్తములుగట్టితిరిచిరి।
ముత్తెపుజల్లులకుఁదోడి-బూరటగొమ్మల్॥ ౧౧౦॥

" నాచనసోముని వసంతవిలాసము."

చ. పరిచయుగాఁగ శైలనిర-పాయచరిత్రునిశత్రుకానన।
స్ఫురదురువీతిహోత్రునిస-ముజ్జ్వలమేరుసమానగాత్రునిం।
బరమపవిత్రునిన్ మునిసు-పర్వవరస్తుతిపాత్రునిన్మనో।
హరఫలశేముషీకబలి-తాంబుజమిత్రునివాయుపుత్రునిన్ ౧౧౧॥

" శ్రీరంగపురాణము."

## నసమాస నఙ్ సమాసయతులకు.

### 25 లక్షణము.

తే. సరవినసమాసనఙ్ సమా-సములుకృతుల।
నచ్చుహల్లులు రెంటికి-నగునువళులు।
నాకలోకాధిపప్రేణు-తాంఘ్రియుగళ।
నాగకేయూరసంభ్రమ తా-నంతభువన॥ ౧౧౨॥

### నఙ్ సమాసమునకు.

### హల్లునకు.

క. మునువెరతు నేయమీరలు।
వను నేసినఁగానియనుఁడు-నాకేశసుతున్।
ధనురాచార్యుఁడు డెబ్బది।
సునిసితబాణంబులేసెఁ-జూపఱు బెగడన్॥ ౧౧౩॥

విరాటపర్వము."

గీ. ఎన్నకకురోమకూపంబు-లెన్నిగలవు।
దివ్యవర్షంబులన్ని మో-దించుసాధ్వి।
నాకభువనంబునందాత్త-నాథుఁగూడి।
వెరపొకింతయులేకచి-చ్చురికె నేని॥ ౧౧౪॥

"కాశీఖండము."

### అచ్చునకు.

ఉ. ప్రాకటదర్పులైసకల-రాయనిలక్కన్నృపాలునాజిలోఁ।
డాకువిరోధిసైన్యము ము-దంబొదవన్ వరియింపవచ్చుచోఁ।

నాకసమెల్లఁ గ్రిందుకొను-నంచితదివ్యవిమానసంచర।
న్నాకవిలాసినీచరణ-హంసకభూరిఝణంఝణధ్వనుల్ ౧౧౫॥

“గవరాజు.”

సీ.గీ. రాజసము తేజరిల్లనీ-రాజుఁగూడి।
యింపుసొంపులు వెలయఁగ్రీ-డింపవలదె।
నాకలోకంబు వారల-కైనలేని।
యలఘుతరభోగభాగ్యముల్-గలఫలంబు॥ ౧౧౬॥

“విజయవిలాసము.”

## నాస్తికశబ్దమునకు.

## హల్లునకు.

శా. ఆనిష్ఠానిధి గేహసీమనడురే-యాలించినం జాలు నెం।
తేనాగేంద్రశయాను పుణ్యకథలుఁ-దివ్యప్రబంధానుసం।
ధానధ్యానము నాస్తిశాకబహుతా-నాస్త్యుష్ణతా నాస్త్యపూ।
పానాస్త్యోదనసౌష్ఠవంచకృపయా-భోక్తవ్యమన్నాటలుఁ॥ ౧౧౭॥

“ఆముక్తమాల్యద.”

## అచ్చునకు.

సీ.గీ. తల్లిదండ్రియు దైవంబుఁ-దలఁపఁగురుఁడ।
నాడెయతఁడేమి చేసినఁ-గనలఁదగునె।
నాస్తికాధమరోమారియ-న్యాయవృత్తి।
నాస్తితత్వంగురోర్గపరం-బనఁగవినవె॥ ౧౧౮॥

“శృంగారషష్ఠము.”

## నఞ్ సమాసమునకు.

### హల్లునకు.

ఉ. మ్రొగ్గడువాహనంబులును-మోములు ద్రిళ్లఁగఁబారువాజులుం।
డిగ్గితొలంగుసైనికుల-నేకులుకష్టపుపాటుచొప్పడన్।
మ్రగ్గుసిడంబులుంగులము-మాటికినెంచియెదిర్చియొంటిమై।
మ్రగ్గడువారునై కురుధ-రావరుసైన్యమురూపుమాయఁగన్॥

"విరాటపర్వము."

చ. మలచిపయోజకోశముల-మాడ్కినొనర్చినపద్మరాగపుం।
గలశపుబెట్టుడాల్ బొమిడి-కంబులతోనపరంజియోడుబి।
ళ్లలనలవైజయంతముజ-లంబునగెల్వఁగదంసితంబులై।
నిలచినమాడ్కిమాడువుల-నేకముల్లసిలుంబురంబునన్॥౧౨౦॥

"ఆముక్తమాల్యద."

### అచ్చునకు.

గీ. ఇవ్విధంబునమఱియున-నేకగతుల।
లలితశృంగారచేష్టల-లాచిలాచి।
చూచుచున్నట్టిప్రమ్లోచిఁ-జూచిమునికి।
మనసుగురగురమనియెఝు-మ్మనియెనొడలు॥ ౧౨౧॥

"కవులషష్ఠము."

గీ. చిత్తగింపుమనాదిసం-సిద్ధమైన।
యొక్కపుణ్యేతిహాసమ-నూనచరిత।
శిశిరగిరిరాజసంప్రతి-ష్ఠితవిశుద్ధ।
రత్నలింగేశమహిమవి-భ్రాజితంబు॥ ౧౨౨॥

"కాశీఖండము,"

ఉ. ఆశ్రితపోషణంబునన-నంతవిలాసమున న్మనీషివి।
ద్యాశ్రమతత్త్వవిత్త్వమున-దానగుణాభిరతిన్ సమస్తవి।
ద్యాశ్రమధర్మరక్షణమ-హామహిమన్ మహినొప్పుసర్వలో।
కాశ్రయుఁడాదిరాజనిభుఁ-డత్యకలంకచరిత్రసంపదన్॥

"ఆదిపర్వము."

## నిత్యసమాసవళులకు.

### 26 లక్షణము.

క. పదమువిభజించిచెప్పఁగఁ।
బొదవనిదియునన్యశబ్ద-మునవిగ్రహముం।
గదియించునదియుభుజగాం।
గదనిత్యసమాసమండ్రు-ఘనులగునార్యుల్॥ ౧౨౪॥

గీ. బాదరాయణవారాయ-ణాదులునుప।
రాయణరసాయనజనార్ద-నాదిశబ్ద।
ములునువాతాయనపదంబు-మొదలుగాఁగ।
నలరునిత్యసమాసంబు-లగుచునభవ॥ ౧౨౫॥

¶వ. వీనిమీఁదవచ్చిన యతులు నిత్యసమాసయతులు. అచ్చు హల్లులు రెంటను వచ్చును,

### నారాయణశబ్దమునకు.

ఉ. పాయకపాకశాసనికి-భారతఘోరరణంబునాటి నా।
రాయణునట్లుదానునుధ-రామరవంశవిభూషణుండు నా।
రాయణభట్టువాఙ్మయధు-రంధరుఁడుందనకిష్టుఁడున్ సహా।
ధ్యాయుఁడునైనవాఁడభిమ-తస్థితిఁదోడయినిర్వహింపఁగన్॥

"ఆదిపర్వము."

గ. ఈపద్యములో అచ్చు హల్లులు రెంటికిని యున్నది.

## రసాయనశబ్దమునకు.

గీ. మట్టిమాత్రంబెపిల్లల-మట్టిపేరు।
పేరువలెగాదుశారదా-పీఠకంబు।
వారిలోపలపిననవీరు-వాక్యసరణి।
సరసులకునెల్లకర్ణర-సాయనంబు॥ ౧౨౭॥

" జైమినీభారతము."

## అచ్చునకు.

క. రాయంచలగుండెబెదరు।
మాయామంత్రమువిముక్త-మానచ్యుతిక।
త్యాయతమయూరకర్ణర।
సాయనమునఁప్రథమజలధ-రారవమెసఁగన్॥ ౧౨౮॥

" ఎఱ్ఱాప్రగడ హరివంశము."

## జనార్దనశబ్దహల్లునకు.

చ. నగినగియేనియున్ విను జ-నార్దనయొన్నడుబొంకుపల్కఁద।
త్యగణిత విక్రమోరు బల-ధైర్యసమగ్రులమెల్లభంగి గా।
లగతి దలంగఁద్రోవను బ-లంబగునే యగుగాక నీకు మె।
చ్చుగనిలఁబ్రాణమిచ్చెదము-ప్రుక్కముచావునకాత్మనేమియున్॥

" ఎఱ్ఱాప్రగడ అరణ్యపర్వము."

## అచ్చునకు.

చ. అపుడువిరించిసూనుఁడు జ-నార్దనునెయ్యపువాలుగంటిఁ జూ।
చి పడతి నీమనోరమణుఁ- జేకొనుమిప్పుడునీకునిత్తునా।

నపరిమితప్రమోదభరి-తాననయై వెసనిచ్చె వేలుపుం।
దపసికి రత్నభూషణ వి-తానములన్నియు నిష్క్రయంబుగన్॥

" పారిజాతాపహరణము."

## వాతాయనశబ్దహల్లునకు.

సీ. తరుణులుఁ బతులు వా-తాయనంబుల నుల్ల,
మలర వేఁబోకల-మలయుపవన...॥ ౧౩౧॥

" విరాటపర్వము."

## అచ్చునకు.

సీ. తనయశోవిశదము-క్తాసౌధపాళికి,
నంబుదాయనము వా-తాయనముగ...॥౧౩౨॥

" వసుచరిత్ర."

## 27 లక్షణము.

గీ. స్వాంతవేదండమార్తాండ-సాంగములు గ।
వాక్షకర్ణాటపదము లే-కాంతశబ్ద।
మరయ నాపోశనపదంబు-నటులె రెండు।
తెరగుల విరామములకగు-త్రిపురమథన॥ ౧౩౩॥

¶ వ. విశ్వామిత్రశబ్దము నిటువలెనే నడుమును.

## స్వాంతశబ్దహల్లునకు.

ఉ. స్వాంతము బాహుగర్వఘన-సంతమసాంధముఁగాఁగ శంక యా।
వంతయు లేక కీచకుఁడ-హంకృతి ముంగిలి నాగమంటపా।
భ్యంతరసీమఁజొచ్చి దరి-యంజని యారసి సజ్జగాంచి య।

త్యంతమదావహంబగుదు-నంచురయంబున గేలుసాపఁగన్॥

"విరాటపర్వము."

## అచ్చునకు.

గీ. అధికరోషకషాయిత-స్వాంతుఁడైన।
నరపతికి విన్నవించకు-నాయవస్థ।
పైత్యదోషోదయంబునఁ-బరుసనైన।
జిహ్వకునుబంచదారయుఁ-జేఁదుగాదె॥ ౧౩౫॥

"నైషధము."

ఉ. సంతతభక్తియుక్తిఁ గొన-సాగకయుండిన నుండనిమ్ము దై।
త్యాంతక పాదపద్మముల-యందు నొకానొకయప్పుడే నిజ।
స్వాంతము దద్గుణాభిరతుఁ-డైనరుఁడెవ్వఁడు గేలుకొల్పువాఁ।
డంతకు దద్భటాలిఁ గల-నైననుఁజూడఁడు భూవరోత్తమా॥

"శృంగారషష్ఠము."

## వేదండశబ్దపల్లునకు.

ఉ. పాండునృపాలనందనులు-పావనిమున్నుగఁజేసియట్లు భీ।
ష్మండుఁగడంకమైనడుచు-చోటికిఁ జక్కటిగాఁగ ద్రోచి యొం।
డొండ కడంగిసేన తన-యుబ్బునకుబ్బఁగ నన్యసైన్య వే।
దండముఖాంగముల్ తృణవి-తానముగాఁగొని నిర్వికారుఁడై॥

"భీష్మపర్వము."

## అచ్చునకు.

మత్తకోకిల.

దండితాహితవీరసూరి ని-ధాన దాన విధాన కో।
దండపార్థ పరాక్రమ ప్రియ-ధామ దిక్పరిపూరి తా।
ఖండ పాండుయశోనిధీపర-గండభైరవవైరి వే।

దండతండవిదారిఘోరత-రాసిభాసిభుజార్గళా॥ ౧౩౭॥

"ఆదిపర్వము."

## మార్తాండశబ్ద హల్లునకు.

మ. ధరణీచక్రముదిర్దిరందిరిగెమా-ర్తాండుం డకుంఠీభవ।
త్కిరణుండయ్యె దిశావితానమువడం-కెన్ మిన్నదర్చెన్ మహీ।
ధరసంతానములోలి గ్రక్కదలెను-ద్భ్రాంతంబులై యంబుధుల్।
పొరలెన్ గట్టులమీఁదబిట్టుపిడుగుల్-మ్రోసెన్
మహోగ్రాగ్రతన్॥ ౧౪౯॥

"ఆదిపర్వము."

## అచ్చునకు.

తే.గీ. వలువదుభయంబువారెంత-వారలైన।
నట్టివారలుమనకగ్గ-మైనవారు।
వారునిరయంబునకుఁగాఁపు-వచ్చువార।
లనుచుబుద్ధిగఁజెప్పెమా-ర్తాండసుతుఁడు॥ ౧౪౦॥

"శృంగారషష్ఠము."

## సాంగశబ్దహల్లునకు.

సీ. సాంగంబులగుచున్న-సకలవేదంబులు,
జదివెవశిష్ఠుతో-సకలధర్మ। ౧౪౧॥

"ఆదిపర్వము,"

ఉ. హంససమానగామినికి-నట్టివినూతనగర్భశుద్ధికిం।
బుంసవనాదికృత్యములు-భూపశిఖామణియార్యసంసదా।
శంసితకర్మకర్మరత-సాంగముగానొనరింపనన్వయో।
త్తంసుఁగుమారునింగనియె-దర్పకునిందిరగన్నకైవడిన్॥ ౧౪౨॥

"శృంగారషష్ఠము."

## అచ్చునకు.

ఆ. సకలకురుకుమార-చాపశిక్షాచార్యుఁ।
డాజిదుస్సహుండు-సాంగవేద।
వేదినీతిశాస్త్ర-విదుఁడు ... ... ... ౧౪౩॥

" విరాటపర్వము."

ఆ. సాంగవేదవేది-యగుపురోహితుఁడెప్డు।
నగరమేలవలయుఁ-దగవుఁగృపయు।
జక్కటియునుగల్గు-సముచిదప్పనములు।
నరులునరయఁబనుచు-నదివిభుండు॥ ౧౪౪॥

" శాంతిపర్వము."

౧వ. సాదవసాంబశబ్దములును నీలాగేనడచును.

క. ఇదిబ్రహ్మవశిష్ఠునకుఁ।
బదయుండైచెప్పెనతఁడు-సాదరమున నా।
రదునకు విదితము చేసిన।
నుదాత్తకుండేటపరచె-మహనీయకృపన్॥ ౧౪౫॥

" శాంతిపర్వము."

క. ఈదృశసుగుణాకల్పున।
శాదిమభాగవతహిత స-మంచితచర్యా।
హ్లాదితఫణితల్పునకున్।
సాదరజల్పునకు సత్య-సంకల్పునకున్॥ ౧౪౬॥

" వరాహపురాణము."

ఆ. సాంబుఁబాయుమనుచుఁ-జారుధేష్ణుండేఁగి।
వేగవంతుఁదాకి-వీఁకతోడ...॥ ౧౪౭॥

" అరణ్యపర్వము."

## గవాక్షశబ్దహల్లునకు.

చ. వనితయొకర్తుమున్గొని గ-వాక్షతలంబులనింతులుండుటం।
గనుఁగొనజోటిలేమి నొక-కార్యము పేరిటబాలనోర్తు వం।
చనదొలఁగంగనిల్చిరభ-సంబునఁదత్సతిజాలకంబు చే।
కొని హరిఁజూచెగేకిసలు-గొట్టుచుబోటులుదానినవ్వఁగన్॥
"పారిజాతాపహరణము."

## అచ్చునకు.

చ. అపుడుసమీరచోరుఁడు గ-వాక్షపుగన్నుగండిదూరి ర।
త్యపరిమితాతిఖేదపరి-తార్పితకోమలమంచకస్వప।
చ్చపలవిలోచనావదన-సౌరభవిత్తముదోఁచుబల్మి నీ।
విపినము చేరవెంటఁ గుయి-వెళ్ళుమదాళిభటప్రతాపముల్॥౧౦౭॥
"కట్టవరపు చిట్టిరాజు ద్వాదశరాజచరిత్ర."

## కర్ణాటశబ్దహల్లునకు.

మ. కుసుమంబద్దినచీరకొంగువోలయం-గ్రొవ్వారుపాలిండ్లపై।
ద్రిసరంబుల్వ్రాలుపార వేణియవటూ-దేశంబుపైరాయఁగా।
పసనెవ్వాడోయొకండురాత్రి సురత-ప్రౌఢిందనుందన్పిన।
న్వసివాళ్వాడుచువచ్చుచున్నయదిక-ర్ణాటాంగనంగంటిరే॥
"శ్రీనాథుని వీధినాటకము."

## అచ్చునకు.

శా. లాటీచందనచర్చచోళమహిళా-లావణ్యసామగ్రిక।
ర్ణాటీగీతకళాసరస్వతికళిం-గాంతర్గపురీమల్లికా।
వాటీమంజరిగౌళవామనయనా-వక్షోజహారాళియై।
పాటింపందగునీయశంబుధరణీ-పాలాగ్రణీసాహిణీ॥ ౧౫౧॥
"భాస్కరరామాయణము."

శా. ధాటీఘోటకరత్నఘట్టనమిళ-ద్ద్రాఘిష్ఠకల్యాణఘం।
టాటంకారవిలుంఠలుంఠితమహా-న్మత్తాహితక్షోణిభృ।
త్కోటీఘాకితకుంభినీధరమహా-కూటాటవీఝాటక।
ర్ణాటాంధ్రాధిపసాంబరాయని తెనుం-గానీకు బ్రహ్మాయువా॥
"శ్రీనాథునిహరవిలాసము,"

## ఏకాంతశబ్దహల్లునకు.

గీ. కామభోగమ్ములకును నే-కాంతగృహము।
పాలిచిపాలిచియుధర్మార్థ-ములకునిదియె।
యాస్పదంబుసవర్గత్ర-యానిరుద్ధు।
లైనఁజనుటంతయునునొప్పు-నప్పురంబు॥ ౧౫౩॥
"ఆదిపర్వము."

సీ. ఊర్ధ్వలాంగూలమ-త్యున్నతధ్వజలీలఁ,
గ్రాలుచుండంగ నే-కాంతయోగ।
నిద్రనున్నధర్మ-నిర్మలుహనుమంతు, ... ... ౧౫౪॥
"ఆరణ్యపర్వము."

శా. కాంతల్యుక్తిమతీనగేంద్రభవము-క్త్వారత్నరాజిం దదే।
కాంతస్వచ్ఛశరీరయుక్తినగజా-కల్యాణవేళార్హ్మస।
త్క్రాంతుల్ నించిరిగాక కానియెడలో-కశ్లాఘ్యసౌభాగ్యవ।
త్క్రాంతాలోకమణిక్షమణీశతముచేఁ-గ్గ్నసేయఁగాముగ్ధలే॥
"వసుచరిత్ర."

## అచ్చునకు.

ఎంతయువృద్ధులైతమకు-నీవొకరుండవె తేఁపగాఁగన।
త్యంతముదంబునన్ బ్రతుకు-తల్లి నిఁదండ్రినినుజ్జగించిని।

శ్చింతుఁడవైసదాధ్యయన-శీలతవారియనుజ్ఞలేకయే।
కాంతమయిమ్ములన్వెడలి-తక్కటినీవుగరంబుఁగ్రూరతన్॥

"అరణ్యపర్వము."

ఉ. యింతలుకన్నులుండ దెరు-వెవ్వరివేడెదుభూసురేంద్ర యే।
కాంతమునందునున్న జవ-రాండ్రనెపంబిడి పల్కరించులా।
గింతియకాక... ౧౫౭॥

"మనుచరిత్ర."

ఉ. అంతట పారిజాతకుసు-మాగతనూతనదివ్యవాసనల్।
వింతలుసేయఁదావియిది-విస్మయమంచు ముసుంగుద్రోచి యే।
కాంతగృహంబునల్లడల-నారసి... ౧౫౮॥

"పారిజాతాపహరణము."

## ఆపోశనశబ్దమునకు.

సీ.గీ. ఎసఁగబాత్రికనోగిరం-బిడకమున్నె।
యతిరయంబునఁబరిషేచ-మాచరించుఁ।
దత్తరమునఁనాపోశన-మెత్తఁబోయి।
భూసురుండెత్తునుత్తరా-పోశనంబు॥ ౧౫౯॥

"కవులషష్ఠము."

గీ. పోసిరాయెల్లవారికా-పోశనంబు।
నారగింపుఁడురెండుమీ-కమృతమస్తు।
ప్రొద్దుపోయిందిసుండని-బుజ్జగించి।
మొక్కెనంజలియెత్తియ-మ్ముదుకపడతి॥ ౧౬౦॥

"భీమఖండము."

* వ. అచ్చునకు సులభము.

## విశ్వామిత్రశబ్దమునకు.

మ. హరకోదండవిఖండనుండుజనక-క్ష్మాధీశుజామాతభా।
స్కరవంశాగ్రణిజానకీప్రియుఁడువి-శ్వామిత్రయాగాహితా।
సురసంహారి ... ... ... ౧౬౧॥

"భాస్కరరామాయణము."

ద్విపద. చనిమహాతేజువి-శ్వామిత్రుఁగనిన।
గనుగొనిపలికెనా-గాధినందనుఁడు॥ ౧౬౨॥

"రంగనాథరామాయణము."

సీ. సన్మునీశ్వరుఁడువి-శ్వామిత్రుఁడతిఘోర,
తపముసేయంగద-త్తపముపేర్మి॥ ౧౬౩॥

"ఆదిపర్వము."

సీ. క్ష్మాచక్రమెల్లవి-శ్వామిత్రమునిశిఖా,
మణికినర్పించిన-మంచిదాత। ౧౬౪॥

"హరిశ్చంద్రోపాఖ్యానము."

ద్విపద. అనిచెప్పివీడ్కొల్పన-చ్చోటువాసి।
జననాథుఁడరుఁగవి-శ్వామిత్రుఁడరిఁగి॥ ౧౬౫॥

"హరిశ్చంద్రకథ."

## అచ్చునకు.

ద్విపద. ఎక్కడఁడాగురుఁడని-యెరుఁగనినీకు।
నక్కరగురుఁడువి-శ్వామిత్రుఁడయ్యె॥ ౧౬౬॥

"రంగనాథరామాయణము."

¶ వ. మరియును

ద్విపద. అవధారు దేవవి-శ్వామిత్రమౌని।
తివిరి వాకిట నేఁగు-దెంచియున్నాఁడు॥ ౧౬౭॥
"రంగనాథ రామాయణము."

మ. తనసామ్రాజ్యము బాసినం గులవధూ-త్రంసంబు వర్జించినం।
దనయుం డీల్గినహీనకృత్యములచే-తన్ దుర్దశల్పొందినన్।
వనటం గుందిన నానరేంద్రుఁడు మనో-వాక్కాయకర్మంబులన్।
దనృతం బాడిన నాప్రతిజ్ఞ వినువి-శ్వామిత్రచిత్రంబుగన్॥ ౧౬౮
"హరిశ్చంద్రోపాఖ్యానము."

ద్విపద. పటురయంబునఁ గూడ-బరచియా రాజు।
నటుచననీక వి-శ్వామిత్రుఁ డనియె॥ ౧౬౯॥
"హరిశ్చంద్రకథ."

## 28 లక్షణము.

క. అక్షౌహిణియనఁ గామరి।
యక్షోహిణియనఁగ గృతుల-నౌత్వోత్వంబుల్।
లాక్షణికులు యతు లిడుదురు।
దక్షాధ్వరభంగ పాణి-తలసారంగా॥ ౧౭౦

## అక్షౌహిణియనుటకు

సీ. సందడించుచు దశా-క్షౌహిణీసైన్యంబు,
లనిశంబు గొలగొల-మనుచు నుండ ౧౭౧
"జైమి... ...ము."

## అక్షోహిణియనుటకు.

క. బాహుబలగర్వభీముఁడు।
గాహసరసికాత్ముఁడైన-సాత్యకియు మహా।

గాత్రిహావభూమిసహస్రా।
క్షోహిణులట్లగుటమీరు-చూడరెయెందున్॥ ౧౭౧

"ఉద్యోగపర్వము"

## 29 లక్షణము.

క. జ్ఞాకునకారమువిరమణ।
మైకొంచరిక్రృతులయందు-నలరుచునుండున్।
లోకావనవిలసత్ప్రౌ।
జ్ఞాకాశలనిఖిలదివిజ-నాయకశర్వా॥ ౧౭౨

ఉదా—

ఉ. సూనిలవల్వరంబడసె-సూరిజనస్తుతసత్యభారతి।
జ్ఞానులపద్మగర్భవద-నంబులునాలుగుబోలువారిలోన్॥ ౧౭౩

"పావులూరిమల్లనగణితము"

క. శ్వానమునకుఁజండాలున।
కైననునాకొన్ననిడగ-నగునన్నముదు।
ర్మానస్ఫుఁడైపెట్టకయ।
జ్ఞానంబునఁగడపెనేని-నరకమునబడున్॥ ౧౭౪

"రుక్మాంగదచరిత్రము."

¶ ఇదియతిప్రకరణంబింకశబ్దప్రకరణంబెరింగించెద.

# శబ్దప్రకరణము.

—:o:—

## 1 లక్షణము.

క. పూవు పువు పువ్వు పూయన।
మావిడిమామిడియనంగ-మావియనంగా।
దావు దవు,దవ్వు దాయన।
గావెలయుంగృతులయందు గౌరీరమణా॥ ౧

ఉదా—

### పూవు అనుటకు.

శా. ఆవామాక్షిమనోహరాకృతియమో-ఘాస్త్రంబుగాభూవరున్।
లావణ్యాధికునిచ్ఛలంబుమెయిగె-ల్వంబూనియిందిందిర।
జ్యావల్లీకిణకర్క-శంబయినహ-స్తంబుద్ధతింజూచివే।
పూవుందూపులజోదుపుచ్చుకొనియెంబ్రేడేక్షుకోదండమున్॥ ౨

"నైషధము."

### పువు అనుటకు

క. శ్రవణావతంసమయ్యెను।
ధవళాయతనేత్రిగుణముధరణీపతికిన్।
శ్రవణావతంసమయ్యెను।
పువువింటిగుణంబునపుడు-పుష్పాస్త్రినకున్॥ ౩

### పువ్వుఅనుటకు.

క. యివ్విధమునదానముగొని।

చివ్వలయోగిరవ్రుదపసి-చెట్టైనఁగూడం।
బువ్వలసరులంజుట్టిన।
యవ్విభునిచేరంగువిడిచి-యల్లననగుచున్॥ ౪

"పారిజాతాపహరణము."

## పూ అనుటకు.

సీ. పసపుగొమ్ములతోడి-కుసుమపూవన్నియ।
నిద్దంపుజుట్టంబు-నెరికెగట్టి॥ ౫

"కాశీఖండము.

## మావిడియనుటకు.

ఉ. మావిడిమ్రోకక్రిందనిగ-మత్రితయార్థసమృద్ధిఁబార్వతీ।
దేవికుచంబులంబదను-దీర్చనికస్తురిముద్రికాజగ।
జ్జీవనకారణంబయిన-శ్రీనిధికంచిపురీశ్వరుండుమా।
దేవయసెట్టినందనుని-తిప్పగృతార్థునిజేయుగావుతన్॥ ౬

"శ్రీనాథుని హరవిలాసము"

## మామిడనుటకు.

సీ, మినుములుపెసలుమా-మిడితాండ్రటెంకాయ,
లల్లంబుతమలపు-టాకుకట్లు॥ ౭

"రుక్మాంగదచరిత్రము."

## మావియనుటకు.

చ. ఒకరొయలమావిక్రిందమరుఁ-డోయనఁగానరుఁడుండెనయ్యెడన్...॥

"విజయవిలాసము"

## దొవుఅనుటకు.

ఉ. సావుఁడువాయునందనుఁడు-నందనపొమ్ముచమావధూటినీ।

కైవశమైనలెస్సయటు-గాకనినుందలమీఱెనేనిదౌ।
దౌవునశిల్చిమద్ఘనగ-దాహతిజేవయుడంతు...॥ ౯

,,జైమినీభారతము''

## దవుదవ్వఅనుటకు.

క. శివనిందసేయుపాతకు।
దవుదవ్వలఁజూచితొలఁగఁ-దగుశైవులకున్।
శివనిందాపరుపలుకులు।
చెవియొగ్గివినంగవలదు-శివభక్తులకున్॥ ౧౦

,,కాశీఖండము''

ఉ. సందడిసేయధ్వరక్రియక-సంగతిమేనిబలంబుతోడబెన్।
గ్రందడియేలమేనతగ-కార్ముకహస్తుఁడనైకడంగిమీ।
ముందరనిల్చెదన్ ! గతువు-ముట్టకయుండఁబ్రిచండదైత్యరా।
జిందెగదవ్వదౌలవెసఁ-జించెదఁబెంచెదమీకుమోదమున్॥౧౧

,,యెఱ్ఱాప్రెగడరామాయణము''

## 2 లక్షణము.

క. కేళాకూళియనంగా।
కేళాకుళికేళకుళియుఁ-గీర్తింపకెళా।
కూళియుననఁదగుదీర్ఘిక।
నాళీకభవాదిదివిజ-నాయకభర్గా॥ ౧౨

## కేళాకూళియనుటకు.

మ బలుకప్రంపుటనంటికప్పరపుది-ప్పల్గయుప్పొంగుజా।
ల్గలగొజ్జంగులనీరుసజ్జికపుకే-ళాకూళికిన్డిగ్గి॥ ౧౩

,,వసుచరిత్రము''

## కేళాకుళియనుటకు.

సీ. కేళాకుళీఁలలోని కెందమ్మితూఁడులు,
వింతగానజూ నెక్కి-రింతనమర॥ ౧౪

"భైరవుని శ్రీరంగమహాత్మ్యము"

సీ. సారమైహిమజలా-సారమైపూదేనె,
నెరయఁగేళాకుళుల్-నింపవలదు॥ ౧౫

"వసుచరిత్రము"

## కేళకుళులనుటకు.

గీ. అంబుధులు కేళకుళులుఁ గు-లాచలములు।
మేడలాచక్రగిరి చుట్టు-గోడగాఁగ।
నవనిఁ బాలించె శుద్ధాంత-భవనమట్లు।
కీర్తిలక్ష్మీకళత్రుఁడా-క్షితివరుండు॥ ౧౬

"కవికర్ణరసాయనము"

## కేళకూళియనుటకు.

సీ. కుక్కు-టేశ్వర కేళకూళినుద్భవమయిన,
మణికర్ణికనొనర్చు-మజ్జనములు॥ ౧౭

"కాశీఖండము"

## ౩ లక్షణము.

క. మోసలయున మొగసాలన।
మోసలయునంగ గావ్య-ములఁబలుకఁదగున్।
వాసిగ దలసావిడి కిన్।
వాసవముఖ నిఖిలదివిజ-వంద్యమహేశా॥ ౧౮

ఉదా—

### మోసలకు.

చ. ముద్దుమరందికస్తురిహారి-మోసలగార్యభరంబుదీర్పగా।
గద్దియమీదనుండిత్రిజ-గంబులునేలుకొనంగనెల్లవే॥ ౧౯

"నైషధము"

### మొగసాలయనుటకు.

సీ. మొగసాలనున్నారు-జగతీసుపర్వులు,
గ్రాసార్థులగుచుఁబె-క్కండ్రతిథులు॥ ౨౦

"కాశీఖండము"

### మోసాలకు,

సీ. లోలార్కునగరిమో-సాలవెదకి...॥ ౨౧

### 4 లక్షణము.

క. వాలెముకృతులంజెల్లును।
వేళమువైళంబనంగ-వేఁడీయేఁడీ।
మీలనమీనులనంగా।
జాలంధరములనిశాట-సంహరణశివా॥ ౨౨

### వేళమనుటకు.

ఉ. వ్రేసినవ్రేటునంబడక-వేళమదాటిపిరందికంటిబా।
హాసముదాయమధ్యమున-కర్కతనూభవునిందగుల్పడన్॥ ౨౩

"రామాభ్యుదయము"

### వైళమనుటకు.

ఉ. అంగముతోడఁగట్టిమిక-యజ్ఞవిఘాతకచోరునెందువో।

వంగలవాఁడవింకనిటు-వైళమతాపసవేషధారివై... ...॥౨౪

"యజ్ఞాప్రగడరామాయణము"

## వేడీలనుటకు

క. ఓడితిమెయేమురణమున।
గ్రీడికిగేడించిరాక-గెలుపేయతడున్।
వేడీడాగనొకో మా।
తోడిబవరమిట్లుదానుఁ-దొలఁగంజనునే॥ ౨౫

"ద్రోణపర్వము"

శా. యీక్షోణిన్ నినుఁబోలుసత్కవులు వే-రీ నేటికాలంబునన్॥ ౨౬

"కాశీఖండము"

## మీలనుటకు.

సి, మగమీలనఁగ జాలు- తెగగీలుకొను వాలు,
కనుఁగవకొకవింత-కాంతియొదవె......॥౨౭

"పారిజాతాపహరణము"

## మీనులనుటకు.

చ. కొలకులుచేరవచ్చి యను-కూలతటంబులనిల్చిముగ్ధల।
య్యలికుల వేణులయ్యెడని-జావయవప్రతిబింబశోభఁగాఁ।
దలఁపుచునుల్లములొ్వదలఁ-దప్పకచూడఁదొడంగిరందులో।
జలజములన్ మృణాలముల-జక్రయుగంబులగండుమీనులన్॥

"కవికర్ణరసాయనము"

## 5 లక్షణము.

క. కొమయనఁగ గొమ్మయనఁగా।
బొమయనబొమ్మయనమరియు-బొరపరయనఁ గా।

వ్యములఁ బ్రయోగింపఁదగుఁ।
గుముదహితార్యమరథాంగ-కుక్కుటలింగా॥ ౨౯

## కోమయనుటకు.

సీ. ఎల్లెడఁజదలేటి-యిసుము చేనచ్చర,
కోమలిడువెన్నెల-కుప్పలనగ.........॥ ౩౦

“ పారిజాతాపహరణము ”

క. కమలములనుజ్జగించుం।
గుముదంబులబుజ్జగించు-కోమ-చూపులువు।
న్నమచందమామవెన్నెల।
కోమరంతయుబుడికిబుచ్చు-కోనఁజాలుసుమీ॥ ౩౧

“ విజయవిలాసము ”

¶ కోమ్మసులభము.

## బోమయనుటకు.

సీ. జగములొక్కు-మ్మడి-సాధింపనెత్తిన,
రతిమన్మథులవిండు-లతివబోమలు......॥ ౩౨

“ నైషధము ”

## బోమ్మకు.

చ. బలబలవేగరేపకడ-బంకజదీర్ఘికదీర్థమాడనె।
చ్చెలులును దానునిందుముఖి-శేషవిభూషణుఁబూజసేయుని।
చ్చెలు దెలిగన్నులున్ మొలక-చన్నులుబొమ్మలుమీదవ్రాలుకుం।
తలములుజూచిపౌరులుమ-నంబుననువ్విళులూరుచుండఁగన్॥ ౩౩

“ కాశీఖండము ”

## పరయనుటకు.

సీ. బొమలుకన్నులమీద-బొదలి వ్రాలకమున్న,
పర నేత్రములకడ్డ-పడకమున్న.........॥ ౩౪

"కాశీఖండము"

¶ పారసులభము.

## లక్షణము.

ఆ. ఇంపెసంగకృతుల-సంపంగిసంపెంగ।
సంపెగయునటంచు-జనువచింప।
కొమరుమీరమరియు-గొజ్జంగగొజ్జంగి।
గొజ్జగయుననంగ-గూడునభవ॥ ౩౫

## సంపంగియనుటకు.

ఆ. నాతిచన్నులుగ్రేగున-నడుమువడఁక।
నధిపువ్రాతెరతెల్లనా-కందుకొనుచు।
పసిడిగిన్నెయలోనిసం-పంగినూనె।
వనితదలయంటెదనపాణ్ణి-వల్లభునకు॥ ౩౬

"చిత్రభారతము"

## సంపెఁగయనుటకు.

ఉ. కంపనలీలమైనసడు-గానసియాడఁగుచద్వయంబున।
ర్తింపలలాటరేఖచమ-రింపగహారలతాగుళుచ్ఛముల్।
తుంపెసలాడఁగంకణమ్ము-దుధ్వనితాళగతింజెలంగఁగా।
సంపెఁగనూనెయంటెనొక-చంద్రనిభాననకంసవైరికిన్॥ ౩౭

"పారిజాతాపహరణము"

## గోజ్జెంగయనుటకు.

గీ. బహుళకస్తూరికామేఘ-పటలమునకు
శీకరాసారమయ్యె గో-జ్జెంగనీరు।
వలుదవడగండులయ్యెన-వ్వర్షమునకు
దామినులుచల్లుకర్పూర-ఖండవితతి॥ ౩౮

". భీమఖండము

## గోజ్జంగియనుటకు.

గీ. దేవకియొసంగ గావసు-దేవుఁడపుడు।
చంద్రకాంతపుగిండిగో-జ్జంగినీట।
పసిడిపళ్ళెంబులో పదా-బ్జములుగడిగి।
తనదుమేనల్లునికికన్య-ధారబోసె॥ ౩౯

విజయవిలాసము "

## గోజ్జెగకు.

ఉ. గోజ్జెగనీరుచల్లెనొక-కోమలియొక్క-లతాంగిద్రిప్పెలా।
మజ్జికతాలవృంతమొకమానిని ... ... ... ... ౪౦

" నైషధము "

సీ. మలయజోదరతజం-భలఫలత్వగ్నత,
శ్రీమించుజెవులగో-జ్జెగలుమెరయ ...॥ ౪౧

" ఆముక్తమాల్యద "

## 7 లక్షణము.

ఆ. ఈల్గుటయును బోర-నీల్గుటయి లుగుట।
నెగయుటయును మింటి-కెగయుటయును।

నంటినంటినాఁగ-నమ్మికనమ్మఁగ।
బదుకుబతుకనంగ-బరగుశర్వ॥ ౮౨

## ఈల్గుటనుటకు.

గీ. ఎడమక్రిందుగఁగాశిలో-నీల్గునట్టి।
మశకశిశువునకోంకార-మంత్రరాజ।
మభవుఁడుపదేశమొనరింప-నమరకోటి
సిగ్గుపడుచుండుదమవృథా-జీవములకు॥ ౮౩

కాశీఖండము ''

## నీల్గుటకు.

క. వడినవుడుగరసివలకే।
నిడుచనగొనయమునఁబెనఁచి-నీల్గిబలంబే।
ర్పడవిల్లువంచనోపక।
యుడిగిరినృపసుతులుగొందరో-య్యనలజ్జ॥ ౮౪

'' ఆదిపర్వము ''

## ఇలుగుటనుటకు.

క. బలవిక్రమఘనులగుదొర।
లిలిగినమనసేనమేది-నీశ్వరవినుక।
న్నులుచెడినట్లున్నదియా।
కొలదింబోరిగొనుటనరున-కుసుకరమగు॥ ౮౫

'' శల్యపర్వము ''

## నెగయుటకు.

గీ. కాద్రవేయులుభూమియుఁ-గైకొనంగ।
నురగలోకంబువెడలిత-త్పరిఘనీట।

నెగసితోడనగ్రుంకుదు-ర్నిలువలేక।
తత్తటీబద్ధగారుత్మ-తములకలిమి॥ ౪౬

" ఆముక్తమాల్యద "

ఆ. కర్మబంధనములు-గ్రక్కునబాయుడు।
పుణ్యగతికినెగయు-పురుషునట్లు।
బంధనంబులెల్ల-బాయుడుభీముండు।
నీటిలోననుండి-నెగయుదెంచె॥ ౪౭

" ఆదిపర్వము "

క. నంకలువచ్చుచుదుండము।
దెరచుచువేగడరిసాగసి-త్రెల్లివివశుఁడై।
యరచిననోడకుమనిహరి।
సెరిచక్కగద్రోచియెత్తె-నెగయఁగఁగృపతోన్॥ ౪౮

" ఉద్యోగపర్వము "

## నంటనుటకు.

క. ఇంటికిజనుటయుమానెన్।
నంటొనరింపగజాగె-నాగరికలతో।
కుంటెనకాండులఁగూడెన్।
గొంటరియైయతఁడసాధు-గోష్ఠీపరతన్॥ ౪౯

" కవులషష్ఠము "

గీ. తొలుదొలతకృష్ణవర్తకు-గళయొసంగి।
నంటుగావించుతెల్లన-నాధయువతి।
జనతనూదాహసాహాయ్య-మునకుగాక।
కానవావారినెవ్వారి-గమలవైరి॥ ౫౦

" వసుచరిత్ర "

## నమ్మిగయనుటకు.

క. తగుమాటలాంబికేయుం।
డగుననికైకొను నెయ్యెన్న-డైనను గొడుకుల్।
మగటిమిగలరనియొడున।
మ్మిగఁజూచు మనుండు విషము-మ్రింగినయేనిన్॥ ౫౧

"ఉద్యోగపర్వము"

క. మగడింకనన్ను నైఁచునె।
తెగవిడుచుం జంపుగాక-తెల్లము మదిన।
మ్మిగబుట్టునెయిది చెప్పిన।
మొగమోటనమనవు మండి-మూసితి జపలా॥ ౫౨

"యఱ్ఱాప్రగడ హరివంశము"

## బదుకనుటకు.

గీ. మునులునజూడుమున్న గమహా-మూర్తివిష్ణు।
నుదుర దేశంబు సొత్తుగు-బదుకుగోరి ... ... ... ౫౩

"హరివంశము"

సీ. వదనచంద్రుని జొచ్చి-బదికెడు-చీకట్ల,
గతినవశ్మశ్రురే-ఖలుజనించె ... ... ౫౪

"కవికర్ణరసాయనము"

## బతుకనుటకు.

చ. రతికిన్ భారతికిన్ వినోదకథలన్-ప్రాగల్భ్యములు చూపిత।
త్పతులం గూరిచి మాటవాసిగను పె-ద్దల్గారెమీ వారలా।
చతురత్వంబిటు నేడు గానబడనీ-చంద్రాననం గూర్చినం।
బతికింపంగదె ముద్దుకీరమ సుధా-బంధూభవద్గిరమా॥ ౫౫

"విజయవిలాసము"

## 8 లక్షణము.

క. అలకములలకలనంగా।
పులకలు పులకములనంగ-బొసగగ గృతులన్।
బలుకదగు సుకవివరులకు।
జలజాతభవార్చితాంఘ్రి-జలజమహేశా॥ ౫౬

### అలకములనుటకు.

క. వరమకుటరత్నకిరణ।
స్ఫురణప్రతిఘట్టనమున-భుగ్నాగ్రములై।
మరలుతనుద్యుతులనుమతి।
నెరపెసుపర్వులకువిభుని-నిటలాలకముల్॥ ౫౭

"కవికర్ణరసాయనము"

సీ. నిటలాలకములంటి-నివురుజుంఝుమ్మని,
ముఖసరోజమునకు-ముసరుదేంట్లు ... ౫౮

"పోతరాజు అష్టమస్కంధము"

### అలకలనుటకు.

ఉ. కామినులన్నగాత్మజకుఁ-గల్పకభూరుహదత్తకోమల।
దామముగట్టనిచ్చియల-కల్దడియార్చివిరుల్ ఘటించి......౫౯

"వసుచరిత్ర"

సీ. వదనంబుకొమరుభా-వనఁజేసివేరుగ,
నుదుటిపెంపలకలఁ-బొదవమడఁగ॥ ... ౬౦

"విరాటపర్వము"

## పులకలనుటకు.

సీ. తనువుమైదీగకు-తావలంబుగఁజేసి,
పులకలజిత్తంబు-నెలవెఱింగి...॥ ౬౧॥
"ఉత్తరరామాయణము."

గీ. తనువుపులకలపోఱవుగ-మనముగాఢ।
సంభృతానందముగ శరా-చార్యసుతుఁడు।
వితతసంభ్రముఁడై వేది-వెడలి చాగి।
మ్రొక్కి-లేచి ఫాలమ్మున-మోడ్చెఁగేలు॥ ౬౨॥
"సౌప్తికపర్వము."

## పులకములనుటకు.

ఉ. చిప్పిలు చెక్కుపైచెమట-చిత్తరులన్ గరపల్లవంబునం।
గప్పుచుఁ జన్నుగేఱివ పుల-కంబులు పయ్యెదనొత్తి యోరగాఁ।
ద్రిప్పిన మోమువంచి జగ-తీవరుచిత్తమపాంగదృష్టిచేఁ।
దప్పకఁజూచి రాజసుతు-డానునుఁ జిత్తరువయ్యెనత్తరిన్॥ ౬౩॥
"కవికర్ణరసాయనము."

## ఱ లక్షణము.

క. చోటు చోటనఁ బొద పద యొ।
క్కటి యొక్కటి పొలఁతి పొత్తి-గణుతింపఁగ జే।
న్నఁటి జెనఁటి యనఁగనొప్పుం।
గుటిలాహితమదవిభంగ-కుక్కుటలింగా॥ ౬౪॥

## చోటుఅనుటకు.

క. కటకట పేరినపెన్నె!
త్తుట జొత్తిలియున్న మోము-తోడం గోడుకె।
చ్చుటఁ బడియున్నాదో యా।

చ్చోటుఁ జూపెడువారు లేరె-చూచెదవానిన్॥ ౬౫॥

“ద్రోణపర్వము.”

మ. స్ఫుటభూయోహ్యాతిశంక వార్ధినివద-శ్మల్ మిన్నుచేర్పం దటి।
చ్చటుశౌర్వంబుగ గారుకొంచుఘనమై-త్మాలీలవర్షింప న।
చ్చోటునందోచి గ్రసింపఁబోలు కలశీ-సూనుండుగాకున్న నొ।
క్కోట తారాగ్రహభాస్క-రేందుమణిశు-క్తుల్ వ్యక్తమై
తోచునే॥ ౬౬॥

“ఆముక్తమాల్యద.”

¶ వ. ఇందులో చోటనిన్ని యొక్కోటనిన్ని రెండులక్ష్యములున్నవి. ౬౭॥

## చోటనుట సులభము.

## పాదమనుటకు.

సీ. సుతతపస్స్వాధ్యాయ-రతులకుఁ గర్తవ్య,
మచ్చోటునాకేల-యనుఁడువరుణు।
పురిగుంభిగైకొను-పాదమన్న మునిఁజూచి...॥ ౬౮॥

“అనుశాసనికము.”

క. రదనింగొనుమచ్చోటుం।
బొద ప్రాజాపత్యలోక-మున కనవుఁడు నా।
కదియేల యశ్వమేధుల।
పదమనియొంబతిదపస్వి-పతియాతనితోన్॥ ౬౯॥

## కడమ సులభము.

## ఒక్కోటి యనుటకు.

గీ. కొడుకుతమ్ములుదోడ్పడ-గడఁగి శత్రు।
కోటిగెల్చెదనంటి యొ-క్కరుఁడుఁ దక్క।
పొంద నీతమ్ముకుఱ్ఱల-నూచముట్టు।

కానియె నేవిధి యేగతి-నోసరఁ జెపుము॥ ౭౦॥

"శల్యపర్వము."

క. పాండవులవలనఁ గీడో।
కొండును లేదధిప నీదు-కొడుకులు ధరణీ।
మండలమంతయు గ్రమింగిరి।
పాండునృపతిభాగమునకుఁ-బాపిరి వారిన్॥ ౭౧॥

"స్త్రీపర్వము."

మ. అనుమానంబదియేల నీమది మదీ-యస్ఫార బాహాబలం।
బు నిరూపింపఁదలంచితేని వినుమే-పుం జేవయుంజూపఁ గృ।
ష్ణుని తోడ్పాటునఁ బేర్చి యేగడఁగినం-జూర్ణంబుఁ గావింతు నొ।
క్కని మేషంబున దేవదానవులతోఁ-గూడం ద్రిలోకంబులన్॥

"ఉద్యోగపర్వము."

పొత్తికి.

చ. చెలువుగ నాళనాబ్జముల-చేరువఁ గుంతలభృంగమాలికల్।
మెలఁగ వళీతరంగముల-మీఁద ఘనస్తనచక్రయుగ్మకం।
బులువిలసిల్లఁ గూడుకొని-పొత్తులు పద్మినివారిపొంత పొం।
పొలయఁగ వేడ్క మైనరిగి-రొండొకపద్మినిఁ బోల లీలతోన్॥

"ఉత్తరరామాయణము."

చ. తడయక కౌరవానుజుఁడు-దానిపిఱుందన పాఱియింకనె।
క్కడికరుగంగవచ్చుఁ జులు-కంజను దెమ్మిటసౌబలుండుని।
న్నొడిచెదు తోదరంబునగు-రూద్వహునర్థమవైతినిన్నునం।
బుడమియుఁదమ్ముగోల్పడిరి-పొత్తిభవత్పతులైనపాండవుల్॥ ౭౮॥

"సభాపర్వము."

చెన్నటియనుటకు.

ఉ. ప్రోడవుగాననీపలుకు-పోలదుకాదనరాదుగానియా।

వీడనితాపవేదనల-వేఁగెడుచెన్నటిమేశఁబ్రాణముల్।
గూడివసింపనోర్వవిది-గోచనుచున్నవియేలవ్రీడయుం।
గ్రీడయునాకుహారమును-గీరముచూతముగీతముం జెలీ॥ ౭౪॥

"క విక ర్ణరసాయనము."

క. నినుదాఁచికుటిలభావం।
బునదుష్టచరిత్రవైతి-ముక్తులతెరగే।
వనితాయిదియేబలువర।
చిననైననుమానవలదె-చెన్నటిచూపుల్॥ ౭౫॥

"శాంతిపర్వము."

## 10 లక్షణము.

గీ. దక్కడక్కనఁగ-దబ్బరడబ్బర।
దాసిడాసియనగ-దప్పిడప్పి।
దిగ్గిడిగ్గియురుగ-తినిదాగిడాగిదా।
పలనుడాపలనఁగఁ-బరఁగునీశ॥ ౭౬॥

గీ. డక్కనని కానిచెల్లదుఁ-దక్కనుప్ర।
యోగమరిచుచుచెనిం-షానరయుద్ధ।
రాజురామన్నయదియదా-ర్థంబుగాదు।
రెండుగలవెన్నఁగృతులగా-రీకళత్ర॥ ౭౭॥

## దక్కనుటకు.

మత్తకోకిల.
దేవమూర్తులుపాండుపుత్రులు-ధీరచిత్తులువారిపెం।
పీవెలుంగనివాఁడవేధర-ణీశవాయుసుతుండుగాం।
డీవియుక్ భుజవిక్రమప్రక-టీకృతుల్ వివిధాస్త్రవి।
ద్యావిశేషులువైరివీరుల-దక్కనిత్తురెపోరులక్॥ ౭౮॥

"అతణ్యపర్వము."

ఉ. ఎక్కటివో లెరదు్రనికి-నేమిటదక్కు పఫల్గునుండు వాఁ।
డొక్కఁడయయ్యె నేజగము-లొక్కటఁ ద్రిమ్మఁగఁగఁజాలుఁ గేశవుం।
డెక్కినవాఁడు వానినొగ-నేలబలంబనియెంత జెప్పినన్।
దక్కెడు రాజ్యలోభము మ-దంబున నాకొడు కేమి సేయుదున్॥

"ద్రోణపర్వము."

## డక్కెననుటకు.

ఉ. డక్కెను రాజ్యమంచునక-టాయిటసోదర రాజ్యభాగమీ।
వెక్కటిమ్రింగఁజూచెదిది-యేటికిడక్కునుమీనుల్లోలతం।
గ్రక్కున నామిషంబుచవి-గాలము మ్రింగినచాడ్పు సువ్వె యి।
ట్టుక్కివుడైననీకొడుకు-నుల్లమునందిటులోరయుండెనన్॥ ౮౧॥

"ఉద్యోగపర్వము."

ఉ. అక్కటమందభాగ్యునకు-నట్టితనూభవరత్న మేటికిన్।
దక్కువిధాత నిర్దయుఁడొ-డంబడు నేకదు మేలివస్తువుల్।
పెక్కుదినంబులునిక్కనరి-బృందము పిల్చినవోటుబంటనై।
యక్కడికేలపోయితిమ-హాగుణభూషణుగోలిపోయితిన్॥ ౮౨॥

"ఉద్యోగపర్వము."

## దబ్బరనుటకు.

ఉ. గాళికులాపురీభటశి-ఖామణు లెక్కడయుక్కుతున్కలా।
భీలతరాశనుల్ చిదిమి-పెట్టినబంటులువైరికల్లఫే।
తాలుఁడువచ్చిదగ్గరిన-దబ్బరగాదొక దెబ్బదియ్యఁగాఁ।
జాలుదు రేమిచెప్ప మఱి-సాధనమేలును సాహసంబులున్॥ ౮౩॥

"విజయవిలాసము."

## డబ్బరనుటకు.

గీ. తల్లిబడికొల్దిచెట్టంచు-నుల్లసంబు।
లాడుదురునన్నుఁగూర్చిని-న్నహరహంబు।

దుర్నయంబెల్ల నామీఁద-దోఁచి జనులు।
డబ్బరలు పల్కు-వారిక-డ్డంబుఁగలదె॥ ౮౪॥

"కాశీఖండము."

## దాయుటకు.

ఆ. వలను చూడకొండు-వగవక యెప్పటి।
యట్లఁ దుడుచు చున్న-నలిగి బకుఁడు।
నిట్లొప్పఁ జూడ-వేఱింపు దానిన।
తరువు వైరికిఁ గొండ-దాయవచ్చె॥ ౮౫॥

"ఆదిపర్వము."

## దాయుటకు.

చ. అనియని యుగ్గడించు ధృతి-యల్లలనాడఁగఁ దల్లడిల్లు పై।
కొనఁ దలయోరగించు మదిఁ-గోర్కులు వేర్చిన నప్పళించు నె।
ట్టనఁ దగవచ్చుటన్ జనులు-దాయగ రాఁబరికించి బుద్ధిమా।
లినవెస నెంతయుం గళవ-ళించు మనోజవికారమగ్నుఁడై ౮౬॥

"విరాటపర్వము."

## డప్పియనుటకు.

సీ. అభవుఁడీరీతిఁ దాండవం-బాడిడస్సి।
డప్పిఁగొని యారగింప కాం-డంబు వెదకి।
కానడయ్యెమ సప్తలో-కంబులందుఁ।
దియ్యనై జిహ్వకింపైన-తేటనీరు॥ ౮౭॥

"కాశీఖండము."

ఉ. డప్పి జనించె నంగుళిపు-టంబులు పొక్కఁదొడంగె గోళ్ళనుం।
జిప్పిలఁ జొచ్చె నెత్తురులు...॥ ౮౮॥

"విరాటపర్వము."

## దిగియనుటకు.

క. జగముల నెల్లను మ్రింగెడు।
జగదంతరమూర్తి వామ-చరణంబిడి పై।
ల్లగఁ రోగ జరాభరములు।
దిగవిడుచుం జెల్లెనీకు-త్రిభువనదీపా॥ ౧౫॥

"ఆరణ్యపర్వము."

## డిగియనుటకు.

చ. డిగకుఁడు వాహనంబులు క-డిందిమగంటమిగోలుపోవ మీ।
రుగడకడక్కిఁ పెట్టకుఁడు-రూపరనాయుధముల్...॥ ౧౬॥

"ద్రోణపర్వము."

## దాగియనుటకు.

క. వేమారు గ్రుచ్చి గ్రుచ్చి పు।
డేమోయడిగెద వునీకొ-కించుక మనసా।
భూమీశు మీఁదఁ గలదో।
తామరసదళాక్షి నాకు-దాచక చెపుమా॥ ౧౭॥

"విజయవిలాసము."

## డాగుటకు.

సీ. జననియూరు ప్రదే-శంబున నతినిగూ,
ఢంబుగా నౌర్వుండుఁ డాగుటయును....। ౧౮॥

"విరాటపర్వము."

క. పవనుజుఁ డొక్కెడ పెరపాం।
డవులును సాత్యకియుహరియు-డాతురెయు గాల్రి।
హవమునఁ బాణములావును।
నవిజేయులు వారిఁ దోడరఁ-నగు నేతనకున్॥ ౧౯॥

"ద్రోణపర్వము."

## డాపలనుటకు.

సీ. డాకాలిగండపెం-డారంబుదాపున,<br>
బొమ్మలైవైరిభూ-భుజులువ్రేల...। ఆ౪॥

"కాశీఖండము."

సా. ప. దొప్పడొప్ప అనిన్నికద్దు. ఆ౧౮॥

గీ. కోరమీసలుమిడుగుడ్లు-కురుచపొడవు।<br>
డొప్పచెవులునుగొగ్గిపం-డులునుగలిగి...॥ ఆ౬॥

"నైషధము."

## 11 లక్షణము

క. అక్షతలక్షతములనఁ।<br>
లక్షింపఁగలాజలనఁగ-లాజములనఁగా।<br>
నీక్షితిఁగృతులంజెల్లును।<br>
శిక్షితరిపుదానవేశ-శ్రీగౌరీశా॥ ఆ౫।

## అక్షతలనుటకు.

ద్విపద. బంధురదక్షిణ-ప్రవరవేదికకు।<br>
గంధపుష్పాక్షతల్-కరమొప్పనునిచి...॥ ఆ౧॥

"రంగనాథుని రామాయణము."

## అక్షతములనుటకు.

గీ. గురుజనోక్తవిధానాను-కూలబాల।<br>
నిజవివాహవిలాసంబు-నిర్వహించె।<br>
భోజుఁడప్పుడు వేదక్రి-తో-బుధసతీవి।<br>
తానములతోడనార్ద్రాక్ష-తములుజల్లె॥ ఆ౫॥

"ఇందుమతీకళ్యాణము."

గీ. అహిమభానుఁడుచనుదేర-నస్తశిఖరి।<br>
సరవినస్త్రీంచుకుంకుమా-క్షతములయ్యె।

పరిసరాతపసంధాన-భాసమాన।
శిఖరసానుఝురోద్ధూత-శీకరములు॥ ౧౦౦॥

"కవికర్ణరసాయనము."

## లాజలనుటకు.

చ. దనుజవిరోధిమీఁద నొక-తన్వికరంబున లాజలెత్తి చ।
ల్లిన నెరివేణియాసునఁ బ-లెక్ విరిపువ్వులుచల్లె...॥ ౧౦౧॥

"పారిజాతాపహరణము."

ఉ. కంకణనిక్వణంబు మొగ-కట్టగ గౌనసియాడ రత్నతా।
టంకవిభూషణంబులు వ-డంకఁ గుచంబులురాయిడింపఁగాఁ।
బంకజనేత్రి గౌతముని-పంపున లాజలు దోయిలించి ధూ।
మాంకునియందుఁ బ్రేల్చె దర-హాసము రెప్పలలోన డాఁపుచున్॥

"నైషధము."

## లాజములనుటకు.

ఉ. పౌరపురంధ్రులిట్లు వసు-పార్థివుఁగన్గొనవచ్చి మంగళా।
చారమనోజ్ఞలాజములు-చల్లిరి...........॥ ౧౦౨॥

"వసుచరిత్ర."

ఆ. రక్తమాంససహిత-భక్తపిండములను।
లసితలోహితార్క-లాజములను।
సురనుబలియొసర్ప-నురగయక్షాసుర।
ప్రముఖభూతములుశు-భంబులొసఁగు॥ ౧౦౪॥

"ఆనుశాసనీకము."

## 12 లక్షణము.

క. అబ్బుర మబుబర మబ్రం।
బబ్బరము నటంచుఁ గవుల-యనుమతివలనన్।

నిబ్బరముగఁ బలుకందగుఁ।
గబ్బంబులయందు నచల-కన్యారమణా॥ ౧౦౫॥

అబ్బురమనుటకు.

గీ. రాజవీథుల నొసఁగు నీ-రాజనములు।
కటికవా రెచ్చరింప న-క్కటిక భూమి।
వందిజనములు వొగడఁ జె-ల్వొందిమిగులఁ।
బురము సొత్తెంచె విజయుఁడ-బ్బురముగాను॥ ౧౦౬॥

"విజయవిలాసము."

అబుబరమనుటకు.

చ. తబిసివిగానఁ జావునకుఁ-దప్పితిఁ గాకిది వేఁటపంతమా।
యబుబరపుందెరంగున బ-రాటవికాయతచాపవల్లరీ।
నిభిడశరాహతంబగు వ-నేచరజంతువు నొక్కఁడీగతిన్।
శబముపయిన్ని గుడ్చునె ని-శాత శిలీముఖ మెట్టివెట్టివో॥ ౧...

"హరవిలాసము."

అబ్రమనుటకు.

ఉ. విన్నవనేఁగు తామరల-విందుకిటాతపునీడలెప్పుడున్।
వెన్నెలరాచరాలఁ గని-వెళ్ళనినీళ్ళమునింగియున్న వీ।
మన్నలటంచుఁ జెంచెతలు-మాటికిఁ దూపుల నేసి నాటమిన్।
మిన్నకచూచి యబ్రపడి-మెల్లన పోవుదు రిళ్ళ పట్టుకున్॥ ౧౦౮॥

"యయాతిచరిత్ర."

అబ్బురమనుటకు.

గీ. తప్పకుండఁగఁ బక్షపా-తంబులేక।
పంచిపెట్టెదు వారల-బ్బరముగాన।
యన్నదమ్ములకైయుండ-యుకట మేము।

మిమ్ము మము మీరు వంచింప-మేరయగునె॥ ౧౦౯॥

"హరవిలాసము."

## 13 లక్షణము.

ఆ. మొనసి నీచ వృద్ధ-మూర్ఖ శబ్దంబులు।
నీచు వృద్ధు మూర్ఖు-నెరయనీచు।
డనఁగ వృద్ధుఁడనఁగ-ననువొప్ప మూర్ఖుఁడు।
నాగఁదనరుఁగృతుల-నాగహార॥ ౧౧౦॥

### నీచశబ్దమునకు.

క. అనిపలికినపలుకులకుం।
గనకోపముఁగదిరినీచుఁ-గావునఝుంకిం।
చినఁగాని మెత్తఁబడఁ డాం।
డనిమనమునఁదలఁచి యిట్టు-లనియెం బెలుచన్॥ ౧౧౧॥

"విరాటపర్వము."

ఆ. విదురుఁడిట్టులనియె-నిదియొక్క-కార్యంబుఁ।
గాఁగఁబూనియిందు-రాఁగఁదగునె।
దుష్టబుద్ధినీచు-దుర్యోధనుండు నీ।
మాటవినఁడు సురభి-మానధనుఁడు॥ ౧౧౨॥

"ఉద్యోగపర్వము."

### మూర్ఖశబ్దమునకు.

ఉ. అవినయబుద్ధివై హరికి-నర్ఘ్యమయోగ్యమయంటినీవుమూ।
ర్ఖవు శిశుపాల యింకఁ బలు-కన్ వలసెన్ సభలోననున్న యీ।
యవనిపులెల్ల నాతనిద-యం బ్రవిముక్తులు వానిచేతసా।
హావజితులుం దదీయశర-ణార్థులుఁగాకొరలయ్య చెప్పవా॥

"సభాపర్వము."

## 14 లక్షణము.

క. వేయి వెయి వెయ్యి వేయనఁ।
గోయిల కో వెలయనంగ-గొమరొప్పంగా।
నేయి నెయి నెయ్యి నేయనఁ।
బాయకకబ్బములనిల్పు-పర్వతనిలయా॥ ౧౧౪॥

### వేయియనుటకు.

ఉ. వేయిగజంబులుండఁ బది-వేలుతురంగములుండ నాజిలో।
రాయలఁగూర్చి సజ్జనగ-రంబునఁ బట్టముఁగట్టినట్టి యా।
రాయకళింగగంగు నరి-రాయభయంకరుఁజూడఁ వేడ్క నేఁ।
బోయెద మీనమాసమున-పున్నమఁబోయిన షష్ఠినాటికిన్ ౧౧౫॥

"భీమకవి చాటుధార."

### వేయియనుటకు.

క. లెక్కలు వెట్టఁగవచ్చుం।
జుక్కలుఁ దద్భక్ష్యభోజ్య-చోష్యాదులక।
మ్మక్కమఱి లెక్కయెక్కడి।
దక్కడిదొక్కొక్కకడి వె యారులు సేయున్॥ ౧౧౬॥

"బహులాశ్వచరిత్ర."

### వెయ్యియనుటకు.

క. అయ్యారే చెలులక్కడ।
నయ్యారే గెలువఁజాలు-నంగజు నారిన్॥
వెయ్యారులలో సరిలే।
రయ్యారుచిరాంగరుచుల-నయ్యంగనకున్॥ ౧౧౭॥

"విజయవిలాసము."

## వేయనుటకు.

గీ. ఇంతి వేగన్నులనుఁగాన-నింద్రుఁడిపుడు।
నీవిలాసంబు పెంపు-వర్ణింపఁదరమె॥ ౧౧౮॥

"నైషధము."

## కోయిలయనుటకు.

ఉ. ఆయలనాగవేణి మెఱుఁ-గారుకటారికి మాసటీఁడగుం।
బోయనవచ్చు నయ్యలరు-బోఁడిపిఱుందు సమస్తభూమికిన్।
రాయలనంగవచ్చు నలరాజనిభాస్యయెలుంగుఁగట్టురా।
కోయిలకంచుకుత్తుకల-కుంబయ కాఁడనవచ్చు నెచ్చెలీ॥ ౧౧౯॥

"విజయవిలాసము."

## కోవెలయనుటకు.

సీ. యెలమావికొనయెక్కి-తెలతెలనార్చు కో,
వెలపోటుఁగూకలు-వెట్టె నేని...॥ ౧౨౦॥

"రాజశేఖరచరిత్ర."

## నేయియనుటకు.

ద్విపద. నేయికల్లును తేనె-నెత్తురు పెరుగు।
పాయసాన్నము దర్భలుప్రవాళములు॥ ౧౨౧॥

"రంగనాథుని రామాయణము."

## నే యనుటకు.

క. నావుఁడు సంజయుఁడిట్లను।
దేవా పాండవులయలుక-దృష్టద్యుమ్నుం।
డేవెరవుమాటనైనన్।
నే వోసిననగ్నివోలె-నిగుడంజేయున్॥ ౧౨౨॥

"ఉద్యోగపర్వము."

¶ వ కడమ సులభము.

## 15 లక్షణము.

ఆ. ఎగ్గు నెగ్గు నాఁగ - నేలిద మేలిదం।
బనఁగఁ జామరములు - నట్లు చామ।
రలునవంగఁ గృతుల - నలరొందునవిశంబు।
భవభయప్రణాశ - పార్వతీశ॥ ౧౨౩॥

## ఎగ్గనుటకు.

గీ. పుష్పఫలపత్రజలమాత్ర - ములశరీర।
యాత్రనడుపుచుస్వర్గ - మధిగమించి।
యొసఁగునివియెల్ల నీకేల - యెగ్గుఁదలఁచు।
వనిత యావంతయావంత - వలువదమ్మ॥ ౧౨౪॥

"వసుచరిత్ర."

## నెగ్గనుటకు.

గీ. చెప్పకుండినఁగోపించి - చిపికయెత్తి।
చూలుకరుగంగ వ్రేయంగఁ - జూచెగురుఁడు।
వేల్పులాయిందుముఖిఁజేరి - వెరకఁజెప్ప।
నిజముఁజెప్పినమరినీకు - నెగ్గులేదు॥ ౧౨౫॥

"కాశీఖండము."

## ఏలిదమనుటకు.

క. బాలుఁడనీనమ్మి రిపుతో।
నేలిదముగఁగలసియునికి - యిదికార్యమెయౌ।
త్రిక్కాలానలకణమించుక।
ఛాలదెకాల్పంగనుగ్ర - శైలాటవులన్॥ ౧౨౬॥

"ఆరణ్యపర్వము."

## యెల్లిదమనుటకు.

క. తొల్లిటివలె సేవకుఁబోఁ।
జెల్లునె మావారె పెండ్లిఁ-జేసెదరిదిగో।
యెల్లిదమరంచుఁబల్కితి।
నెల్లిదముగఁగాదితరిగి-యేఁబైకొన్నన్॥ ౧౨౭॥

"విజయవిలాసము."

## చామరములకు.

ద్విపద. కోమరొప్పనొరపుచే-కొనియిరుగడల।
రమణులువింజామ-రంబులువీవ...॥ ౧౨౮॥

"రంగనాథునిరామాయణము."

## చామరలనుటకు.

క. ఎడపకకూలుగొడుగులుం।
బడగలుఁజామరలుగలయఁ-బడిమూర్ఛితులై।
పడియెడుదొరలకుమునుము।
న్నొడఁగూడెడుమెత్తబరపు-నెరపువహించెన్॥ ౧౨౯॥

"కవికర్ణరసాయనము."

శా. సారథ్యంబువహింపభీముఁడుసిత-చ్ఛత్త్రంబుగాండీవిచా।
ల్వారంబట్టఁగఁజామరల్గవవిడన్...॥ ౧౩౦॥

"శాంతిపర్వము."

## 16 లక్షణము

గీ. రమణతో నాంధ్రనామసం-గ్రహమునందు।
చెలువులకుచైవులంచువ-చించెపైడి।
పాటిలక్ష్మణకవియది-పాటిసేయఁ।
దగదుగదకబ్బములమహీ-ధరశతాంగ॥ ౧౩౧॥

చెయివులనుటకు.

శా. ధారాస్ఫారకఘోరవృష్టికమల-ధ్వసంబు వాటిల్లినం।
జేరంజోటొకటెందుఁగానకభ్రమం-జెయ్వేదిభృంగావళిం।
గారామారఁగనుద్ధరించెఁబోగడం-గానొప్పదేనాఁగనిం।
పారెంబ్రస్ఫుటకందలీకకఫనీ-పామోదికాంతారముల్ ॥ ౧౩౨॥
"ఎఱ్ఱాప్రగడ హరివంశము."

సీ. మరువకపూవెమై-మరువు వరూధిని,
చెయ్యెలన్నియుఁదకెక్కెఁ-జిత్రరేఖ...॥౧౩౩॥
"వసుచరిత్రము."

ఉ. సింగంబుల్లునిశాలికల్దిరుగుచుం-జెయ్వేదిమోదించు సా।
రంగంబుల్దిరుగందపోవనసతు-లాత్రిజీవముల్గోయుటల్...॥
"ఉత్తర రామాయణము."

17 లక్షణము.

ఆ. తొడిగితొడియనంగఁ-దొడ్డొకనితొడుకొని।
తెంపువాటయెనుమతియుఁ-నొవ్వటయును।
ననఁగఁగ్రతులఁజెల్లు-నహీ రాజకేయూర।
దురితదూరపీఠ-పురివిహార॥ ౧౩౪॥

తొడియనుటకు.

ఉ. వీఁకనెదిర్చియిట్లు కురు-వీరులకుం బ్రమదంబొనర్చుచుం।
దాఁకినక్రోధవేగసము-దగ్రతనెజ్జని చూడ్కిఁజూచి పే।
రాఁకలితోడమున్న జము-నాకృతిభీషణరేఖయొప్పఁగా।
వేఁకనినారసంబుఁ దొడి-క్రీడికడుం దృఢముష్టినేసినన్॥
"విరాటపర్వము

గీ. వేడ్క-దొడిఫూసికట్టియ-వ్విరటుడుత్త।
రుండుదోజనుదేరగో-ల్వుండుబుద్ధి...॥ ౧౩౭॥

క. ఆయుధమువిడిచియుండఁగ।
సాయకగురుమీరుచూడఁ-జంపినకష్టో।
పాయునిదృష్టద్యుమ్నుని।
మాయించియకానితొడిన-మరువేనూడ్వన్॥ ౧౩౮॥

"కర్ణపర్వము."

సీ. ఉనికిఁగృష్ణునిచేత-వినిఫూసితొడిగట్టి,
కొలువిచ్చిమణిహేమ-కుంజరాశ్వ॥ ౧౩౯॥

"శాంతిపర్వము."

## తొడుకొనియనుటకు.

చ. ముడిఁగిముసుంగుతో వెనుక-ముందునుజూడకవచ్చిలోనికిం।
దొడుకొనిపోయి వేర్లిడిన-దొర్లిబ్బినబెంపునకుంబసిండికిం।
జెడితముదారదిట్టుకొని-చీయనికేలువిదిల్చిరోయుచుం।
గుడినొలుద్భూరివెల్వడిరి-కొర్తుగుసిగ్గరిమిండలయ్యెడన్॥౧౪౦॥

"కవికర్ణరసాయనము."

## ఒవ్వడమునకు.

ఉ. ఒవ్వనివారునవ్వమహి-మోద్ధతిధర్మసుతుండువీధికై।
నెవ్వగబొందభూజనులు-నిందయొనర్పఁగనేఁబొనర్చునీ।
చివ్వకునీవునల్క-మెయిఁ-జేసినయీపనిగూడనీతికిన్।
దవ్వగునేనినాయభిమ-తంబొడఁగూడియునిష్ఫలంబగున్॥౧౪౧

"ఆదిపర్వము."

క. ఒవ్వనివారలయెదురన।
నివ్విధమునభంగపడితి-నేనింకజనుల్।
నవ్వంగనేటిబ్రతుకుగ।

నివ్వు సుమతియేలు వాఁడ-నెట్లుచరింతుఁ॥ ౧౪౨॥

"ఆరణ్యపర్వము."

## 18 లక్షణము.

క. బంగారనబంగరువా!
బంగారముబంగరంబు-బంగరువనగా!
రంగుగగ్రుతులంజెల్లును।
గంగాధరవిబుధసస్య-కలితాంబుధరా॥ ౧౪౩॥

### బంగారనుటకు.

సీ. చదలేటిబంగారు-జలరుహంబులతూండ్లు
భోజనంబులుమాకుఁ-బువ్వుబోఁడి...॥౧౪౪॥

"నైషధము."

### బంగరనుటకు.

చ. పసిడికురుంజులన్నెలఁగు-బంగరుబొమ్మలఁజూచుదేవతా।
ప్రసవసుగంధులన్ ధ్వజప-రంపరఁబిల్చివివాహవీటికా....

"వసుచరిత్రము."

### బంగారమనుటకు.

గీ. కలిగెఁబదియారువన్నె బం-గారమునకు।
పద్మరాగంబుతోడసం-పర్కలబ్ధి...॥ ౧౪౫॥

"కాశీఖండము.

### బంగరువనుటకు.

గీ. గురుతనూభవనాకుబం-గరువుతోడ।
వజ్రభూషలు వేయుతా-ల్పంగవలయు॥ ౧౪౬॥

"కాశీఖండము."

ఇదిశబ్దప్రకరణము.

మ. ఘనకారుణ్యకటాక్షరాక్షసచమూ-గంధేభహర్యక్షస|
జ్జనసంరక్షణదీక్షపాలితనరో-జాతాక్షశక్రాంబుజా|
సనముఖ్యామరపక్షదక్షసవనాం-చత్క్రోధతామ్రాక్షయా|
చనకప్రాంగణకల్పవృక్షరిపుశి-క్షాదక్షహాక్షప్రదా|| ౧౪౭||

## గద్య.

ఇది శ్రీమత్కుక్కుటేశ్వర వరప్రసాదలబ్ధకవితా సామ్రాజ్య ధురం
ధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్ర పవిత్ర కూచిమంచి
గంగనామాత్య పుత్ర బుధజనవిధేయ తిమ్మయనామధే
య ప్రణీతంబయిన సర్వలక్షణసారసంగ్రహం
బను కృతియందు ద్వితీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమార్కండేయస్వామినేనమః.

# సర్వలక్షణసారసంగ్రహము.

(తృతీయాశ్వాసము.)

## రేఫద్వయనిర్ణయము.

శ్రీమద్ధరణీధరక|
న్యామానసపద్మభృంగ-నయగుణసంగా|
సామజదనుజవిభంగా|
కోమలభసితావృతాంగ-కుక్కుటలింగా||

వ. దేవా యవధరింపు మింక రేఫఱకారముల ప్రకరణం బెఱింగిం
చెద నందు రేఫంబు లెవ్వి యనిన.

క. అరియప్పనమ్రరిసింజిని|
యరదంబరహాయియరిడి-యరగన్ననఁగా|
నరయూటయరణంబనుపురి|
కరుగుటయరిగెయును రేఫ-లహిపతివలయా|| ౧

క. ఇరవనగ ననికిపట్టగు।
నిరువదియననిదురనఁగ-నిరువురనంగా।
నిరవన్నె పసిడియిరసయు।
నిరుగుడుమ్రానఁనగ రేఫ-లిభచర్మధరా॥ ౩॥

క. ఉరులొడ్డుటయురియాడుట।
యురళించుటయూరువడించు-టురువలియనఁగా।
బరగునివియెల్ల రేఫలు।
శరదిందునిభప్రకాశ-శైలనివేశా॥ ౪॥

క. ఎరగలిబిచ్చకుజిత్తం।
బెరియుటమే కెరువనంగ-నెరప్రింగనుసా।
మ్మెరవిమ్మెరపరికెమునా।
బరువడినివి రేఫలయ్యె-బాలేందుధరా॥ ౫॥

ఆ. ఒరులనంగనన్యు-లొండొరులొరిమెరయు।
నొరిమెకెయునుసొమ్ము-లొరయుటిల్ల।
మొరయుటొక్కరుండు-నొరగంటరాచుట।
రేఫలయ్యెధవళ-వృషతురంగ॥ ౬॥

సీ. కరివాడితూఁపులు-కరిసేముకృషిపైడి,
గరగుటకరణియు-కరువలియును।
కరవాలుఖడ్గంబు-కరకలుకరకరి,
కరువునబోయుట-కనికరంబు।
కరకరగ్రాలుట-కరమెప్పుటయుకూడు,
కరదుకట్టుటలక్క-కరవటంబు।
కరిగోరుటయువాన-గురియుటకెరలుట,
కొరబ్రాణమునునాఁగ-బరగునట్టి
గీ. పలుకులందెల్లబరికింప-ప్రాథకవుల।
ఋతుమతంబునలఘురేఫ-లమరియుండు।

గురుతరోల్లాసపీఠికా-పురనివాస।
కాశధవళాంగ శ్రీకుక్కు-టేశలింగ॥ ౭॥

సీ. గరితపతివ్రత-గరకరియును మేను,
గరుదాల్చుటయుఁ బెండ్లి-గరగ గరిక।
గరుపాటనంబును-గరిడియు గరపచే,
ల్లిరగిర వ్రాయుట-గురుగుఁగూర।
గురబోతు సవరఫు-గురుజాలు గురివింద,
గురువులు వారుట-గురుపురోడ్డు।
గురుగులు పిడతలు-గోరవంక పిట్టలు,
గోరగోరనడచుట-గోరిజమోపు।

గీ. నాఁగదగు శబ్దములయందు-నలువు మీఱు।
నట్టివన్నియు లఘురేఫ-లగుచునుండుఁ।
బన్నగాధీశకేయూర-భవవిదూర।
కుముదహితకోటిసంకాశ-కుక్కుటేశ॥ ౮॥

క. చిఱుగుట-చిత్తరుబొమ్మలు।
చెఱువులు చెచ్చెరి యుష్ట్రగ్రోక-చెఱగులు చేటం।
జెఱుగుట జెఱుపుట చూఱవయుఁ।
జోఱకుండుట రేఫలయ్యె-సుమశరహరణీ॥ ౯॥

సీ. తరచియాడుట యేటి-తరగలు తరతర,
తరముల చుట్టలు-తరముగామి।
తరచిన మజ్జిగ-తరువాయి దేహంబు,
తరలబారుటయును-తరబడియును।
తిరుగుట తిరియుట-తిరుగ గ్రమ్మరనంట,
తెరతెరవచ్చుట-తెరువు తోడు।
తెరటుకట్టుట రెండు-తెరగులు తెగలగు,
తెరలగ్రాగిన నెయ్యి-తోరయుటయును।

గీ. తొరగుటయునను పలుకుల-దొరలియున్న।
వన్నియును రేఫలనికవు-లెన్నుచుందురి।
భూనుతవిలాసపీఠికా-పురనివాస।
కుముదహితకోటిసంకాశ-కుక్కుటేశ॥ ౧౦।

గీ. దరికొనుటదరిద్రొక్కుట-దరిదరియుట।
దురముదురటిల్లుటయుదుర-దూరనెదురుట।
దొరయుదొరకొంటదొరలుట-దొరకొలుపుట।
దొరసుటయుదొరకుటరేఫ-లురగభూష॥ ౧౧॥

క. నరములననురుములనఁగా।
నెరపుటయననెరియనంగ-నెరసులనంగా।
వెరసుటనెరసినతలయనఁ।
బరగునేరిఫంబులగుచు-భావజదమనా॥ ౧౨॥

సీ. పరువులువెట్టుట-పరిచనుటెంచుట।
పరపుటనించుట-పరపునిడుపు।
పరిపరిపరువడి-పరిమార్చుటమ్ములు,
పరగించుటయు [illegible]
పరుసదనంబును-పురపురబొక్కుట,
పురికొల్పుటయుతుట్టె-పురుగుతనకుఁ।
బురడెవ్వఁడనుటయుఁ-బురుటాలుగుమ్మడి,
పెరడాలపెరుగుమె-న్వెరుగుటయును।
గీ. పొరుగుపొరిగొంటపొరిఁబొరి-పొరలుటయును।
పొరల్చుపొరిబొచ్చమునుమరి-పొరిగరుఁగుట।
యాదిగాఁగలశబ్దంబు-లందురేఫ।
లమరియుండును శైలక-న్యాధినాథ॥

గీ. బరులుబరిమెనుబరిగట్టె-బరడుబరువు।
బరువసంబనుబరుజులు-బిరుదుబిరుసు। ౨౪॥

బురదబురబురబొరగుట-బెరయుటయును।
బెరకుబొరసుమరేఫమ్ము-లురగహార॥ ౧౪॥

గీ. మరులుమరియాదమరలుట-మిరియములును।
మురువుమురమురలాడుట-మురియుటయును।
మురుగుమురియలుమెరమెర-మెరపనేల।
మెరడుమెరయుటరేఫలు-గిరినిశాంత॥ ౧౫॥

ఆ. రచ్చరజ్జులాడి-రమ్మంటరంకెలు।
రమణరవణిరంతు-రహియురంగు।
రిత్తయగుటరెండు-రెట్టువెట్టుటయును।
రొదయురేఫలయ్యె మదనమథన॥ ౧౬॥

గీ. వరపువరజాలువరువుడు-ల్వరియువరగ।
వరుసవిరవిరఁబోవుట-విరియుటయును।
విరియఁజల్లుటవిరులును-విరివివెరవు।
వెరసులును రేఫలైయొప్పు-గరళకంఠ॥ ౧౭॥

గీ. సరకులమ్ముటసరిసరుల్-సరకుగొనమి।
సరగసరుదుటసరసను-సరవిసరిగె।
సిరిసురటిసురెసురుగుట-సెరబడియును।
సొరడియును రేఫములుధరా-ధరనివేశ॥ ౧౮॥

క. హరిణాణముతెలిహరువన।
వరయఁగహురుమంజిమత్తి-యంబుహారంగుం।
బరికింపఁగరేఫములగు।
గిరితనయాధీశగగన-కేశమహేశా॥ ౧౯॥

సీ. చక్కెరజక్కెర-ముక్కెరమువ్వరు,
నలువురుపయివురు-సగరుతొగరు।
జేగురుతొలకరి-చీపురుబంగరు,
మార్తురునెత్తురు-మదురుకుదురు।

తలవరిజూదరి-తనరుటదేవర,
కొబ్బరివెరవరి-యబ్బురంబు।
క్రమ్మరతామర-కనరెవ్వరియ్యరు,
వివరముమోహరం-బివురుసవురు॥

గీ. డిప్పరంబును పొగరును-చప్పరంబు।
వేగిరం బోగిరంబును-వెదురు కదురు।
నదరు మొదలగు పదముల-తుదలఁ గొన్ని।
రేఫలగుచుండుఁ బార్వతీ-ప్రియమహేశ॥ ౨౦॥

క. ఇవి కురుచలపై రేఫలు।
భువినెన్నఁగ నింక దీర్ఘ-ములపై రేఫల్।
వివరింతుఁ జిత్తగింపుము।
కువలయమిత్రోత్తమాంగ-కుక్కుటలింగా॥ ౨౧॥

క. ఆరుటి నిండుట యారెకు।
లారాటం బారగించు-టారట మెదలో।
నారయుట రేఫలయ్యెను।
క్రూరాహితమదవిభంగ-కుక్కుటలింగా॥ ౨౨॥

క. ఈరికెలెత్తుట యీరెలు।
నీరేడుజగంబులందు-నీరననిరదా।
నీరసమీర్ష్యముదానం।
బీరేయన రేఫలయ్యె-నిభదైత్యహరా॥ ౨౩॥

క. ఈరనఁగ గ్రామనామం।
బూరార్చుట యూరకుంట-యును రేఫములో।
నేరీయన నేరికియన।
నేరాయన రేఫలయ్యె-నిందువతంసా॥ ౨౪॥

క. ఓరసిక యోరసిల్లుట।
యోరుచుకొను టోరెమిడుట-యోరీయనుటల్।

ధారుణి లఘురేఫములగు।
గౌరీహృత్పద్మభృంగ-కంధినిషంగా॥ ౨౫॥

సీ. కావలు కల్లరు-కారు మెరుంగులు,
కాలించుటయును ము-క్కారుపంట।
కారాకులును పట్టు-గారు కారాటము,
కూరుకు నిద్రచే-కూరుటయును।
కూరిమి యమ్మెలు-గూరచేయుట మన్నఁ,
గూరుటయును తోట-కూర వెనరుఁ।
గూరిచియుండుటఁ-గూరుట పొగలుట,
కేరుట కోరడి-కోరికయును।
గీ. కోర నాఁబన్న వెట్టుట-కోరగిన్నె।
పందికోరాడుటయు నరఁ-బరగు నట్టి।
నుడువులందెల్ల రేఫము-లడరుచుండు।
శమితకీనాశ నగతనూ-జాహృదీశ॥ ౨౬॥

క. గారాము గారవట్టుట।
గారాబము గారవంబు-గారెలు నాగా।
గారయనఁ దరువిశేషము।
గోరులనఁ రేఫలయ్యె-గోపతిగమనా॥ ౨౭॥

సీ. చీరికిఁ గొనకుంట-చీరలుఁ గోకలు,
చీరుట పిల్చుట-చించుటయును।
చూరయనంబోడి-చూరిలు చేరుట,
చేర చేరుచుకొంట-చేరికయును।
చేరువ పొరిగును-చెంతయును త్రైఁపు,
చేరును రేఫలై-చెలఁగుమరియు।
తారపిల్లుటయును-దారుదారనుటయుఁ,
దీరనిక్కినదియుఁ-దూరుపుదెస।

గీ. తేరనరథంబు తేరకు-తేరగంజి।
తేరు తేరోరి యచటి కే-తేరఁబోకు।
తోరమైయొప్పె సందిటి-తోరమనెడు।
పలుకులెల్లను రేఫముల్-పార్వతీశ॥ ౨౭॥

ఆ. దారిఁజనుట పట్టు-దారము దూరులు।
పలుకుటయును దోర-బల్లు శిలలు।
దోరవెట్టుటయును-దోరుటయును దోర।
గల్లు రేఫలయ్యె-గరళకంఠ॥ ౨౮॥

గీ. సారచీరలు సింగాణి-నారి పోర।
నీరగుట చచ్చుటగుఁ దేట-నీరు నాఁగ।
నేరుపును గంగ నేరెడు-నోరసంగఁ।
బరగునవియెల్ల రేఫలు-ఫాలనేత్ర॥ 3౦॥

క. పూరేడు పూరి పెరుగుట।
పేరెద పేరెములు ఫూస-పేరుం జేరుం।
చేరుం బోరచి పోరుం।
బోరామియుఁ బోరితంబు-భువి రేఫలజా॥ 3౧॥

ఆ. బౌర బారి బారు-బీరము బూరుగ।
బూరటిలుట బూర-బూరి బేర।
ములును బేరజంబు-బోరగిలుట బోర।
బోరుగొండ రేఫ-ములు గిరీశ॥ 3౨॥

గీ. మారిమసఁగుట మారేడు-మారటహరి।
మారుతురనంగ రిపులు వే-మారు మీరు।
మూర మేరయు మోరయు-మోరతోపు।
ననెడునుడువులు లఘురేఫ-లగసుతేశ॥ 33॥

సీ. రాణ రాణించుట-రాయిడి రాయఁడు,
రాచూలి రాయంచ-రాపాడియును।

రాముల్క—పండులు-రాము ఱాగిల్లుట,
రారాపు రాచుట-రావిమ్రాను।
ఱాణువ రాయుట-రాఁజుట రాలుట,
రామి రానట్టుట-రాచబంటు।
రీతి రూపుట రూక-రేయి రేఁగుట రోఁత,
రోయుట వెదకుట-రోవెలంది।

గీ. రోలు రోకలి రోజాటం-చోలిఁబలుకు।
పలుకులన్నియు రేఫలై-పరగుచుండు।
కుధరజాసంగకలశనీ-రధినిషంగ।
ఇభదనుజభంగ శ్రీకుక్కు—టేశలింగ॥ ౩౪॥

క. దారని కోపమువారక।
వారించుట వారువంబు-వారకులును మా।
డ్వారుచుట వారకంబును।
వారు నీవ్వరనెడు తీరు-వలు రేఫలజా॥ ౩౫॥

గీ. పారెలును పెళ్ళిసారె వే-సారుటయును।
సారెకును సూరెలును సేరు-సైరణయును।
సరవి సోరణగండ్లును-సౌరనాఁగఁ।
బరగునివియెల్ల రేఫలం-బరశిరోజ॥ ౩౬॥

క. ఇది రేఫప్రకరణమిఁక।
ముదమొదవఁగ శకటరేఫ-ముల తెరగెల్లన్।
విదితంబుగ నెఱిఁగించెద।
సదమలమతిచిత్తగింపు-జగదీశ శివా॥ ౩౭॥

# శకటరేఫప్రకరణము.

క. మేర చెడకుండ రేఫ ఱ।
కారంబుల తెరగెఱింగి-కావ్యంబులలోఁ।
గూరుపవలయును సుకవులు।
సారెకుఁ దద్భేదములు వి-చారించి శివా॥ ౧॥

ఆ. ఎన్నిలక్షణంబు-లెఱిఁగిన రేఫలు।
బండిఱాలు నెఱుఁగ-కుండునట్టి।
కవి కవిత్వమెల్ల-గవ్వకుఁగొఱగాక।
కొఱఁతఁజెందు రజిత-కుధరనిలయ॥ ౨॥

సూ. "నాన్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయోస్తు నిత్యం స్యాత్"

¶ వ. అని వాగనుశాసనుఁడు చెప్పినాఁడుగనుక.

గీ. జ్ఞాతివైరంబులందిహా-సంబులందు।
విశ్రమములందుఁదమలోన-వేఱుగలిగి।
దేవదానవులట్లన-ఱెనుఁగులందు।
మించి రేఫఱకారముల్-మెలఁగుఁగృష్ణ॥ ౩॥

ఆ. సారదిభోజకన్య-నరదంబు పైనిడి।
రేయి దెచ్చెననఁగ-రేఫమయ్యె।
మఱఁదియనక సిగ్గు-పఱచిరుక్మిణిజాల।
అట్టుపఱచెననఁగ-ఱాముకుంద॥ ౪॥

¶ వ. అని ముద్దరాజు రామన్న చెప్పినాఁడు.

ఆ. అజ్జులాడిఱూగి-ఱాపడిసభలోన।
ఱోసిపోరిలోన-ఱిచ్చఁబొఱసి।
ఱెన్నమడుగుపుడమి-ఱేలనేలనుతింప।
మునకువిశ్వనాథుఁ-డోనరియుండ॥ ౫॥

¶ వ. అని పెద్దిరాజు చెప్పినాఁడు.

ఆ. మఱునితండ్రిలోక-మహితుండుయాదవ।
రాజసింహుఁడార్త-రక్షకుండు।
జాఁగశేలుపనఁగ-నంపిల్లునెక్కటి।
వళ్ళునాఁగనిట్లు-వనజనాభ॥ ౬॥

¶ వ. అని యనంతుఁడు చెప్పినాఁడు॥ అటువలె నేమహాకవులు రేఫ
ఱకారములుఁగలియకుండఁ బ్రయోగించినారు॥

గీ. దేవదానవులట్లవి-ద్వేషమెపుడుఁ।
గలిగియుండును రేఫఱ-కారములకు।
నట్లుగావుననదిగలి-యంగనీక।
కావ్యములఁగూర్పవలయుస-త్కవులెఱింగి॥ ౭॥

క. నన్నయభట్టాదులుకృతు।
లన్నిలిపినలక్ష్యములును-లక్షణములెఱుం।
గన్నేరకయిదికల్లని।
యెన్నుదురో కొందఱిందు-కేమియనఁజనున్॥ ౮॥

క. వెల్లంకితాతయార్యుఁడు।
తెల్లమిగాశకటరేఫ-దీర్ఘంబులపైఁ।
జెల్లదనిపలికెనదియుం।
గల్లవితర్కింపఁబ్రౌఢ-కవిసమ్మతులన్॥ ౯॥

ఆ. పదముమొదలనిడుద-తుదిఁదద్భవంబుల।
రేఫకానిశకట-రేఫకాదు।
నిక్కమనుచుసుగుణ-నిధిదిట్టకవివేంక।
టార్యవరుడునుడివె-నదిహుళక్కి॥ ౧౦॥

గీ. పదముమొదలనిడుద-తుదిఁగురురేఫము।
గలిగియుండుఁగృతుల-గాటముగను।

తెలియవలయుఁదీని - తెఱఁగెల్ల సుకవులు।
తేటపఱతు వినుము - త్రిపురమథన॥ ౧౧॥

క. కగచజతదనలపబమల।
దగవసల౯ ద ఇ ఏ ఓల - దక్కఁగ నెందు౯।
మిగిలినవర్ణంబులపైఁ।
దగులవుగదబండిఱాలు - ధనపతిమిత్రా॥ ౧౨॥

## 1 లక్షణము.

సీ. అఱవఱలఱగఱ - లఱిముఱియఱచుట,
యఱుముటయఱి చెయ్వి - యఱపుఱొమట।
యఱకటబెట్టుట - యఱమఱయఱలేక,
యఱువుడుకుప్ప సం - బఱుగులఱిసె।
ఎఱుఁగుటతక్కువ - యఱవదియఱపోర,
దఱమూతయిల్లఱ - ళ్ళక్కఱపడి।
యఱకమ్ముటమఱంటు - లఱవఱుద్రావిఱు,
లఱకమ్మనఁగనన్న - మఱుగకుంట'
గీ. యఱుటతెఱుగుటయయ్యె రూ - పఱపాలుపఱి।
క్రచ్చుఱయునవనివియెల్ల - నచ్చుమీఁద।
శకటరేఫలు రాజతా - చలనివేశ।
భవవియత్కేశ పార్వతీ - ధవమహేశ॥ ౧౩॥

¶ వ ఇందులో అరచెయ్యి అరకాలు ఆరవది యనునప్పుడు అర యనుట రేఫఱకారములు రెండున్న య్యేటట్టుగాను మహాకవులు ప్రయోగించినారు. అందుకు ఉదాహరణము.

### రేఫయగుటకు.

క. అరకాలుముల్లుగొనకిదె।
తిరిగిరఘుస్వామియేఁగు - దెంచుం న్నదిలోఁ

దరణీవెలుపకువిపినాం।
తరమునననువిడిచిపోవ-దగదికనాకున్॥ ౧౪॥

"రామాభ్యుదయము."

క. అరపైకంబుసు జేయని।
హరివాసరమునకునైని-జాత్మజుఁడునుమన్।
గరవాలుచేతఁబూనిన।
కరణియినుప మొలకు మేడ-గాల్చుటసుమ్మీ॥ ౧౫॥

"రుక్మాంగదచరిత్రము."

సీ. అరవిడుగొప్పుల-విరులవాసనకుఁదో,
రపుటూర్పుగాడ్పులు-పాఁపుగాఁగ।

"కళాపూర్ణోదయము."

క. గరివంకబొమలపైఁగ।
స్తురిఁదీర్చినతిలక శేఖ-సుదతికిఁబొలిచెన్।
మరుఁడువెడవింటఁదొడిగిన।
యరవిరినునునల్లగల్వ-యమ్మునుబోలెన్॥ ౧౬॥

"కవికర్ణరసాయనము."

చ. అరవిరిగుత్తులంబొలిచి-యల్లనగాడ్పులనీఁగునీరతన్।
దరహాసితోదయంబున... ౧౭॥

"ఉత్తర రామాయణము."

క. అరచందమామ నేలిన।
దొరగానెన్నదురునెన్న-దురబిత్తరికిన్...॥ ౧౮॥

"విజయవిలాసము."

## శకటరేఫయగుటకు.

సీ. కరువలిపుడియమి-గదలకచెన్నొందు,
నఱవిరిదమ్ముల-నుఱకఁదెగడి॥ ౧౯॥

విరాటపర్వము.

క. పిఱుదంగురుధరణీపతి।
యఱచేతంబ్రాణములుగ-నరినృపతిబలం।
బుఱుతెగువముండటంజే।
గ్గొఱలుటచిత్తమునఁబెట్టు-కొనిహరియించున్॥ ౨౦॥

"స్త్రీపర్వము."

క. అఱపులుడిగిపోపోనీ।
యఱచేతంబళ్ళువచ్చి-నప్పుడుమమ్ముం।
గఱచెదవుగానితగువెడ।
మొఱయిడునదియెట్టిదైవ-ములువినియెడినో॥ ౨౧॥

"కళాపూర్ణోదయము."

క. అఱబోరకురుచచేతులు।
నొఱవశరీరంబుగలిగి-యొరులకుఁజూడం।
గొఱగాకుండియుమన్మథు।
నొఱపులఁబడియెడునితండు-యువతీప్రీతిన్॥ ౨౨॥

"అరణ్యపర్వము."

క. అఱవదికోటులుకపివరు।
లఱకజగత్త్రయమునొకట-నువ్వెత్తుగొనన్।
దఱిగొన్నయట్లనడువఁగ।
నెఱసికుముదుఁడరుగుదెంచి-నృపవరుఁగనియెన్॥ ౨౩॥

ద్విపద. అఱగానులసియాడ-నలసియానములు।
మెఱుపుగోయిలతలై-మెయిదీగలాలయ...॥ ౨౪॥

"రంగనాథునిరామాయణము."

క. ఊఱికిభుజాయుద్ధమునకుఁ।
దఱమినఁగైదువులువిడిచి-దట్టించుచుఁబి।
ట్టఱచేతబిట్టుచరచిన।

నొటిగొటిగియతండునతని-యురుమస్తకముల్ ॥ ౨౫॥

“ భాస్కర రామాయణము.”

## 2 లక్షణము.

క. ఇఱియుట యిఱికిఁగొనుట కూ।
డిఱిసిచనుట యిఱకటంబు-నిఱులనఁజీఁక।
ట్లఱుకును గ్రిక్కిఱియుట బం।
డఱుసును గురురేఫలయ్యె-నిభచర్మధరా॥ ౨౬॥

¶ వ. ఇందులో నిరులు చీకట్లనుటకు గురురేఫకు నుదాహరణ చిం త్యము.

### లఘు రేఫయగుటకు.

సీ. ఇసుకవెట్టిననేల- నేఁచి యర్కాంశులఁ,
జొరనీకదట్టమై-యిరులుగవయ... ॥ ౨౭॥

“మనుచరిత్ర.”

సీ. కన్నులపండువు-గ్రహసార్వభౌముండు,
సురలయూఁకటిపంట-యిరులదాయ... ౨౮॥

“ నైషధము.”

క. ఇరులుబలియుచునునలుపులు।
కరమరుదైకరదుఁగట్టి-కదసినకరణిం।
బరగఁగదోముడు కాటుక।
కరవటముంబోలె నిజ్జగంబుఁదనర్చెన్॥ ౨౯॥

“ యయాతిచరిత్ర.”

చ. పెరిగినయీశునన్ నెమలి-పించములన్ బురివిప్పఁబోలు నీ।
సరసిరుహాక్షి వేనలికి-సాటిగనిల్వఁగనోడిచొచ్చె నిం।
నిగళగణంబు తేటిగమి-నీలములింద్రునిపేరుగాంచె నై॥

న్నిరులుగుహాశ్రమంబుఁ గని-యొన్నెరిగల్గినవారికోర్తురే॥ 30॥

“శృంగారషష్ఠము.”

సీ. నిండుఁజందురునవ్వు-నెమ్మోముసిరితోడ,
నిరులుఁగమ్మెడు వేణి-భరముతోడ... ॥ 31॥

“కళాపూర్ణోదయము.”

## 3 లక్షణము.

గీ. ఈఱడుగైకొన డుఱుకుట-యుఱు ములుఱక।
యుఱిది బిగ్గఱ యుఱుమిక్కి..-లుఱవుకొంప।
లుఱియుటుఱుకఱియుఱియుయు-నుఱని తెగువ।
యుఱుతపిల్లలు బండిఱా-లురగహార॥ 32॥

క. ఎఱకలు ఱెక్క ఱెఱుంగుట।
యెఱపఱికెంబెఱుకువాఁడు-నెఱు పెఱుఁగుట సా।
మ్మెఱవిడుట యెఱచుమాంసం।
బెఱికతయును బండిఱాల-హీనవిభూషా॥ 33॥

¶ వ. ఇందులో నెఱవనుట రేఫఱకారముల రెంటం జెప్పినాఁడు. ఱకారమునకు దాహరణచింత్యము.

## రేఫకు.

చ. ఎరవుగఁజూడఁజాగె హరి-ణేక్షణ బిన్నటనాటనుండియుం।
బరిచితిఁబూని మంజుగతి-మాధురియు న్మృదువాగ్విభూతియు।
న్వరుసన తెల్పి ...॥ 34॥

“వసుచరిత్ర.”

క. ఇమ్మ నరేశ్వర మాతుర।
గమ్ముల నీకార్యమయ్యెఁ-గాదే కడులో।
భ మ్మెచర నోరులసొమ్ములు।

రమ్మనినన్వచ్చునే యె-రవు సతమగునే॥ ౩౫॥

,, అరణ్యపర్వము.''

క. హరి పలికిన విధమంతయు।
నెరవైయున్న యది వింటె-యీమాట తెరం।
గరయుదము...॥ ౩౬॥

,, ఉద్యోగపర్వము.''

## 4 లక్షణము.

ఆ. డెఱకటం పుత్రోవ-యొఱగాలనిల్చుట।
డెఱగువంక కత్తి-యొఱ యొఱయుట।
యొఱగుబిళ్ళలోఱపు-లోఱవదేహంబిది।
శకటరేఫలు దధి-శయనబాణ॥ ౩౭॥

సీ. కఱపుట నేర్చుట-కఱవు దుర్భిక్షంబు,
కఱతలు పోకిళ్ళ-కఱటిమంకు।
కఱుదులు బుద్ధులు-కఱకు కాఠిన్యంబు,
కఱికప్పు బెబ్బలి-గఱచుటయును।
కుఱువుట కుఱుమాపు-కుఱుగంటు కుఱుగడ,
కుఱుకోని కుఱుకులు-కుఱువు కుఱులు।
కుఱకుఱమన్నిలు-కుఱుగలి కుఱుచయు,
కొఱయులు క్కెఱయు ప-క్కెఱయుకోఱత।

గీ. కోఱడు కోఱలుట కోఱగామి-కోఱకు కోఱవి।
కోఱుకుటయు కోఱకోఱయును-గుఱుతు మీఱు।
కశకట రేఫంబులని తొంటి-సుకవులంద్రు।
శమితకీనాశ గిరితనూజా-హృదీశ॥ ౩౮॥

¶ వి. ఇందులో కుఱులనుటయు బక్కెఱనుటయు అకారములగుటకు ఉదాహరణ చింత్యము.

## రేఫయగుటకు.

పంచచామరము.

సరుల్వనంగొనంగజిల్గు-జన్నుగప్పుమీఱఁగా।
గురుల్వసన్నొసల్వ్రసించి-కూడిచాలమీఱఁగాఁ।
దరుల్బడంకుచుండనాని-తారసిల్లనేఁగిక్రొ।
వ్విరుల్గురించికొప్పునొత్తు-వెంటఁజానలంటఁగాఁ॥ ౩౯॥

"యయాతిచరిత్ర."

గీ. ఇరులఁగెలచిన యంతర్గిపు-రేందుముఖుల।
కురులు మరుఁడను వేఁటకాఁ-డురులు నేసి।
మరులుగొలుపంగఁలేదయ్యె-మనుజవిభుని।
సరులులేనిదృగంబున-శాబకముల॥ ౪౦॥

"నైషధము."

¶ వ. ఇవి రేఫప్రయోగములు. మఱియు.

సీ. ఇందుబింబముమీఁది-కందుచందంబునఁ,
గురులు నెమ్మొగమున-నెరసియుండ...॥

"విరాటపర్వము."

గీ. కురులు కెంపులు బాగడలు-నెరయుదువ్వి॥ ౪౧॥

"విజయవిలాసము."

¶ వ ఇందులో నెరసుటను ఒరసుటను రేఫఅకారములు రెంటం గలవుగనుక చింత్యము. కురులనుట రేఫఅకారముల రెంటం గలవు పక్కాఅ అకారమగుటకు చింత్యము.

## రేఫకు.

సీ. పన్నగాశికినెదు-ర్పడిరెండురెక్కలు,
గాయించెననఁగ బ-క్కెర జెలంగ...॥ ౪౩॥

"పారిజాతాపహరణము."

## ౮ లక్షణము.

సీ. గఱికె నట్టులు గఱ-గఱికెయు గఱుగుగా,
యలుబరికింపఁ జిం-త్యములు మఱియు।
గఱునిగ్గఱియంప-గఱిపగఱియు మోట,
గిఱకయు గిఱుమెట్లు-గిఱిగొనుటయు।
గిఱులు వ్రాయుటయును-గిఱుపుటగుఱుకాని,
గుఱుకు వెట్టుటయును-గుఱిగడచుట।
గుఱుకొండి గుఱుగుఱ-గుఱు వెట్టుటయు గుఱి,
గుఱుసులు గింజలు-గుఱుతు గొఱియ।

గీ. గుఱుకుకట్టెలు గొఱవంక-గొఱుగుటయును।
మొదలుగాఁ గలపలుకులు-గదసియుండు।
నట్టివన్నియు గురురేఫ-లైతనర్చు।
భవవిరూపాక్ష త్రిపురదా-నవవిపక్ష ౪౪॥

¶ వ, ఇందులో గరగరియనుటను గొరవంకపిట్టలనుటను రేఫఱకారముల రెంటం జెప్పినాడు; గురురేఫకుదాహరణ చింత్యము.

### లఘురేఫయగుటకు గరగరికకు.

క. సిరివంటిదె బడెబీబీ।
విరిబోఁడికి వెన్నుఁడనఁగ-వెలయుచు మిగులన్।
గరగరికలఁదనరెడురా।
సిరులొందు నమీనుఖాను-చెలువములగనీ॥ ౪౫॥

"యయాతిచరిత్రము."

క. పరమసుమనోమనోజ్ఞత।
గరమాత్మారామవరవి-కాసముదనరన్।
గురువఁ ప్రజరితలగరితల।

గరగరికలగరిమనగరి-గరిమకునమరున్ ॥ ౮౬॥

"కళాపూర్ణోదయము."

## గౌరవంకలఘు రేఫయగుటకు.

మ. శరసంధానముతో నెకొన్ని యడుగుల్ - జౌజౌ పునం బారియా।
ధరణింగాల్గొనిదోర్ద్రిణముల్దివిచిదో-ర్దండంబులం జేసియే।
సిరిబోయల్దినుమంచు నార్చుపరచున్ - జెట్లాసలన్డాయుచున్।
గౌరవంకల్గారవెట్టినట్లుగుణము-ల్ఘోషింపరోషంబునన్ ॥ ౮౭॥

"మనుచరిత్రము."

క. మరుడపుడు జేసితూఁపులు।
ధరియించియు నేమి జెప్పఁ-దరుణిన్ నరునిన్।
సరిగోలలువడ నేసెన్।
గౌరవంకరొదల్పెలంగఁ-గ్రొన్ననవింటన్ ॥ ౮౮॥

"విజయవిలాసము."

## 6 లక్షణము.

సీ. చఱచుటయుఱచేతఁ-జఱచుటగొడ్డలి,
చఱచుటబిట్టువా-చఱచుటయును।
చఱులుబిచ్చఱమంట-చిఱుతది-చిఱునవ్వు.
చిఱుకొట్టుటయును ము-చ్చిఱతనంబు।
చిఱిమి దేహంబెల్ల-చుఱచుఱగాల్చుట,
చుఱుకుపుట్టుటయును-చెఱిసగంబు।
చెఱకులు చెఱసాల-చెఱుముట చెఱగులు,
చెఱమ్రుట చెఱలాట-చెఱకబట్టి।
గీ. చెఱుపునద్విజాల్ భుజించుట-చెఱుపుటయును।
చెఱువనఁదటాకమగునివి-చెప్ప శకట।
రేఫములుసుమ్మపీఠపు-రీవిహార।

యురగపరివృఢకేయూర-దురితదూర॥ ౪౯॥

¶ వ. ఇందులో చెఱఁగులనుటను చెఱువనుటను చెఱువులనుటను రేఫ అకారములు రెంటం జెప్పినాఁడు.

### చెరగు రేఫయగుటకు.

చ. రవియనుదివ్యకేతువుచె-రంగునమూసికృతోర్ధ్వయంత్రవా।
రవిరళఘూర్ణయైకలర-వాల్పరవోక్తులనొత్త...॥ ౫౦॥

"ఆముక్తమాల్యద."

ఉ. రంగుమెరంగుబంగరుచె-రంగులరెంటెమునాల్గుఁగొంగులన్॥

"బహులాశ్వచరిత్రము."

### శకట రేఫయగుటకు.

మ. చెఱగుల్ పూతకసిండివ్రాతపసిమిన్-జిత్రాతిజిత్రంబులై।
మెఱయన్ రత్నపుగుచ్చులంచులబడె-న్మించదువాలించునెఱ్ఱి।
మ్మెఱుగుల్ చంద్రికకాటపట్టుసురభూ-మీజార్పితంబిచ్చెనా।
దఱిచున్నన్నులవేల్పుపట్టివసుగో-త్రామండలస్వామికిన్॥ ౫౨॥

"వసుచరిత్రము."

గీ. అవనిగంపింపలలితపీ-తాంబరంబు।
చెఱఁగుతూలఁజకాంతులు-దుఱఁగలింప...॥ ౫౩॥

"భీష్మపర్వము."

సీ. కనకమేఘములగుచ్చి-కట్టెనెవ్వఁడులీలఁ,
జెఱఁగునబూపాఱు-మెఱఁగుపట్టు...॥ ౫౪॥

"కాశీఖండము."

¶ వ. చెఱువనుట శకటరేఫయగుట చింత్యము.

### రేఫయగుటకు.

ఉ. కరమునదనున్నశూలమునఁ-గ్రమ్మఱమెరంగులుశత్రుసంఘభీ।
కరములుగాగజాశ్వభట-కాయములన్ గుదిగ్రుచ్చినట్లుగా।

జెరువుచువచ్చువానిఁ సుర-సింహుఁడుఁ జూచి మదాంధ సింధురో।
త్కరరభసాతిభీషణము-గాఁగ విసేంబటు విక్రమోద్ధతిన్॥ ౫౫॥

“భీష్మపర్వము.”

సీ. రెక్కలోయి విగావు-రేచా మతురుము పైఁ,
జెరివిన మల్లికా-వ్వైరులు గాని॥ ౫౬॥

“నైషధము.”

## చెరువు రేఫయగుటకు.

గీ. దనరుబక పఙ్క్తులకు జూను-దప్పు మయ్యె।
చెరువుగ మియుడుములన రెల్ల-దిరిగికుక్క।
పసికి...॥ ౫౭॥

“ఆముక్తమాల్యద.”

## శకట రేఫయగుటకు.

చ. చఱకుందోటలఁ బెంచి శాలిమయను-క్షేత్రస్థలుల్ నించియ।
కఱలేకుండఁగ బూఁగ నాగలతికా-కాంతారముల్ దోచియే।
డ్డెఱనంతంగు మదోత్పలాబ్జవన వా-టీకోటి బాటించి పె।
న్జెఱువుల్ వోల్చెఁ బురంబులన్ దెసలఁ-బ్రస్ఫీతాంబు పూర్ణస్థితిన్॥

“యఱ్ఱాప్రగడ రామాయణము.”

క. చెఱువులుఁగట్టిన పుణ్యులు।
తఱపక ధాన్యంబులమ్ము-ధన్యులు ప్రజలం।
జెఱవిడిపించిన సుకృతులు।
నెఱినర్కత నూజరారు-నీ పురమునకున్॥ ౫౮॥

“రుక్మాంగదచరిత్రము.”

## 7 లక్షణము.

గీ. జటిజటియు బూజటియును పూ-జటిజటిగొని।
జఱపుటయు చేతఁ జముఱుట-జఱజఱయును।

జిఱజిఱను ద్రిప్పుటయును జుం-జుఱు నెఱులును।
జోఱజోఱయు బండిజాలగు-సోమమకుటా॥ ౬౦॥

సీ. తఱగుటకోయుట-తక్కువయగుటయు,
తఱఁగరిబేహారి-తఱిగొలుపుట।
తఱలుటపుచ్చున-తఱకలు శత్రులఁ,
దఱియుటతఱుముట-తఱులుతఱపి।
తెఱచుదట్టముతఱి-తఱిగొనినడచుట,
తిఱుగుటత్రిమ్మఱి-తిఱివెనచుట।
తుఱగలితుఱుము వా-తెఱయేడ్తెఱయుకను,
దెఱచుటతెఱవలు-తెఱగొలుపుట।

గీ. తేఱపితెఱలినవాసన-తెఱకువయును।
తెఱఁగుతెప్పిఱితోఱలుట-తోఱగుటయును।
పలుకులెల్లను శకట-రేఫంబులగును।
రజతధరణీధరవిహార-భుజగహార। ౬౧॥

వ. ఇందులో తరలుటను తరులనుటను తిరుగుటను వాతెరయనుటను తొరగుటను రేఫఱకారంబుల రెంటం జెప్పినాడు॥

తరలుట రేఫయగుటకు.

చ. అరిజయకీర్తిసాంద్రుఁడగు-నయ్యళిరామనరేంద్రసోదరుల్।
తిరుమలదేవరాయనిను-తింపఁదరంబె తదీయహేతిశాం।
కరియతిలోహితావయవ-గాధను నాత్మహృదంతరంబులన్।
దరలక తాల్చువారలకుఁ-దార్చు సురీవరణీయవైకరుల్॥ ౬౨॥

"వసుచరిత్రము."

వ. మఱియును రేఫయగుటకు బహుళముగాఁగలవు.

ఱకారమగుట.

చ. ఒఱగె వసుంధరాస్థలి మ-హోరగనాథుఁడు వంగెఁ గూర్మముల్।
డఱలె నభంబుప్రోసె సుర-దంతులు మ్రొగ్గె దిగంతరంబులు।

త్తటి నదరెన్ మరుత్సుతుఁడు-దర్పమెలర్పనహార్యముద్ధతిన్।
బెఱుకఁగ గోత్రశైలములు-పెల్లగిలెం గలఁగెం బయోనిధుల్॥

"భాస్కరునిరామాయణము."

## తరులు రేఫయగుటకు.

చ. మురియుచుఁ దమ్మిచూలి మది-ముందరెఱింగినయట్ల నేర్పుతోఁ।
దరులను పైఁడికంట్లిడిన-దానదరంబయియుండెఁగాక యే।
వెరవుననిల్పు దీనివగు-వ్రేఁకపుజన్నులవ్రేఁగునంబయల్।
దొరపినయట్టినెన్నడుము-తోరపునల్పకడంకమెచ్చితిన్॥ ౬౪॥

"యయాతిచరిత్ర."

## శకటరేఫ యగుటకు.

చ. తఱులఱనిక్కఁ బూపనెఱ-తావియచిక్క నపాంగమాలికల్।
మెఱుఁగులుగ్రక్క. నూరుపుల-మేలిమిదేటులుచొక్క హారము।
ల్గుఱుచలుద్రొక్క ముఙ్గురులు-క్రొంజెమటంబదనెక్క నేలువుం।
దెఱవయొకర్తుచేది జగ-తీపతికిన్ శిరసంటె నేర్పనన్॥ ౬౫॥

"వసుచరిత్ర."

చ. చఱివడి తీవ్రఘూర్ణణవ-శంబున నొక్కటతీఁగచుట్టి నె।
త్తఱులయియున్న పాపతరి-ద్రాటిమలంకలనిర్ఝరాంబువు।
ల్గిఱిగొనిమీదనుండిదిగ-కిన్నరకంఠిపయోధిదర్చు న।
త్తఱిఫణిరాజుచుట్టిన వి-ధంబున నున్నదిచూడుమిగ్గిరిన్॥ ౬౬॥

"కాశీఖండము."

## తిరుగుట రేఫయగుటకు.

చ. తిరిగెడుపుట్టలన్ బొదల-ద్రిమ్మఱుపాములరోసిరోసిని।
ష్టురభుజదీర్ఘదండమున-డొల్లఁగ వ్రేయుచు...॥ ౬౭॥

"ఆదిపర్వము."

## శకటరేఫయగుటకు.

గీ. ఉడుకు కన్నీరుదడియంగ-నొరలుచునవి।
చేష్టయెయూరకుండుచు-జెలులుతోడ।
దిఱిగిపొగులంగ వేసరి-నెఱియమనల।
యవులఁదిరుగుచున్నది-యక్కటకట॥ ౭౮॥

"స్త్రీపర్వము."

క. తిఱిగినకవులంగనుగొని।
వెఱపకుడనివిల్లుపూని-విభుఁడదియనికిన్।
దఱియనిగంధర్వాస్త్రం।
బఱిముఱినరిబోసియేసె-నసురులమీదన్॥ ౭౯॥

"రామాభ్యుదయము."

మ. ఉఱుకుంగుంభయుగంబుపైహరిక్రియన్-హుమ్మంచుఁ బాదంబులన్।
దిఱుగుంగండను లెన్నదన్ను నెగయున్-హేలాగతిం వాలమున్।
జఱుమన్నుగ్గగఁదాఁకుముంచుమునుగు-న్నల్యంబులున్దంతముల్।
ల్విఱుగన్వ్రియుచుఁబొంచిపొంచికదియు-న్వేదండయూథోత్తమున్॥ ౮౦॥

"పోతరాజు యష్టమస్కంధము."

## వాతెరరేఫయగుటకు.

క. గురువిందజైత్రిదొడ్డిన।
కరములుకన్నావియపుడు-కరచిననువా।
తెరమీఁదఁగానననుపలు।
విరుసయనన్ ననలుపల్ల-వముపైమొనసెన్॥ ౮౧॥

"పారిజాతాపహరణము."

## ఱకారమగుటకు.

చ. నెఱిగుఱులున్విలోలసిత-నేత్రయుగంబునునొప్పులొప్పవా।
తెఱయునుదీనియాననము-తెల్పుఁగరంబుమనోముదంబు నే।
నెఱిగనయంతనుండియును-నిట్టిలతాలలితాంగిఁజూచియే।
నెఱుఁగసురేంద్రకన్యకలు-నిట్టిదరూపవిలాససంపదన్॥ ౭౨॥

"ఆదిపర్వము."

సీ. చెఱుకుబాలొందవువా-తెఱయీనిచోఁగంతు,
చెఱకుపాలౌదువో-చిగురుబోఁడి...॥ ౭౩॥

"విజయవిలాసము."

## తొరగుట రేఫయగుటకు.

సీ. పొరలెత్తిఘనసార-తరువులఁదనుడాగె,
తొరగెడుపచ్చక-ప్పురపుసిడెము...॥ ౭౪॥

"మనుచరిత్రము."

క. పరిజనములుగన్నీరులు।
దొరుఁగఁగనడలొందువారి-తోడంజనున।
ప్పురసున...॥ ౭౫॥

"ఆశ్రమవాసపర్వము."

చ. చరణహతిక్షెలతాతరులు-చాల్పడిజర్ఝరితంబులైమహిం।
దొరుఁగఁగనిట్టులొండొరుల-తోఁడమదోద్ధతిష్టపాయున।
ద్విరదములట్ల...॥ ౭౬॥

"ఆదిపర్వము."

సీ. పరమాత్మపదములఁ-దొరగిపారెడునేటి,
తరంగలపైఁలీల-దాటిదాటి...॥ ౭౭॥

"నృసింహపురాణము."

## ఱకారమగుటకు.

చ. మఱియొకచేను చెప్పె దన-మానుషవిక్రమలీల నల్గడన్।
బఱపియుఁజంపియున్రిపునృ-పాలకసైన్యము రూపడంచి మెన్।
దోఱగుటయొప్ప దేతనువు-తూటులుగాఁగ దుచేరువాఁడి...॥౪౮॥

"కర్ణపర్వము."

గీ. తోఱగువోకుండ మేకములు-కఱువకుండ...॥ ౪౯॥

"విరాటపర్వము."

గీ. పొగడమ్రాఁకుల మొదలను-పువ్వురసము।
తోఱగినెత్తావియందున-నెఱియనొప్పె...॥ ౫౦॥

"నృసింహపురాణము."

## 8 లక్షణము.

గీ. అందఱిందఱుకొందఱు-ముందఱయన।
బెద్దఱిక మిద్దఱద్దిఱ-గద్దిఱయన।
పదఱు నెదుఱుటయనఁదగు-పలుకులెల్ల।
శకటరేఫంబులుడురాజ-శకలమౌళి॥ ౫౧॥

¶ వ. ఇందులో నెదుఱుట ఱకారమగుటకుదాహరణము చింత్యము.

## రేఫయగుటకు.

క. ఒకమరికిరీటికట్టెది।
రికిగ్రమ్మనబోయిరెని-రెండవమారి।
య్యాకొనుటకోర్వక...॥ ౫౨॥

"విరాటపర్వము."

క. మగటిమివారికివీఁడెదు।
రుగనమ్మిసుయోధనుఁడువి-రోధముగొని...॥ ౫౩॥

"ఉద్యోగపర్వము."

## 9 లక్షణము.

సీ. నఱుజుఱోంచెముచెట్టు-నఱుకుటనిఱుశేద,
నఱుము సేయుటవడ్లు-నఱుఫుటయును।
నెఱకులాయంబులు-నెఱులువెంట్రుకలగు,
నెఱసుటనిండుట-నెఱియమిగుల।
నెఱిబాగునీటులు-నెఱపుటనెఱపును,
నెఱలేనిమిత్రుఁడు-నెఱికకాసె।
నెఱదొడ్డగొప్పలై-నెగడునునెఱబంటు,
నెఱజాణనెఱజక్కి-నెఱకటారి।
గీ. యనఁగదగిప్రౌఢసుకవుల-యనుమతమున।
బరగునివియెల్లశకటరే-ఫమ్ములగుచు।
రజతధరణీధరవిహా-రభుజగహార।
పురనిశాచరమదహార-దురితదూర॥ ౯౯॥

¶ వ ఇందులో నెరసుటను నెరపుటను రేఫఱకారములరెంటం గలి
గియుండు.

### నెరసుటలఘురేఫయగుటకు.

క. తరళనయనాబ్జదళములు।
నెరయఁగమైమున్నుచల్లి-నృపసుతుఁబూజిం।
చిరి...॥ ౧౦౦॥
«ఆదిపర్వము.»

క. నెరసెనెరసంజచక్రక।
సరసీరుహవిరహఖేద-సంసూచకమై...॥ ౧౦౧॥
«కవులషష్టము.»

మ. అరవిందోదరమూర్తిభానుఁడపుడూ-ష్మాంతంబునఁ జసంకుచ।
త్సరసీజేక్షణుఁడైపయోనిధిచొరఁ-సంధ్యాతటిత్పూర్వమై।

నెరసెఁ జీకటికార్మొగుల్ జగతిపై-నిమ్మోన్నతాభోగముల్ ...॥

“వసుచరిత్ర.”

## శకటరేఫయగుటకు.

ద్విపద. అతిముటిబుచ్చి హే-మ్నాగ్నిలోఁ వైచి।
నెఱసియార్చిరిదైత్య-నికరంబుబెదఱ...॥ ౮౮॥

“రంగనాథునిరామాయణము.”

## నెరపుటరేఫయగుటకు.

సీ. పరిమళస్పర్శంబు-నెరపెసింధురవల్లి,
గృచ్ఛిఁదావులుసోఁకఁ-గ్రోవిరెమ్మ...॥ ౮౯॥

“వసుచరిత్రము.”

క. పరమకుటరత్నకిరణ।
స్ఫురణప్రతిఘట్టనమున-భుగ్నాగ్రములై।
మరలుతనద్యుతులనుమతి।
నెరపెసు పర్వాలకవిభుని-నిటలాలకముల్ ॥ ౯౦॥

“కవికర్ణరసాయనము.”

## శకటరేఫయగుటకు.

చ. ఎఱుఁగవుగాకయొక్కఁపుడొ-కించుకమార్గమిడ్డకూర్తికిన్।
గొఱఁతయొయెంతజెప్పినను-గోమలి నేరవయల్కఁ దెచ్చుకో।
నెఱయనదీనవాటెరిగి-నేడిదిక్రైకయికోక మిక్కిలిన్।
నెఱపెదతండునీవువిన-నేర్చెదెమాపలుకిప్పడేనియున్॥ ౯౧॥

“కళాపూర్ణోదయము.”

గీ. మొఱపువిల్లువిలాసంబు-నెఱపునిల్లు...॥ ౯౨॥

“రుక్మాంగదచరిత్రము.”

గీ. వత్సరంబునగడచను-వ్రతముసాకు।
దానినీపాలజలిపియు-త్సాహవృత్తి।

మెఱయనీకుఁగృతజ్ఞత-నెఱపితొల్లి।
యెగ్గుచేసినవారిజ-యింపఁబోదు॥ ౯-౩॥

"విరాటపర్వము."

గీ. ఆయుధంబులువిడిచితి-నంతమీఁద।
మెఱసిబలవిక్రమంబులు-నెఱపువాఁడ...॥ ౯-౪॥

"ఉద్యోగపర్వము."

## 10 లక్షణము

సీ. ప్రవహించుటయు వేఁగఁ-బరువిడుటయును సే,
యుటయును నగుఁబఱ-చుటయునంగ।
పఱపఱఁజించుట-పఱుసదనము పఱ,
పఱియలు పఱికెలు-పఱిగొనుటయు।
పఱతెంచుటమ్ములు-పఱపుట శత్రులఁ,
బఱపుటంపఱయు వెం-పఱయుపఱుఁపు।
పఱిమార్చుటయును తె-ప్పఱ పఱిపోవుట,
పఱుపైనపువ్వు చూ-పఱపిఱుంద।
గీ పిఱిచనుట పిఱిపోవుటఁ-బిఱికితనము।
పిఱుఁదుతెప్పిఱిపుఱియమే-పెఱుగుటయును।
పెఱయు పెఱసనిపోవుట-పెఱుకుటయును।
పెఱికెలును బండిఱాలు భూ-భృన్నివేశ॥ ౯-౫॥

¶ వ. ఇందులో పరుసదనమనుటయు, పరతెంచుటయు, పరిమార్చుటయు, పరువగుటయు, చూపరయనుటయు, పెరగుటయు రేఫఱకారముల రెంటం గలవని ప్రాచీన లక్షణకారుడు చెప్పినాడు. అందు.

## పరుసదనము రేఫయగుటకు.

సీ. కల్యాణగోత్రంబు-గరిమవంచినదారు,
పరసులనింకించు-పరుసదనము...॥ ౯౩॥

"వసుచరిత్ర."

క. తురగముఁదురగముఁగలిగరి।
నరుఁడునరునిఁ దేరుఁదేరు-నలిఁదాకిన న।
ప్పరుసదనమేమిచెప్పఁదుఁ।
బోరి మిడుగురులెగసెఁ గ్రైదు-వులపాడిరాతెఁ॥ ౯౪॥

"ద్రోణపర్వము."

## అకారమగుటకు.

ఆ. ఎల్లవారు నెఱుఁగ-నొల్లనిధర్మువు।
లేలనీకు నెఱుఁగ-నేలవలసె।
జిఱుతవానికింత-పఱుసదనమ్ములు।
పన్నె వృద్ధజనము-లున్నచోట॥ ౯౦॥

"సభాపర్వము."

## పరతెంచుట రేఫయగుటకు.

క. ఒరసుకొనిపోవనత్తఱి।
సురసైన్యంబార్చుటయును-జూచితిఁదిరహుం।
గరమచ్చెరువుగఁ గ్రక్కునఁ।
బరతెంచుడు నసురకొడుకు-బరతెంచివడిఁ॥ ౯౯॥

"ఉత్తరరామాయణము."

## అకారమగుటకు.

క. వెఱచఱవనీరిలోన।
కెఱఁగా నొకముసలిచూడ్కి-కినగోచరమై।

పఱతెంచి కుంభసంభవు।
చిఱుదోడ వడిఁబట్టుకొని-శిష్యులు బెదర౯॥ ౧౦౦॥
" ఆదిపర్వము."

క. నెఱియఁగ నసహ్యమగు న।
మ్మెఱవీనులఁబడిన మిన్ను-ముట్టు నెలుఁగుతోఁ।
బెఱవకు వెఱవకుమిది నే।
బఱతెంచితిసత్వరమున-భామినియనుచు౯॥ ౧౦౧॥
" కళాపూర్ణోదయము."

సీ. చఱచినిబ్బరముగాఁ-బఱతెంచు ఖగరాజు,
ఱెక్కగాడ్పులమింట-ఱింగురనఁగ...॥
" పాండురంగమాహాత్మ్యము."

ద్విపద. ఉఱకనీరుగఁజేసి-యుగ్రవేగమునఁ।
బఱతెంచుగతిఁజూచి-భానువంశజుఁడు॥ ౧౦౨॥
" రంగనాథుని రామాయణము."

¶ వ. పరిమార్చుట అకారమగుటకుదాహరణచింత్యము.

రేఫయగుటకు.

సీ. పరిమార్పఁజాలరె-వ్వరు పెక్కుభంగుల,
మాటలాడక మఱు-మాటకేల...॥ ౧౦౪॥
" స్త్రీపర్వము."

క. గురుభీష్మకర్ణసైంధవ।
గురుతనయులతోడఁగూడ-గురుపతిబలము౯।
బరిమార్చినట్టిసత్వము।
పురుహూతాయిమ్ముకరుణ-పొంపిరవోవ౯॥ ౧౦౫॥
" శ్రీనాథుని హరవిలాసము."

క. పరిభవకరుఁడగు కీచకు।
బరిమార్చుటయి పుడుగదువఁ-బడియె నెయిమై।
దురిటిల్ల నేలవేర్లిడి।
బొరిగొని నీమనముకలఁక-బుత్తులతాంగీ॥ ౧౦౬॥

"విరాటపర్వము."

¶ వ. పరువనుట అకారమనుటకు చింత్యము.

రేఫము.

క. తరుణీయూతరుశాఖాం।
తరలోలదుకూలమారు-తములిందార్రిణీ।
పరివార వారసతులకు।
బరువపువిరిగోఁతబోడము-బహులికకడఁచుచ॥ ౧౦౭॥

"పారిజాతాపహరణము."

సీ. పరువంబుదప్పిన-విరులుదాల్చుచుఁదరు,
చయముచుక్కలరేని-చందమలయ॥ ౧౦౮॥

"ఉద్యోగపర్వము."

సీ. పరువంపుమంకెన-విరివంపునరవంపు,
వాతెరచింద్రదంపు-వానగురియ...॥ ౧౦౯॥

"ఆముక్తమాల్యద."

చూపర రేఫయగుటకు.

మ. గురుబంధుల్ దమజుట్టిరాదిగిచియా-క్రోశింపనిశ్చేష్టుఁడై।
యొరులందన్నునెరుంగలేకయసుహృ-ద్వ్యాధార్తిమున్జెందిచూ।
పరతన్త్రోయుచుబోవివర్ణతమెయిం-బాటిల్ల...॥ ౧౧౦॥

"శృంగారషష్టము."

### అకారయగుటకు.

క. కొంచ అవియుకొంచ అవియుదాఁకిన।
తెఱఁగునసర్జునుఁడుసురన-దీనూనుఁడుచూ।
పఱవొగడఁ దాకుటని।
ద్దఱిదిక్కులసైన్యములునుఁ-దలపడియెడిన్॥ ౧౧౧॥

"భీష్మపర్వము."

క. మెఱయువెలిమావులుంగడు।
మెఱుగారెడునఱదములును-మింటనుమంటల్।
వఱపెడువాలమ్ములుచూ।
పఱనత్తొలుతాకువెరఁగు-పడఁజేసెన్నృపా॥ ౧౧౨॥

"కర్ణపర్వము."

¶ వ. పెఱుగుటశకటరేఫయగుటకు చింత్యము.

### రేఫయగుటకు.

సీ. ధృతరాష్ట్రినొద్దద-త్సుతులతోనొక్కటఁ,
బెరుగుచుభూసుర-వరులవలన...॥ ౧౧౩॥

"ఆదిపర్వము."

చ. పెరిఁగినయీసునన్నెమలి-పింఛములన్ బురివిప్పఁబోలునీ।
సరపిరువాతఁషి వేనలికి-సాటిగనిల్వఁగనోడి...॥ ౧౧౪॥

"శృంగారషష్ఠము."

## 11 లక్షణము.

క. బఱబఱనీడ్చుటయును ద।
బ్బఱ బిఱబిఱఁద్రిప్పుటయు వి-వాహములతఱిన్।
బిఱుసుఱుఁగాల్చుట కోటకు।
బుఱుజులువెట్టుటయుతొలు-బురదైత్యహరా॥ ౧౧౫॥

సీ. మఱచుట మఱునాఁడు-మఱదలు మఱఁది యే,
మఱుపాటు పలుమఱు-మఱియు మఱుఁగు।
మఱవమృద్భాండంబు-మఱుఁగుట వేమఱు;
మఱుపడి మఱలేక మఱుఁగులేక।
మఱగాలు మఱల తిరి-మ్మఱుటయు పడమఱ,
మిఱిచూపులును మిఱిమిట్లుఁగొనుట।
ముఱిముఱిచీఁకటి-ముఱిముఱిబడిబడి,
ముఱిమొండె మఱిముఱి-మొఱము విఱుట।
గీ. మెఱపు మెఱయుట మెఱుఁగు క-న్మొఱఁగుటయును।
మొఱకతనమును వేఫులు-మొఱఁగుటయును।
మొఱయు మొఱమొఱలాడుట-మొఱకవెలితి।
మొఱసుటయు బండిఱాలు స-ముద్రతూణ॥ ౧౧౬॥
వ. ఇందులో పలుమరు వేమరునను శబ్దములు రెంటం గలిగియుం డును. అందు.

## పలుమరు రేఫయగుటకు.

చ. ఇరువురు సిగ్గులగ్గలపు-టేవఁ గఁజాగఁ జిక్కైకొనన్ ముఖాం।
బురుహయుగంబు వాంచితల-పుల్ మదినువ్విళులూరఁజూపులొం
డొరులపదంబులన్ దొరయ-నొండునెపంబున మోములెత్తి ప।
ల్మరుమరువెట్టిచూపునెడ-మన్గుడి నేయఁదొడంగెఁగంతుఁడున్

"రామాభ్యుదయము."

## ఆకారమగుటకు.

క. వీఱుఁగుట నోచ్చుట మవదెసఁ।
దఱుచుగ నాడెదవు పాండు-తనయులబల మే।
ట్లాఱఁ దఱుగక పెనఁగుట బా।
లఱుజెప్పెదవగుట యేమి-మాయయొతలపన్॥ ౧౧౭॥

"భీష్మపర్వము."

మ. మఱియున్వచ్చిరి ధాత్రిగల్గు నగసా-మ్రాజ్యైకధౌరేయులన్।
దఱుదమ్యాభరితాష్ట్రిశృంగనవనిన్-దామ్యత్సౌరాజిబ।
లఱు సంధింపుచునుండెగాని వసుక-ల్యాణంబు వీక్షింపఁగా।
పఱచెన్ శేషుఁడు శేషవృత్తికగునే-విస్రంభసంభారముల్॥

"వసుచరిత్ర."

## వేమరుననుట రేఫయగుటకు.

క. మరుఁడల నెలకడ దాచిన।
విరితూఁపును నల్లచెఱకు-విండ్లును బలె వే।
మరునలరు చేరుచుక్కయు।
నరుదగు కనుబొమలు మిగుల-నతివకు నమరెన్॥ ౧౨౦॥

"యయాతిచరిత్ర."

## ఱకారమగుటకు.

పంచచామరము.

మెఱుంగుబోడికిట్లు చెల్వ-మీఁదమీఁదఁ జేసినన్।
గుఱుంగటన్నిలంగరాని-కూర్మి వెచ్చవెచ్చఁగాఁ।
దుఱంగలించు వేడ్కతోడ-దూరిపల్కరంత వే।
మఱున్ మరున్ మరుస్మృగాంక-మత్తకోకిలాదులన్॥ ౧౨౧॥

"విజయవిలాసము."

¶ వ. మరలుట రేఫఱకారముల రెంటం జెప్పినాఁడు.

## రేఫకు.

క. పరిజనములు కన్నీరులుఁ।
దొరుగగనడలొంది వారి-తోడన్ జనన।
ప్పరుసునఁ దనదుతనూజుల।
మరలమికిన్ బాండురాజ-మహిషి మరుగుచున్॥ ౧౨౨॥

"ఆశ్రమవాసపర్వము."

క. గిరితటముఁ దాకితిరిగెడు।
తరంగిణియుఁబోలె దేవ-తాపతియాజ్ఞ౯।
మఱలి వియచ్చరవాహిని।
మురహరునిం బొదలి ఘోర-ముగఁబోరుతరి౯॥ ౧౨౩॥

"పారిజాతాపహరణము."

క. అరిగి సమస్తప్రసవకుశాం।
కురపక్వఫలోత్కరంబుఁ-గొనిగృహమునకు౯।
మఱలియటవచ్చునప్పుడు।
ధరణీసురనందనుండు-దనకెట్టెదుర౯॥ ౧౨౪॥

"కవులషష్టము."

అకారమగుటకు.

చ. నెఱియఁగ నీప్రసాదమున-నిర్జరలోకలలామ నాకు నే।
గొఱతయు లేదు కోరఁగల-కోరిక యొద్దియు గాన నైన నా।
కొఱకు రణంబులోన కపి-కుంజరు లీల్గిన వారువారల౯।
మఱలఁగ వేఁగ నిచ్చుటయొ-మన్నన దీననె సంతసిల్లుదు౯॥ ౧౨౫॥

"భాస్కరరామాయణము."

## 12 లక్షణము.

సీ. ఱట్టువొందుటయును-ఱంపిల్లుటయు ఱంకు,
ఱవఱవల్ కోపము-ఱవళి ఱవికె।
ఱంతులు వఱిపు-ఱవలును ఱంపము,
ఱికిరించుటయు ఱిచ్చ-ఱిక్కలిడుట।
ఱివ్వన నెగయుట-ఱింగున మ్రోయుట,
శిలల ఱువ్వుటయును-చిలుక ఱెక్క।
ఱెల్లుగడ్డియు కను-ఱెప్పలుమూయుట,
పూఱెమ్మలును ఱొమ్ము-పొలుపుమీఱ।

గీ. శకటరేఫమ్ము లైమహా-సుకవివరుల।
కావ్యములయందుఁ దఱుచుగ-గ్రాలుచుండుఁ।
జక్రిధరబాణ భువనర-క్షాధురీణ।
దురితనిర్నాశ పీఠికా-పురనివాస॥ ౧౨౫॥

¶ వ. ఇందులో రవళి అకారమగుటకుదాహరణచింత్యము.

## రేఫయగుటకు.

సీ. ఎల్లప్పుడునుఁ బిక్క-టిల్లుచేరులమ్రోఁత,
రహిమించుతరగల-రవళిగాఁగ...॥ ౧౨౬॥

"యయాతిచరిత్ర."

మ. నవలావణ్యపయోధిఁ జిత్తమను మం-ధానాద్రిఁ జంద్రికా।
పవనాళిం దరిత్రాడుఁగాఁ బెనచి య-బ్జాతాసనుం డిర్చినన్।
రవళిం గోకిల కీరముల్దరువ సా-రత్నాకరంబందు ను।
ద్భవముం బొందిన లక్ష్మిగావలయు న-ప్పద్మాక్షి వీక్షింపఁగన్॥

"పిల్లలమఱ్ఱిపినవీరన్న శకుంతలాపరిణయము."

## అవికె అకారమగుటకు.

చ. అవికెయుఁ బట్టుపుట్టము చె-ఱంగుమఱుంగయి యున్కి జేసిగా।
రవపరిమాణమున్ దెలియ-రామికి...॥ ౨౨౭॥

"నైషధము."

¶ వ. రంతనుట రేఫఅకారములరెంటం గలిగియుండును.

## రేఫయగుటకు.

ఉ. అంగడివీథిఁ బల్లవుల-కాసగమామిడిపండులమ్ముచు।
న్నంగము వారిపిన్నది పి-సాళితనంబునఁ జూచెఁ బో నిశా।
తాంగజబాణకైరవసి-తాంబుజ మత్తచకోరబాల సా।
రంగ తటిన్నికాయముల-రంతులుచేసెడి వాడిచూపులన్॥

"శ్రీనాథుని చాటుధార."

¶ వ. మరియు.

శా. రంతుల్సేయకు కుక్కుటాధమ దరి-ద్ర క్షుద్ర శూద్రాంగణ।
ప్రాంతోలూఖలమూలతండులకణ-గ్రాసంబుచేఁగ్రొవ్వి దు।
ర్దాంతస్వానిలభిన్నహృత్ఫణిఫణాం-తర్హాంసమాధుర్యమే।
చెంతంగ్రోలు ఖగేంద్రుచెంగటను నీ-జంఝాటముల్సాగునే॥
" శ్రీనాథుఁడు."

## అకారమగుటకు.

రగడ. అంతేమిటికిగొ-రంతేమల్లెల।
వంతులకానే-వంతులుచెల్లెల॥ ౧౩౧॥
"యయాతిచరిత్ర."

సీ అంతుతోమే అమీ-అదొకపష్టడుసుఘన,
శీలెఁబోంగియును నీ-సింధుకన్య...॥౧౩౨॥
" వసుచరిత్ర."

ఉ అంతులుమీఁరిమిక్కిలిగ-జాఁగతనంబునదొమ్మిచేసి దు।
ర్దాంలపరాక్రమోన్నతులు-దానవదైత్యులు...॥ ౧౩౩॥
" శ్రీనాథుని భీమఖండము."

¶ వ. టికిరించుటను, టింగురగుటను, టెక్కెయనుటను, టెచ్చ యనుటను,

## అకారములగుటకు.

సీ. టికిరించుకొనియున్న-టెక్కెమొత్తముతోడ,
నొడలుజాడించి టె-వ్వడివిదుర్చి... ౧౩౪॥
" నైషధము.,,

సీ. ఎరచి నిబ్బరముగా-బఱతెంచుఖగరాజు,
టెక్కెగాడ్పులమింట-టింగురనఁగ...॥
" పాండురంగమాహాత్మ్యము."

ఉ. ఔక్కలతోఁ సరాగము నెఱిం బరికింపదు వేడ్కఁ జెందియో।
యక్కన శాచలంబు విబుధాధ్వమునం జనుదెంచుచున్న ...॥
" కవులషష్ఠము."

ఉ. ఱింగను మ్రోతఁ మ్రోయుచును ఔక్కల పాములవోలె శౌరిచే।
సింగిణివింటివెల్లిగొను చిత్రశరంబులు...॥ ౧౩౭॥
" పారిజాతాపహరణము."

ఉ. ఒక్కఁడు మాకులంబున సముద్ధతిచూపిన జాతరోషుఁడై।
ఔక్కలుఁ ద్రుంచి వేలుపుల ఱోఁడటు పాపముఁ జేసెఁగానియా।
ఔక్కలు నేడుఁగల్గిన నెఱిన్గగనంబునఁ బారుతెంచి బి।
ట్ఔక్కనె జూటకోటితటులెల్లను నుగ్గులుఁగాఁగ మేరువుణ్॥
" కాశీఖండము."

## ఱిచ్చయనుటకు.

క. కని యుత్తరుండు గరుపా।
ఱిన మేనునుదలఁకుమనము ఱిచ్చవడిన చూ।
పునునై తొట్రువడుచు ని।
ట్లనియె దిగులుచొచ్చి యాబ్రుహన్నలతోడణ్॥ ౧౩౯॥
" విరాటపర్వము."

క చిచ్చునకుఁడోడు కరువలి।
వచ్చినకిరియ భీముకడకు వాసవియిమ్మై।
వచ్చిన మనయోధావలి।
ఱిచ్చవడియె వారిమొనదఱిమికొనవచ్చెణ్॥ ౧౪౦॥
" విరాటపర్వము."

## ఱప్పయనుట అకారమగుటకు.

ఉ. అప్పుడు ముద్దరాలిఁ జెలులక్కునఁ జేర్చి ముఖాబ్జమెత్తి కణ్।

తెప్పలబాష్పముల్దుడిచి-తేఁపె నృపాలుఁడు గారవింప...॥

« వసుచరిత్రము.»

¶ వ మఱియు.

ఉ. ముప్పిరిఁగొన్న వాసవుల-మోహమొకింతయుఁగప్ప నీదు కన్।
తెప్పలుఁగప్ప నీదొకత-తెన్ జమరారఁగ నీదుమేన...౧౪౨॥

« వసుచరిత్ర.»

ఉ. తెప్పలుఁ బ్రాల్పకప్పడమి-తేని మనోహరమూర్తిఁ గన్నులన్।
దప్పకచూచి-చూచి విబు-ధప్రమదల్ ప్రముదంబులాత్మలన్...॥

« నైషధము.

ఉ. ఎప్పుడు నెయ్యెడన్ బొదవి-యుందకుండఁగ నీవు కంటికిన్। ,,
తెప్పయపోలె మాటయు నెఱిన్ బనులారసి యొజ్జచాడ్పునన్।
జెప్పుచు...॥ ౧౪౪॥

« ఉద్యోగపర్వము.»

¶ వ. రొమ్ము గురురేఫయగుటచింత్యము.

రేఫయగుటకు.

ద్విపద. నీరొమ్ముఁగొని కాఁడ-నేర్తునాచూడ।
నీరాజ్యగతిఁజూడ-నేరతుఁగాక...॥ ౧౪౫॥

«రంగనాథునిరామాయణము.»

¶ వ. తక్కినవిశ్లేగ్రహించునది.

## 13 లక్షణము.

గీ. వఱత వఱదయు పఱలుట-వఱడు వఱుగు।
విఱుగు విఱివోటు విఱిగాలి-విఱివిడియును।
వెఱపు నివ్వెఱ వెఱబొమ్మ-వెఱచఱచుట।
వెఱఁగు గురురేఫలుష్టాంశు-విధురధాంగ॥ ౧౪౬॥

కం. సుఱసుఱసుఱ్రిక్కుటయునుఁ జెం।
పఱి యసుఱుసురనుట యార-యఁగ గురురేఫల్।
మఱినిడుపుల గురురేఫము।
లెఱిఁగించెద చిత్తగింపు-మిందువతంసా॥ ౧౪౮॥

ఉ. ఆఱని తేజ మాఱడియు-నాఱికెపంటయు నాఱు షట్కమూ।
టాఱినముత్తియంబు తడి-యాఱెను పాపములాఱె జిల్గు నూ।
గాఱు వెలందికొప్పె నను-నట్టిపదంబులయందు పెద్దఱా।
ల్తీఱుచునుండుఁ గబ్బముల-మేరుమహీధర రాజకార్ముకా॥

¶ వ. ఇందులో ఆఱుటయనఁగ నిండుటకును అడంగుటకును అర్థమగును. నిండెనను యర్థముఁ జెప్పునపుడు లఘురేఫయును, అడంగెనను యర్థముఁ జెప్పునపుడు గురురేఫయు నగును.

## నిండెనను యర్థమునందు లఘురేఫయగుటకు.

కం. కౌరవులు సేయు నపకృతి।
కారణమునఁగోపమెత్తు-కర్ణుని వదనాం।
భోరుహముఁ గనుఁగొనఁగ శమ।
మారున్నా వశముఁగాక-యంతనబుద్ధిఁ॥ ౧౪౯॥

"శాంతిపర్వము."

¶ వ. శమమారుననఁగా శాంతమునిండుననుట.

## అడంగుననునర్థమునకు గురురేఫయగుటకు.

కం. కారడవిఁబరచుమృగముల।
నూఱటకుఁ డగిచి డస్సి-యున్నతని శ్రమం।
బాఱఁగ నెదఁ బరితాపముఁ।
దీఱఁగఁ బైవీఁచెనన్న-దీపవనంబుల్॥ ౧౫౦॥

"ఆదిపర్వము."

¶ వ. శ్రమమాఱఁగ ననఁగా నలయికయడంగగా ననుట.

## ఆఱడి అకారమగుటకు.

ఉ. ఆఱడియార నీరసధ-నాధిప లోకము నిండ్లు వాకిళుల్।
దూఱుటమాని శ్రీనగము-తూరుపువాలి విదూఱిపాపముల్।
నీఱుగఁ జేసె గంధవతి-నీళ్ళను గ్రుంకి మనంబులోని చి।
చ్చాఱఁగఁ జేయుటొప్పు త్రిపు-రాంతక దేవునికైనమస్కృతుల్
"త్రిపురాంతకుని యుత్కలిక."

ఉ. ఆఱడిబోకయున్ ఫలము-లందుటయుంగని పల్కనేరమిం।
మాఱటనోరి దానవని-మాటలు చిత్తమునందలంపకే।
కాఱులువల్కెదన్ వినుఁడు-కర్జము నెగ్గునుఁగాన నల్కమై।
వీఱడియైనమానిసికి-వెండివివేకముఁగల్గనేర్చునే॥ ౧౪౨॥
"ఉద్యోగపర్వము."

## ఆఱు సంఖ్యాపరమైనప్పుడు గురు రేఫయగుటకు.

క. ఆఱమ్ములతని మేనం।
దూఱంగా నేసి నాల్గు-తురగాంగములన్।
గీఱించినఁ గని ద్రోణుం।
డూఱటధర్మజుని దెసకు-నున్ముఖుఁడయ్యెన్॥ ౧౪౩॥
"ద్రోణపర్వము."

ఉ. ఆఱురసంబులుం జవుల-యందలి క్రొత్తలు పుట్టనిచ్చలున్।
లేఱొకభంగిఁ బాకములు-విన్ననువొప్పఁగఁ జేసి చేసినన్।
మీఱఁగ బాసి నీకొకరు-నింబురిగాననియట్లుఁగాగ మే।
ల్గాఱియఁ బెట్టియైన నొడి-కంబుగ వండుదుఁ గూడుఁగూరలున్॥
"విరాటపర్వము."

## నూగారు అకారమగుటకు.

సీ. వెడవెడ నూఁగాఱు-వింతయైయేర్పడ,
దాఱనివనులతో-నాఱునిగుడ...॥ ౧౪౪॥
"విరాటపర్వము."

## 14 లక్షణము.

క. ఊఱడియనఁ జాలించుట।
యూఱుం గాయలను జలము-లూఱుటయును బం।
డ్లేఱుట యేఱువసీమయు।
నేఱును గురురేఫలయ్యె-నిందుకిరీటా॥ ౧౫౬॥

ఊరటగురురేఫయగుటకు.

సీ. కోలుమసంగెడు-కోర్కులు వెనువెంట,
బాఱుచునునికినూ-ఱటయు...॥

"విరాటపర్వము."

క. కాఱడవిబఱచుమృగముల।
నూఱటకుందిగిచిడస్సి-యున్నతని...॥

"ఆదిపర్వము."

ఊఱుటఱకారమగుటకు.

ఉ. మంచిగ మేనయత్తలు స-మాదరణంబడరంగ బెట్టి పు।
త్తెంచిన మంచికజ్జములు-తేనియ నేతనుదోఁచితోఁచి భ।
క్షించుచు దల్లిఁదండ్రిఁ దన-చిన్నికరాంగుళివంచివంచి యూ।
ఱించుచునా డెమిన్నగమి-ఱేఁడుకుమారకుడింటిముంగలన్॥

"శ్రీనాథునిహరవిలాసము."

క. ఆఱేఁడువగలచారుల్।
నూఱువిధంబులరసావ-ళుల్ వేయువహు।
ల్గూఱలుబచ్చళ్ళుర్బిం।
దూఱుంగాయలకు లెక్క-యు న్సరికలదే॥

"బహులాశ్వచరిత్ర."

¶ వ. మఱియు.

క. కాఱుమెఱుగతనినారుల్।

నాఱులోర్వసినవిలోక-నష్టులు నాఱు।
లున్నఆఱువగలబెట్టిన।
యూఱుంగాయలుఘటించి-తొండొరులెడలన్॥

"బహులాశ్వచరిత్రము."

## ఏఱుటఱకారమగుటకు.

గీ. తానునల్పురుజనిత్రృణ-ధాన్యమల్ప।
మేతికొనివత్తుఆకలి-దీరకుండు...॥

"అరణ్య పర్వము."

క. ఏఱకుమీకసుగాయలు।
దూఱకుమీబంధుజనుల-దోసముసుమ్మీ।
పాఱకుమీరణమందున।
మీఱకుమీగురువులాజ్ఞ-మేదినిసుమతీ॥

"భీమకవిసుమతిశతకము."

## ఏఱనుటఱకారమగుటకు.

క. ఈరములగుబురుకొనునెడ।
డాఱుమవాఁశేఁగుతెరవు-దప్పిచెమటమై।
వేఱులుగఁగాకిదూఱని।
కాఱడవింబరచుచోనొ-కచోటన్...॥

"చంద్రభానుచరిత్రము."

గీ. వినుముసత్త్వాదిగుణముసా-ననమయాత్మ।
తత్త్వమునలీనములుసేయఁ-దన్మయత్వ।
దర్శనముదానదిమహో-దధినఱంగు।
నేఱులట్లనరూపఱు-వేఱులేక॥

"శాంతిపర్వము.

## 15 లక్షణము.

గీ. కాఁడవికాఁపుపోతులు-కాఁపుటయును।
కాఁడియలభెట్టుటయుహొంతి-కాఁడిపాము।
కోఁపులునుపండ్లుగీఁపుట-గీఁపుటనఁగ।
నాఁడుటలియుబండిబాఁలుప-న్నగవిభూష॥ ౧౬౬॥

కాఁపు అనుటఅకారమగుటకు,

క. కాఁడవిబరచుమృగముల।
నూఁపుటకుండిగిచి...॥ ౧౬౭॥

"ఆదిపర్వము,"

సీ, మీఁపుచు నేర్గాఁడు-కాఁపుపోతులకొమ్ము,
చప్పాళ్ళబులుగుల-కుప్పఁగూల...॥ ౧౬౮॥

"యయాతిచరిత్రము."

కాఁపుటయును కోఁపటయనుటయు అకారమగుటకు.

ఉ. కోఁపులుగీటుచున్నయన-కోఁణములన్దహనస్ఫులింగముల్।
గాఁపఁగనూర్పులంజడల-గాలికినొక్కటతూలబాహువుల్।
నూఁపునుబూఁచిపైవెనిచి-నూఁపుశిరంబులనూర్ధ్వదిక్తటుల్।
ధూఁపగగాలనేమిరణ-ధోహలియైకడఁగెఁ సముద్ధతిఁ॥ ౧౬౯॥

"యయాతిచరిత్రము."

¶ ఏ యక్షప్రగడహరివంశమునందు నిట్లేగలదు.

కాఁడియ అకారమగుటకు.

ఉ. పాఁడినజూచికౌరవన్ప-పాఁలుఁడుసూతతనూజుతోడనీ!
కాఁడియమధ్యలంబునకుఁ-గాదగునేవివిధాస్త్రసంపదఁ।
మీఁడిననీవుసూఁడఁగన-మేయపరాక్రమనీకుపాండవు।
ల్మాఁటతలంపనీతగుబ-లంబునుజేవయుజూఫుమిత్తడిఁ॥ ౧౭౦॥

"కర్ణపర్వము,"

క. పాటినసాతని వెనుకన।
పాటితిసంప్రార్థన।ప్ర-భాషణములతో।
దేటిమఱలియమ్మునిమిము౯।
గాటియబెట్టితిగదే? య-కటయనుచుదయ౯॥ ౧౭౧॥

,,అనుశాసనికపర్వము.''

¶ వ. కారులనుటను కూరలనుటను బ్రాచీన లక్షణకారుడు రేఫలుగానే జెప్పెంగాని అకారకారములలో జెప్పినాడుకాడు. మహాకవులుఅకారములుగా బ్రయోగించినారు ఉదాహరణము.

కాఱులనుటకు.

ఉ. ఆఱడిబోకయు౯ఫలము-లందుటయు౯గనిపల్క-నేరమి।
న్నాఱటనోటిదానయి-మాటలుచిత్తమునందలంపకే।
కాఱులుపల్కెదవ౯వినుము-కర్ణము నెగ్గను ॥ ౧౭౨॥

,,ఉద్యోగపర్వము.''

కూఱయనుటకు.

క. ఆ ఱేడువగలచారు।
లూఱు విధంబులరసావ-ళుల్ వేయువహుల్।
కూఱలుబచ్చళ్ళూర్భిం।
దూఱంగాయలకు లెక్క-యు న్నటిగలదె॥ ౧౭౩॥

,,కాకమానసరాయని బహులాశ్వచరిత్రము.''

గీఱుట ఱకారమగుటకు.

ఉ. వేఱొకచాపమెత్తిపృథి-వీవరధర్మతనూజుడింతతో।
దేఱగజేయుదు౯బగయ-తిప్రకటంబుగనంచునూతుమై।
దూఱతురంగమాంగములు-దూటులువోవఁగశల్యునంగముల్।
గీఱిశిడంబుగాడబర-గించెసముజ్జ్వలచండకాండముల్॥ ౧౭౪॥

,,శల్యపర్వము.

## 16 లక్షణము.

ఆ. చాఱుఁద్రావుటయును-చాఱలబెబ్బులి।
చాఱపప్పు సఖులఁ-జీఱుటయును।
చూఱఁగొనుట యుట్టి-చేఱు చేఱెడు చోఱ।
మీఱు బాడిఱాలు-శూలపాణి॥ ౧౭౫॥

¶ వ. ఇందులో,

### చాఱుద్రావుట అకారమగుటకు.

ఉ. జోఱున వర్షముల్ గురియ-సువ్రతుఁడాచిఱుతోండనంబిచేఁ।
వాఱెడు భక్తిపెట్టు శివ-భక్తులకర్థిఁ జతుర్విధాన్నముల్।
తాఱనిరొల్పపప్పును ఘృ-తంబును తియ్యనిపానకంబులుఁ।
జాఱులుపిండివంటలును-శర్కరయుఁ దధియుఁ యథేచ్ఛగ॥

" శ్రీనాథుని హరవిలాసము."

### చీఱుట పిల్చుటయగునప్పుడు అకారమగుటకు.

ఉ. పాఱడు లేచిదిక్కులకు-బాహులనొడ్డడు బంధురాజిలో।
దూఱడు ఘోరకృత్యమని-చూఱడు తండ్రిని మిత్రవర్గముఁ।
జీఱడు మాతృసంఘము వ-సించు సువర్ణగృహంబులోనికిఁ।
దాఱడు కావరేయనుడు-తాపమునొందడు కంటగింపడుఁ॥

" పోతరాజు సప్తమస్కంధము."

### చీఱుట చించుటయగునప్పుడు రేఫయగుటకు.

ఉ. సారథిఁగూల్చి యశ్వములఁ-జంపి రథంబువగిల్చి కేతువుఁ।
జీరి శరాసనంబు వోడి-సేసిన...॥ ౧౭౬॥

" శల్యపర్వము."

¶ వ. చూఱయనుట రేఫ అకారముల రెంటం గలిగియుండును. అందుకు.

## రేఫయగుటకు.

ద్విపద. ఏసిబంగారంపు-టిళ్ళలోఁజొచ్చి।
రాసులర్థములు చోరలుఁజల్లువారు॥ ౧౭౯॥
" రంగనాథుని రామాయణము."

సీ. వందిమాగధుల కై-వారంబుఁ శుభతూర్య,
వారరవంబులఁ-జూరఁగొనఁగ...॥ ౧౮౦॥
" కవికర్ణరసాయనము."

## శకటరేఫయగుటకు.

క. నూఱు దెరంగుల నెరసులఁ।
మీఱఁగ నీవిభ్రమములు-మెఱయించిమునిం।
గాఱఁగఁ జేయుము మేనక।
చూఱకొనదె యతనిఁదెలివి-సొమ్ములుమున్నే॥ ౧౮౧॥
" ఎఱ్ఱాప్రగడ రామాయణము."

క. వేఱుగఁగనినంబ్రక్కతిరు।
జూఱవిడచినట్లు తనదు-సుజ్ఞానమున।
కాఱువిడచితనకంటెను।
మీఱనొకటిలేమికాన్పు-మేకొనవలయున్॥ ౧౮౨॥
" ఆనుశాసనికము."

ఉ. మీఱినభద్రనాగముల-మీఁదికిదాటి తదీయకుంభము।
ల్వ్రాఱులువట్టుకేసరికి-శోరనఖావళినుండిరాలి యా।
తాఱనిమౌక్తికంబులు ప్రి-యంబున నేఱి కిరాతబాలిక।
ల్గీఱిన గింజలాడుదురు-కేలిదలిర్పఁగ బక్రణంబులన్॥ ౧౮౩॥
" కువలయాశ్వచరిత్ర."

¶ ఈ చేరనుట శకటరేఫయగుటకుఁ జింత్యము.

## రేఫయగుటకు.

ఉ. క్రిందను మీఁదనుం బడియుఁ-గించిదసూయఁ బెనంగులాడు న।
ర్ధేందుఁడునల్లసత్ఫల స-మృద్ధతమిస్రమువోలెఁ జాలఁ జె।
న్నొందెడు ఫాలముస్థగరి-యున్నరిపాపిటము త్తియంపు చే।
రుం దిలకంబుఁ గస్తురియు-రూఢిగ బాహులలీలనొప్పఁగన్॥

"కళాపూర్ణోదయము."

¶ వ. చేరెడనుట శకటరేఫయగుటకు చింత్యము.

## 17 లక్షణము.

క. జాఱుటయనఁగ బజాఱు హా।
జాఱము మొగసాల మఱి తు-జాఱులు ధనికుల్।
జోఱునవానలుఁ గురియుట।
మీఱును గురురేఫలగుచు-మిహికాంశుధరా॥ ౧౭-౫॥

## జాఱు శకటరేఫయగుటకు.

ఉ. జాఱుటయుందదూరుయుగ-సాంద్రరుచుల్కటిమీఁదనుండి డై।
వాఱినఁగాంచి పంచశర-పంచశరీపరికంపి తాత్ముఁడై।
పాఱఁడుదాబహుశ్రుతము-బల్మియు భావవిశుద్ధకల్మియు।
న్మీఱిననెమ్మనంబుఁగడి-మిం నిలుపోపఁగలేకలోలతన్॥ ౧౭-౬॥

"శృంగారషష్ఠము."

## 18 లక్షణము.

సీ. తాఱుటయు తీఱుటయు తీఱు-తీఱిమయును।
తూఱుటయు తేఱుటయుఁ గడి-దేఱుటయును।
తేఱిచూచుట ధర్మంబు-దేఱుటయును।
తేఱుదురనంగ బండిఱాల్-త్రిపురవైరి॥ ౧౭-౨॥

## తాఱుట గురు రేఫయగుటకు.

శా. తాఱంగాగిన నేల తంపఱతఁ బా-తాళంబుదాఁకం జనం
మాఱం జెల్మిత్రిమిన్నుఁదాఁకి తరగల్-దోరంబులై నల్గడల్
బాఱం బెల్లుగ నేఱులుబ్బఱము గాఁ-బైపైనఁ నీఱెక్కఁడై
వాఱన్ జెవ్వలు చెన్నుమీఱె నఖిల-ప్రాణుల్ ముదంబందగన్ ॥

"ఎఱ్ఱాప్రగడ రామాయణము."

## తీఱుట అకారమగుటకు.

క. తీఱడితనంబు వెట్టుచు
దూఱంబనిలేదు నిన్నుఁ-దొల్లిటిచెయ్వుల్
దీఱనది, యనుభవింపక
వేఱుండునె పూర్వజన్మ-వివిధకృతంబుల్ ॥ ౧౮౯॥

"భాస్కరుని రామాయణము,"

¶ వ. తీఱనుట రేఫఱకారములరెంటనుండును. అందు.

## రేఫయగుటకు.

క. ఈరాజునకివముగనొక
తీరునగావించి సేవఁ-దీర్పమిఁదగునా...॥ ౧౯౦॥

"యయాతిచరిత్ర."

## ఱకారమగుటకు.

ఆ. సందియంబువడ వి-చారంబునకుఁ జొర
మాఱువల్కనొండు-తీఱు సేయ
వెఱఁగుఁగాఁగఁ బిడుఁగు-వ్రేసినయట్లైన
మాటకియ్యకొనుచు-జోటిబలుకు॥ ౧౯౧॥

"ఉత్తర రామాయణము."

## తీఱుటకు.

ఉ. మీఱినకోఱలు౯ మిగుల-మింటికిబర్వినపల్వవెంట్రుకల్।
తీఱినమిట్టగుబ్రిడ్డు నతి-తిగ్మతరంబగునట్టిసాహసం।
బాఱనితేజమున్ దిశల-నంటినచేతులు లోకరాజిలో।
నేఱిన మేటిరూపరుల-నెంతయు నేర్చిరి రాక్షసుల్వడి౯ ౧౯౨॥

"భాస్కరుని రామాయణము."

## తేఱుటకు.

క. తేఱుదురు రిపులు నక్కఱ।
మీఱుదురును నిపుడుమూర్ఛ-మెయినిట్టున్నా।
ఱాఱనితేజంబులతో।
నీఱుపయింగవిసియున్న-నిప్పులఁవోలె౯॥ ౧౯౩॥

"భాస్కరుని యుద్ధకాండము."

## తేఱిచూచుటకు.

క. మీఱినభయమున రామునిఁ।
దేఱి కనుంగొనఁగనోడి-ధృతిమాలి కడు।
న్వ్రఱోకని తేఱిపైఁబడి।
బాఱి యతఁడు లంకసొచ్చెఁ-బౌరులుబెదర౯॥ ౧౯౪॥

"రామాయణము."

¶ వ. రకారలమీఁద దూఱుట అకారమగును. అందుకు ఉదాహరణములు మునుపే బహుళముగాఁ జెప్పినాము.

## 19 లక్షణము.

గీ. నాఁటంవిడుచుటుల్లి-నాఱుసాన్నాటియు।
నీఱునిప్పులందు-నెఱయుబూది।
నూఱుసంఖ్య పసపు-నూఱుటయును బెద్ద।
ఱాలు జాతరూప-శైలచాప॥ ౧౯౫॥

## నాఱువ్రాయుట అకారమగుటకు.

క. కాఱుమెఱగతనునారుల్।
నాఱుల్ వోసిన విలోక-నమ్ములు నారుల్।
నూఱాఱువగలఁబెట్టిన।
యూఱుంగాయలుఘటించి-రొండురులెడలన్॥ ౧౯౬॥

"బహులాశ్వచరిత్ర."

## సీఱనుటకు.

క. తేఱుదురు రిపులు నక్కఱ।
మీఱుదురు నిపుడు మూర్ఛ-మెయినిట్లున్నా।
రాఱని తేజంబులతో।
నీఱుపయింగవిసియున్న-నిప్పులుఁవోలెన్॥ ౧౯౭॥

"భాస్కరుని రామాయణము."

## నూఱు సంఖ్యాపరమైనప్పుడు గురురేఫయగుటకు.

ఆ. నూఱుగతులనీవు-వాఱుదేనన్నియు।
నెఱుఁగు బుల్గలెల్ల-నెట్లువారు...॥ ౧౯౮॥

"కర్ణపర్వము."

చ. అనుటయు భీతివేఁడుకొను-యావులువేయును నెడ్లునూఱు నూ।
ఱునురథముల్ శతంబును మె-ఱుంగులమొత్తమువోనియంగనా।
జనశతకంబు దంతిశత-సప్తకముంగొని శాంతిఁబొందవే।
యనినను మానడయ్యె వసు-ధామరుకోపము తీవ్రరూపమై॥

"వసుచరిత్ర."

## 19 లక్షణము.

క. పాఱుడు నదివాఱుటయును।
జాఱుటమేనెల్లగగుఱ-పడుటయుయింకన్।

బాఱుట పేఱుట పెనఁగుట।
పోఱడు నా శకటరేఫ-ములు వృషభాంకా॥ ౨౦౦॥

### పాడుఱును, పాఱుటను శకటరేఫలగుటకు.

గీ. అఱుగుదెంచితిననియు ధ-నార్థిననియు।
నిట్లు వినుపించుటయు శాత్ర-వేశ్వరుండు।
తేఱకొనఁ జూచి యాత్మని-పాఱుఁడదముఁ।
దగుటఁ దోఁచుచున్నది-యడుఁగ ఫలయు॥ ౨౦౧॥

"శాంతిపర్వము."

క. పాఱెడునీరెడదద్వగ।
దాఱ బెడిదమైనయండ-దనుకఁగ నిధురన్।
బాఱి మడువంత వేడుక।
కాఱులు జాలఱులు చూచి-క్రందుకొనంగన్॥ ౨౦౨॥

### 21 లక్షణము.

గీ. బీఱువోవుటగురు రేఫ-మాఱుమొగము।
మాఱి మసగుటయును మాఱు-మాఱడగుట।
మాఱువడుటయు వేమాఱు-మాటలాడ।
మీఱుటయు బంధిబాలు సు-మేరుచాప॥ ౨౦౩॥

### బీఱువోవుట అకారమగుటకు.

గీ. బీఱువోయె రథ్యంబులు-మాఱుమొగము।
పడిన దానొచ్చియుండియు-నడచిశౌరి...॥ ౨౦౪॥

"భీష్మపర్వము."

### మాఱుమొగమనుటకు.

ఆ. అమరసైన్యములనుఁ-దమయంత వర్తింప।
నేరకునికి నాకు-మాఱుమొగము।

గానొనర్చవలసె...॥ ౨౦౫॥

"ఉద్యోగపర్వము."

¶ వ. ఇందులో మారుమొగమనుట రేఫగా ప్రయోగించినాడు గనుక బీఱువోవుటను మారుమొగమనుటను రేఫ అకారముల రెంటనుఁ గలవు.

## మాఱుదల, దూఱుకొని, పెక్కుమాఱులు, మాఱాడుట, షేమాఱు, మీఱుట అకారములగుటకు.

చ. గదతోడఁ న్నదచుట్టిరాదిగుచుచుఁ-గండొప్పలంఘించి మా।
ఱుదలుల్ గైకొనుచుఁ గడంగి పలుమాఱుఁ దాఁకుచుం
వాయుచుఁ...॥ ౨౦౬॥

"శల్యపర్వము."

¶ వ. ఇందులో మాఱుదల, పలుమాఱుననుటకు నున్నవి.

## మాఱుకొనుటకు.

గీ. పాండవులసైన్యమును సము-ద్దండలీల।
మాఱుకొనినంత కునుమూర్ఛఁ-దేఱె నకులు।
తమ్ముఁడమ్మామ పైఁబడి...॥ ౨౦౭॥

"శల్యపర్వము."

## పెక్కుమాఱులనుటకు.

గీ. ఓరిదుష్టాత్మ నేనిప్డుఁ-బోరఁ బెక్కు।
మాఱు లెగువంగ సిగ్గఱి-పాఱుచుండు।
దట్టినీకున్న యునికిన...॥ ౨౦౮॥

"ఆరణ్యపర్వము."

## మాఱాడుటయనుటకు.

క. వేఱొక తెఱఁగున నొరులకు।
మాఱాడక యునికి లెస్స-మనుజేంద్రుకడఁ।

దీఱమిఁగలచోట్లం దా।
మీఱికడఁగివచ్చిపెంపు-మేకొనవలయున్॥ ౨౦౯॥

“ విరాటపర్వము.”

## వేమాఱు ననుటకు.

క. మీఱినమానులకినుకను।
మాఱులుగకయున్న మీస-మగ్రక్షమ వే।
మాఱుగొనియాడఁగాఁదగు।
గీఱునసాత్త్వికులబుద్ధి-కిల్బిషచయముల్॥ ౨౧౦॥

“ నృసింహపురాణము.”

ఉ. కోఱలునుగ్గునుగ్గయిన-క్రూరఫణీంద్రుగతిన్ దరంగముల్।
మాఱిన భూరివారిధిక్ర-మంబున రాహుకరాళవక్త్రమున్।
దూఱిన తీవ్రభానుక్రియ-దోర్బలసైన్యతఁబుత్రహీనతన్॥ ౨౧౧॥

“ ఎఱ్ఱాప్రగడ రామాయణము.”

ఉ. గీఱిపరాభవాదిగతి-గీడ్పడిభూపతి నెమ్మనంబునన్...॥ ౨౧౨॥

¶ వ. మాఱిమసగుట అకారమగుటకు చింత్యము.

## రేఫయగుటకు.

ఆ. అనిన నతఁడు పాండ-వాగ్రజుగవలనుఁ।
డాఁకి విపులబాహు-దర్పమొప్ప।
నారసములఁబొదవి-మారిమసంగిన।
శైనఁజూచినరుఁడు-ననిలసుతుఁడు॥ ౨౧౩॥

“ భీష్మపర్వము.”

## మీఱుటకు.

ద్విపద. మీఱి ఇంద్రాది స-మితిగిట్టినూఱు।
మాఱులుగెలిచిన-మగటిమివాఁడు॥ ౨౧౪॥

“ రంగనాథుని రామాయణము.”

చ. గనుగవ వ్రేగునన్ మిగుల-సన్నపుఁగౌను సియాడఁ గెంపుమీ।
ఱిన నునుబట్టుచేలకటి-ఱింగులు వాఱఁగఁగట్టి భూమిభృ।
త్తనయ ప్రసూనగుచ్ఛములుఁ-దాలిచి లేఁజిగురుల్ధరించి వ।
చ్చిన నడదీగవోలె నిలి-చెం దరుణేందుకిరీటిసన్నిధిన్॥ ౧౧౫॥

" శ్రీనాథుని హరవిలాసము."

## 22 లక్షణము:

ఆ. ఱాచుటయును ఱాయి-ఱాఁగ ఱ్ఱే ఱేచుట।
ఱెప్ప ఱేవు ఱేసి-ఱేకు ఱేఁడు।
ఱేల ఱేచు గుఱ్ఱ-ఱేఁగు ఱోయుట ఱోత।
ఱోలుటయును బండి-ఱాలు శర్వ॥ ౧౧౬॥

¶ వ: ఇందులో ఱాచుట అకారమగుటకు చింత్యము.

## రేఫయగుటకు.

ఉ. రాహువుఁగాను నిన్నరయ-రాచిన శూలినిఁగాను నీతను।
ద్రోహముచేసినట్టి యల-రోహిణితండ్రినిఁగాను తజ్జగ।
న్మోహిని నీలనీలకచ-ముద్దులచక్కెరబొమ్మఁగూర్పక।
యూహ హరిణాంకతాపక మ-యూఖముఖంబుల నేచ నేటికిన్॥

" మాదయగారిమల్లన రాజశేఖరచరిత్ర."

¶ వ: మఱియును నుదాహరణములు రేఫలగుటకు బహుళముగా గలవు.

గీ. రాయియనెడుచోట-బాయక రేఫయుం।
చాద్యులై ప్రసిద్ధు-లైనకవులుఁ।
గృతులనిలిపిరమల-మతితిక్కనయుసురు।
రేఫఁగాఁగనిలిపెఁ-గృతినుమేశ॥ ౧౧౭॥

## రాయి రేఫయగుటకు.

గీ. మరునియురలనందగు తేఁటి-సిరులవఱలు।
తెఱవకుఱులకుసరిగామి-దివిరిగాక।
కడిమిదమపెంపువోఁపూరిఁ-గఱవనేల।
రహియలర వేలుపుల రాచ-రాలకెల్ల॥ ౨౧౦॥

"యయాతిచరిత్ర."

క. నీలంపుమేని సూత్రపు।
ఱాల కనుంగవయు పుష్య-రాగపుటెన్నఁ గా।
గ్రాలడు చొక్క-పుతుమ్మెద।
తాళీయొకలేమపేరె-దన్నెలకొల్పెఁ గా॥ ౨౧౧॥

"చంద్రభానుచరిత్ర."

సీ. రాయైనతబిసిపే-రంటాలిగ్రమ్మర,
గలిగించునడుగుచే-వెలసినాడు...॥ ౨౧౨॥

"శృంగారషష్టము."

ఉ. జాయనుజూపవేమి యను-జాయను నవ్విధియెంతఁ జేసె నా।
రాయను నాదుగుండె బలు-రాయను...॥ ౨౧౩॥

"రామాభ్యుదయము."

## శకటరేఫయగుటకు.

క. సాయుల్లమరయ నినుమో।
ఱాయో కాకిట్లు రూప-ఱకవిననోర్చ్చ।
స్నాయక సముదయఖర భవ।
దీయవచనచయముగవియు-దేఱందిరమై॥ ౨౧౪॥

భీష్మపర్వము."

క. పోకనడుకొట్టితేనియు।
ఱాకింతుజుమీ మొగంబు-ఱాచట్టుపయిఁ గా।

శ్రీకాశికనిందించిన।
నీకింతట నేలపోవు-నీచచరిత్రా॥ ౨౨౫॥

" భీమఖండము."

ఆ. అజ్జులాడిబాగి-బాపడిసభలోన।
జేసిపోటిలోన-బెచ్చంబో అని...॥ ౨౨౬॥

" పెద్దిరాజు అలంకారము."

## బాగయనుట శకటరేఫయగుటకు.

ఉ. అంతులుమీఁదిమిక్కిలిగ-బాగతనంబునదొమ్మిచేసి దు।
ర్దాంతపరాక్రమోన్నతులు-దానవదైత్యులు...॥ ౨౨౭॥

" భీమఖండము."

## బెప్పు, బేపు అనుటకు.

ఉ. అప్పుడు ముద్దరాలిఁ జెలు-లక్కునఁ జేర్చి ముఖాబ్జమెత్తి క।
న్దెప్పలబాష్పముల్దుడిచి-బ్రేఁ పెన్నపాలుఁడుగారవింప...౨౨౮॥

" వసుచరిత్ర."

## బ్రేవనుటకు, బ్రేసియనుటకు.

ద్విపద. బ్రేసిచూడగరాని-బ్రేవుచక్రటికి।
డాసినపొదలలో-డాఁగియేనుండ...॥ ౨౨౯॥

" రంగనాథుని రామాయణము."

చ. అనఘుయకంపమై విమల-మై పరిపూర్తియులోఁతుదియ్య ము।
న్ఘునతయుఁగల్గి సజ్జనమ-నస్సదృశస్థితిఁజాలనొప్ప మీ।
జినయదియన్న దీజలము-బ్రేవునుమంచిది...॥ ౨౩౦॥

" ఎఱ్ఱాప్రగడ రామాయణము."

## బేఁడు, బేసి యనుటకు.

క. దానిఁగనివచ్చి పైఁబడు।
వానిని బల్లెములఁగొంగ-వాలు లసురెలక।

మేనలు వాంలిచి పెంపున।
త్రేనికిసంతసముచేసి-త్రేసిరికడకన్॥ ౨౩౧॥

"యయాతిచరిత్ర."

ఉ. వీఁడెనలుండు విశ్వపృథి-వీవలయైకవిభుండు వచ్చుచు।
న్నాఁడని భీమభూమివర-నందననూరడిలంగఁబల్కి పూఁ।
బోఁడులమాట నేర్చుకొని-ప్రోదిశుకాంగనయట్లపల్కిన।
త్రైడిది నన్ను నేకిలియు నె-ఱింగనొకో యనుచుండెనాత్మలోన్॥

"నైషధము."

## త్రేకనుట అకారమగుటకు.

సీ. కబరికాభరము పైఁ-గన్నె గేదంగిపూఁ,
త్రేకులతోఁగూడ-త్రేనిజెరివి॥ ౨౩౩॥

ఉ. ఔక్కలుచించికంఠమున-త్రేకులువాపి సిరంబుప్రచ్చి పే।
రుక్కనగ్రాంచి చందమగు-నొడ్డణముంగలఁగంగఁ భీష్ముఁడే।
దిక్కనదానయై...॥ ౨౩౪॥

"భీష్మపర్వము."

## త్రేలయనుట అకారమగుటకు.

ఉత్సాహ.
చాలుఁజాలు నెంతకైనఁ-జాలునున్న గన్నెరల్।
త్రేలపూలకేలగోల-త్రేయనిందులోనఁబో।
త్రేలతాళుమన్న నన్ను-నెట్టితి ట్టిదక్కటా।
మేలు మేలుముద్దరాల-మెచ్చువచ్చె నామదిన్॥ ౨౩౫॥

"యయాతిచరిత్ర."

## త్రేగు అకారమగుటకు.

గీ. మహితకమలమధుర-మధురసాస్వాదన।
పరవశాత్మయైన-భ్రమరకాంత।

ఱిచ్చబుద్ధినకట-ప్రేఁగుబువ్వులరస।
మాను నెట్లు చేల-వైతిగాక॥ ౨౩౬॥

“ఆరణ్యపర్వము.”

¶ వ. రోయుట అకారమగుటకు చింత్యము.

రేఫయగుటకు.

క. పులికిబలుసు వాటినక్రియ।
నలవుజలము సిగ్గువిడిచి-యట్లొక్క-నికో।
ల్తలకోర్వక విరిగిన పు।
త్రులనేమనివిందు నేను-రోయకయుంకన్॥ ౨౩౭॥

“ద్రోణపర్వము.”

ఉ. క్రూరతకోర్చియించుకయు-రోయక పైకొని యెల్లభంగులన్...॥

“భీష్మపర్వము.”

ఱాలుట అకారమగుటకు.

ఉ. కాలనుకేలనుంజదిపి-గంధకరిన్ దెగటార్చుసింహమున్।
బోలుచుఁ బేర్చియాద్రుపద-భూపసుతున్ సమయించి వేదనల్।
ఱాలగ ఱోఁజగాఁ బలుమ-ఱున్ బొరలంబడ...॥ ౨౩౯॥

“సౌప్తికపర్వము.”

23 లక్షణము.

క. వేఱువడుట వీఱడియున్।
వేఱొకటియుబండిఱాలు-వెరవొప్పఁగఁ బ।
ల్కాఱునిది యెఱుఁగకుండెడు।
వీఱడిరచియించుకవిత-వృథగదశర్వా॥ ౨౪౦॥

వీఱడియనుట గురురేఫయగుటకు.

క. వీఱడితనంబు వెట్టుచుఁ।
దూఱంబనిలేదునిన్నుఁ-దొల్లిటిచెయివుల్।

దీఱనదియనుభవింపక।
వేఱుండునెపూర్వజన్మవివిధకృతంబుల్॥ ౨౪౧॥

“భాస్కరునిరామాయణము.”

## వేఱనుటకు.

క. వేఱొకవిలుఁగొని యమ్ములు।
గీఱమెఱఁగునారసములు-గిఱికొల్పినచో।
టూఱిమెయిఁగ్రొన్నెత్తురు।
వాఱనతఁడు తేఱిమీఁదఁ-బడిమూర్ఛిల్లెన్॥ ౨౪౨॥

“ద్రోణపర్వము.”

## 24 లక్షణము.

గీ. అరయగురురేఫహల్లుతో-బెరసినపుడు।
ప్రాసములవిశ్రమములు రేఫములతోడఁ।
గలసియుండును సుకవిపుం-గవులకృతుల।
జగదవనసూత్ర గిరితనూ-జాకళత్ర॥ ౨౪౩॥

ఉదాహరణము—

ఉ. నూఱ్వురనొక్కచందము మ-నోగతిసైరణచేసి నన్ను నా।
సర్వకులంబు నుత్తమయ-శంబున నుంచితిరమ్మలార మీ।
కుర్వినిపాటియే యబల-లాండ్రొరుదేవతలున్ బటుత్వమా।
నిర్వహణంబొనర్చుటకు-నేరరు మర్త్యులఁజెప్ప నేటికిన్॥ ౨౪౪॥

“ఎఱ్ఱాప్రగడరామాయణము.”

క. కాఱ్చిచ్చుఁగవసి మృగముల।
నేర్చుకరణి నేఁడుభీష్ముఁ-డేచినకడిమిన్।
దేఱ్చిమనభీముఁబొదవె శ।
రార్చులు నవ్వీరుఁగన్ను-లారంగంటే॥ ౨౪౫॥

“భీష్మపర్వము.”

¶ వ. మఱియు.

సీ. హయమేధపర్యంత-మైనశ్రౌతముబహు,
స్మృతులఁ బుత్త్రినకు వే-ఱ్వేఱఁదెలిపె...॥
"భీష్మపర్వము."

క. చెలఁగిపటుసింహనాదం।
బులు ఱంకెలుఁగాఁగ వారు-వొలిచిరి వృషభం।
బులక్రియనొండొరులకు మా।
ఱ్ఱలయుచుఁ దాఁకుచునుదాత్త-రథసోజ్వలులై॥ ౨౪౭॥
"ద్రోణపర్వము."

¶ వ ఇది ఱకారప్రకరణము.

క. ఆలసాని పెద్దకవి పిం।
గళిసూరన రామభద్ర-కవివర్యుఁడు పి।
ల్లలమఱ్ఱివీరభద్రుఁడుఁ।
గలపిరిగదకృతులఱాలుఁ-గడు రేఫములన్॥ ౨౪౮॥

¶ వ పెద్దన్న రేఫఱకారములఁ గలుపుటకు.

శా. శ్రేణుల్గట్టినభోంతరాళమునఁ బా-ఱెన్ బక్షులుష్ణాంశు పా।
షాణవ్రాతముకోష్ణమయ్యె...॥ ౨౪౯॥
"మనుచరిత్ర."

మ. ఇలకుద్వేగుగబండుదీరవనపుం-డ్రేక్షుచ్ఛటల్ దీపు ల।
గ్గలమైవ్రాలనురుస్వనంబులెసఁగన్-గాఁద్రిప్పు రాట్నంపుగుం।
డ్రలునాదేసెకొలంకులంబొరలి పా-ఱన్ విచ్చు పంకేరుహం।
బులనాడెన్ దొలుసంజదేఁటివలయం-బుల్ తారఝుంకారముల్॥
"ఆముక్తమాల్యద."

¶ వ. మఱియు.

మ. పునుకుందావినవోదనంబు మిరియం-పుంబొల్లతోఁ జట్టి చు।
య్యనసాదారని కూరగుంపు ముకుమం-దైపేర్చునావన్ జిగు।

రొట్కెను పచ్చళ్లను పాయసాన్నములు నూఁబుంగాయలున్...॥

“ఆముక్తమాల్యద.”

చ. ముదిముదిఁ దప్పి తోఁటముని-ముఖ్యభవత్తనయున్ గృహంబునన్।
బదిలము చేసివచ్చి మఱి-బట్టబయల్ వెడదూరుదూరెదా।
సదనమికొక్క మాటరసి-చంచలలోచనఁ గానకున్న దూ।
ఔదు మది కానిబుద్ధి విప-రీతతఁ బొందక పోయి చూడుమా ౨౫౨॥

ఆదిఱకారమునకు.

శా. ఔవుల్ మావుమతంగజంబును మణి-శ్రీఖండముక్తాళియున్।
రావాణిజ్యముఁ బెంచియేలఁగనగున్ ..॥ ౨౫౩॥

సీ. కానలోఁ దారు మృ-గంబులకైవడిఁ,
గైకొనియసమాస్త్ర-కర్కశలన...॥ ౨౫౪॥

“సూరన్న రాఘవపాండవీయము.”

వ. ఇందులోఁ గానలోఁ దారు=అమరు అను నర్థమునందు లఘురేఫయు, తారుట=యడఁగుట అనునర్థమునందు గురురేఫయు నగును. అందుకు వెల్లంకి తాతంభట్టు నిడుపులమీఁద బండిఱా లేదనినాఁడు. తారుట రేఫమే అని రాఘవపాండవీయమునకు టీక వ్రాయుచున్న ముద్దరాజు రామన్న సమ్మతి వ్రాసినాఁడు. అది కాదు. తారుట ఱకారమే సిద్ధము. మఱియు.

సీ. రేఖలైమీఁదటి-త్రేవులైయొప్పు ప,
న్నాగంపుగడవళ్ళ-బాగు నెఱప॥ ౨౫౫॥

“కళాపూర్ణోదయము.”

క. గ్రక్కునఁ జనివారిలుదునో।
ఔక్కలుఁ గట్టుకొని దివిజ-రిపు మేడలపై।
నక్కొమ్మఁ జూచు పెపు దెపు।

డాకోక్క-యనునంత తమకే-మున్నదిమదిలోన॥ ౨౫౬॥

“ ప్రభావతీప్రద్యుమ్నము.”

ఉ. సైరిభ వారిభద్విరద-శాసనఖడ్గఖురాదిరూఢులై।
దారలు బూరగొమ్మలును-తప్పెటలున్ బటహంబులున్ బదుల్।
నూఱులు వేలుమ్రోయ గమ-నుల్వడివెల్వడిహత్తి యుత్తర:
ద్వారమువంక దారకిరు-వంకలఁ బోఁజులుఁదీర్చిరయ్యెడన్॥ ౨౫౭॥

“ కవిరామభద్రుని రామాభ్యుదయము.”

¶ వ. మఱియును.

ఉ. ..................................శివమీ।
అంగనటించుగొబ్బురిపు-రప్రభురంగనకీర్తిరంజిలున్॥ ౨౫౮॥

ఉ. తూపుతెల్లవాఱుటయుఁ-దోడనమంగళపాఠకస్తుతుల్।
మీఱఁదదీయరాగముల-మేల్కని కాల్యసముంచితక్రియల్।
దీఱిచి పాండుపుత్ర వసు-దేవసుతుల్ ప్రమదంబుమీఱలం।
జేఱగ వేడ్కతోనరుగు-దెంచి సభాస్థలినిల్చిరయ్యెడన్ ౨౫౯॥

“ పిల్లలమఱ్ఱిపినవీరన్న జైమినీభారతము.”

గీ. వనధిసర్వంకషంబయ్యు-వలయుపనికి।
త్రేవులనకాని చొఱరాని-రీతిఁదనర।
విశ్వరూపకుఁడయ్యు శ్రీ-విభుఁడుమూర్త।
తాపములసేవ్యుఁడగు నారు-రుక్షులకును॥ ౨౬౦॥

“ సంకుసాల నరసింగయ్యకవి కవికర్ణరసాయనము.”

¶ వ. నాన్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయోస్తు నిత్యం స్యాత్,
“అని ఆంధ్రవ్యాకరణసూత్రమునకు టీక వ్రాసి రేఫఱకారము
లునుపరాదని చెప్పిన బాలసరస్వతి చంద్రికాపరిణయమునందు.”

ఉ. అక్కమలేక్షణన్ సవిన-యంబునఁగాచుము నాదుమాఱుగా।
మొఱ్ఱకుఁ-దమ సేమ మాభువన-మోహినివీకనిపల్కుమార్తి చే।

జిక్కి-తివేఁగ బ్రోవుమని-చెప్పము పామ్మిక తేటిరాయ నీ।
యక్కలమాటునన్నును భ-రించిలభింపుము కీర్తిపుణ్యముల్॥

¶ వ. ఇటువలె నెమహాకవులకును రేఫఱకారముల పట్ల బరిశీలన లేక పోయినది.

ఆ. కాకనూరియప్ప-కవియహోబలపతి।
ముద్దరాజు రామ-ముఖ్యులెల్ల।
పోతరాజుకబ్బ-మున రాలు రేఫలు।
గదిసెనంచుబలికి-రదిహుళిక్కి॥ ౨౬౨॥

ఉ. బమ్మెఱపోతరాజకృత-భాగవతంబు సలక్షణంబుగా।
కిమ్మహిఁ నేమిటంగొదవ-యెంతయు నారసిచూడనందు రే।
ఫమ్ములుఱాలునుంగదసి-ప్రాసములైనకతంబునంగదా।
యిమ్ముగ సాదిలాక్షణిక-లెల్లనుమానిరదాహరింపగన్॥ ౨౬౩॥

¶ వ. అనిరామన్న చెప్పినాడు.

క. పురసతులవిలోకనములు।
సరసాలాపములునర్థ-సంభోగంబుల్।
మఱిగిహరిమనల నెల్లదు।
నరవరులోయమ్మనూత-నప్రియులుగదే॥ ౨౬౪॥

¶ వ. అని పోతరాజు చెప్పినాడని యహోబలపతి వ్రాసినాడు. మఱియుఁగొందఱు లాక్షణికులును ఆలాగే యన్నారుగాని పోత రాజు లాక్షణికుఁడగుటను కాకుండుటను పరిశీలనము లెస్స గాఁజేసినారుకారు.

సీ. అఖిలవేదాంతవి-ద్యారహస్యవిదుండు,
సహజపాండిత్యవి-శారదుండు।
మత్తక్షితీశాధ-మస్తోత్రవిముఖుండు,
శంభుపదాబ్జపూ-జారతుండు।

పటుతరకవితావి-భాసితప్రతిభుండు,
సకలాంధ్రిలక్షణ-చక్రవర్తి।
రఘుకులేశనిదేశ-రవితమహాభాగ,
వతపురాణుఁడుపుణ్య-వర్ధనుండు।

గీ. బుధజనహితుండుబమ్మెర-పోతసుకవి।
యెన్న రేఫఱకారంబు-లెఱుగడనుచు।
నజ్ఞులాకకొందరాడుదు-రమ్మహాత్ము।
కవితకెందునులోపమ్ము-గలుగదభవ॥ ౨౬౫॥

సీ. ఘనుడుపోతనమంత్రి-మనుభాగవతమురచించిచక్రికిసమ-ర్పించువేడల।
సర్వజ్ఞసింగయ-క్ష్మావరుండదిదన,
కిమ్మనివేఁడిన-నిడకయున్న
నలిగియాపుస్తకం-బవనిబాతించిన,
జివికియందొకకొంత-శిథిలమయ్యె।
గ్రమ్మరనదివెలి-గందలనారప,
రాజునమరిబొప్ప-రాజుగంగ।

గీ. రాజువొందలనుకవిరు-ద్దేజమెసఁగ।
జెప్పెరాగ్రంథములయందె-తప్పులొదవె।
గానిపోతకవిందుప్రిని-కవితయందు।
లక్షణంబెందుదప్పదు-దక్షహరణ॥ ౨౬౬॥

వ. పోతరాజుచెప్పినవిప్రథమస్కంధమును ద్వితీయస్కంధమున కొంతయును షష్ఠ సప్తమాష్టమనవస్కంధములును దశమస్కంధముపూర్వభాగము కొంతయునున్నది. అందులోరేఫఱకారసాంకర్యములేకుండుటకు వ్రాయుచున్నాము.

## దీర్ఘములమీఁది ఱకారములకు.

ఉ. మాఱుపడంగలేనియస - మర్థులసుప్తులనస్త్రవిద్యలం
దేఱనిపిన్నపాపలన - తిత్వరితంబునఁ ద్రుంచెఁ గ్రూరుఁడై
పాఱఁడు గానిపాతకుఁడు - ప్రాణభయంబున వెచ్చనూర్చుచుం
బాఱెడు వీనిఁ గావుముకృ - పామతినర్జునపాపవర్జనా॥ ౨౬౭॥

"ప్రథమస్కంధము."

## కుఱుచలమీఁది ఱకారములకు.

చ. వెఱచినవారి దైన్యమున - వేదురునొందినవారి నిద్రమై
మఱచినవారి సౌఖ్యమున - మద్యము ద్రావినవారి మగ్నులై
పఱచినవారి సాధుజన - భావము వారినిఁ గావుమంచు వా
చఱచినవారిఁ గామినులఁ - జంపుటధర్మము గాదు ఫల్గునా॥ ౨౬౮॥

## నిడుదలమీఁది ఱాలకు.

ఉ. పాఱడు లేచి దిక్కులకు - బాహులనొడ్డఁడు బంధురాజిలో
దూఱడు ఘోరకృత్యమని - దూఱడు తండ్రినిమిత్రవర్గముం
జీఱఁడు మాతృసంఘము వ - సించు సువర్ణగృహంబులోనికిం
దాఱఁడు గావరేయనడు - తాపము నొందఁడు కంటగింపఁడుం॥

"సప్తమస్కంధము."

## ఆదిఱకారమునకు.

ఉ. ఱెక్కలు రావు పిల్లలకు - ఱేపడనుండియు మేతగానమిం
బోఱ్కడు గూటిలో నెగసి - పోవఁగ నేరవు మున్న దల్లియుం
దిక్కుననుండి వచ్చునని - త్రిప్పటి చూడ్కుల నిక్కినిక్కనల్
దిక్కులు చూచుచున్నదతి - దీనత నెట్లు భరింతునక్కటా॥ ౨౭౦॥

## కుఱుచలమీఁది ఱకారములకు.

ఎఱుఁగఁడు జీవనౌషధము - లెవ్వరు భర్తలు లేరు బాధలం
దఱలఁడు నైజతేజమున - తథ్యము జాడ్యము లేదు మిక్కిలిం

మెఱయు ఘనున్న వాఁడొకని- మేషము దైన్యము నొందడింక నే।
తెఱఁగునదుర్గింతు వేసరితి- దివ్యము వీని ప్రభావ మెట్టిదో॥ ౨౭౧॥

మ. ఉఱుకుంగుంభయుగంబుపై హరిక్రియన్ - హుమ్మంచు బాదమ్ములన్।
దిఱుగుం గండము వెన్నుదన్ను నెగయున్ - హేలాగతి న్వాలమున్
జఱచున్ముగ్గగ దాఁకుముంచుమునుగుం- స్థల్యంబులున్నంతము।
ల్వెఱుగన్వ్రియుచు భ్రాంచిపొంచిక దియున్ - వేదండయూ
థోత్తమున్॥

"అష్టమస్కంధము."

క. ఒఱపగును ఱమును బిఱుదును।
నెఱిదోఁకయు ముఖము సిరియు- నిర్మలఖురముల్।
కుఱుచ చెవులైలిగన్నులు।
తఱచగు కంఠంబు చూడ-దగు నాహరికిన్॥

క. వెఱచుచు ఖంగుచు వాగ్రిలుచు।
నఱిమఱిగుబులులకు జనుచు-హరిహరియనుచున్।
మఱుచుచు మనులుకు చుదిఱుగుచు।
కుఱుమట్టుపడచు వడుగు- కొంతనటించెన్॥ ౨౭౪॥

చ. ఎఱిగితిమద్దిరయ్యతడ- వేటికి గుర్రపుగొంగ బట్టుడీ।
జఱభినిబట్టిచంపుడతి- సాధుము నీందుగ్రిడపోలె నేత్రముల్।
దెఱవక భ్రోక్కనోరు మెద- లింపక బాసిక వెట్టియంచున।
య్యఱువది వేవురుం జనిక-రాయుధముల్ ఝుడిపించిడాయుచున్

"నవమస్కంధము."

## నిడుదలమీఁది ఱకారమునకు.

క. పాఱుదురు గికురుపొడుచుచు।
మ్రూఱుదురు భయంబు లేక-తోఁ ఱప్పదిఱముల్।

జాఱుదురుఘనశిలాతతి।
మీఱుదురెన్నంగరాని-మేలకువులన్నా॥ ౨౭౬॥

"దశమముపూర్వభాగము."

## కుఱుచులమీఁదిఱకారములకు.

క. తెఱవయొకతెన్నిదింపఁగ।
నెఱిగట్టినవలువవిడిచి-నేడొకతేలున్।
గఱపింపనీకుమారుఁడు।
వెఱచుచునవిషఱువనగుట-విహితమెసాధ్వీ॥ ౨౭౭॥

చ. వెఱమఱలేనిమేటిబలు-వీరుఁడుగృష్ణకుమారుఁడొక్కచేఁ।
జఱచిఖగేంద్రుచందమునఁ-జక్కఁగదొడలుపట్టికన్నులం।
జొఱజొఱదుర్విషానలము-నుబ్బివధింపకయెత్తిలీలతో।
జిఱజిఱఁద్రిప్పివైచెఁబరి-శోషితదర్పముఁగ్రూరసర్పమున్ ౨౭౮॥

క. కఱచినభుజగముఱదములు।
విఱుగఁగవదనములవిషము-వెడలఁగశిరముల్।
పఱియలుగనఁడచెగరుడుఁడు।
తఱిమికనకరుచులుగలుగు-తనదాఱెక్కన్॥ ౨౭౯॥

¶ వ. ఇది పోతరాజుకవిత్వము వెలిగందలనారపరాజు చెప్పిన కవిత్వములో.

## రేఫఱకారసాంకర్యమగుటకు.

చ. హరివచనంబులాత్మకుఁద్రిబి-యంబొనరింపఁబయోజగర్భుఁడో।
పరమపదేశయోగిజన-భావనయీనిఖిలోర్వియందునీ।
వెఱుఁగనియట్టియర్థమొక-టేనియుఁగల్గునెయైననామదిన్।
బెరసినకోర్కెనీకువిను-పింతుదయామతిజిత్తగింపవే॥ ౨౮౦॥

"ద్వితీయస్కంధము."

క. ఎఱుఁగమినైననుభూసుర।
వసులధనంబపహరింప-వలువదుపతికిన్।

మఱపుననలము ముట్టిన।
దరికొని వెసగాల్చుకున్నె-తనువెరియంగన్॥ ౨౮౧॥

"దశమము-ఉత్తరభాగము."

సీ. కరుణాపయోనిధి-మఱియొకయింటిలో,
జెలిగూడిముచ్చటల్-జెప్పుచుండ॥ ౨౮౨॥

క. హరిపదసేవకుఁడరిభీ।
కరుఁడర్జునువలనమిగులఁ-గార్ముకవిద్యల్।
గఱచినబలియుఁడుసాత్యకి।
వఱలినసుఖలీలనున్న-వాఁడెధరిత్రిన్॥ ౨౮౩॥

"తృతీయస్కంధము."

చ. మఱియుసరోజలోచనుని-మంగళదివ్యకథానులాపని।
ర్భరపరితోషబాష్పకణ-బంధురచారుకపోలగద్గద।
స్వరపులకీకృతాంగులగు-వారునునిష్పృహచిత్తులున్నహో।
కరణవిదూరులున్నగుసు-కర్ములునుం డెదుపుణ్యవాసముల్॥

చ. సరసిజగర్భయోగిజన-సర్వసుపర్వమునీంద్రహవ్యభు।
క్పరమఋషిప్రజాపతులు-భక్తిమెయింజనుదెంచియుండున।
త్కరితరుణార్కతేజుడగు-దక్షుఁడువచ్చినదత్సభాసదుల్।
తఱిమిడిలేచిరప్పుడుపి-తామహభర్గులుదక్కనందఱున్॥ ౨౮౪॥

"చతుర్థస్కంధము."

క. హరినాముఖమునసీకు।
న్నెఱిఁగింపదలంచినాకు-నెఱిగించెనుసు।
స్థిరమతివినుమంతయుశ్రీ।
హరివాక్యముగాదలంచి-యవనీనాథా॥ ౨౮౫॥

"బొప్పరాజుగంగరాజుపంచమస్కంధము."

క. వలనుగరేఫఱకారం।
బుల తెఱఁగంతయునుసుకవి-పుంగవులిందున్।

దెలుసుకొనికబ్బములలో।
నిలుపందగు దేవదేవ-నీలగ్రీవా॥ ౨౮౭॥

గీ. శాలివాహనశకవర్ష-సంఖ్యకరర।
సాంగశశిసౌజ్ఞనలరురౌ-ద్ర్యబ్దమునను।
భాద్రపదశుక్లపంచమి-వరకుబూర్ణ।
మయ్యెనీకృతినీపేర-నగసుతేశ॥ ౨౮౮॥

క. కవివరులయిండ్లనెప్పుడు।
శ్రీవకరమైయసమలీల-చే నీకృతియా।
రవి శశి తారార్కముగన్।
భువిఁబ్రబలుచునుండుఁగాక-భూతేశశివా॥ ౨౮౯॥

చ. రతిపతిదర్పభంగ ముని-రాజమనస్సరసీజభృంగ సం।
తతకరుణాంతరంగ నిజ-దాసజనావనచంగ పద్మినీ।
హితసితరుగ్రథాంగ నిల-యీకృతపర్వతశృంగ విస్ఫుర।
తుక్కతలశతాంగ పీఠపుర-కుక్కుటలింగ భుజంగ మాంగదా॥

## గద్య.

ఇది శ్రీమత్కుక్కుటేశ్వర కరుణాకటాక్ష నిరీక్షణ సంలబ్ధ
సరసకవితా సామ్రాజ్య ధురంధర ఘన యశోబంధుర
కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచి గంగనామాత్య
పుత్ర సకల సంస్కృతాంధ్రలక్షణ కళా కౌశ
లాభిరామ తిమ్మకవి సార్వభౌమప్రణీతంబయిన
లక్షణ సారసంగ్రహంబను కృతియందు
రేఫ ఱకార ప్రకరణంబనునది సర్వం
బును ద్వితీయాశ్వాసము. శ్రీశ్రీశ్రీ.
శ్రీపరమేశ్వరార్పణమస్తు.